# INDIAN ECONOMY- AP ECONOMY

# అర్ధ శాస్త్రం

## TET & DSC - స్టడీ మెటీరియల్ (ఆన్‌లైన్‌లో)

### 6th to 10th, Inter Standard - డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్




**కంటెంట్ రైటర్స్**

దాసరి. రాజేందర్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

ప్రొ॥ తమ్మా. కోటిరెడ్డి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్, ఐ.బి.యస్

ప్రొ॥ దాడి. నారాయణ రావు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

డి.రామానుజులు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

బి.శ్రీనివాస రావు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

ప్రొ॥ సి.హెచ్.వెంకట రెడ్డి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

రాయల. రాధాకృష్ణ
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

పెసల. వెంకట చక్రధర్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్



రచన, సేకరణ : చేయూత ఫౌండేషన్

Free Download

Visit : cheyutha-foundation.org

# అభివృద్ధి చెందుతున్న దేశం అంటే?

**ఒక దేశ ఆర్థికవ్యవస్థ దేనిపై ఆధారపడి ఉంటుంది? అభివృద్ధిని ఏ ప్రమాణాల ఆధారంగా వర్గీకరిస్తారు? ఆయా దేశాల లక్షణాలు, తలసరి ఆదాయం, ప్రపంచ దేశాల్లో భారతదేశ స్థానం.. మొదలైనవి పోటీపరీక్షల్లో ముఖ్యమైన అంశాలు. అభ్యర్థులు వీటిని సమగ్రంగా అధ్యయనం చేయాలి. తులనాత్మకంగా పరిశీలించి అవగాహన చేసుకోవాలి.**



ఏపీపీఎస్సీ
పరీక్షల ప్రత్యేకం

**ఇండియన్ ఎకానమీ**

## భారత ఆర్థికవ్యవస్థ లక్షణాలు

భారతదేశం స్వాతంత్ర్యం సాధించి ఏడు దశాబ్దాలు దాటింది. ఐఎంఎఫ్ నివేదిక - 2018 ప్రకారం నామినల్ జీడీపీలో ఆరో పెద్ద దేశంగా అవతరించింది. విదేశీ మూలధనంలోనూ ముందంజలో ఉంది. ఇంత అభివృద్ధి సాధించినా ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశంగానే గుర్తిస్తున్నారు.

### దేశాల వర్గీకరణ

రెండో ప్రపంచ యుద్ధానంతరం బ్రిటిష్ ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యం పొందిన భారత్ లాంటి అనేక దేశాలు అభివృద్ధి కోసం ప్రణాళికలు ప్రారంభించిన నేపథ్యంలో పరిపాలకులు, ఆర్థిక శాస్త్రవేత్తలు 'అభివృద్ధి' అనే పదాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి సంస్థలు దేశాల ప్రగతికి సహాయం చేయడానికి వివిధ దేశాలను పోల్చుకునే అవసరం ఏర్పడింది. ఫలితంగా మొదట.. ప్రపంచ దేశాలను అభివృద్ధి చెందిన, వెనుకబడిన దేశాలుగా వర్గీకరించి అధ్యయనం చేశారు. ఆ తర్వాత అభివృద్ధి కొనసాగిస్తున్న మూడో రకం దేశాలను అభివృద్ధి చెందుతున్న లేదా వర్ధమాన దేశాలుగా పేర్కొన్నారు. ఈ విభజన కోసం అనేక రకాల సూచికలను ఉపయోగించారు.




రచయిత

డి. రామానుజులు

విషయ నిపుణులు


### ఆర్థికవ్యవస్థ నిర్మాణంలో మార్పులు

ఏ దేశ ఆర్థిక ప్రగతి అయినా మూడు రంగాల (ప్రాథమిక, ద్వితీయ, తృతీయ)పై ఆధారపడి ఉంటుందని మొదటిసారి అలెన్ ఫిషర్, కొలిన్ క్లార్క్, జీన్ ఫోర్‌స్టై అనే ఆర్థికవేత్తలు ప్రతిపాదించారు. ఇదే విధానం ఇప్పటికీ అన్ని దేశాలలో అమల్లో ఉంది. వీరి ప్రతిపాదన ప్రకారం అభివృద్ధి చెందిన దేశాల్లో ఆదాయం, ఉపాధిలో ద్వితీయ, తృతీయ రంగాలు అధిక వాటాను కలిగి ఉంటాయి. దీనికి భిన్నంగా ప్రాథమిక లేదా వ్యవసాయ రంగం వెనుకబడిన దేశాల్లో ప్రధానపాత్ర పోషిస్తుంది. ఈ సూచిక ఆధారంగా 1951 నాటికి మనదేశ జనాభాలో సుమారు 80% ప్రజలు గ్రామాల్లో నివసిస్తూ వ్యవసాయంపై ఆధారపడి జీవించేవారు. ఈ రంగం నుంచే సగానికిపైగా ఆదాయం లభించేది కాబట్టి మన దేశాన్ని వెనుకబడిన దేశంగా పిలుస్తున్నారు.

2018 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన మార్పును పరిశీలిస్తే వ్యవసాయ రంగం శ్రామికుల్లో సగం మందికి ఉపాధి కల్పిస్తుంటే మన జాతీయాదాయంలో మాత్రం దాని వాటా గణనీయంగా తగ్గి 14.39%కి చేరింది. సేవల రంగం అతిపెద్ద రంగంగా మారి 54.15% ఆదాయాన్ని అందిస్తుంది. ఉపాధి, ఆదాయంలో వ్యవసాయేతర రంగాల వాటా పెరిగితే ఆ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చెప్పవచ్చు. కానీ మనదేశం ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశమే.

### తలసరి ఆదాయం

ఐక్యరాజ్య సమితి నిపుణుల ప్రకారం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, పశ్చిమ యూరప్ దేశాల వాస్తవ తలసరి ఆదాయం కంటే తక్కువ ఆదాయం కలిగినవన్నీ వెనుకబడిన దేశాలే. ప్రపంచ బ్యాంక్ కూడా తలసరి ఆదాయం (GDP per capita) ప్రామాణికంగా 1978 నుంచి దేశాల వర్గీకరణను ప్రారంభించింది. ఆయా దేశాల ప్రజల సగటు ఆదాయమైన తలసరి ఆదాయం లెక్కింపులో శాస్త్రీయత, సారుప్యత లోపించి అనేక విమర్శలు రావడంతో ప్రపంచ బ్యాంక్ వెనుకబడిన, అభివృద్ధి చెందిన దేశాలు అనే పదాలను పక్కన పెట్టి దేశాలను నాలుగు రకాలుగా వర్గీకరించింది.

1) అల్పాదాయ దేశాలు: స్థూల జాతీయ తలసరి ఆదాయం 995 డాలర్ల కంటే తక్కువ కలిగిన దేశాలు.
2) దిగువ మధ్య ఆదాయ దేశాలు: స్థూల జాతీయ తలసరి ఆదాయం 996 నుంచి 3895 డాలర్ల మధ్య.
3) ఎగువ మధ్య ఆదాయ దేశాలు: స్థూల జాతీయ తలసరి ఆదాయం 3896 నుంచి 12055 డాలర్ల మధ్య.
4) అధిక ఆదాయ దేశాలు: స్థూల జాతీయ తలసరి ఆదాయం 12056 డాలర్ల కంటే ఎక్కువున్న దేశాలు.

ప్రపంచ బ్యాంక్ నివేదికల ప్రకారం 2001 తర్వాత వివిధ దేశాల అభివృద్ధి తీరుతెన్నుల్లో మార్పులు రావడం వల్ల క్రమంగా అల్పాదాయ దేశాల సంఖ్య తగ్గి అభివృద్ధి చెందుతున్న, అధిక ఆదాయ దేశాల సంఖ్య పెరుగుతుంది. ప్రస్తుతం పది మందిలో ఒకరు మాత్రమే అల్పాదాయ దేశాల్లో జీవిస్తున్నారు. సుమారు 73 శాతం మంది ప్రజలు వర్ధమాన/మధ్య ఆదాయ దేశాల్లో ఉన్నారు. 2017 నాటికి ప్రపంచ బ్యాంక్ అంచనా ప్రకారం భారత స్థూల జాతీయ తలసరి ఆదాయం (GNP per capita) 1,927 డాలర్లుగా ఉండటంతో మన దేశాన్ని దిగువ మధ్య ఆదాయ దేశంగా చెప్పవచ్చు.

### అభివృద్ధి సామర్థ్యం

జాకోబ్ వీనర్ లాంటి ఆర్థికవేత్తలు అభివృద్ధి సామర్థ్యం, అవకాశాల ఆధారంగా ఒక దేశ వెనుకబాటుతనాన్ని అంచనావేయడం సులభమని చెప్పారు. వీరి అభిప్రాయం ప్రకారం 1951లో ప్రణాళిక సంఘం 'తక్కువ ఉపయోగించిన/అసలు ఉపయోగించని మానవ వనరులు, వినియోగించని సహజ వనరులను కలిగి ఉన్న దేశాన్ని వెనుకబడిన దేశం'గా నిర్వచించింది. అయితే ఇటీవల అనేక నూతన సూచికలు అందుబాటులోకి రావడంతో వివిధ దేశాల అభివృద్ధిలోని దశ దిశలను, నాణ్యతను వాటి ద్వారా అధ్యయనం చేస్తున్నారు. ముఖ్యంగా మానవాభివృద్ధి సూచిక, లింగ సాధికారత సూచిక, బహుళ పేదరిక సూచిక, యూఎన్‌వో 17 అంశాల సుస్థిరాభివృద్ధి సూచికలను ఉపయోగిస్తున్నారు. గత 70 ఏళ్ల ప్రగతిలో భారత్, చైనా లాంటి దేశాలు అల్పాదాయ దేశాల నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పరిణామం చెందాయి.

## భారతదేశ ఆర్థికాభివృద్ధి లక్షణాలు

- మన దేశంలోని సుమారు 46 కోట్ల మంది శ్రామికుల్లో సగం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో పనిచేస్తూ తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. మనం ఈ రంగాల్లో ఉత్పాదకతలో వెనుకబడి ఉన్నాం.
- 1951-1981 మధ్య 30 ఏళ్లపాటు జీడీపీ వృద్ధి రేటు 3.5% మాత్రమే ఉంది. 1981-2001 మధ్య 5.5%, 2001-2018 మధ్య సరాసరి 6.7% మాత్రమే సాధించగలిగాం.
- జనాభా పెరగడం వల్ల తలసరి ఆదాయం తక్కువగా ఉంది. పట్టణీకరణ, ఆధునికీకరణలో సేవల రంగం పాత్ర పెరుగుతుంది.
- దేశంలో అక్షరాస్యత 2011 నాటికి 74%కి పెరిగినప్పటికీ విద్యలో నాణ్యత లోపించింది. ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (GER) అమెరికా లాంటి దేశాల్లో 80% పైగా ఉండగా మన దేశంలో 25% మాత్రమే ఉంది.
- ప్రపంచంలో అత్యధిక యువ జనాభా మన దేశంలో ఉన్నప్పటికీ నిరుద్యోగిత రేటు అధికంగా ఉంది. కేవలం 3% విద్యార్థులు మాత్రమే వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్నారు. జపాన్, దక్షిణ కొరియా, చైనా దేశాల్లో ఇది 50%పైగా ఉంది.
- విస్తారమైన అడవులు, ఖనిజాలు, నదులు, సముద్ర తీరప్రాంతం ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో వెనుకబడి ఉన్నాం. ఇప్పటికీ మన దేశంలో 60% సాగు రుతుపవనాలపైనే ఆధారపడి ఉంది.
- భారత్ లాంటి దేశాల్లో మూలధన కల్పన తక్కువగా ఉండటం వల్ల అల్ప వృద్ధి రేటు, సహజవనరుల వినియోగం తక్కువగా ఉంటుంది. 1950-51లో దేశ జీడీపీలో పొదుపు 8.9% ఉండగా ఇటీవల 30%కి చేరింది. అయితే ఆ సమయంలో మూలధన నిష్పత్తి ఎక్కువగా ఉంది. మన దేశంలో 2012-13 నుంచి 2016-17 మధ్య 6.3 - 4.0 శాతానికి తగ్గింది. దేశంలో సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల నాణ్యత పెరిగేకొద్దీ మూలధన నిష్పత్తి తగ్గుతుంది. అమెరికా, జపాన్ దేశాల్లో ఈ నిష్పత్తి ఇంకా తక్కువగా ఉండటం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి సాధిస్తున్నారు.
- రంగరాజన్ కమిటీ ప్రకారం 2011-12 నాటికి భారత్‌లో 29.5% మంది పేదరిక గీత కింద ఉన్నారు అంటే పది మందిలో ముగ్గురు పేదవారే.
- గ్రామాల్లో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉండగా పట్టణాల్లో చదువుకున్న యువతలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకూ పెరుగుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం 2014-2019 కాలానికి భారతదేశంలో నిరుద్యోగిత రేటు 3.6%గా ఉంది. గతంలో కంటే నిరుద్యోగిత రేటు పెరగడం గమనార్హం.
- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ద్వంద్వ ఆర్థిక లక్షణాలు ఎక్కువ. పరస్పర విరుద్ధమైన అభివృద్ధి, సాంకేతిక పరిజ్ఞానం, డిమాండు స్థాయిలు దేశంలో కనిపిస్తాయి.

**ఉదా:** భారీయంత్రాలు వాడే పరిశ్రమలు - మానవ శ్రమతో కూడిన కుటీర పరిశ్రమలు.

- అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విదేశీ వ్యాపార లోటు సహజంగా ఉంటుంది. ఈ దేశాల్లో అవసరాలు ఎక్కువ. మన దేశం ప్రధానంగా ఆయిల్, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, బంగారం దిగుమతి చేసుకుంటుంది. ఎగుమతులు పెరుగుతున్నప్పటికీ మనం వ్యవసాయ, వస్త్ర, ముడి ఖనిజాల ఉత్పత్తులపైనే ఆధారపడుతున్నాం. దిగుమతుల కంటే ఎగుమతుల విలువ తక్కువగా ఉండటం వల్ల విదేశీ వ్యాపార ఖాతాలో లోటు ఉంటుంది. మానవాభివృద్ధి, సుస్థిరాభివృద్ధిలో మన దేశం మధ్య స్థాయి పనితీరును కనబరుస్తుంది.

## మాదిరి ప్రశ్నలు

**1.** 2018 నాటికి ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారతదేశ స్థానం?
1) 3  2) 2  3) 4  4) 6

**2.** అభివృద్ధి చెందుతున్న దేశం అంటే?
1) వెనుకబడిన దేశం 2) అభివృద్ధి చెందిన దేశం
3) వర్ధమాన దేశం
4) అభివృద్ధి తిరోగమన దేశం

**3.** ప్రపంచ దేశాలను వర్గీకరించడానికి ప్రపంచ బ్యాంక్ ఉపయోగించిన ప్రమాణం?
1) GNP per capita 2) GDP per capita
3) NNP per capita 4) GVA per capita

**4.** కిందివాటిలో అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాల్లో సరికానిది?
ఎ) తక్కువ తలసరి ఆదాయం
బి) తక్కువ పారిశ్రామికాభివృద్ధి
సి) తక్కువ పొదుపు డి) తక్కువ ఎగుమతులు
1) ఎ, బి 2) ఎ, సి 3) సి, డి 4) అన్నీ

**5.** రంగరాజన్ కమిటీ ప్రకారం 2011-12 నాటికి భారత్‌లో ఎంత శాతం మంది పేదరిక గీత కింద జీవిస్తున్నారు?
1) 29.5%  2) 27.5%
3) 30.5%  4) 39.5%

**6.** మన దేశంలో.....
1) జనసంఖ్య, మానవ వనరులు ఎక్కువ
2) జనసంఖ్య, మానవ వనరులు తక్కువ
3) జనసంఖ్య ఎక్కువ, మానవ వనరులు తక్కువ
4) జనసంఖ్య తక్కువ, మానవ వనరులు ఎక్కువ

**7.** అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విదేశీ వ్యాపార లోటుకు కారణం?
1) ఎగుమతులు లేకపోవడం
2) ఎగుమతులు చేయకపోవడం
3) ఎగుమతుల్లో నాణ్యత లోపించడం
4) ఎగుమతులు తక్కువగా ఉండటం

సమాధానాలు: 1-4 2-3 3-1 4-4 5-1 6-3 7-4.

# అభివృద్ధిని కొలిచేద్దాం ఇలా!

**ఒక దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని ఎలా తెలుసుకుంటారు? అందుకు కొన్ని కొలమానాలు ఉంటాయి. శస్త్రీయంగా ప్రగతిని లెక్కించ డానికి ఎన్నో అంశాలను పరిగణలోకి తీసుకుంటారు. వాటిని అభ్యర్థులు తెలుసుకోవాలి.**



## భారతదేశ ఆర్థికాభివృద్ధి

ఒక దేశ ఆర్థికాభివృద్ధి అనేది సంక్లిష్ట పునర్నిర్మాణ ప్రక్రియ. ఇది దీర్ఘకాలంలో ఆర్థికంగా, సామాజికంగా, సాంకేతికంగా, సంస్థాగతంగా సంభవించే మార్పులను తెలియజేస్తుంది. ప్రత్యేక వాతావరణ పరిస్థితులు, విభిన్న సామాజిక సాంస్కృతిక విలువలు కలిగి, అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో ఆర్థికాభివృద్ధి.. అనేక సవాళ్లు, ఒడుదొడుకులతో నిత్యం అనిశ్చితిగా ఉంటుంది. అందుకే అభివృద్ధిని ఏ మేరకు సాధించామో తెలుసుకోవడానికి ఒక కొలమానం అవసరం. దానికి శాస్త్రీయమైన హేతుబద్ధత ఉండి లెక్కించడానికి వీలుగా ఉండాలి.




రచయిత

డి. రామానుజులు

అసిస్టెంట్ ప్రొఫెసర్, IEA సభ్యులు


## ప్రత్యామ్నాయ కొలమానాలు

**ఆర్థిక సంక్షేమం (Economic Welfare):** జాతీయాదాయం, తలసరి ఆదాయాలు అభివృద్ధిని కొలవడంలో సంతృప్తికరంగా లేకపోవడంతో కొలిన్ క్లార్క్, కిండెల్ బర్గర్, డి. బ్రైట్ సింగ్ లాంటి ఆర్థికవేత్తలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారు.

- ప్రజల మధ్య ఆదాయ పంపిణీలో సమానత్వం, కొనుగోలు శక్తి పెరిగేలా ధరల స్థిరత్వాన్ని సాధించినప్పుడు ఆర్థిక సంక్షేమం ఉంటుందని వీరు అభిప్రాయపడ్డారు. అధిక ఆర్థిక సంక్షేమాన్ని అధిక అభివృద్ధికి చిహ్నంగా భావించారు. అయితే ఆర్థిక సంక్షేమం అనేది మానసికమైంది. దాన్ని కొలవలేం. ఇద్దరు వ్యక్తుల మధ్య సంక్షేమ భావన ఒకేవిధంగా ఉండదు. జాతీయాదాయ మార్పుల స్వభావాన్ని, ఉత్పత్తి సామాజిక వ్యయాన్ని అంచనా వేయడం చాలా కష్టం. ఆర్థిక సంక్షేమం అభివృద్ధికి కొలమానంగా ఆచరణలో సాధ్యం కాదని విమర్శలను ఎదుర్కొంది.

## అభివృద్ధి కొలమానాలు

అభివృద్ధితో పాటు దాని సమగ్ర కొలమానాలపై కూడా ఆర్థికవేత్తలు చర్చించారు. భారతదేశ ఆర్థిక పరిస్థితిపై పశ్చిమ దేశాలైన ఇంగ్లండ్, అమెరికా అభిప్రాయాల ప్రభావం ఎక్కువగా ఉంది. ముఖ్యమైన కొలమానాలు..

## స్థూల జాతీయోత్పత్తి

సంవత్సర కాలంలో ఒక దేశ ప్రజల ద్వారా ఉత్పత్తయిన అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువల మొత్తమే స్థూల జాతీయోత్పత్తి. ఇది ఆర్థిక విలువలను తెలియజేస్తుంది. దీనిలో నాలుగు అంశాలు ఉంటాయి. అవి:

1. ప్రజల వినియోగ వ్యయం (C)
2. సంస్థల పెట్టుబడి వ్యయం (I)
3. ప్రభుత్వ వ్యయం (G)
4. విదేశాల నుంచి వచ్చే ఆదాయం (Net foreign income)

$$GNP = C + I + G + \text{Net foreign income}$$

ప్రపంచంలో మొదటిసారిగా జాతీయాదాయాన్ని సైమన్ కుజ్నెట్ అనే అమెరికా ఆర్థికవేత్త శాస్త్రీయంగా అంచనా వేశారు. ఈయన స్థూల ఉత్పత్తిలో పెరుగుదల వల్ల ఆర్థిక నిర్మాణం, జీవనంలో మార్పులు సంభవిస్తా

**ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమీ**

యని తెలిపాడు. 'ఇది భవిష్యత్ పురోగతికి అవసరం. కానీ జాతీయాదాయ లెక్కల నుంచి ప్రజా సంక్షేమాన్ని గ్రహించలేం' అని స్పష్టం చేశారు.

★ వాస్తవ జాతీయాదాయ అంచనాలు ధరల్లో మార్పులను తెలియజేయవు. ఆదాయ అసమానతలు, జనాభాలో వచ్చే మార్పులు, వాతావరణ కాలుష్యం వల్ల కలిగే నష్టాల గురించి పేర్కొనదు. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసంఘటిత రంగం, నిరక్షరాస్యత, బ్లాక్ మార్కెటింగ్ ఎక్కువ. కాబట్టి ఏ రంగానికి సంబంధించైనా కచ్చితమైన లెక్కలు లభించవు.

★ జాతీయాదాయ పరంగా భారతదేశం 2.7 ట్రిలియన్ డాలర్ల మొత్తంతో ప్రపంచంలో ఆరో స్థానాన్ని పొందింది. సామాజిక, సాంకేతిక, మానవ మూలధనం లాంటి అంశాల్లో ఇప్పటికీ వెనుకబడి ఉంది. కాబట్టి ఇది సమగ్రమైన అభివృద్ధి కొలమానం అని చెప్పలేం.

## భౌతిక జీవన ప్రమాణ సూచిక

మోరీస్ డి మోరీస్ అనే శాస్త్రవేత్త ప్రజల ప్రాథమిక అవసరాల దృష్ట్యా ఈ కొలమానాన్ని రూపొందించారు. శిశు మరణాల రేటు, ఆయుఃప్రమాణం, అక్షరాస్యత లాంటి మూడు అంశాల సమాన భారాల సగటు ఆధారంగా ఈ సూచికను లెక్కిస్తారు.

విమర్శలు

- ఇది ప్రాథమిక అవసరాలను మాత్రమే లెక్కించే పరిమిత కొలమానం.
- దీనిలో చేర్చే అంశాల సంఖ్య పట్ల ఆర్థికవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు.
- ఈ సూచిక ఆర్థికాభివృద్ధిని విస్మరించింది. ఇది లేకుండా జీవన ప్రమాణాలు మెరుగుపడవు.
- భద్రత, న్యాయం, మానవ హక్కుల లాంటి సామాజిక, మానసిక అంశాల గురించి ఈ సూచిక పేర్కొనలేదు.

## వాస్తవ తలసరి ఆదాయం

ఒక దేశంలో జాతీయాదాయ పెరుగుదలపై జనాభా ప్రభావాన్ని పరిశీలిస్తూ అభివృద్ధిని గణించడానికి వాస్తవ తలసరి ఆదాయం ఉపకరిస్తుంది. మొత్తం జాతీయాదాయాన్ని జనసంఖ్యకు పంచినప్పుడు సగటున వచ్చే మొత్తాన్ని తలసరి ఆదాయం అంటారు.

$$\text{తలసరి ఆదాయం} = \frac{\text{మొత్తం జాతీయాదాయం}}{\text{మొత్తం జనాభా}}$$

సాధారణంగా తలసరి ఆదాయం పెరిగితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. తలసరి ఆదాయం పెరగకుండా జాతీయాదాయం మాత్రమే పెరగడం వల్ల ప్రయోజనం ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధిలో ప్రజల పాత్ర, వారి ఆదాయ స్థాయుల్లో మార్పులను తెలుపుతుంది. ప్రపంచ బ్యాంకు, ఐక్యరాజ్య సమితి లాంటి సంస్థలు కూడా తలసరి ఆదాయం ఆధారంగా దేశాలను అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలుగా వర్గీకరించి అధ్యయనం చేస్తున్నాయి. తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న దేశాలన్నీ అభివృద్ధి చెందిన దేశాలే. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నివేదిక ప్రకారం 2018 నాటికి ప్రపంచంలోని అయిదు అత్యధిక ధనవంత దేశాలు వరుసగా లక్సెంబర్గ్, మకావు, స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్. ఈ దేశాలు 75000 డాలర్లకు పైగా తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి. జాతీయాదాయ పరంగా అగ్ర దేశమైన అమెరికా 65000 డాలర్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. అయితే తలసరి ఆదాయం కూడా సరైన కొలమానం కాదని కొంతమంది ఆర్థికవేత్తలు విమర్శిస్తున్నారు.

విమర్శలు

- ఇది అసమగ్రమైన జాతీయాదాయ లెక్కలపై ఆధారపడి ఉందని, జనసంఖ్య పెరిగి తలసరి ఆదాయంలో మార్పు లేకపోయినా లేదా తగ్గినా అభివృద్ధి జరగలేదని చెప్పలేం.
- ఇది ప్రజల సగటు ఆదాయం మాత్రమే. అందరి ఆదాయం కాదు. ఆదాయ అసమానతలు, పంపిణీ గురించి తెలపదు.
- అనేక దశాబ్దాలుగా చేసిన ప్రయత్నాల వల్ల భారతదేశం జాతీయాదాయపరంగా ఆరో పెద్ద దేశంగా ఉన్నప్పటికీ తలసరి ఆదాయంలో 119వ స్థానంలో ఉంది. దీని ఆధారంగా మనదేశం అభివృద్ధిని సాధించలేదని చెప్పలేం. తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉన్న దేశాలతో పోల్చలేం. ఎందుకంటే అవి పరిమాణం, జనాభా పరంగా చిన్న దేశాలు. పరిశ్రమలు, వ్యాపారాలు, పర్యాటకం, బ్యాంకింగ్ లాంటి సేవల రంగాల నుంచి ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. అయితే మనదేశం ఇప్పటికీ 60% మేర రుతుపవనాలపై ఆధారపడుతున్న వ్యవసాయాధారిత దేశం.
- 1951తో పోల్చినప్పుడు మనదేశ తలసరి ఆదాయం పెరిగింది కానీ ఆదాయ అసమానతలు తీవ్రతరం అయ్యాయని ప్రభుత్వ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అయితే ఈ విషయాన్ని పెరిగిన తలసరి ఆదాయం తెలపదు.

## మానవాభివృద్ధే అంతిమ లక్ష్యం

1990లో యూఎన్‌డీపీ (United Nations Development Programme) వెలువరించిన మొదటి మానవాభివృద్ధి నివేదిక అభివృద్ధి ఆర్థికశాస్త్రం విధానాలు, కొలమానాల్లో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చింది. దీంతో పాలకులు, పరిశోధకులు, ప్రజల అభివృద్ధి ధోరణి మారిపోయింది. అప్పటివరకు అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి అని ప్రజల వస్తుసేవల పెరుగుదలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. కానీ ఉన్నత మానవ శ్రేయస్సు వైపు పురోగమించడమే మానవాభివృద్ధి అని, అదే నిజమైన అభివృద్ధి అని ఐక్యరాజ్యసమితి నివేదికలో నిర్వచించారు. అర్థశాస్త్ర చారిత్రక మేధోమథనం నుంచి అభివృద్ధి కొలమానాలకు ప్రత్యామ్నాయాల అన్వేషణ ఎప్పటి నుంచో జరుగుతోంది.

- క్రీ.పూ. 350లోనే అరిస్టాటిల్ "well being as something generated by our actions and not our belongings" అని అభిప్రాయపడ్డారు.
- 18వ శతాబ్దంలో జెర్మి బెంథామ్ ప్రయోజనవాదం వ్యక్తుల ప్రయోజనాల కలయికే సామాజిక ప్రయోజనంగా గుర్తించి the greatest happiness for the greatest number ను సూచించింది.
- 19వ శతాబ్దంలో మార్షల్ లాంటి నూతన సంప్రదాయ ఆర్థికవేత్తలు 'నెరవేర్చుకునే కోరికలు' అనే భావనను ప్రవేశపెట్టారు. "అపరిమితమైన కోరికలను నెరవేర్చే పరిమిత వనరులను అదనంగా సమకూర్చుకునే కొద్దీ వాటి నుంచి పొందే అదనపు ప్రయోజనం (Marginal Utility) క్షీణిస్తుంది" అని నిరూపించారు. కాబట్టి మిగులు వనరులు ధనికుల నుంచి పేదలకు చేరితే సాంఘిక ప్రయోజనం పెరుగుతుందని తీర్మానించారు. వీరు ఎక్కువగా వ్యక్తిగత ప్రయోజనం పైనే దృష్టి సారించారు.
- 20వ శతాబ్దంలో జాన్ రాల్స్ అనే తత్వవేత్త 'ఎ థియరీ ఆఫ్ జస్టిస్' (1971) అనే పుస్తకం ద్వారా ప్రజల మధ్య సమానత్వం, న్యాయం గురించి చర్చించడంతో అభివృద్ధిలో మానవత్వ కోణాన్ని జోడించినట్లయింది. ఇతడి సిద్ధాంతం ఆధారంగా అమర్త్యసేన్, మార్థానస్‌బామ్ (Martha Nussbaum) మానవ శ్రేయస్సుకు మానవ సామర్థ్యాలు అవసరమని నిర్ధారించారు. మానవాభివృద్ధి అనేది మనిషి ఏమి కలిగి ఉన్నాడు అనేదానిపై కాకుండా ఏమి చేయగలడు అనే విషయంపై ఆధారపడి ఉంటుందని, సామర్థ్యాలు మాత్రమే మనిషి సంపాదన, దాని వినియోగాన్ని నిర్ణయించి అతడి సాధికారతకు దారి తీస్తాయని వివరించారు. ఆదాయాభివృద్ధి కాదు మానవాభివృద్ధే అంతిమ లక్ష్యమని చెప్పారు.

జాతి, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా సర్వకాల సార్వజనీన విలువల ఆలంబనగా మహబూబ్-ఉల్-హక్ అనే పాకిస్థాన్ ఆర్థికవేత్త చొరవతో పాల్ స్ట్రీటెన్, ఫ్రాన్సిస్ స్టీవార్ట్, సుధీర్ ఆనంద్, మేఘనాథ్ దేశాయ్ లాంటి శాస్త్రవేత్తలు, మానవాభివృద్ధి సూచికను ప్రతిపాదించారు. అమర్త్యసేన్ సిద్ధాంతం దీనికి ఆధారం. 1990 నుంచి ఇది అమల్లోకి వచ్చింది.

మానవుల సామర్థ్యాన్ని పెంచే విద్య, ఆరోగ్యం, తలసరి ఆదాయాలను పరిగణనలోకి తీసుకొని మానవాభివృద్ధి సూచికను రూపొందించారు. అప్పటి నుంచి పరిపాలన అనేది ఆదాయ పెంపు కోసం కాకుండా ప్రజల శ్రేయస్సుకు కేంద్రీకృతంగా మారింది. ప్రపంచం దీన్ని జాతీయ, తలసరి ఆదాయాలకు ప్రత్యామ్నాయంగా గుర్తించింది.

# భవిష్యత్తుకు భరోసా.. ప్రణాళిక!

**దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధిపరచడం ప్రభుత్వం లక్ష్యం. అందుకోసమే స్వాతంత్ర్యానంతరం ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో ప్రణాళికలను అమలు చేశారు. పోటీ పరీక్షార్థులు ఆ ప్రణాళికల వివరాలు, వాటి విజయాలు - వైఫల్యాల గురించి తెలుసుకోవాలి.**


ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ ఎకానమీ


## ప్రణాళికా సంఘం

భారత ఆర్థిక ప్రగతి కోసం అనేక మార్గాలను అన్వేషించి మన రాజ్యాంగ, ఆర్థిక నిపుణులు 1951లో ప్రణాళికా వ్యవస్థను ఏర్పాటుచేశారు. అప్పటికే ప్రపంచం పెట్టుబడిదారి, కమ్యూనిస్ట్ దేశాలుగా విడిపోయింది. ఈ విధంగా రెండు భిన్న అభివృద్ధి మార్గాలతో పోటీ పడుతున్న సమయంలో వాటిని సమన్వయం చేస్తూ మిశ్రమ ఆర్థిక విధానాన్ని తీసుకొచ్చారు. 2015 జనవరి 1 నుంచి ప్రణాళికా సంఘం రద్దయి దాని స్థానంలో నీతిఆయోగ్ వచ్చింది. అయినప్పటికీ పంచవర్ష ప్రణాళికల జయాపజయాలు, అమలుతీరు ఆధారంగానే కొత్త ఆలోచనలు, వ్యూహాలను రూపొందిస్తున్నారు.







రచయిత

డి. రామానుజులు

అసిస్టెంట్ ప్రొఫెసర్


మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సుభాష్ చంద్రబోస్ లాంటి వారు ప్రణాళికలను సమర్థించగా, ఆచార్య మహలనోబిస్, ఆధునిక భారత రూపశిల్పి జవహర్‌లాల్ నెహ్రూ ప్రణాళికలను ప్రారంభించారు. ప్రణాళికలను రూపొందించి వాటి అమలుతీరును పరిశీలించి సలహాలు ఇవ్వడానికి 1950, మార్చి 15న మంత్రిమండలి తీర్మానంతో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటుచేశారు. ఇది రాజ్యాంగ సంస్థ కాదు. 1951 నుంచి 2017 మధ్య మొత్తం 12 పంచవర్ష ప్రణాళికలను అమలుచేశారు. 1966-69, 1990-92 మధ్య ప్రణాళికలకు విరామం ఏర్పడగా, 1978-80 మధ్య ఒక నిరంతర ప్రణాళికను అమలుచేశారు.



ప్లానింగ్ కమిషన్ సభ్యులు, అధికారులతో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ

### ప్రణాళికా సంఘం - పనితీరులో మార్పులు

1951 నుంచి 2015 మధ్య ప్రణాళికా సంఘం పనితీరును రెండు దశలుగా విభజించారు.

1. పూర్తి ప్రణాళికా ఆధిపత్య కాలం (1951-1991)
2. సరళ ప్రణాళికా కాలం (1991-2015)

### పూర్తి ప్రణాళికా ఆధిపత్య కాలం

- సామ్యవాద దేశమైన నాటి సోవియట్ రష్యా అమలుచేసిన ప్రణాళికలను ఆదర్శంగా తీసుకుని మన దేశంలో ప్రణాళికలను ప్రవేశపెట్టారు. దేశ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక స్వరూపం, స్వభావాలను మార్చి నిర్బంధ ప్రణాళిక స్థానంలో నిర్దేశిక, కేంద్రీకృత, ప్రజాస్వామ్య ప్రణాళికలు అమలుచేయడానికి ప్రయత్నించారు. ఈ కాలంలో నెహ్రూ - మహలనోబిస్ నమూనాను అమలుచేశారు.
- 1951 నాటికి అమెరికా, జపాన్ దేశాల్లో ఉన్నట్లు మన దేశంలో బలమైన ప్రైవేటు రంగం లేదు. మార్కెట్‌కు మన ఆర్థిక వెనుకబాటుతనాన్ని పరిష్కరించే సామర్థ్యం లేకపోవడంతో ప్రభుత్వ జోక్యం తప్పనిసరి అయ్యింది. సామ్రాజ్యవాద, వలస విధానం, ఆర్థిక దోపిడీల దృష్ట్యా విదేశీ వ్యాపారాలు, పెట్టుబడులపై నియంత్రణలు విధించి మన దేశాన్ని క్లోజ్డ్ ఎకానమీగా మార్చారు.
- ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక న్యాయం సాధించాల్సిన నేపథ్యంలో ప్రణాళికల రూపంలో ఒక బహిర్గత జోక్యం (External intervention) తీసుకొచ్చారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో లాభార్జన కంటే సామాజిక ప్రయోజనాలే ముఖ్యం.
- ప్రణాళికా సంఘం దేశానికంతటికీ ఒక దార్శనికత, దిశను అందించి ప్రగతిని సాధించడానికి ప్రయత్నించింది. కానీ మరోవైపు కేంద్రమే అన్నీ నిర్ణయిస్తుందని, ప్రణాళికా సంఘం రాష్ట్రాలపై పెత్తనం చేస్తూ వివక్ష చూపుతుందనే విమర్శలు ఎదుర్కొంది.

### సరళ ప్రణాళికా కాలం

- సోవియట్ రష్యా విచ్ఛిన్నం, మన దేశ అంతర్గత ఆర్థిక సంక్షోభం ప్రణాళికా స్వభావాన్ని ప్రభావితం చేశాయి. ప్రణాళికా యంత్రాంగం తన తీరును మార్చుకొని మార్కెట్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వగా ప్రభుత్వం తన పరిధిని తగ్గించుకుంది. ప్రభుత్వాలు ప్రజలు లేదా ప్రైవేటు రంగాల సౌకర్యాల కల్పనకే (facilitator not provider) పరిమితమయ్యాయి.

### ప్రణాళికల లక్ష్యాలు

ప్రణాళికా సంఘం దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరుచుకుంది.

- సాధ్యమైనంతవరకు ఉత్పత్తిని పెంచి తద్వారా జాతీయ తలసరి ఆదాయాలను పెంచడం.
- సంపూర్ణ ఉద్యోగిత, స్వయం సంవృద్ధిని సాధించడం.
- పేదరికాన్ని తొలగించి, ఆదాయ అసమానతలను తగ్గించడం.
- ఆధునికీకరణను చేపట్టడం.
- సమానత్వం, సమన్యాయాన్ని అందించి, శ్రమ దోపిడీని అరికట్టి సమసమాజాన్ని స్థాపించడం.
- సంతులిత, సుస్థిర వృద్ధిని సాధించడం.

ఈ లక్ష్యాలను సాధించడానికి ప్రతి ప్రణాళికలో అవసరాలను బట్టి ప్రాధాన్యతలను మార్చుకుంటూ ఆర్థిక, మానవ, సాంకేతిక, రాజకీయ, అంతర్జాతీయ ప్రతికూల పరిమితుల మధ్య ప్రయత్నాలు చేశారు. సామ్యవాద రీతి సమాజ స్థాపనే అంతిమ లక్ష్యంగా నిర్ణయించారు.

ఈ కాలంలో పి.వి.నరసింహా రావు - మన్మోహన్ సింగ్ అభివృద్ధి నమూనాను అమలుచేశారు.

- సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వ్యాప్తిలోకి వచ్చి అంతటా ప్రైవేటును అహ్వానిస్తున్న సందర్భంలో ప్రణాళికా సంఘం ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఇది తన స్వభావాన్ని మార్చుకొని కేంద్రీకృత ప్రణాళికా స్థానంలో వికేంద్రీకృత, సూచనాత్మక ప్రణాళికలను అమల్లోకి తెచ్చింది. రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, పౌర సమాజాలకు ప్రాధాన్యం ఇచ్చింది. లైసెన్స్/ పర్మిట్‌రాజ్‌ను వదులుకుంటూ క్రమంగా మార్కెట్ ఆధారిత బహిరంగ ఆర్థిక వ్యవస్థ (Open economy)గా పరిణామం చెందింది.
- అధికవృద్ధి రేటును సాధించడానికి అవసరమైన మూలధన కల్పన కోసం ప్రణాళికా సంఘం ఇచ్చే నిధులపైనే కాకుండా రాష్ట్రాలు స్వదేశీ, విదేశీ మార్కెట్ రుణాలు; విదేశీ పెట్టుబడులపై ఆధారపడ్డాయి. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల మధ్య పోటీ ఎక్కువై ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించాయి.
- 2002 నుంచి ఆర్థిక సంస్కరణలను మరింత బలోపేతం చేశారు. 2008 ప్రపంచ ఆర్థిక మాంద్యం వల్ల వృద్ధి రేటు తగ్గినా ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ముందు జాగ్రత్త చర్యలతో తక్కువ నష్టం వాటిల్లింది.

## విజయాలు

- ప్రణాళికా సంఘం అమలుచేసిన 12 ప్రణాళికల వల్ల భారత ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయి. 1951 నాటికి బ్రిటిష్ వలస విధాన దోపిడీ వల్ల స్వయంసంవృద్ధి సంస్కృతి దెబ్బతిని ఇతరులపై ఆధారపడే దుస్థితికి చేరింది.
- ప్రణాళికల ప్రారంభ రోజులతో పోల్చితే ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉంది.
- భారతదేశం 3.5%కి మించి జీడీపీ వృద్ధి రేటును సాధించలేదని విమర్శలకు గురవుతున్న సమయంలో ఆచార్య రాజ్ కృష్ణ దీన్ని హిందూ వృద్ధి రేటుగా పేర్కొన్నారు. ప్రణాళిక సంఘం ఆర్థికవేత్తలు, పాలకులు తీసుకున్న చర్యల వల్ల 1980 తర్వాత 5.5%, 1991 తర్వాత 6.5%, 2012-17 మధ్య కాలంలో దాదాపు 8% వృద్ధిని సాధించాం. ఫలితంగా దేశ తలసరి ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.
- 1951 వరకు ఉన్న 50 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని 2015 నాటికి 251 మి.ట.కు పెంచగలిగాం. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవాల ఫలితంగానే ఈ అభివృద్ధి సాధ్యమైంది. మిగులు నిల్వలు నిర్వహించి వాటిని ఎగుమతి చేస్తూ స్వయంసంవృద్ధిని సాధించారు.
- కరవు కాటకాలను ఎదుర్కొని తాగునీరు, సాగునీరు వసతుల కోసం భారీ నీటిపారుదల ప్రాజెక్టులైన నర్మద, భాక్రానంగల్, హీరాకుడ్, నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్‌లను నిర్మించారు.
- కలరా, మశూచి లాంటి అంటువ్యాధుల నిర్మూలనకు ప్రణళికాబద్ధంగా ముందస్తు నివారణా చర్యలు చేపట్టారు. సార్వజనీన టీకాలు, మాతా - శిశు సంరక్షణ, పౌష్టికాహార పథకాల వల్ల మానవ సగటు జీవన ప్రమాణ కాలం పెరిగింది. పల్స్‌పోలియో లాంటి కార్యక్రమాల ద్వారా పోలియో రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు లభించింది.
- బ్రిటిష్‌వారు భారతదేశాన్ని ముడిపదార్థాలు సరఫరా చేసే దేశంగా మార్చి పారిశ్రామికంగా దెబ్బతీశారు. మౌలిక పరిశ్రమలు, రవాణా పరికరాలు, భారీ ఇంజినీరింగ్ వస్తువులు, విద్యుత్ సామగ్రి లాంటి మూలధన వస్తువులను దిగుమతి చేసుకునే స్థితి నుంచి పారిశ్రామికంగా అభివృద్ధి చెందాం. ఓఎన్‌జీసీ, బీహెచ్‌ఈఎల్, ఈసీఐఎల్, బీడీఎల్, ఎన్‌టీపీసీ, సెయిల్ లాంటి మహారత్న, నవరత్న కంపెనీలు బహుళజాతి సంస్థలతో పోటీ పడి ఎగుమతి చేయగలిగే స్థితికి చేరుకున్నాయి.



- 1991 నుంచి ఆచరిస్తున్న సరళ ఆర్థిక విధానాల వల్ల ప్రైవేట్ రంగం బలపడి స్వదేశీ, విదేశాల్లోనూ తమ ఉత్పత్తులతో మార్కెట్లను ఆకర్షించి లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ విదేశీమారక ద్రవ్యాన్ని అందిస్తుంది.

**ఉదా:** టాటా, హిందూజా, రిలయన్స్, ఇన్ఫోసిస్, మహింద్రా, విప్రో, జీఎమ్ఆర్.

- అవస్థాపనా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చి 2015 నాటికి సుమారు 80 వేల కి.మీ. జాతీయ రహదారులు, 62000 కి.మీ. పొడవుతో ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రైల్వే వ్యవస్థను నిర్మించారు. లక్షాయాభై వేల పోస్టాఫీసులతో మొదటి స్థానంలో, ఒక బిలియన్ టెలిఫోన్ ఖాతాదారులతో రెండో పెద్ద మార్కెట్‌గా అవతరించింది. విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో మూడో పెద్ద దేశంగా సుమారు 85% గృహాలకు విద్యుత్‌ను అందించగలుగుతున్నాం.
- శాస్త్ర సాంకేతిక అభివృద్ధికి అవసరమైన నిధులు, అనేక పరిశోధనా సంస్థలు (ఐఐటీ, ఐకార్, సీసీఎమ్‌బీ, ఇస్రో, డీఆర్‌డీవో) ఏర్పాటు చేయడం వల్ల మంగళ్‌యాన్, చంద్రయాన్ ప్రయోగాలు సాధ్యమవుతున్నాయి. విదేశీ ఉపగ్రహాలను సైతం రోదసిలోకి పంపి ఆదాయాన్ని ఆర్జిస్తున్నాం. రక్షణ రంగంలో అగ్రదేశాలకు దీటుగా బాలిస్టిక్ క్షిపణులు, అణు పరిజ్ఞానం, సూపర్ కంప్యూటర్లను సొంతంగా తయారుచేసుకోగలుగుతున్నాం.
- స్తబ్దంగా ఉన్న వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను ఆధునిక సేవల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో ప్రణాళికా సంఘం ఎంతో కృషి చేసింది.

# భారతదేశ ప్రణాళికలు

## ప్రణాళికా సంఘం

- దీనిని 1950 మార్చి 15న ఏర్పాటు చేశారు
- ఇది రాజ్యాంగేతర సంస్థ
- ఇది ఒక సలహా సంస్థ
- ప్రధానమంత్రి అధ్యక్షత వహిస్తారు.
- దీనికి ఒక ఉపాధ్యక్షుడు ఉంటారు.
- ప్రణాళికా సంఘం మొదటి ఉపాధ్యక్షుడు - గుల్జారీలాల్ నందా
- చివరి ఉపాధ్యక్షుడు - మాంటేంగ్‌సింగ్ అహ్లూవాలియా
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా పనిచేసిన మొదటి తెలుగు వ్యక్తి - పి.వి.నరసింహారావు
- ఆదేశిక సూత్రాల్లోని 39వ నిబంధన ప్రకారం ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు.
- దీని కార్యాలయాన్ని 'యోజన భవన్'గా పిలుస్తారు.
- ప్రణాళికా సంఘం ప్రచురించే పత్రిక పేరు 'యోజన'
- కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం, ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది.

## భారతదేశ పంచవర్ష ప్రణాళికలు

- ఒక నిర్ణీత కాలవ్యవధిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నియంత్రించడాన్నే ఆర్థిక ప్రణాళికా విధానంగా చెప్పవచ్చు
- ఆర్థిక ప్రణాళిక విధానంలో వివిధ లక్ష్యాలు వివిధ దేశాల్లో కాలానుగుణంగా మారుతూ ఉంటాయి.
- భారతదేశానికి ప్రణాళికలు అవసరం అని మొదటగా పేర్కొన్నవారు - మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**గ్రూప్స్ ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమీ**

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య 1934లో 'ఎ ప్లాన్డ్ ఎకానమి ఫర్ ఇండియా' అనే గ్రంథాన్ని రాశారు.
- ఈయనను 'భారత ప్రణాళిక పిత' అని పిలుస్తారు.
- భారతదేశానికి ప్రణాళికలు అవసరమని పేర్కొన్న మొదటి జాతీయ నాయకుడు - సుభాష్ చంద్రబోస్
- భారతదేశంలో ఇప్పటివరకు 11 ప్రణాళికలు పూర్తయ్యాయి. ప్రస్తుతం 12వ ప్రణాళిక అమల్లో ఉంది.

## నీతి ఆయోగ్ (భారత జాతీయ పరివర్తన సంస్థ)

- 2015 జనవరి 1 నుంచి ఇది అమల్లోకి వచ్చింది
- ప్రధానమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు
- దీనికి ఉపాధ్యక్షుడు ఉంటారు.
- ప్రస్తుత ఉపాధ్యక్షుడు అరవింద్ పనగారియా
- ఉపాధ్యక్షుడిని ప్రధానమంత్రి నియమిస్తారు.
- దీనికి ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఒ) ఉంటారు.
- ప్రస్తుత సిఇఒ - అమితాబ్ కాంత
- మొదటి సిఇఒ - సింధుశ్రీ ఖుల్లార్
- ఇందులో అయిదుగురు శాశ్వత సభ్యులు ఉంటారు. ప్రస్తుతం ముగ్గుర్ని నియమించారు. వారు వి.కె. సారస్వత్, బిబెక్ డెబ్రాయ్, రమేష్ చందా
- ఇందులో నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారు. వారు కేంద్ర హోంశాఖ మంత్రి, కేంద్ర రైల్వేశాఖ మంత్రి, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి. వీరందరినీ ప్రధాని నియమిస్తారు.
- నీతి ఆయోగ్‌లో ముగ్గురు కేంద్ర మంత్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. వారు కేంద్ర రవాణా శాఖ మంత్రి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి.
- ఇందులో ఇద్దరు పాక్షిక స్థాయి సభ్యులు ఉంటారు.
- నీతి ఆయోగ్‌కు గవర్నింగ్ కౌన్సిల్ ఉంటుంది. దీనిలో 29 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు.
- నీతి ఆయోగ్‌కు రీజినల్ కౌన్సిల్ ఉంటుంది. ఇందులో ముఖ్యమంత్రి, గవర్నర్ సభ్యులుగా ఉంటారు.
- నీతి ఆయోగ్ నినాదం: 'శక్తిమంతమైన రాష్ట్రాలతోనే శక్తిమంతమైన దేశం'

## జాతీయాభివృద్ధి మండలి (ఎన్‌డిసి)

- దీనిని 1952 ఆగస్టు 6న ఏర్పాటు చేశారు
- ఇది కూడా రాజ్యాంగేతర సంస్థనే
- ప్రధాని ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు
- ప్రణాళికలను ఆమోదిస్తుంది
- ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర క్యాబినేట్ మంత్రులు సభ్యులుగా ఉంటారు.



రాయల రాధాకృష్ణ

## భారత ప్రణాళిక లక్ష్యాలు

- జాతీయ, తలసరి ఆదాయ వృద్ధి రేట్లు పెంచడం
- పేదరికాన్ని నిర్మూలించడం
- సంపూర్ణ ఉద్యోగిత కల్పించడం
- ఆదాయ అసమానతలను తగ్గించడం
- సామాజిక న్యాయంతో కూడిన శీఘ్రవృద్ధి సాధించడం
- సంతులిత ప్రాంతీయాభివృద్ధిని సాధించడం
- వివిధ రంగాల ఉత్పాదకతని పెంచడం
- ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచడం




### భారత ప్రణాళికల ప్రాధాన్యం

| ప్రణాళిక | కాలం | ప్రాధాన్యం |
|---|---|---|
| మొదటిది | 1951-56 | వ్యవసాయ రంగం |
| రెండోది | 1956-61 | భారీ పారిశ్రామిక రంగం |
| మూడోది | 1961-66 | ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి |
| వార్షిక ప్రణాళిక | 1966-69 | ప్రణాళిక విరామం |
| నాలుగోది | 1969-74 | ఆర్థిక స్వావలంబన |
| అయిదోది | 1974-79 (1978లో రద్దయింది) | పేదరిక నిర్మూలన |
| నిరంతర ప్రణాళిక | 1978-80 | చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యం |
| ఆరోది | 1980-85 | లాభదాయక ఉపాధి కల్పన |
| ఏడోది | 1985-90 | ఆహారం, పని, ఉత్పాదకత పెంచడం |
| వార్షిక ప్రణాళిక | 1990-92 | ప్రణాళిక విరామం |
| ఎనిమిదోది | 1992-97 | మానవ వనరుల అభివృద్ధి |
| తొమ్మిదోది | 1997-2002 | సాంఘిక న్యాయంతో ఆర్థికవృద్ధి |
| పదోది | 2002-2007 | సమానత్వం, సాంఘిక న్యాయం, జన నాణ్యత పెంచడం |
| పదకొండోది | 2007-2012 | సమ్మిళిత వృద్ధి, సత్వర ప్రగతి |
| పన్నెండోది | 2012-2017 | సమ్మిళితవృద్ధి కొనసాగించగలిగే అభివృద్ధి |

## భారతదేశంలో వివిధ ప్రణాళిక వృద్ధి రేట్లు

| ప్రణాళిక | లక్ష్యం (శాతం) | సాధించిన వృద్ధి రేటు(శాతం) |
|---|---|---|
| మొదటిది | 2.1 | 3.6 |
| రెండోది | 4.5 | 4.1 |
| మూడోది | 5.6 | 2.8 |
| నాలుగోది | 5.7 | 3.3 |
| అయిదోది | 4.4 | 4.8 |
| ఆరోది | 5.2 | 5.7 |
| ఏడోది | 5 | 6 |
| ఎనిమిదోది | 5.6 | 6.8 |
| తొమ్మిదోది | 6.5 | 5.4 |
| పదోది | 8.0 | 7.8 |
| పదకొండోది | 8.1 | 7.9 |
| పన్నెండోది | 8.0 | - |

## ప్రణాళిక కేటాయింపులు

| ప్రణాళిక | కేటాయింపులు (రూ.) |
|---|---|
| మొదటిది | 1960కోట్లు |
| రెండోది | 4,600కోట్లు |
| మూడోది | 8,580కోట్లు |
| నాలుగోది | 15,900కోట్లు |
| అయిదోది | 39,430కోట్లు |
| ఆరోది | 1,09,290కోట్లు |
| ఏడోది | 2,18,730కోట్లు |
| ఎనిమిదోది | 4,85,460కోట్లు |
| తొమ్మిదోది | 8,59,200కోట్లు |
| పదోది | 15,25,639కోట్లు |
| పదకొండోది | 36,44,718కోట్లు |

## భారతదేశంలో ప్రణాళికల ద్రవ్య వనరులు

అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయడానికి కావాల్సిన వనరులను ప్రభుత్వం పన్ను వసూళ్లు, పొదుపు మొత్తాలు, అంతర్గత రుణాలు, విదేశీ రుణాలు వంటి వాటిద్వారా సమీకరించాల్సి ఉంటుంది. ఈ మొత్తం సరిపోని పక్షంలో ప్రభుత్వం లోటు ద్రవ్య విధానం ద్వారా ద్రవ్యాన్ని సమకూర్చుకుంటుంది. ప్రభుత్వానికి అందుబాటులో ఉండే ద్రవ్యపరమైన ఆధారాలను ముఖ్యంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. దేశీయ బడ్జెట్ వనరులు 2. విదేశీ వనరులు 3. లోటు ద్రవ్య విధానం

## దేశీయ బడ్జెట్ వనరులు

ప్రభుత్వం దేశంలో సమీకరించిన నిధులనే దేశీయ వనరులుగా పరిగణిస్తారు.

1. ప్రస్తుత రాబడి నుంచి వచ్చే మిగులు
2. ప్రభుత్వ సంస్థల వాటా
3. దేశీయంగా ఉండే ప్రైవేట్ పొదుపు
4. అదనపు పన్నుల ఆదాయం
5. ప్రభుత్వ సంస్థల నుంచి వచ్చే అదనపు ఆదాయం

## విదేశీ వనరులు

1. విదేశీ రుణాలు
2. విదేశీ గ్రాంట్లు
3. ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ నుంచి వచ్చే రుణాలు

## లోటు ద్రవ్య విధానం

- ఆర్‌బిఐ ద్వారా అదనపు కరెన్సీని జారీచేసి రుణం పొందడం

| ప్రణాళిక | దేశీయ వనరులు | విదేశీ వనరులు | లోటు విత్తం |
|---|---|---|---|
| మొదటిది | 73% | 10% | 17% |
| రెండోది | 56% | 24% | 20% |
| మూడోది | 59% | 28% | 13% |
| నాలుగోది | 74% | 13% | 13% |
| అయిదోది | 82% | 15% | 3% |
| ఆరోది | 78% | 8% | 14% |
| ఏడోది | 75% | 9% | 16% |
| ఎనిమిదోది | 86% | 5% | 9% |
| తొమ్మిదోది | 94% | 6% | - |
| పదోది | 100% | - | - |

## స్వాతంత్ర్యానికి పూర్వం ప్రణాళికల కోసం జరిగిన కృషి

- భారతదేశానికి ప్రణాళికలు అవసరమని పేర్కొన్న మొదటి వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య
- 1938లో భారత జాతీయ కాంగ్రెస్, నెహ్రూ నేతృత్వంలో భారత జాతీయ ప్రణాళిక కమిటీని నియమించింది
- 1943లో బొంబాయికి చెందిన ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు బోంబే ప్రణాళికకు రూపకల్పన చేశారు.
- 1944లో శ్రీమన్ నారాయణ్ అగర్వాల్ గాంధేయన్ ప్రణాళికను రూపొందించారు.
- 1945లో ఎంఎన్ రాయ్ ప్రజా ప్రణాళికను రూపొందించారు.
- 1944లో ఆర్థిక వ్యవస్థకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక& అభివృద్ధి శాఖను ఏర్పాటు చేసింది. స్వాతంత్ర్యానంతరం 1950లో జయప్రకాశ్ నారాయణ్ సర్వోదయ ప్రణాళికను రూపొందించారు.

**ప్రణాళిక సంఘం - నీతి ఆయోగ్ మధ్య వ్యత్యాసాలు**

## ప్రణాళిక సంఘం

1. ప్రణాళిక సంఘంలో ఎనిమిది మంది పూర్తికాల సభ్యులు ఉంటారు
2. రాష్ట్రాలకు నిధులను కేటాయించే అధికారం నేరుగా ప్రణాళిక సంఘానికే ఉంది
3. ఇందులో రాష్ట్రాల పాత్ర కేవలం సమావేశాలకు మాత్రమే పరిమితం. రాష్ట్రాలకు ఎటువంటి అధికారాలు ఉండవు.
4. కేంద్రీకృత విధానాన్ని పోలి ఉంటుంది
5. ప్రణాళిక సంఘంలో ప్రాంతీయ మండళ్లు లేవు
6. ఇందులో పాక్షిక కాల సభ్యులు ఉంటారు.
7. ప్రణాళిక రచనలో కేంద్ర ప్రభుత్వానికే అధిక ప్రాధాన్యాన్ని ఇస్తుంది

## నీతి ఆయోగ్

1. నీతి ఆయోగ్‌లో అయిదుగురు పూర్తికాల సభ్యులు ఉంటారు. ప్రస్తుతం ముగ్గుర్ని నియమించారు
2. నిధుల్ని కేటాయించే అధికారం ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఉంది
3. ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి రాష్ట్రాలకు భాగస్వామ్యం ఉంటుంది
4. నీతి ఆయోగ్ వికేంద్రీకృత విధానాన్ని పోలి ఉంటుంది
5. నీతి ఆయోగ్ కింద కొన్ని రాష్ట్రాలకు/ ప్రాంతాలకు కలిపి ప్రాంతీయ మండళ్లు ఏర్పాటు చేస్తారు
6. ఇందులో పాక్షిక కాల సభ్యులను నియమిస్తారు
7. రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రణాళిక రచనలో భాగస్వామ్యం ఉంటుంది.




## ప్రణాళిక వ్యయంలో ప్రభుత్వ / ప్రైవేట్ రంగాల వాటా

| ప్రణాళికలు | ప్రభుత్వ రంగం | ప్రైవేట్ రంగం |
|---|---|---|
| మొదటిది | 54% | 46% |
| రెండోది | 61% | 39% |
| మూడోది | 65% | 35% |
| నాలుగోది | 64% | 36% |
| అయిదోది | 70% | 30% |
| ఆరోది | 61% | 39% |
| ఏడోది | 52% | 48% |
| ఎనిమిదోది | 50% | 50% |
| తొమ్మిదోది | 48% | 52% |
| పదోది | 33% | 67% |
| పదకొండోది | 23% | 77% |

# ప్రణాళికల నుంచి నీతి ఆయోగ్ వరకు..

## పంచవర్ష ప్రణాళికలు - పరిణామ క్రమం

- ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ అధికంగా ఆదాయం తోపాటు వస్తు, సేవలు పొందుతూ మానవులు తమ కోరికలను సంతృప్తి పరచుకొనే ప్రక్రియ అన్ని నాగరికతల్లో కనిపిస్తుంది.
- మన దేశంలో కూడా స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి అనేక మార్గాలను అన్వేషించారు.
- వందల సంవత్సరాల కృషితో అగ్ర రాజ్యంగా అవతరించిన అమెరికా ప్రగతి కంటే కొన్నేళ్ల ప్రణాళికా యుత విధానాన్ని అవలంబించి అగ్ర రాజ్యంగా ఎదిగిన రష్యా ఆర్థిక విధానాలు నెహ్రూ వంటి నేతలను ప్రభావితం చేశాయి.
- 1776లో ఆర్థికశాస్త్ర పితామహుడైన ఆడం స్మిత్ వ్యక్తి గతంగా, ప్రైవేట్ రంగం ద్వారానే మెరుగైన ఆర్థిక పరిస్థితులు ఏర్పడతాయని, ప్రభుత్వ జోక్యం తక్కువగా ఉండాలని సూచించారు.
- జె.ఎం.కీన్స్ వంటి ఆర్థిక వేత్తలు ప్రభుత్వ రంగ పాత్రను సమర్థించే ఆర్థిక విధానాలను ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు.
- అయితే 1929 నాటి ఆర్థిక మాంద్యం, కీన్స్ సూచనలు, ప్రపంచ యుద్ధాలు, బ్రిటిషర్ల నుంచి అనేక దేశాలకు స్వాతంత్ర్యం లభించడం, రష్యా ప్రణాళికలు వంటివి మన దేశంలో ప్రభావం చూపాయి. దీనితో ప్రణాళిక సంఘం ఏర్పాటు, పంచవర్ష ప్రణాళికల రూపకల్పన ఆరంభమైంది.

## ప్రణాళికలు - వివరణ

- ఒక దేశంలోని సమస్యలను, ప్రాధాన్యతలను గుర్తించి వాటికి పరిష్కారాలను సూచిస్తూ తగిన విధంగా ఆర్థిక వనరులను కేటాయించే ప్రక్రియనే ప్రణాళికగా పేర్కొంటారు.
- మన దేశంలో ప్రతి అయిదేళ్లకు ఓసారి నిర్వహించే ఈ ప్రక్రియనే పంచవర్ష ప్రణాళిక అంటారు.
- రష్యా వంటి దేశాల్లో ఈ ప్రణాళిక ప్రక్రియను 20 ఏళ్లకోసారి చేపడతారు. దీనినే దీర్ఘదర్శి ప్రణాళిక అంటారు.
- ప్రణాళికలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ విభాగమైన ప్రణాళిక సంఘం ఆధారంగా పనిచేస్తాయి. అందుకే వీటిని కేంద్రీకృత ప్రణాళికలు అని కూడా అంటారు.
- 1991లో మన దేశంలో వచ్చిన నూతన ఆర్థిక విధానాలైన సరళీకరణ - ప్రపంచీకరణ - ప్రైవేటీకరణ తరవాత సంచలనాత్మక ప్రణాళికా విధానం అమల్లోకి వచ్చింది. ఇందులో ప్రభుత్వ పాత్ర తగ్గి ప్రైవేట్ రంగం పాత్ర పెరుగుతుంది.
- 2015 జనవరి 1 నుంచి 'నీతి ఆయోగ్' సంస్థ ప్రారంభమైన తరవాత మనదేశంలో ప్రణాళికా విధానం పూర్తిగా రద్దయినట్లు చెప్పవచ్చు. 12వ పంచవర్ష ప్రణాళికనే చివరిది.
- ఇటీవల నీతి ఆయోగ్ ప్రకటనల ద్వారా 3, 7, 15 సంవత్సరాల కోసం నూతన ఆర్థిక అజెండాకు వ్యూహ రచన జరుగుతున్నట్లు తెలుస్తోంది.
- ఈ సందర్భంలో వివిధ పంచవర్ష ప్రణాళికా కాలాల్లోని లక్ష్యాలు, విజయాలకు సంబంధించిన సమగ్ర విశ్లేషణపై అవగాహన అందరికీ అత్యవసరం.
- వివిధ పంచవర్ష ప్రణాళికల్లో పలు ఆర్థిక, సామాజిక లక్ష్యాలను సాధించే ప్రయత్నం చేశారు. వీటిలో కొన్ని ప్రధానాంశాలు.....
  - అధికంగా, వేగంగా ఆర్థిక వృద్ధి సాధించడం
  - తలసరి ఆదాయాలు పెంచడం
  - ఎక్కువగా ఉద్యోగావకాశాలు కల్పించడం
  - పేదరికాన్ని తగ్గించడం
  - అవస్థాపనా సౌకర్యాలు పెంచడం
  - సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడం
  - సమ్మిళిత వృద్ధి సాధించడం
  - స్వయం సమృద్ధి సాధించడం
  - ప్రజల జీవన నాణ్యత పెంచడం
- ఈ లక్ష్యాల్లో వృద్ధి రేటు, తలసరి ఆదాయం, పేదరికం, నిరుద్యోగం, అవస్థాపనా సౌకర్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలైన వాటిని ఆర్థిక లక్ష్యాలు అని వ్యవహరిస్తారు.



**ఏపీపీఎస్సీ ప్రత్యేకం**

**ఎకానమీ**

- సమ్మిళిత వృద్ధి, స్వయం సమృద్ధి, జీవన నాణ్యత మొదలైన వాటిని సామాజిక లక్ష్యాలు అని వ్యవహరిస్తారు.
- ఈ లక్ష్యాలను సాధించే క్రమంలో అవసరమైన ఆర్థిక వనరులను పన్నులు, పొదుపు, అప్పులు, పెట్టుబడుల రూపంలో సమీకరించి అప్రోచ్ పేపర్, మిడ్ టర్మ్ రివ్యూ ఆధారంగా బేరీజు వేసుకొని ప్రణాళికలను అమలు చేస్తారు.
- ఈ విధంగా మనదేశంలో పలు పంచవర్ష ప్రణాళికల కాలంలో లక్ష్యాలు ఏర్పరచుకొని విజయాలు సాధించారు.

## సామాజిక లక్ష్యాలు - వివరణ

- అయిదో పంచవర్ష ప్రణాళికా కాలం నుంచి ప్రత్యేకంగా సామాజిక లక్ష్యాల సాధనకు ప్రాధాన్యమిచ్చారు. వీటిలో సమానత్వం, సాంఘిక న్యాయం, జన నాణ్యత, సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి మొదలైన అంశాలు ఉన్నాయి.
- మొదటి నాలుగు ప్రణాళికల్లో ఆర్థిక లక్ష్యాలకు, ట్రికిల్ డౌన్ వ్యూహానికి (దేశం అభివృద్ధి చెందితే అందరూ అభివృద్ధి ఫలాలు సాధిస్తారు అనే భావన) ప్రత్యేక స్థానమిచ్చారు.
- అయితే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తున్నప్పటికీ సమాజంలో అనేకమంది సమస్యలతో సతమతమవడం గమనించిన ప్రభుత్వాలు 'టార్గెట్ బేస్డ్ అప్రోచ్' విధానాన్ని తీసుకొచ్చారు. దేశాభివృద్ధి వ్యూహాలతోపాటు వ్యక్తిగతంగా వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడమే ఈ విధాన లక్ష్యం.

**జన నాణ్యత:** ప్రజల విద్య, వైద్య సంబంధిత అంశాలపై ప్రధానంగా దృష్టి సారించడంతోపాటు వాటిపై అవగాహన కల్పించడం

**సమ్మిళిత వృద్ధి:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య అసమానతలు లేకుండా ఆర్థిక వృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం

- వివిధ ప్రాంతాలు, కులాలు, మతాలు, వర్గాలు, మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు, విభిన్న ప్రతిభా వంతులు, ట్రాన్స్‌జెండర్లతోపాటు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్న వారిని కూడా దేశాభివృద్ధి పథంలోకి తీసుకు రావడం

**సుస్థిర అభివృద్ధి:** ప్రస్తుత తరం ప్రజలు తమ అవసరాలను తీర్చుకొనే క్రమంలో భవిష్యత్ తరాల అవసరాలకు, పర్యావరణ అంశాలకు ప్రాధాన్యత ఇచ్చే అభివృద్ధి వ్యూహం

- ఈ విశ్లేషణ ప్రకారం విద్య, వైద్యం, పర్యావరణ అంశాలు, విభిన్న రకాల ప్రజల భాగస్వామ్యం కోసం చేపట్టిన పథకాలు మొదలైన వాటిని సామాజిక లక్ష్యాల విభాగంలో పరిశీలించాలి.




బి. శ్రీనివాసరావు

సబ్జెక్టు నిపుణులు


## ఆర్థిక లక్ష్యాలు - వివరణ

- వ్యవసాయం (ప్రాథమిక రంగం), పరిశ్రమలు (ద్వితీయ రంగం), సేవలు, అవస్థాపన సౌకర్యాలు (తృతీయ రంగం) మొదలైనవాటిని కలిపి ఆర్థిక వ్యవస్థ అని నిర్వచిస్తారు.
- ఎక్కువగా వస్తువులను, సేవలను ఈ ఆర్థిక వ్యవస్థ నుంచి పొందడాన్ని ఆర్థిక వృద్ధి అని పిలుస్తారు.
- ఈ ఆర్థిక వృద్ధి క్రమంగా పెరుగుతున్నపుడు ఆర్థిక లక్ష్యాలైన అధిక తలసరి ఆదాయ కల్పన, ఉపాధి కల్పన, స్వయం సమృద్ధి (విదేశాలపై తక్కువగా ఆధారపడడం), ఆర్థిక వ్యవస్థ సామర్థ్యం పెరుగుదల (అవస్థాపనా సౌకర్యాలు మెరుగవడం) వంటివి సాధ్యమౌతాయి.
- ఇలా కాని పరిస్థితుల్లో పేదరికం, అసమానతలు, నిరుద్యోగం, కాలుష్యం, దిగుమతులు పెరుగుతాయి.
- ఈ విశ్లేషణ ప్రకారం వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ఎక్కువ వస్తు, సేవల ఉత్పత్తి, విదేశాలపై ఎక్కువగా ఆధారపడకుండా సాధించామా లేదా అనేది ఒక ప్రధాన విశ్లేషణ అవుతుంది.
- పేదరికం, నిరుద్యోగం, అసమానతలు, కాలుష్యం వంటివి తగ్గాయా లేదా అనేది మరో ముఖ్య పరిశీలనా అంశమౌతుంది.
- వివిధ సామాజిక, ఆర్థిక లక్ష్యాల సాధన కోసం కొన్ని పథకాలు, విధానాలు చేపట్టారు.

## ఆర్థిక లక్ష్యాలు

| అంశం | విధానాలు |
|---|---|
| 1. వ్యవసాయం | హరిత విప్లవం, బ్యాంకుల జాతీయీకరణ, మద్దతు ధరల విధానం |
| 2. పరిశ్రమలు | భారీ పరిశ్రమల అభివృద్ధి |
| 3. ఆర్థిక వ్యవస్థ సామర్థ్యం పెంపు | అవస్థాపనా సౌకర్యాల కల్పన (రోడ్లు, విద్యుత్, నీరు)<br>1991 - సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ - నూతన ఆర్థిక విధానాలు |
| 4. ఆర్థిక స్వావలంబన | ఎగుమతులకు ప్రోత్సాహం<br>సాంకేతిక రంగ అభివృద్ధి |
| 5. పేదరికం, నిరుద్యోగం నిర్మూలన | భూ సంస్కరణలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ట్రైసెమ్, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం, డ్వాక్రా మొదలైనవి. |

## సామాజిక లక్ష్యాలు

1. విద్య, వైద్యం:
   పెరుగుతున్న కేటాయింపులు
2. సమ్మిళిత వృద్ధి, సామాజిక న్యాయం, పర్యావరణం:
   - సమగ్ర గ్రామీణాభి వృద్ధి పథకం -1980
   - నెహ్రూ రోజ్‌గార్ యోజన (పట్టణ పేదల కోసం-1989)
   - కొండ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం (1974)
   - గంగా కళ్యాణ్ యోజన (1997)
   - కరవు ప్రాంతాల అభివృద్ధి పథకం (1970)
   - వివిధ పర్యావరణ చట్టాలు

## వివిధ పంచవర్ష ప్రణాళిక కాలాల్లో జరిగిన మొత్తం వ్యయం, కేటాయింపుల వివరాలు

| ప్రణాళిక | మొత్తం వ్యయం (కోట్లలో) | అత్యధిక కేటాయింపులు | అత్యల్ప కేటాయింపులు |
|---|---|---|---|
| మొదటి ప్రణాళిక | 1,920 | వ్యవసాయం, నీటి పారుదల (31%) | పరిశ్రమలు, సమాచారం (6%) |
| రెండో ప్రణాళిక | 4,600 | అవస్థాపన, రవాణా (28%) | ఇంధనం (10%) |
| మూడో ప్రణాళిక | 8,580 | అవస్థాపన, రవాణా (25%) | ఇంధనం (14%) |
| నాలుగో ప్రణాళిక | 15,900 | వ్యవసాయం, నీటి పారుదల(24%) | ఇంధనం (15%) |
| అయిదో ప్రణాళిక | 39,430 | పరిశ్రమలు, సమాచారం (26%) | సాంఘిక సేవలు (17%) |
| ఆరో ప్రణాళిక | 1,09,290 | ఇంధనం (28%) | పరిశ్రమలు (16%), రవాణా (16%), సాంఘిక సేవలు (16%) |
| ఏడో ప్రణాళిక | 2,18,730 | ఇంధనం (28%) | పరిశ్రమలు, సమాచారం (13%) |
| ఎనిమిదో ప్రణాళిక | 4,85,460 | ఇంధనం (27%) | పరిశ్రమలు, సమాచారం (10%) |
| తొమ్మిదో ప్రణాళిక | 9,41,041 | ఇంధనం (23.2%) | ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి (0.5%) |
| పదో ప్రణాళిక | 15,25,639 | ఇంధనం (26.51%) | సాధారణ సేవలు (1%) |
| పదకొండో ప్రణాళిక | 36,44,718 | సాంఘిక సేవలు (30.9%) | సాధారణ సేవలు (0.2%) |
| పన్నెండో ప్రణాళిక | 80,50,123 | - | - |

# నీతి ఆయోగ్ - ఒక సమగ్ర విశ్లేషణ..!

కొత్తగా ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ ఏర్పాటు, లక్ష్యాలు, పనితీరు వంటి అంశాలను అవగాహన చేసుకోవాలంటే భారతదేశంలో ప్రణాళికలు, ప్రణాళికాసంఘం పనితీరు ఎలా ఉండేదో మొదట అర్థం చేసుకోవాలి.

## భారతదేశంలో ప్రణాళికలు - సింహావలోకనం

మొదటిసారి భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక ప్రగతి గురించి ప్రస్తావించిన వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ఆయన 1934లో 'ప్లాన్డ్ ఎకానమీ ఫర్ ఇండియా' అనే గ్రంథంలో 1000 కోట్ల రూపాయల మూలధన పెట్టుబడులతో పది సంవత్సరాలకు ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. 1938లో పండిట్ నెహ్రూ ఆధ్వర్యంలో నేషనల్ ప్లానింగ్ కమిటీని భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. 1940లో కొంత మంది పెట్టుబడిదారులు బాంబే ప్లాన్‌ను తయారు చేయగా దానికి ప్రత్యామ్నాయంగా ఎం.ఎన్.రాయ్ 1944లో పీపుల్స్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. బాంబే ప్లాన్‌లో భారీ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చారు. పీపుల్స్ ప్లాన్ చిన్న పరిశ్రమలు, వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఎందుకంటే ఎం.ఎన్.రాయ్ తయారు చేసిన పీపుల్స్ ప్లాన్ సోవియట్ యూనియన్ సామ్యవాద సిద్ధాంతాలపై ఆధారపడింది. 1944లోనే గాంధేయవాద సూత్రాలకు అనుగుణంగా గాంధీయన్ ప్లాన్‌ను ఎం.ఎన్.అగర్వాల్ ఆవిష్కరించారు. దీనిలో వికేంద్రీకరించిన ఆర్థిక వ్యవస్థకు, గ్రామాల స్వయం సమృద్ధికి అవసరమైన గ్రామీణ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించాడు.

## ప్రణాళికా సంఘం అవసరం

ఏ ఆర్థిక రంగ వ్యవస్థ అభివృద్ధి అయినా ప్రణాళికాబద్ధంగా ఉండాలి. ఒక దేశంలో ఉండే అన్ని వనరులను కలుపుకొని అక్కడి సామాజిక, రాజకీయ వ్యవస్థలను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలను రూపొందించడం తప్పనిసరి. భారత్ వంటి సమాఖ్య దేశంలో ఇటువంటి పని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక సంస్థ చేయడం అవసరం.

## ప్రణాళికా సంఘం ఏర్పాటు:

పండిట్ నెహ్రూ 1948లో ప్రకటించిన పారిశ్రామిక విధానంలో భాగంగా భారత దేశంలో ఒక మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. పండిట్ నెహ్రూపై సామ్యవాద సోవియట్ యూనియన్ సిద్ధాంతాల ప్రభావం అధికంగా ఉండటమే దీనికి కారణం. రష్యాలో జోసెఫ్ స్టాలిన్‌లా భారత్‌లో కూడా ఐదేళ్లకోసారి ప్రణాళిక రూపొందించుకొని, ఒక్కో పంచవర్ష ప్రణాళికా కాలంలో ఒక్కో అంశానికి ప్రాధాన్యతనిస్తూ భారతదేశం సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి సాధించాలని భావించారు. ఇందులో భాగంగా 1950 మార్చి 15న ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘం ఒక రాజ్యాంగేతర, చట్టం ద్వారా రూపొందని సంస్థ.

**ప్రణాళిక సంఘం ముఖ్య ఉద్దేశాలు...**

1. భారతదేశంలో ఉన్న ద్రవ్య, సహజ, మానవ వనరుల అంచనా, వాటి సమగ్ర ఉపయోగం
2. ప్రణాళికను రకరకాల దశలుగా విభజించి దశలవారీ వనరుల కేటాయింపు
3. భారతదేశ అభివృద్ధికి ఆటంకాలుగా ఉన్న అంశాలను కనిపెట్టడం
4. ప్రణాళికను అమలు చేయడానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం

తయారు చేసిన ప్రణాళికపై రాష్ట్రాలతో చర్చించేందుకు జాతీయ అభివృద్ధి మండలిని 1952 ఆగస్టులో ఏర్పాటు చేశారు. ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలికి చైర్మన్‌గా ప్రధాన మంత్రి వ్యవహరిస్తారు. ప్రణాళికా సంఘానికి ఒక డిప్యూటీ చైర్మన్‌ను ప్రధాని నామినేట్ చేస్తారు. ప్రణాళికా సంఘానికి ఒక పూర్తి స్థాయి సెక్రటేరియట్ ఉంది. దీనిని యోజన భవన్ అంటారు.

## భారతదేశంలో పంచవర్ష ప్రణాళికలు

- మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56)
- రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61)
- మూడో పంచవర్ష ప్రణాళిక (1961-66)
- వార్షిక ప్రణాళికలు (1966-69)
- నాలుగో పంచవర్ష ప్రణాళిక (1969-74)
- ఐదో పంచవర్ష ప్రణాళిక (1974-78)
- రోలింగ్ ప్రణాళికలు (1978-80)
- ఆరో పంచవర్ష ప్రణాళిక (1980-85)
- ఏడో పంచవర్ష ప్రణాళిక (1985-90)
- వార్షిక ప్రణాళికలు(1990-92)
- ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక (1992-97)
- తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక (1997-2002)
- పదో పంచవర్ష ప్రణాళిక (2002-2007)
- పదకొండో పంచవర్ష ప్రణాళిక (2007 - 12)
- పన్నెండో పంచవర్ష ప్రణాళిక (2012-17)

## ప్రణాళికా సంఘం - విమర్శనాత్మక పరిశీలన

- చట్టబద్ధత లేని ప్రణాళికా సంఘం పంచవర్ష ప్రణాళికలో భాగంగా రాష్ట్రాలకు, కేంద్రాలకు, కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించడాన్ని కొందరు తప్పుబట్టారు.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఏర్పాటు చేసిన ఆర్థిక సంఘం కార్యకలాపాలను ప్రణాళికా సంఘం నిర్వహించడం ఏమిటన్నది మరో ప్రశ్న. ఎందుకంటే కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందుతున్న నిధుల్లో దాదాపు 30 శాతం ప్రణాళికా సంఘం ద్వారా వచ్చేవే.
- ప్రణాళికా సంఘం 65 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ పేదరిక నిర్మూలన, పూర్తి ఉద్యోగిత సాధన వంటి మౌలిక లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైందనేది ఇంకో వాదన.
- సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ వంటి అంశాలు బాగా పుంజుకొన్న ఈ కాలంలో కేంద్రీకృతమైన ప్రణాళికలు, వాటిని తయారు చేసే కేంద్రీకృతమైన ప్రణాళికా సంఘం ఔచిత్యాన్ని కొందరు ప్రశ్నించారు.
- ప్రణాళికా సంఘం పై స్థాయి నుంచి కిందకు అనే ఆర్థికాభివృద్ధి నమూనా భారత్ వంటి దేశానికి ఉపయోగకరం కాదనేది ఇంకో విమర్శ.
- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రాధాన్యం బాగా తగ్గించి వాటిని ప్రణాళిక తయారీలో కాకుండా కేవలం ఆమోదించడంలోనే భాగస్వామ్యులను చేసిందన్నది ప్రణాళికా సంఘంపై ఉన్న అతి పెద్ద విమర్శ

వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని 1978లో జనతా ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల స్థానంలో రోలింగ్(నిరంతర)ప్రణాళికలను ప్రవేశపెట్టింది. అయితే, 1980లో ఇందిరాగాంధీ తిరిగి పంచవర్ష ప్రణాళికల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1991 ఆర్థిక సంస్కరణల తరవాత కొంత మంది ఆర్థిక వేత్తలు ప్రణాళికా సంఘాన్ని పదే పదే ప్రశ్నించసాగారు.

## నీతి ఆయోగ్ ఏర్పాటు

2014లో నరేంద్ర మోదీ సారథ్యంలో ఏర్పాటైన ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రణాళికా సంఘం కొనసాగింపుపై వేసిన ఇండిపెండెంట్ ఇవాల్యుయేషన్ కమిషన్ ప్రణాళికా సంఘం స్థానంలో ఇప్పటి అవసరాలకు తగినట్టుగా ఒక కొత్త సంస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు 2015 జనవరి 1న కేంద్ర క్యాబినెట్ ఒక తీర్మానం ద్వారా నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్ మొదటి సమావేశం 2015 ఫిబ్రవరి 8న జరిగింది. NITI అంటే(National Institution for Transforming India). ఆయోగ్ అంటే సంస్థ అని అర్థం. ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చేసిన వ్యాఖ్య నీతి ఆయోగ్ అవసరాన్ని సుస్పష్టం చేసింది. "65 సంవత్సరాల ప్రణాళికాసంఘం తన ఔచిత్యాన్ని కోల్పోయింది. భారతదేశం ఒక భిన్నత్వం కలిగిన దేశం, అందులోని రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధి విషయంలో రకరకాల స్థాయిల్లో ఉన్నాయి. ప్రతి రాష్ట్రానికి వాటి బలాలు, బలహీనతలు వేరు వేరుగా ఉండటం వల్ల అన్నిటికీ ఒకే రకమైన ప్రణాళిక అనే అంశం భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడనివ్వకుండా అడ్డుకుంటుంది".






**సందీప్ కంభంపాటి**
డైరెక్టర్,
డైమన్షన్స్ కోచింగ్ సెంటర్,
గుంటూరు.

**నీతి ఆయోగ్ నిర్మాణం**

ప్రధాన మంత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తారు. వైస్ చైర్మన్, ముఖ్య కార్యనిర్వాహణాధికారి, దీర్ఘకాలిక సభ్యులు (అంశాల వారీగా నిపుణులు), స్వల్పకాలిక సభ్యులను, నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులను, ప్రత్యేక ఆహ్వానితులను ప్రధాని నియమిస్తాడు. గవర్నింగ్ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్‌లు ఉంటారు. దీనికి అదనంగా కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను, కేంద్ర పాలిత ప్రాంతాలను కలిపి ప్రాంతీయ కౌన్సిళ్లను ఏర్పాటు చేస్తారు.

**ప్రస్తుత నీతి ఆయోగ్ నిర్మాణం**

**చైర్మన్ :** నరేంద్రమోదీ
**వైస్ చైర్మన్:** అరవింద్ పనగరియా
**ముఖ్య కార్యనిర్వాహణాధికారి:** అమితాబ్ కంత్
**దీర్ఘకాలిక సభ్యులు:** వివేక్ దేబరాయ్(ఆర్థిక వేత్త), వి.కె.సారస్వత్(డీఆర్‌డీఓ మాజీ చీఫ్), రమేష్ సింగ్ (వ్యవసాయ రంగ నిపుణులు)
**ఎక్స్ అఫీషియో సభ్యులు:** రాజ్‌నాథ్ సింగ్ (కేంద్ర హోంశాఖ మంత్రి), అరుణ్ జైట్లీ(కేంద్ర ఆర్థిక మంత్రి) సురేష్ ప్రభు(కేంద్ర రైల్వే మంత్రి), రాధా మోహన్ సింగ్(కేంద్ర వ్యవసాయ మంత్రి)
**ప్రత్యేక ఆహ్వానితులు:** నితిన్ గడ్కారి(కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి), థావర్ చంద్ గెహ్లోట్(సామాజిక న్యాయ శాఖా మంత్రి), స్మృతి ఇరాని(కేంద్ర జౌళి శాఖ మంత్రి)

**నీతి ఆయోగ్ విధులు**

నీతి ఆయోగ్‌లో అంతర్గతంగా టీమ్ ఇండియా అనే పేరుతో ఒక విభాగం; విజ్ఞానం, ఆవిష్కరణల పేరుతో మరో విభాగం ఉంది. టీమ్ ఇండియా విభాగం రాష్ట్ర ప్రభుత్వాలతో మమేకమై రాష్ట్రాలకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తుంది. విజ్ఞాన, ఆవిష్కరణల విభాగం ఒక ఆలోచనల భాండాగారం(థింక్ ట్యాంక్). నీతి ఆయోగ్ ప్రణాళికా సంఘంలా కాకుండా కింది స్థాయి నుంచి పైకి ఆర్థికాభివద్ధి కోసం ప్రయత్నిస్తుంది.

**నీతి ఆయోగ్ లక్ష్యాలు**

- ప్రణాళిక తయారీలో రాష్ట్ర ప్రభుత్వాలకు విధాన నిర్ణయాలకు అవసరమైన సలహాలను, సహకారాన్ని అందించడం
- మంత్రిత్వశాఖల మధ్య సమన్వయాన్ని ఏర్పరచి అన్ని మంత్రిత్వ శాఖలకు ఒకే విజన్ ఉండేలా ప్రయత్నం చేయడం
- గ్రామస్థాయి నుంచి ఆచరణ సాధ్యమైన ప్రణాళికలు తయారుచేసి వాటిని కేంద్ర స్థాయికి తీసుకెళ్లడం, తద్వారా ఏ వర్గాల వారైతే ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కాలేకపోయారో వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడం.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రకరకాల పథకాల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించి తగిన సూచనలు చేయడం
- మహిళా సాధికారత, అభివృద్ధిలో పేదలు, గ్రామాలు, రైతులను భాగస్వాములను చేయడం, సుపరిపాలనకు పెద్దపీట వేయడం.

**నీతి ఆయోగ్ వల్ల పెరిగిన రాష్ట్రాల ప్రాముఖ్యం:**

భారతదేశాన్ని ఒక సహకార సమాఖ్యగా మార్చడానికి నీతి ఆయోగ్ ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో మూడు సబ్ గ్రూపులను ఏర్పాటు చేశారు.

1. కేంద్ర ప్రాయోజిక పథకాలపై
2. నైపుణ్యాల అభివృద్ధిపై
3. స్వచ్ఛ భారత్ మిషన్‌పై

**గమనిక:**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వచ్ఛ భారత్ మిషన్ సబ్ గ్రూపులో సభ్యులు కాగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కేంద్ర ప్రాయోజిత పథకాల సబ్‌గ్రూప్‌లో సభ్యులు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా స్థానంలో ప్రత్యేక నిధులు కల్పన విషయం నీతి ఆయోగ్ పరిశీలనలో ఉన్నది.

| ప్రణాళికా సంఘం | నీతి ఆయోగ్ |
|---|---|
| 1. ప్రధాన మంత్రి చైర్మన్ | 1. ప్రధాన మంత్రి చైర్మన్ |
| 2. డిప్యూటీ చైర్మన్‌ను ప్రధాని నామినేట్ చేస్తారు వారికి క్యాబినెట్ మంత్రి హోదా ఉంటుంది | 2. వైస్ చైర్మన్‌ను ప్రధాని నియమిస్తాడు |
| 3. జాతీయాభివృద్ధి మండలిలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు భాగస్వాములు | 3. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు భాగస్వాములుగా గవర్నింగ్ కౌన్సిల్, కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి ప్రాంతీయ కౌన్సిళ్లుగా ఏర్పాటు |
| 4. కార్యదర్శులు సాధారణ పద్ధతి ప్రకారం నియమితులవుతారు | 4. ముఖ్య కార్యనిర్వహణాధికారిని ప్రధాని నియమిస్తారు. |
| 5. స్వల్పకాలిక సభ్యులకు స్థానం లేదు | 5. అవసరాన్ని బట్టి నిపుణులను స్వల్పకాలిక సభ్యులుగా చేర్చుకోవచ్చు.. |
| 6. పంచవర్ష ప్రణాళికలు తయారు చేయడం రాష్ట్రాలకు కేటాయించాల్సిన నిధులపై విచక్షణాత్మక నిర్ణయాధికారం | 6. ఒక జాతీయాభివృద్ధి విధానాన్ని తయారు చేసి కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం కుదిర్చి నిధుల కేటాయింపుపై సూచనలు చేస్తుంది. నిధులను రాష్ట్రాలకు కేటాయించే అధికారం ఇప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రిది. |
| 7. పై స్థాయిలో విధానాన్ని రూపొందించి కింది స్థాయి వరకు దానిని అమలు పరచడం | 7. కింది స్థాయిలో అవసరాలకు తగినట్లుగా విధానాలను రూపొందించి సమష్టిగా పై స్థాయి వరకు తీసుకువెళ్లడం. |
| 8. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తుంది. | 8. కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య ఏర్పరచడానికి పనిచేయును. |

**నోట్:** పైన తెలిపిన ప్రణాళికా సంఘం, నీతి ఆయోగ్ మధ్య ఉన్న తేడాల్లో 6, 7 పాయింట్లు ముఖ్యమైనవి.

★ భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన సమ్మిళిత అభివృద్ధికి, ఆర్థిక సంక్షేమ పథకాల ఆధారంగా ప్రణాళికలను తయారు చేసే ప్రధాన సంస్థ ప్రణాళికా సంఘం. దీని స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేశారు.

★ ప్రణాళికా సంఘాన్ని 1950 లో ప్రారంభించారు. అప్పటి నుంచి నీతి ఆయోగ్ ఏర్పాటు వరకు ఈ సంఘం దేశంలో అన్నిరంగాల అభివృద్ధికి తీవ్రమైన కృషి చేసింది. అయితే తన విధులను మారుతున్న కాలంతో మార్చుకోకపోవడంతో దాన్ని రద్దు చేశారు.

# నీతి ఆయోగ్ విధులేంటి..?

## నీతి ఆయోగ్ (NITI AAYOG)

★ నీతి ఆయోగ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్‌ఫర్మింగ్ ఇండియా) అనే పేరుతో భారత ప్రభుత్వం 2015 జనవరి 1న ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్‌ను కేంద్ర మంత్రివర్గ తీర్మానం ఆధారంగా ఏర్పాటు చేశారు.

★ నీతి ఆయోగ్ కేవలం సలహా సంస్థ మాత్రమే. ఇది ప్రభుత్వ విధానాలను మార్గదర్శకాలను నిర్దేశించే మేధోపరమైన సలహా సంస్థగా దీన్ని రూపొందించారు.

### నిర్మాణం

★ నీతి ఆయోగ్ కూర్పు/ నిర్మాణం ఈ విధంగా ఉంటుంది.

★ దీనికి అధ్యక్షుడు భారత ప్రధానమంత్రి.

★ ప్రధాని నియమించే ఒక ఉపాధ్యక్షుడు ఉంటారు.

★ సభ్యుల్లో పూర్తికాలం పనిచేసే సభ్యులు, తాత్కాలిక సభ్యులు ఉంటారు. తాత్కాలిక సభ్యులుగా దేశంలోని ప్రధాన యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థల నుంచి రొటేషన్ పద్ధతిలో ఇద్దరిని నియమిస్తారు.

★ ఎక్స్-అఫీషియో సభ్యులుగా కేంద్ర మంత్రిమండలి నుంచి నలుగురు సభ్యులను ప్రధాని నియమిస్తారు..

★ ముఖ్య కార్య నిర్వహణాధికారి (CEO) గా భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలో ఉన్నవారిని ప్రధానమంత్రి నియమిస్తారు.

★ నీతి ఆయోగ్‌లోని పాలక మండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు.

★ నీతి ఆయోగ్ కింద ఏర్పాటైన ప్రాంతీయ మండళ్లు కొన్ని రాష్ట్రాలకు లేదా ఒక ప్రాంతానికి సంబంధించి నిర్దిష్ట అంశాలను పరిశీలిస్తాయి.

### లక్ష్యాలు

★ కీలక విధాన నిర్ణయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక సలహాలను అందిస్తుంది.

★ వ్యవసాయదారుల ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార భద్రతా అంశాలను సమ్మిళితం చేయడం.

★ ప్రపంచ సామాజిక, ఆర్థిక సమస్యల చర్చల్లో భారత్‌ను ప్రధాన పాత్రధారి చేయడం.

★ ఉత్పత్తి ప్రక్రియలో అభివృద్ధి చెందుతున్న మధ్యతరగతి వర్గాన్ని సమర్థంగా ఉపయోగించడం.

★ ప్రవాస భారతీయుల్ని దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయడం.

★ మానవ వనరులను శాస్త్రీయ, మానవ మూలధనంగా మార్చడం.

★ సాంకేతికత ఆధారంగా పట్టణీకరణను అభివృద్ధి చేయడం.

★ పౌర భాగస్వామ్యం, సమాన అవకాశాల కల్పన.

★ జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, భాగస్వాముల మధ్య, పరిశోధనా సంస్థల మధ్య, విజ్ఞానం, నవకల్పనలు, సమాచార వ్యవస్థ పెంచే వేదిక ఏర్పాటు చేయడం.

### విధులు

★ గ్రామ ప్రణాళిక యంత్రాంగాన్ని రూపొందించడం, అమలు, పర్యవేక్షణ.

★ ఆర్థిక వ్యూహాల్లో జాతీయ భద్రతా ప్రయోజనాలు ఉండేలా చూడటం.

★ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రయత్నించడం.

★ భారత్ సహకార, పోటీ సమాఖ్యగా పరివర్తన చెందడానికి కృషి చేయడం.

★ వికేంద్రీకృత ప్రణాళిక నమునాను ప్రవేశపెట్టడం.

★ జాతీయ, రాష్ట్రాల అభివృద్ధికి దూరదృష్టి, ఊహాత్మక ప్రణాళికలను తయారుచేయడం.

★ కేంద్ర, రాష్ట్రాలకు పరిశోధనా ఫలాలు అందించే మంచి విధానాలను విస్తృతంగా అందించడం.

★ విజ్ఞానం, నవకల్పనల కేంద్రంగా ఉండి, నిపుణులతో కేంద్ర, రాష్ట్ర మంత్రిత్వ శాఖలకు విధానాలను రూపకల్పన చేయడం

★ అంతర రాష్ట్ర వివాదాలు, రంగాల మధ్య వివాదాలు పరిష్కరించడం.

★ సత్వర, ఆర్థికాభివృద్ధికి సమగ్ర, సంపూర్ణమైన పద్ధతులు ప్రవేశపెట్టడం.

★ ప్రపంచ వనరులు, నైపుణ్యాల సమర్థ వినియోగాలను సమన్వయం చేసే సంస్థగా ఉండటం.

★ కేంద్ర రాష్ట్రాలకు పాలనా, విధాన నిర్ణయాలు, కార్యక్రమాలు, పథకాల రూపకల్పనకు సలహాదారుగా వ్యవహరించడం.

★ ఉత్పాదక శక్తి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి అదనంగా పెంచేలా దోహదం చేస్తుంది.

★ ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలను పర్యవేక్షించి, సమీక్షించి ప్రభుత్వాలకు తెలపడం.

★ జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశాల విషయంలో ఉమ్మడి అభివృద్ధి అజెండాకు ఆస్కారం కల్పిస్తుంది.



★ జాతీయ అభివృద్ధి భద్రతా ప్రయోజనాలు, వ్యూహాత్మక దీర్ఘకాల ప్రయోజనాల ఆధారంగా పరిశోధనాత్మక చర్యలు తీసుకోవడం, వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచడం.

★ అభివృద్ధి పథకాలు అమలుకు పర్యవేక్షణ, విశ్లేషణ, సమర్థ అమలుకు వనరుల గుర్తింపు.

★ పై అంశాలు, లక్షాల సాధనకు అవసరమైన ఇతర చర్యలు తీసుకోవడం.

### స్వభావం

★ నీతి ఆయోగ్ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల మధ్య నిరంతర, నిజమైన భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తుంది.

★ కేంద్ర, రాష్ట్రాలకు వ్యూహాత్మక, సాంకేతిక సలహాలు అందించే మేధో కేంద్రంగా రూపొందడానికి కృషి జరుగుతుంది.

★ రాష్ట్రాల అభివృద్ధి దేశ అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలుపుతుంది.

★ సహకార సమాఖ్య వ్యవస్థను దేశంలో బలపరచడానికి, ప్రోత్సాహానికి కృషి చేస్తుంది. గ్రామ, ఉన్నత స్థాయి ప్రణాళిక మధ్య అనుసంధానం కోసం యంత్రాంగాన్ని అభివృద్ధి చేస్తుంది.

★ ఆర్థిక ప్రక్రియల ద్వారా సమ్మిళిత వృద్ధి సాధించడానికి కృషిచేస్తుంది.

★ నవకల్పనలు, సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థాపక మద్దతులను ఒప్పందాల ద్వారా సమకూరుస్తుంది.

★ ఆర్థికాభివృద్ధి సాధనకు వివిధ రంగాలు, శాఖల మధ్య పరిష్కార వేదికగా పనిచేస్తుంది.

★ ఉత్పాదక సామర్థ్య నిర్మాణాల సృష్టికి, వాటి అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది.

### ప్రధాన సూత్రాలు

★ నీతి ఆయోగ్ లక్ష్యాల సాధనకు, విధుల నిర్వహణకు కింది ప్రధాన సూత్రాలు ఆధారంగా ఉన్నాయి. ప్రభుత్వ డాక్యుమెంట్ ప్రకారం... నీతి ఆయోగ్ అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేయాలి. ఇది 'సమ్మిళితం, సమానత్వం, సుస్థిరత' అనే అంశాల ప్రాతిపదిక.

★ నీతి ఆయోగ్ సాధికారత నిర్మాణం, మానవ గౌరవం, జాతీయ స్వయం గౌరవం అభివృద్ధి కోసం అనుసరించే వ్యూహాన్ని తెలపడానికి 'అన్ని రంగాలు, సమగ్ర అవగాహన, సమ్మిళితం, స్థూల భావన' అనే సూత్రాల ఆధారంగా అభివృద్ధి నమూనాను రూపొందించాలని పేర్కొంది.

**అంత్యోదయ**

(దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఈ భావనను తెలియజేశారు). వ్యక్తిగత స్థాయి వరకు అభివృద్ధి ఫలాలు తీసుకెళ్లే విధంగా విధాన రూపకల్పన చేయడం 'అంత్యోదయ' సూత్రం లక్ష్యం. దీని ఆధారంగా నీతి ఆయోగ్ విధాన రూపకల్పనకు ఈ సూత్రం దోహదం చేస్తుంది.

**సమ్మిళితం (Inclusiveness)**

సమ్మిళిత సూత్రం ఆధారంగా బలహీన వర్గాలను అభివృద్ధి చేయడం, దేశంలో అన్ని వర్గాలు లింగ, మత, ప్రాంత, తరగతి, కుల, భేదం లేకుండా అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడటం. ఈ సూత్రం ఆధారంగా నీతి ఆయోగ్ తన విధులు నిర్వర్తిస్తుంది.

**గ్రామీణం (Village)**

అభివృద్ధి ప్రక్రియలో గ్రామాలను భాగస్వామ్యం చేయడం. నీతి ఆయోగ్ ఈ సూత్రం ఆధారంగా చేస్తుంది.

**డెమోగ్రాఫిక్ డివిడెండ్ (జనాభా వనరు)**

భారత్‌లో యువ జనాభా ప్రధాన ఆస్తిగా ఉంది. వీరి సంఖ్యను విద్య, నైపుణ్యాలు, సాధికారత ద్వారా అభివృద్ధి చేయడం నీతి ఆయోగ్ ప్రధాన లక్ష్యం.

**పౌర భాగస్వామ్యం (People Participation)**

అభివృద్ధి ప్రక్రియలో పౌర భాగస్వామ్యాన్ని పెంచి, ఆర్థికాభివృద్ధిలో ప్రవాస భారతీయులు, దేశీయులను భాగస్వాములను చేయటం ద్వారా సుపరిపాలనకు దోహదపడటం నీతి ఆయోగ్ లక్ష్యం.

**సుస్థిరత (Sustainability)**

పర్యావరణ రక్షణ, ప్రాచీన సంప్రదాయ నిర్మాణం, అభివృద్ధి ప్రక్రియలు లాంటి అంశాల్లో ప్రణాళికల్లో స్థిరత్వాన్ని, సుస్థిరతను కొనసాగించే విధానాలను నీతి ఆయోగ్ ఈ సూత్రం ద్వారా రూపొందిస్తుంది.

**పరిపాలన (Governance)**

పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రగతిశీల విధానాల రూపకల్పన మొదలైన అంశాల్లో 'కేటాయింపులు, ఉత్పత్తులు, ఫలితాలు' అనే సూత్రాల ఆధారంగా విధానాలను నీతి ఆయోగ్ రూపొందిస్తుంది.

### ప్రత్యేక విభాగాలు

★ ప్రభుత్వ డాక్యుమెంట్ ప్రకారం నీతి ఆయోగ్‌లో కింది ప్రత్యేక విభాగాలు ఉన్నాయి.

**పరిశోధనా విభాగం (Research Wing)**

ఈ విభాగంలో వివిధ రంగాలకు సంబంధించి అనుభవజ్ఞులు, పరిశోధకులు, వారి రంగాలవారీ పరిశోధనా అంశాలను తెలుపుతారు.

**సంప్రదింపుల విభాగం(Consultancy Wing)**

కేంద్ర రాష్ట్రాలకు అవసరమయ్యే అత్యున్నత ప్రత్యేక సేవలు, నిధులు, సలహాలు అందించడానికి నాణ్యత పరిశీలనను సంప్రదింపుల విభాగం పర్యవేక్షిస్తుంది.

**టీమ్ ఇండియా విభాగం**

నీతి ఆయోగ్‌లో ప్రతి రాష్ట్రం తరపున తమ వాదనలు, భావాలను వినిపించడానికి టీమ్ ఇండియా విభాగం ఉంటుంది. ఇది జాతీయ భాగస్వామ్యానికి దోహదం చేస్తుంది. దీనిలో ప్రతి రాష్ట్రం, ప్రతి శాఖ భాగస్వామిగా ఉంటాయి.



రచయిత
దాసరి రాజేందర్
విషయ నిపుణులు

### విజయాలు

★ నీతి ఆయోగ్ ప్రారంభం నుంచి ముఖ్యమైన అంశాల్లో సాధించిన విజయాలను అధికారికంగా విడుదల చేసింది. వాటిలో కొన్ని కింది విధంగా ఉన్నాయి.

★ డిజిటల్ చెల్లింపులకు ఊతం, వీటిని ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం.

★ వ్యవసాయ భూముల లీజుల చట్టం - 2016 ను రూపొందించడం.

★ భారత వైద్య మండలి (MCI) చట్టాన్ని రద్దుచేసి వైద్య రంగ నియంత్రణకు కొత్త సంస్థ ఏర్పాటుకు సిఫారసు చేయడం. జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటు కోసం ముసాయిదా చట్టాన్ని రూపొందించడం.

★ కేంద్ర ప్రాయోజిత పథకాలను హేతుబద్ధం చేయడం.

★ విద్య, వైద్యం, తాగునీరు లాంటి కీలక రంగాల్లో వార్షిక పురోగతి సాధిస్తూ, రాష్ట్రాలు ఒక దానితో ఒకటి పోటీ పడేందుకు కీలక సూచనలు చేయడం.



**విజేతలను చూసి అసూయపడొద్దు**

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు, సంపన్నులు విలాసవంతమైన జీవితం గడుపుతుంటారని చాలా మంది భావిస్తుంటారు. మరికొందరు వారి ఆర్భాట జీవన శైలిని చూసి అసూయ పడుతుంటారు. అయితే వారు ఆ స్థాయికి రావడానికి, దాన్ని నిలబెట్టుకోవడానికి ఎంత కష్టపడుతున్నారన్నది మనం గుర్తించం. ఏళ్ల తరబడి క్రమశిక్షణతో, ఒకే లక్ష్యానికి కట్టుబడి, ఎన్నో సరదాలను, ఇష్టాలను త్యాగం చేస్తూ, దైనందిన జీవితం విసుగ్గా అనిపించినా వదిలేయకుండా వారు పడిన కష్టాన్ని తెలుసుకుంటే మనకు స్ఫూర్తి కలుగుతుంది.

- సాహిల్ బ్లూమ్, రచయిత

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

> స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో ప్రధాన సమస్యగా నిలిచిన పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. దేశంలో ప్రతి పౌరుడికి కనీస జీవనస్థాయి అందించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆహారం, విద్య, ఆరోగ్యం, వస్త్రాలు, నివాసం, రవాణా, విద్యుత్ మొదలైనవి అందించడమే ప్రధాన లక్ష్యంగా భావించాయి. కానీ ఏటికేడు పెరుగుతున్న జనాభా, తదనుగుణంగా వ్యయాల పెరుగుదల, అల్పవృద్ధి తదితర కారణాల వల్ల దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చడం సాధ్యపడలేదు.

# నీతి ఆయోగ్ లక్ష్యాలేవి..?




రచయిత

దాసరి రాజేందర్

విషయ నిపుణులు


## నీతి ఆయోగ్

భారత కార్యాచరణ ప్రణాళిక (2017–18 – 2019–20)

- ★ 1991 లో సంభవించిన కొన్ని మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రారంభించిన నూతన సంస్కరణలు అన్ని రంగాల్లో సమూల మార్పులకు కారణమయ్యాయి.
- ★ ప్రణాళికా సంఘం పనితీరులో మార్పు కోసం దాన్ని రద్దు చేసి, నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేశారు.
- ★ నీతి ఆయోగ్ 3, 7, 15 సంవత్సరాల కోసం దీర్ఘదర్శి ప్రణాళికలు రూపొందించింది.
- ★ ఈ ప్రణాళికల అమలుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసింది. 12 వ ప్రణాళిక 2017 మార్చి 31 తో పూర్తి కావడంతో 15 సంవత్సరాల దీర్ఘకాల ప్రణాళికను రూపొందించారు.
- ★ ఈ కార్యాచరణ ప్రణాళికలు/ అజెండా 1) 2017 - 2020 2) 2017 - 2024, 3) 2017 - 2032 సంవత్సరాలకు వర్తించేలా ముసాయిదా సిద్ధం చేశారు.
- ★ 2017-2020 మూడేళ్ల కార్యాచరణ ప్రణాళిక, 14 వ ఆర్థిక సంఘం సిఫారసులు అమలయ్యే చివరి 3 సంవత్సరాలు.
- ★ 15 సంవత్సరాల దీర్ఘకాల ప్రణాళికలో ఈ 3 సంవత్సరాల ప్రణాళిక ప్రధాన భాగం.
- ★ భారతదేశం, ప్రజలు అన్ని రంగాల్లో సమ్మిళిత వృద్ధి సాధించాలని కోరుతూ ఈ ప్రణాళికను ఏర్పాటు చేశారు.

### 3 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక - ప్రధాన అంశాలు

1) మధ్యంతర ఆదాయ వ్యయ నమూనా అంశాలు
2) ప్రధాన రంగాల్లో ఆర్థిక వ్యవస్థ రూపాంతరీకరణ
3) ప్రాంతీయ అభివృద్ధి
4) వృద్ధిని పెంచే కీలక రంగాలు (వృద్ధి చోదకాలు)
5) ప్రభుత్వం 6) సుస్థిరత 7) సామాజిక రంగాలు

## మధ్యంతర ఆదాయ వ్యయాలు

- ★ గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన విత్తవిధానాన్ని అనుసరించి విత్తలోటును తగ్గించింది. 2013-14 లో 4.5 శాతం నుంచి 2016-17 లో 3.5 శాతానికి తగ్గించింది.
- ★ రెవెన్యూ లోటును 2013-14 లో 3.2 శాతం నుంచి 2016-17 నాటికి 2.1 శాతానికి తగ్గించింది. వచ్చే 3 సంవత్సరాల్లో ఇదే తగ్గుదలను నమోదు చేయాలని తెలిపింది.
- ★ ఇదే విధంగా FRBM చట్టం ప్రకారం 2018-19 నాటికి విత్తలోటు 3 శాతం, 2019-20 నాటికి రెవెన్యూ లోటు 0.9 శాతానికి తగ్గించాలి.
- ★ 3 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక భవిష్యత్ ప్రాధాన్యతలను, కేంద్ర ప్రభుత్వ వ్యయాలను అనుసంధానించాలని తెలిపింది. అంతేకాకుండా 2019-20 నాటికి అభివృద్ధేతర రెవెన్యూ వ్యయాన్ని 41 శాతానికి తగ్గించాలని తెలిపింది.

## ప్రధాన రంగాల్లో ఆర్థిక వ్యవస్థ రూపాంతరీకరణ

- ★ 2017-20 ఆర్థిక కార్యాచరణ ప్రణాళిక గ్రామీణ, వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల్లో అభివృద్ధి, ఉపాధి కల్పనకు దోహదం చేసే రంగాల అభివృద్ధిపై దృష్టి సారించింది.
- ★ 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో వ్యవసాయ అభివృద్ధి కోసం ఉత్పాదక పెంపు, రైతులకు ప్రోత్సాహక ధరలు, రైతులు తమ భూములు ప్రత్యామ్నాయ అంశాలకు వినియోగించేలా ఈ ప్రణాళిక ప్రోత్సహిస్తోంది.
- ★ గ్రామీణ జనాభాకు సాధికారత కల్పించేందుకు రోడ్లు, డిజిటల్ అనుసంధానత, స్వచ్ఛ ఇంధనం, సమ్మిళిత ఆర్థిక విధానాలు, అందరికీ గృహకల్పన లాంటి భారీ లక్ష్యాలను ప్రతిపాదించింది.

## ప్రాంతీయ అభివృద్ధి

- ★ కార్యాచరణ ప్రణాళిక ఆధునికీకరణలో ప్రధాన భాగమైన పట్టణీకరణ, గ్రామాలు, ప్రాంతీయ అభివృద్ధిపై దృష్టి సారించింది.
- ★ పట్టణాల అభివృద్ధికి, గృహకల్పన, అవస్థాపన అభివృద్ధి, ప్రజా రవాణా, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ, స్వచ్ఛ భారత్, పట్టణ భూ మార్కెట్‌లో సంస్కరణల ద్వారా సమతౌల్య అభివృద్ధి సాధించేలా దృష్టి నిలిపింది.
- ★ సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధికి దేశంలో వెనుకబడిన ప్రాంతాలైన ఈశాన్య రాష్ట్రాలు, తీర, కరవు, ఎడారి ప్రాంతాలపై దృష్టి నిలపటం ద్వారా ప్రభుత్వం సమతౌల్య అభివృద్ధిని సాధించడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించింది.

## వృద్ధి చోదకాలు

- ★ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన అభివృద్ధి చోదకాలు అవస్థాపన, సాంకేతిక అనుసంధానత, ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం, శక్తివనరులు, శాస్త్ర సాంకేతిక రంగాలపై దృష్టి నిలపడం ద్వారా అభివృద్ధి చేయాలని తెలిపింది.
- ★ ఆర్థిక వృద్ధిలో డిజిటల్ కనెక్టివిటీ అనేది ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా మారింది. కాబట్టి సాంకేతిక అవస్థాపన అభివృద్ధి చేయడం కోసం 'డిజిటల్ ఇండియా' పథకం ద్వారా సాంకేతిక అంతరం తగ్గించాలని అజెండా తెలిపింది.
- ★ శక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రధాన రంగాలు నిర్ణయించి సుస్థిర పర్యావరణ అభివృద్ధిని సాధించాలని అజెండా నిర్ణయించింది.
- ★ అవస్థాపన సౌకర్యాల కల్పనలో ప్రైవేటు రంగం భాగస్వామ్యం పెంచడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించింది. తద్వారా ఆర్థికాభివృద్ధిని దాని వృద్ధి రేటును పెంచవచ్చని కార్యచరణ ప్రణాళిక తెలిపింది.

## ప్రభుత్వం

- ★ ప్రభుత్వ సంబంధ అంశాలు, పన్నుల విధానం, పోటీ విధానం, క్రమబద్ధీకరణ విధానాలను అవలంబించి ప్రభుత్వ సమర్థత పెంచడం ద్వారా ఆర్థికవృద్ధిని సాధించవచ్చని తెలిపింది.
- ★ సివిల్ సర్వీస్ సంస్కరణలు, ఎన్నికలు, నల్లధనం, అవినీతి లాంటి అంశాల్లో సంస్కరణలపై దృష్టి నిలిపింది.
- ★ పన్నుల విధానం, పాలనా విధానాలు, పన్ను ఎగవేతను తగ్గించడం, పన్ను పరిధి, స్థిరపన్ను రేటు, నల్లధనం లాంటి అంశాల్లో కూడా సంస్కరణలు తేవాలని అజెండా తెలిపింది.
- ★ కార్యాచరణ ప్రణాళిక న్యాయ సంస్కరణలను తీసుకువచ్చి దేశంలో పాలనా న్యాయ చట్టాలను పటిష్ఠపరచడం ద్వారా పోటీ విధానాలు అవలంబించి అభివృద్ధి సాధించవచ్చని తెలిపింది.

## సాంఘిక రంగాలు

- ★ దేశంలో సమ్మిళిత వృద్ధి సాధనకు ఎస్సీ, ఎస్టీ మహిళలు, వికలాంగులు, వృద్ధులు, పిల్లలు మొదలైన వారి విద్యా, ఆరోగ్యం, నైపుణ్యాలను పెంచాలని అజెండా తెలిపింది.
- ★ పాఠశాల, ఉన్నత విద్యలో భారీ సంస్కరణలకు సిఫారసు చేసింది.
- ★ పది ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను ప్రపంచ స్థాయి విశ్వ విద్యాలయాలుగా మార్చడం. దీని కోసం చైనా, సింగపూర్ విధానాలను పరిశీలించడం.
- ★ మంచి పనితీరు చూపే యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించడం.
- ★ ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకున్న వాటికే పరిశోధనా నిధులు అందివ్వడం.
- ★ విద్యా నియంత్రణ సంస్థలో సంస్కరణలను ఏర్పాటు చేయడం.
- ★ పాఠశాలల్లో విద్యా సామర్థ్య అంచనాకు జాతీయ సాధనా అధ్యయనం పేరిట పరీక్షలు నిర్వహణ, ఆయా పాఠశాలలకు విద్యా నాణ్యత సూచీలు అందించారు.
- ★ ఆరోగ్య రంగంపై ప్రధానంగా దృష్టి నిలపడం, ప్రజా ఆరోగ్యం, ముందస్తు రోగ నివారణ చర్యలు, అందరికీ ఆరోగ్యం అందించడం, కేంద్రం నుంచి ఆరోగ్య రంగాలకు సంబంధించిన నిధుల పెంపు లాంటి అంశాల ద్వారా ఫలితాలు రాబట్టాలని అజెండా తెలిపింది.
- ★ 'అందరినీ కలుపుకుని - అందరికీ అభివృద్ధి' అనే లక్ష్యంతో కుల, మత, వర్గ, లింగ, వయో భేదం లేకుండా అభివృద్ధి విధానాలపై దృష్టి నిలిపి సమ్మిళిత సమాజ స్థాపనకు తద్వారా సమాజంలో ప్రతి వ్యక్తి అభివృద్ధికి దోహదం చేసేలా అజెండాను రూపొందించింది.

## సుస్థిరత విధానం

- ★ కార్యాచరణ ప్రణాళిక పర్యావరణ సుస్థిరతకు ప్రాధాన్యమిచ్చింది.
- ★ నీటి పారుదల విధానాలు, తాగునీటి డిమాండ్, లభ్యత, ఆదాయం, జనాభా మార్పులకు అనుకూలంగా మారుతుంది. కానీ నీరు స్థిరంగా ఉంటుంది. భూగర్భ జలవనరులను పెంచడానికి నీటి నాణ్యత, ప్రజలకు అవసరమయ్యే నీటి వనరుల పెంపు లాంటి అంశాలపై అజెండా దృష్టి నిలిపింది.
- ★ అంతేకాకుండా దేశ జనాభా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి, నవీన భారతదేశ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించడం కోసం ఈ సూత్రాలు/ అజెండాల సాధనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ, సహకార భావంతో కలిసి కృషి చేయాలి. 'గరిష్ఠ పాలన - కనిష్ఠ ప్రభుత్వం' లాంటి సూత్రం ఆధారంగా 3, 7, 15 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక ద్వారా లక్ష్యాలు సాధించవచ్చని తెలిపింది.

### లక్ష్యాలు

- ★ వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీల చట్టంలో నూతన సంస్కరణలు తీసుకురావడం, వ్యవసాయ భూములు లీజుల చట్టం - 2016 రూపొందించడం ద్వారా న్యాయబద్ధ సంస్కరణలు తీసుకురావాలి.
- ★ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ప్రకృతి విపత్తుల నష్ట పరిహారానికి అదనపు బీమా సౌకర్యాల కల్పన.
- ★ అధిక ఆదాయాలు అందించే ఉద్యోగాలను వర్తకం, పరిశ్రమలు, సేవా రంగాల్లో సృష్టించడం.
- ★ అధిక ఉపాధి, వేతనాలు అందేలా తయారీ రంగాన్ని అభివృద్ధి చేయటం ఈ అజెండా ప్రధాన ఉద్దేశం.
- ★ దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్, చైనా దేశాల మాదిరి అధిక ఉత్పత్తి సాధనకు తయారీ రంగాన్ని అభివృద్ధి చేయడం కూడా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. దీని సాధనకు 'మేకిన్ ఇండియా' పథకాన్ని ఉపయోగించుకుని ఉత్పత్తి, అధిక వేతనాలు అందించే ఉపాధి కల్పన చేయాలని నిర్దేశించింది.
- ★ ఈ కార్యాచరణ ప్రణాళిక ప్రధాన కీలక రంగాలతోపాటు సేవలు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్, నగలు, రత్నాలు, ఆర్థిక సేవలు, పర్యటకం, రియల్ ఎస్టేట్ రంగాలపై దృష్టి నిలిపి ఉపాధి కల్పించాలని సూచించింది.

## బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. నీతి ఆయోగ్ అధ్యక్షుడు ఎవరు?
   1) ప్రధానమంత్రి 2) గవర్నర్
   3) ముఖ్యమంత్రి 4) రాష్ట్రపతి
2. నీతి ఆయోగ్ నిర్మాణానికి సంబంధించి వాస్తవాలు ఏవి?
   ఎ) సీఈఓ - 1 బి) పూర్తికాలం సభ్యులు - 5
   సి) పార్ట్‌టైమ్ సభ్యులు - 2
   డి) ఎక్స్ అఫీషియో సభ్యులు - 4
   1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, బి, సి, డి
3. నీతి ఆయోగ్ ప్రధాన విధులు ఏవి?
   ఎ) మేధో సంస్థగా వ్యవహరించడం
   బి) సమాన అవకాశాల కల్పనకు కృషి
   సి) సహకార సమాఖ్య అభివృద్ధికి కృషి
   డి) వ్యూహాత్మక దీర్ఘకాల విధానాల రూపకల్పన
   1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
   3) బి, సి, డి 4) సి, డి
4. నీతి ఆయోగ్‌కు సంబంధించని విధి ఏమిటి?
   ఎ) ప్రభుత్వ పథకాల అమలుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వృద్ధి చేయడం
   బి) సుస్థిర, సమ్మిళిత వృద్ధికి విధానాలను రూపొందించడం
   సి) రాష్ట్రాలకు నిధుల కేటాయింపు, పంపిణీ
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) సి మాత్రమే
5. నీతి ఆయోగ్ లక్ష్యం ఏది?
   ఎ) పౌర భాగస్వామ్యం ద్వారా వృద్ధి
   బి) మానవవనరులను శాస్త్రీయ వనరులుగా మార్చడం
   1) ఎ, బి 2) ఎ మాత్రమే
   3) బి మాత్రమే 4) ఏదీకాదు
6. నీతి ఆయోగ్ ఎవరి నాయకత్వంలో వ్యవసాయంపై టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది?
   1) రంగరాజన్ 2) శక్తికాంతాదాస్
   3) అరవింద్ పనగరియా 4) అమితాబ్ కాంత్
7. నీతి ఆయోగ్‌లో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఏ శాఖ మంత్రులు నియమితులయ్యారు?
   ఎ) హోంశాఖ బి) ఆర్థిక శాఖ
   సి) రైల్వే శాఖ డి) వ్యవసాయ శాఖ
   1) ఎ, బి 2) బి, సి
   3) సి, డి 4) ఎ, బి, సి, డి
8. కిందివారిలో నీతి ఆయోగ్ పూర్తికాల సభ్యులు కానిదెవరు?
   ఎ) వివేక్ దేబ్రాయ్ బి) వి.కె. సారస్వత్
   సి) రమేష్ చంద డి) రేచల్ ఛటర్జీ
   1) ఎ, బి, సి 2) డి మాత్రమే
   3) సి, డి 4) ఎ, డి
9. నీతి ఆయోగ్ ప్రధాన స్వభావం ఏది?
   ఎ) ఉత్పాదక సామర్థ్యం పెంపు
   బి) కార్యక్రమాల పర్యవేక్షణ
   సి) మేధోకేంద్రంగా పని చేయడం
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, బి, సి 4) ఎ, సి
10. నీతి ఆయోగ్ మొదటి సమావేశం ఏ పేరుతో జరిగింది?
    1) చలో ఇండియా 2) టీమ్ ఇండియా
    3) స్కిల్ ఇండియా 4) హలో ఇండియా
11. నీతి ఆయోగ్‌లోని ప్రత్యేక శాఖలు ఏవి?
    1) పరిశోధనా విభాగం 2) సంప్రదింపుల విభాగం
    3) టీమ్‌ఇండియా విభాగం 4) పైవన్నీ
12. నీతి ఆయోగ్ ప్రధాన సూత్రాలు ఏవి?
    ఎ) అంత్యోదయ బి) సమ్మిళిత
    సి) సుస్థిరత డి) గ్రామం
    1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
    3) సి, డి 4) ఎ, సి, డి

### జవాబులు

| | | | |
|---|---|---|---|
| 1–1 | 4–4 | 7–4 | 10–2 |
| 2–4 | 5–1 | 8–2 | 11–4 |
| 3–2 | 6–3 | 9–3 | 12–2 |

# నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?




డాక్టర్ తమ్మా కోటిరెడ్డి
ప్రొఫెసర్,
ఐబీఎస్, హైదరాబాద్


## జనరల్ స్టడీస్ ఇండియన్ ఎకానమీ ప్రత్యేకం

### ఐదో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

రాష్ట్రాలు పటిష్ఠమైతే దేశం పటిష్ఠమవుతుందనే సూత్రం ఆధారంగా 'కోఆపరేటివ్ ఫెడరలిజం'ను వేగవంతం చేయడానికి ప్రణాళికా సంఘం స్థానంలో నీతిఆయోగ్‌ను ప్రభుత్వం 2015 జనవరి 1న ఏర్పాటు చేసింది. నీతిఆయోగ్ నిర్వహించే విధులను రిసోర్స్ సెంటర్ & నాలెడ్జ్ హబ్, విధానాల రూపకల్పన, కార్యక్రమాల Frame work, కో ఆపరేటివ్ ఫెడరలిజంను వేగవంతం చేయడం, Monitoring and evaluation అనే నాలుగు కేటగిరీలుగా విభజించవచ్చు. నీతిఆయోగ్‌కు ప్రధానమంత్రి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ ఆయన వైస్ చైర్మన్‌ను నియమిస్తారు. నీతిఆయోగ్‌లో గవర్నింగ్ కౌన్సిల్ అత్యున్నతమైంది. గత సమావేశాల ఎజెండాలోని అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించడంతో పాటు 'భవిష్యత్తు అభివృద్ధి ప్రాధాన్యతలను గవర్నింగ్ కౌన్సిల్ చర్చిస్తుంది. గవర్నింగ్ కౌన్సిల్‌లో ప్రధానమంత్రి, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులుగా నలుగురు కేంద్ర మంత్రులతో పాటు, ప్రత్యేక ఆహ్వానితులుగా ముగ్గురు కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు.

### గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాలు

నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మొదటి సమావేశం 2015 ఫిబ్రవరి 8న జరిగింది. ఈ సమావేశంలో కోఆపరేటివ్ ఫెడరలిజంను వేగవంతం చేయడంతోపాటు జాతీయ స్థాయి సమస్యల పరిష్కారానికి రాష్ట్రాల క్రియాశీల భాగస్వామ్య ఆవశ్యకతను ప్రధాని ప్రస్తావించారు. రెండో సమావేశం 2015 జూలై 15న, మూడో సమావేశం 2017 ఏప్రిల్ 23న జరిగింది. ఈ సమావేశాల్లో సరైన వ్యూహం, విజన్ డాక్యుమెంట్ల ద్వారా 'భారత్ అభివృద్ధి ఎజెండా' రూపొందించాలని నిర్ణయించారు. నాలుగో సమావేశం 2018 జూన్ 17న జరిగింది. ఈ దీనిలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, ఆయుష్మాన్ భారత్, POSHAN అభియాన్, మిషన్ ఇంద్ర ధనుష్ లాంటి పథకాల ప్రగతికి సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఐదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 2019 జూన్ 15న జరిగింది.

### గవర్నింగ్ కౌన్సిల్ -5వ సమావేశం-ఎజెండా

గవర్నింగ్ కౌన్సిల్ అయిదో సమావేశంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాలు, సూచనలను విధాన నిర్ణయాల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకుంటామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఐదో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ముందున్న ఎజెండా ఈ విధంగా ఉంది.

1. వర్షపు నీటి సంగ్రహం (Rain water Harvesting)
2. కరువు స్థితి, నివారణ చర్యలు
3. ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం - విజయాలు, సవాళ్లు
4. వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సంస్కరణల్లో భాగంగా కింది చట్టాలకు ప్రాధాన్యత
ఎ) వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ చట్టం
బి) నిత్యావసర వస్తువుల చట్టం
5. భద్రత సంబంధిత అంశాల్లో భాగంగా మావోయిస్టు ప్రభావిత జిల్లాలపై ప్రత్యేక దృష్టి

### ప్రధానమంత్రి ప్రసంగం - ముఖ్యాంశాలు

- రాష్ట్రాలు తమ పోటీతత్వాన్ని వినియోగించుకోవడం ద్వారా జిల్లా స్థాయి నుంచి స్థూల దేశీయోత్పత్తి పెంపొందించడానికి తగిన కార్యాచరణ ప్రారంభించాలి. ఈ సమావేశాన్ని 'టీమ్ ఇండియా సమావేశంగా' ప్రధాని ప్రస్తావించారు.
- కోఆపరేటివ్ ఫెడరలిజంను వేగవంతం చేయడానికి నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ ఒక వేదికగా ఉపకరించగలదని ప్రధాని పేర్కొన్నారు. భారత ప్రగతిని నిరోధించే కారకాలైన పేదరికం, నిరుద్యోగం, కరువు, కాలుష్యం, వరదలు, హింస, అవినీతిపై సమష్టిగా పోరాడాలని ప్రధాని పిలుపునిచ్చారు.
- నీటి సంరక్షణ విషయంలో రాష్ట్రాల కృషిని ప్రధాని అభినందించారు. నవకల్పనలతో కూడిన నీటి యాజమాన్య పద్ధతులను అమలు చేయాలని రాష్ట్రాలను కోరారు. నీటిని అభివృద్ధి వనరుగా గుర్తించి 'జల్‌శక్తి మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేశారు.
- 2024 నాటికి భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే లక్ష్యాన్ని ప్రధాని ప్రకటించారు. 2019 మార్చి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2.75 ట్రిలియన్ డాలర్లుగా అంచనా. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించడం సవాలే అయినప్పటికీ సమష్టి కృషితో లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ పరిమాణాన్ని 2 నుంచి 2.5 రెట్లు వరకు పెంచుకోగలిగితే ఈ లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.
- రాష్ట్రాలు ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఎగుమతులు, ఉపాధి పెంపునకు చర్యలు తీసుకోవాలి. ఆదాయ పెంపు, ఉపాధి కల్పనలో ఎగుమతి రంగం పాత్ర ప్రధానం కాబట్టి ఎగుమతి రంగం అభివృద్ధిపై రాష్ట్రాలు దృష్టి సారించాలి.



- ఆరోగ్య రంగానికి సంబంధించి 2022 నాటికి అనేక లక్ష్యాలను సాధించడానికి చర్యలు అవసరం. టి.బి.ను 2025 నాటికి పూర్తిగా నిర్మూలించాలని ప్రధాని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద ఇప్పటి వరకు PMJAYను అమలు చేయని రాష్ట్రాలు వెంటనే అమలుకు చర్యలు తీసుకోవాలి.
- సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదాన్ని ఆచరణలో పెట్టడంలో నీతి ఆయోగ్ కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. దేశంలో అమలులో ఉన్న పథకాల వల్ల కలిగే ప్రయోజనం కొంత మంది ప్రజలకు లేదా కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాకూడదని ప్రధాని అభిలషించారు.
- వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సంస్కరణల కోసం అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటును ప్రధాని ప్రకటించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత్ ప్రగతిని ప్రస్తావించారు. మైనింగ్ రంగం అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించాలన్నారు. అనేక రాష్ట్రాల్లో మైనింగ్ రంగం అభివృద్ధిలో ఎదురవుతున్న అడ్డంకులను ప్రధాని ప్రస్తావించారు. ఈ అంశంపై నీతి ఆయోగ్ దృష్టి సారిస్తుందని ప్రధాని పేర్కొన్నారు.
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో హింసను అరికట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. హోంమంత్రిత్వ శాఖ మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో సమన్వయం ద్వారా హింసను అరికట్టడంతో పాటు ఆయా ప్రాంతాల అభివృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లడంలో తగిన సహకారం అందిస్తుంది.
- రైతుల ఆదాయాలను 2022 నాటికి రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని సమావేశంలో ప్రధాని ప్రస్తావించారు. లక్ష్యసాధనకు ఫిషరీస్, పశు సంపద, తోటల పెంపకం, పండ్లు, కూరగాయల ఉత్పత్తుల పెంపుపై దృష్టి సారించాలి. నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వాటర్ టేబుల్ పెంపుపై దృష్టి సారించాలి. నీటి సంరక్షణ, యాజమాన్యానికి సంబంధించి తగిన నియమావళి, నియంత్రణలను రూపొందించాలి.

### వ్యవసాయ రంగంలో సంస్కరణలు

నీటి సంరక్షణ, వర్షపు నీటి సంగ్రహం (రైన్ వాటర్ హార్వెస్టింగ్) విషయంలో మహారాష్ట్ర, రాజస్థాన్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటకలు అభిలషణీయ పద్ధతులను అవలంబించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం Jalyukt shivar కింద తీసుకున్న చర్యల కారణంగా 11,000 గ్రామాలు కరువు నుంచి విముక్తి పొందాయి. ముఖ్యమంత్రి జల్ స్వావలంబన్ అభియాన్ కార్యక్రమం ఫలితంగా మహారాష్ట్రలోని 21 జిల్లాల్లో భూగర్భ జల మట్టం 5 అడుగులు పెరిగింది. తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిన మిషన్ కాకతీయ పథకం 19 లక్షల ఎకరాలకు సాగునీరు అందించింది. గుజరాత్ ప్రభుత్వం ప్రారంభించిన 'సుజలం-సుఫలం', కర్ణాటకలో కృత్రిమ రీచార్జ్ పథకాలు ఆశించిన ఫలితాలనిచ్చాయి. తద్వారా ఆయా రాష్ట్రాలు కరువు నివారణ విషయంలో కొంత మేర విజయవంతమయ్యాయి. కరువు యాజమాన్యం, సంబంధిత నివారణ చర్యలను గవర్నింగ్ కౌన్సిల్ చర్చించింది. అన్ని రాష్ట్రాలకు సంబంధించి సమగ్ర కరువు యాజమాన్య ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం రూపొందించాలని సమావేశంలో ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ చట్టం అమలు సమీక్ష, నిత్యావసర వస్తువుల చట్టంలో మార్పులు ఎజెండా అంశాలుగా ఉంటాయి. వ్యవసాయ రంగంలో నిర్మాణాత్మక సంస్కరణల ఆవశ్యకతను ప్రధాని ప్రస్తావిస్తూ కార్పొరేటు పెట్టుబడిని ప్రోత్సహించడం, లాజిస్టిక్స్‌ను పటిష్ఠపరచడం, ఆహార ప్రాసెసింగ్‌పై దృష్టి సారించడం లాంటి చర్యలను పేర్కొన్నారు.

### ఆకాంక్షిత జిల్లాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు

ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం అమలును గవర్నింగ్ కౌన్సిల్ సమీక్షించింది. సమ్మిళిత వృద్ధి సాధనలో ఈ కార్యక్రమం అమలు ప్రాధాన్యత సంతరించుకుంది. మానవ, సామాజికాభివృద్ధికి సంబంధించిన 49 సూచికల విషయంలో ఈ కార్యక్రమంలో భాగమైన అన్ని ఆకాంక్షిత జిల్లాల్లో వృద్ధి వేగవంతమైంది. తమ రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతమైందని అనేక మంది ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సమ్మిళిత వృద్ధి సాధనకు ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం కింద అమలుకు వీలయ్యే కొన్ని పథకాలను క్లిష్టమైన ప్రాంతాల్లో కొన్ని బ్లాక్‌లలో అమలుపరచడానికి ఉన్న అవకాశాలను సమావేశంలో చర్చించారు.

కేంద్ర హోంమంత్రి గత ఐదేళ్లుగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, భద్రతకు సంబంధించి తీసుకొన్న చర్యలను ప్రస్తావించారు. కేంద్ర ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌ను ఆయా ప్రాంతాలకు పంపించడం ద్వారా మావోయిస్టు కార్యకలాలపాలను తగ్గించగలిగామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో రూ. 18,000 కోట్ల వ్యయంతో 11,000 కి.మీ. రోడ్ల నిర్మాణాన్ని చేపట్టగా ఇప్పటి 5,500 కి.మీ. రోడ్ల నిర్మాణం పూర్తయింది. టెలికాం కనక్టివిటీ పెంపుకు 2335 మొబైల్ టవర్స్‌ను ఏర్పాటు చేశారు. తర్వాత రూ. 11,000 కోట్ల వ్యయంతో 4072 టవర్స్‌ను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు.

### వివిధ రాష్ట్రాల డిమాండ్లు

సమావేశంలో ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ బలంగా వినిపించారు. ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా 14 ఆర్థిక సంఘం ఏ విధమైన సిఫార్సులు చేయలేదని ఆయన పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలకు కేంద్ర ప్రభుత్వం సహాయంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు కనీస మద్దతు ధర, పేదలకు గృహ నిర్మాణం లాంటి అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. 2014 మేలో రాష్ట్ర రుణం రూ. 97000 కోట్లు కాగా ప్రస్తుతం రూ. 2,59,000 కోట్లు చేరిందని, ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని కొంత మేర పూడ్చుకోవడంతో పాటు ఉపాధి కల్పన మెరుగవుతుందని ముఖ్యమంత్రి అభిలషించారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకి పూర్తి రాష్ట్ర హోదా ఇవ్వాలని కోరారు. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఆవశ్యకతను ప్రస్తావించారు. పంజాబ్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరిందర్ సింగ్ సమావేశానికి హాజరుకాకపోయినప్పటికీ తన ప్రసంగ పాఠంలో నీటి సంక్షోభ నివారణకు కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అర్థించారు. రుణగ్రస్త రైతులకు ఒకేసారి రుణమాఫీతోపాటు పీఎం కిసాన్ పథకం కింద రైతులకు అందించే సాంవత్సరిక సహాయాన్ని రెట్టింపు చేయాలని, వ్యవసాయ కార్మికులను ఈ పథకం పరిధిలోకి తీసుకురావాలని తన ప్రసంగ పాఠంలో పేర్కొన్నారు.

---

## జనరల్ స్టడీస్- ఇండియన్ హిస్టరీ

1. బ్రిటిష్ ప్రభుత్వ రాజధానిని కలకత్తా నుంచి ఢిల్లీకి ఎప్పుడు మర్చారు?
1) క్రీ.శ.1909 2) క్రీ.శ.1910
3) క్రీ.శ.1911 4) క్రీ.శ.1913

2. రాజ్యసంక్రమణ సిద్ధాంతం ద్వారా లార్డ్ డల్హౌసి పొందిన తొలి భూభాగం ఏది?
1) ఉదయ్‌పూర్ 2) నాగ్‌పూర్
3) ఝాన్సీ 4) సతారా

3. అక్బర్ ఆస్థాన సంగీత విద్వాంసుడు ఎవరు?
1) తోడర్‌మల్ 2) తాన్‌సేన్
3) బీర్బల్ 4) మాన్‌సింగ్

4. షాజహాన్ పాలనా కాలం ఏది?
1) క్రీ.శ.1605- 1627
2) క్రీ.శ.1628- 1658
3) క్రీ.శ.1556- 1605
4) క్రీ.శ.1658- 1707

5. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్థాపించిన పార్టీ ?
1) జస్టిస్ పార్టీ
2) కృషికార్ లోక్ పార్టీ
3) ఆలిండియా లేబర్ పార్టీ
4) ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

6. కింది వారిలో 'ఇండియన్ న్యూటన్' అని ఎవరిని పిలుస్తారు?
1) బ్రహ్మగుప్తుడు
2) భాస్కరాచార్యుడు
3) వాగ్భటుడు 4) ఆర్యభట్టు

7. ఢిల్లీని పరిపాలించిన ఏకైక మహిళ సుల్తానా రజియా పాలనా కాలం ఏది?
1) క్రీ.శ. 1226-1236
2) క్రీ.శ. 1226-1230
3) క్రీ.శ. 1236-1240
4) క్రీ.శ. 1240-1245

8. బొంబాయిని గొప్ప వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దిన బ్రిటిష్ పాలకుడు ఎవరు?
1) ఫ్రాంకోయిస్ మార్టిన్
2) జాబ్ చార్నాక్
3) జెరాల్డ్ ఆంగ్లియర్ 4) డూప్లే

9. భారత్‌లో అంగ విచ్ఛేదన శిక్షను రద్దు చేసిన బ్రిటిష్ పాలకుడు ఎవరు?
1) వారన్ హేస్టింగ్స్
2) కారన్ వాలీస్ 3) వెల్లస్లీ
4) లార్డ్ రిప్పన్

10. హెన్రీ లూయిస్ వివియన్ డెరోజియో భారత్‌లో నడిపిన ఉద్యమం ఏది?
1) అకాలీ ఉద్యమం
2) అలీఘర్ ఉద్యమం
3) వహబీ ఉద్యమం
4) యంగ్ బెంగాల్ ఉద్యమం

11. కింది వాటిలో సరైన జత ఏది?
1) నేతాజీ సుభాష్ చంద్రబోస్ - కటక్
2) గాంధీజీ - పోర్ బందర్
3) సరోజినీ నాయుడు- హైదరాబాద్
4) పైవన్నీ సరైనవే

12. కింది వారిలో 'వర్గపోరాటాల రికార్డే చరిత్ర' అని వ్యాఖ్యానించిన వారెవరు?
1) ఆర్నాల్డ్ టాయిన్ బీ
2) కారల్ మార్క్స్ 3) మాక్స్ ముల్లర్
4) సర్ విలియం జోన్స్

13. కింది వాటిలో ఢిల్లీ సుల్తానుల కాలంలో వాడుకలో లేని నాణెం ఏది?
1) దామ్ 2) జిటాల్
3) టంకా 4) ఆదా

14. ఆంధ్రా తీరంలోని యానాంను ఫ్రెంచివారు తమ వర్తక కేంద్రంగా ఎప్పుడు చేసుకున్నారు?
1) క్రీ.శ.1664 2) క్రీ.శ.1690
3) క్రీ.శ.1723 4) క్రీ.శ.1742

15. మూడో కర్ణాటక యుద్ధం ఏ సంధితో ముగిసింది?
1) పారిస్ సంధి
2) వర్సెయిల్ సంధి
3) ప్రాగ్ సంధి 4) టిల్‌సిట్ సంధి

### సమాధానాలు

1) 3 2) 4 3) 2 4) 2 5) 3
6) 1 7) 3 8) 3 9) 2 10) 4
11) 4 12) 2 13) 1 14) 3 15) 1

# ఆర్థిక సంస్కరణలు



గ్రూప్స్ ప్రత్యేకం

ఇండియన్ ఎకానమీ



రాయల రాధాకృష్ణ

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం పరిమితంగా ఉండాలన్నది సంప్రదాయ ఆర్థిక వేత్తల అభిప్రాయం. వీరు స్వేచ్ఛా వ్యాపార విధానాన్ని సమర్థించారు. సంప్రదాయ ఆర్థికవేత్తలు ఆర్థిక వ్యవస్థలో ఎప్పుడూ సంపూర్ణ ఉద్యోగిత ఉంటుందని పేర్కొన్నారు. 1929-30 మధ్య ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్య పరిస్థితులు రావడంతో ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం అనివార్యమైంది. 1936లో జెఎం కీన్స్ 'ద జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ ఇంటరెస్ట్ అండ్ మనీ' అనే గ్రంథంలో ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ జోక్యం అవసరం అని పేర్కొన్నారు. సాధారణంగా ఆర్థిక వ్యవస్థలను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
2. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
3. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

**పెట్టుబడీదారీ ఆర్థిక వ్యవస్థ:** దీని రూపకర్త ఆడం స్మిత్. ధరల యంత్రాంగం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటాన్ని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థగా పేర్కొంటారు. ఈ ఆర్థిక వ్యవస్థలో స్వేచ్ఛా వ్యాపార విధానం ఉంటుంది. ఈ ఆర్థిక వ్యవస్థ ముఖ్య ఉద్దేశం లాభార్జన. అమెరికా, పశ్చిమ దేశాలు పెట్టుబడీదారీ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణలు.

**సామ్యవాద ఆర్థిక వ్యవస్థ:** దీని రూప కర్త కారల్ మార్క్స్. ధరల యంత్రాంగం ప్రభుత్వ ఆధీనంలో ఉండటాన్ని సామ్యవాద ఆర్థిక వ్యవస్థగా పేర్కొంటారు. ఈ ఆర్థిక వ్యవస్థ ముఖ్య ఉద్దేశం ప్రజల సంక్షేమం. చైనా, రష్యా, వియాత్నం సామ్యవాద ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణలు.

**మిశ్రమ ఆర్థిక వ్యవస్థ:** జెఎన్ కీన్స్ ఈ ఆర్థిక వ్యవస్థ రూపకర్త. ధరల యంత్రాంగం ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉంటాయి. ఇండియా మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణ. మనదేశంలో ఈ తరహా ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన తీర్మానం '1948 పారిశ్రామిక విధానం'.

ఆర్థిక సంస్కరణలకు పూర్వం ఇండియా పరిస్థితి

-సంస్కరణలకు పూర్వం ఇండియాలో కింది పారిశ్రామిక విధాన తీర్మానాలు ప్రవేశపెట్టారు. అవి..

## 1948 పారిశ్రామిక తీర్మానం

- ఇండియాలో ప్రవేశపెట్టిన మొదటి తీర్మానం ఇది
- ఈ తీర్మానంలో పరిశ్రమలను నాలుగు రకాలుగా వర్గీకరించారు. అవి

1) ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న పరిశ్రమలు
2) ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పరిశ్రమలు
3) మిశ్రమ రంగంలో ఉన్న పరిశ్రమలు
4) ప్రైవేటు రంగ పరిశ్రమలు

## 1956 పారిశ్రామిక తీర్మానం

- ఈ తీర్మానంలో పరిశ్రమలను మూడు రకాలుగా విభజించారు. అవి..

1) జాబితా ఎ- 17 రకాలు పరిశ్రమలు
2) జాబితా బి- 12 రకాల పరిశ్రమలు
3) జాబిత సి- మిగిలిన పరిశ్రమలు

- జాబితా 'ఎ' లోని పరిశ్రమలు ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉంటాయి. జాబితా 'బి'లోని పరిశ్రమలు మిశ్రమరంగంలో, 'సి'లోని పరిశ్రమలు ప్రయివేట్ రంగంలో ఉంటాయి.

## 1973 పారిశ్రామిక తీర్మానం

- దత్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- కోర్ సెక్టార్, జాయింట్ సెక్టార్ అనే భావనలు ప్రవేశపెట్టారు.

## 1977 పారిశ్రామిక తీర్మానం

- ఈ తీర్మానాన్ని జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- ఈ తీర్మానంలో చిన్నతరహా పరిశ్రమలకు ప్రాధాన్యం ఇచ్చారు.
- చిన్న తరహా పరిశ్రమలకు రిజర్వు చేసిన వస్తువుల సంఖ్యను 180 నుంచి 807కు పెంచారు.
- సూక్ష్మ పరిశ్రమల పెట్టుబడి పరిమాణం ఒక లక్ష రూపాయలుగా, చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడి పరిమాణం పది లక్షల రూపాయలుగా, అనుబంధ పరిశ్రమల పెట్టుబడి పరిమాణం 15 లక్షల రూపాయలుగా నిర్ణయించారు.

## 1980 పారిశ్రామిక తీర్మానం

- ఈ తీర్మానంలో ఆర్థిక ఫెడరలిజం, న్యూక్లియస్ భావన అనే అంశాలను చేర్చారు.
- పరిశ్రమల పెట్టుబడి పరిమాణాన్ని పెంచారు. అవి...

1) సూక్ష పరిశ్రమల పెట్టుబడి పరిమాణం లక్ష నుంచి రెండు లక్షల రూపాయలకు పెంచారు.
2) చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి పరిమాణం 10 లక్షల నుంచి 20 లక్షల రూపాయలకు పెంచారు.
3) అనుబంధ పరిశ్రమల పెట్టుబడి పరిమాణం 15 లక్షల నుంచి 25 లక్షలకు పెంచారు.

## 1985 పారిశ్రామిక విధాన తీర్మానం

- ఈ తీర్మానాన్ని రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.
- బ్రాడ్ బ్యాండ్ విధానాన్ని అమలు చేశారు.
- ఈ తీర్మానం ప్రకారం ఎంఆర్‌టిపి యాక్ట్ గరిష్ఠ ఆస్తుల పరిమితిని 20 కోట్ల నుంచి 100 కోట్ల రూపాయలకు పెంచారు.

## 1990 పారిశ్రామిక విధాన తీర్మానం

- ఈ తీర్మానాన్ని అజిత్‌సింగ్ ప్రవేశపెట్టారు.
- ఈ తీర్మానం ప్రకారం చిన్నతరహా పరిశ్రమలకు విత్త సహాయం చేయడానికి 1990లో లక్నో ప్రధాన కేంద్రంగా 'సిడ్బీ'ని ఏర్పాటు చేశారు.

## 1991 పారిశ్రామిక విధాన తీర్మానం

- సంస్కరణల్లో భాగంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.
- ఈ తీర్మానం ప్రకారం కింది చర్యలు తీసుకొన్నారు.

1) లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరించారు.
2) ప్రభుత్వరంగ ప్రాధాన్యతను తగ్గించారు.
3) విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు.
4) విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానించారు.
5) ఎంఆర్‌టిపి యాక్ట్‌ను సవరించారు.

## ఆర్థిక సంస్కరణలకు ముందు పరిస్థితులు

1) ప్రభుత్వరంగ ప్రాధాన్యం ఎక్కువ
2) విదేశీ వ్యాపారంపై ఆంక్షలు
3) లైసెన్సింగ్ విధానం అమలు
4) గరిష్ఠ ఆస్తులపై పరిమితి
5) ప్రైవేట్ రంగంపై అధిక నియంత్రణ
6) పాక్షిక రూపాయి మార్పిడి విధానం అమలు
7) పెట్టుబడుల ప్రోత్సాహం లేకపోవడం
8) జాతీయీకరణ అమల్లో ఉండటం

## ఆర్థిక సంస్కరణల అమలుకు కారణాలు

1) కోశలోటు అధికంగా ఉండటం
2) ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండటం
3) వృద్ధి రేట్లలో తగ్గుదల
4) బిఒపి లోటు పెరిగిపోవడం
5) విదేశీ మారక నిల్వల్లో తగ్గుదల
6) పేదరికం, నిరుద్యోగం పెరిగిపోవడం
7) ఆదాయ అసమానతలు అధికంగా ఉండటం
8) దిగుమతుల్లో పెరుగుదల
9) ప్రణాళికేతర వ్యయంలో పెరుగుదల

## ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

- జాతీయ తలసరి ఆదాయ వృద్ధిరేట్లు పెంచడం
- ధరలు స్థిరత్వాన్ని సాధించడం
- సంపూర్ణ ఉద్యోగిత కల్పించడం
- ఆదాయ అసమానతలు తగ్గించడం
- ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచడం
- లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరించడం
- ప్రభుత్వరంగ ప్రాధాన్యతను తగ్గించడం
- ప్రైవేటీకరణకు చర్యలు తీసుకోవడం
- భారత ఆర్థిక వ్యవస్థను విదేశీ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేయడం
- విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం
- విదేశీ మారక నిల్వలు పెంచడం
- బిఒపి లోటును తగ్గించడం
- కోశలోటును తగ్గించడం
- ఎగుమతులను ప్రోత్సాహించడం

## ఆర్థిక సంస్కరణలు - అమలు తీరు

1991లో పి.వి.నర్సింహారావు ప్రభుత్వం ఎల్‌పిజి పేరుతో నూతన ఆర్థిక సంస్కరణలు అమలు చేసింది.

- ఎల్ అంటే లిబరలైజేషన్ (సరళీకరణ)
- పి అంటే ప్రైవేటైజేషన్ (ప్రయివేటీకరణ)
- జి అంటే గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ)

### సరళీకరణ

- గత ఆర్థిక విధానంలో ఉన్న ప్రభుత్వ నియంత్రణలను తొలగించడాన్ని సరళీకరణగా పేర్కొంటారు.
- సరళీకరణలో భాగంగా కింది చర్యలు తీసుకొన్నారు.

1. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానంలో మార్పు అంటే లైసెన్సింగ్ అవసరం అయ్యే పరిశ్రమల సంఖ్యను తగ్గించారు. 1991 నాటికి ఈ సంఖ్యను 18కి తగ్గించారు. ప్రస్తుతం లైసెన్సింగ్ అవసరం అయ్యే పరిశ్రమల సంఖ్య ఐదు. అవి... ఆల్కహాల్ ఉత్పత్తులు, పోగాకు ఉత్పత్తులు, హానికర రసాయనాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాలు, ఆయుధాల తయారీ.
2. ఎంఆర్‌టిపి యాక్ట్‌ను సవరించారు. అంటే దత్ కమిటీ సిఫార్సుల మేరకు ఎంఆర్‌టిపి యాక్ట్‌ను 1969లో చేశారు. 1970లో ఎంఆర్‌టిపి కమిషన్‌ను ఏర్పాటు చేశారు.

- ఎంఆర్‌టిపి యాక్ట్ ప్రకారం గరిష్ఠ ఆస్తుల పరిమితి 20 కోట్లుగా నిర్ణయించారు. 1985లో గరిష్ఠ ఆస్తుల పరిమితిని 100 కోట్లకు పెంచారు. 1991లో ఈ పరిమితిని ఎత్తివేశారు. 2002లో రాఘవన్ కమిటీ సిఫార్సుల మేరకు ఎంఆర్‌టిపి యాక్ట్‌ను రద్దు చేసి దాని స్థానంలో పోటీ చట్టం చేశారు.
- 1994-95లో కరెంట్ అకౌంట్‌లో రంగరాజన్ కమిటీ సిఫార్సుల మేరకు రూపాయిని పూర్తిగా మార్చుకొనే అవకాశం కల్పించారు.
- బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలకు 1991లో నర్సింహ్మన్ కమిటీని నియమించారు.
- పన్నుల వ్యవస్థపై అధ్యయనం చేయడానికి 1991లో రాజా చెల్లయ్య కమిటీని నియమించారు.

### ప్రైవేటీకరణ

- ప్రభుత్వ రంగ ప్రాధాన్యతను తగ్గించి ప్రైవేట్ ప్రాధాన్యాన్ని పెంచడాన్ని ప్రైవేటీకరణ అంటారు.
- ప్రైవేటీకరణలో భాగంగా కింది చర్యలు తీసుకున్నారు.

1. పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉత్పాదక కార్య కలాపాలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని పెట్టుబడుల ఉపసంహరణ అంటారు.
2. 1992లో పెట్టుబడుల ఉపసంహరణపై అధ్యయనం చేయడానికి రంగరాజన్ కమిటీని నియమించారు.
3. ప్రభుత్వ గుత్తాధిపత్యంలో పరిశ్రమల సంఖ్యను 1991నాటికి 8కి తగ్గించారు. ప్రస్తుతం ఇవి మూడు ఉన్నాయి. అవి రైల్వేలు, అణుశక్తి, అణు ఇంధన ఖనిజాల తవ్వకం.

- కార్పొరేట్ రంగ విస్తరణకు చర్యలు తీసుకొన్నారు.

### ప్రపంచీకరణ

- భారత ఆర్థిక వ్యవస్థను విదేశీ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేస్తూ విదేశీ పెట్టుబడులకు అవకాశాలు కల్పించడాన్నే ప్రపంచీకరణ అంటారు.
- ప్రపంచీకరణలో భాగంగా భారతదేశంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడానికి 1992లో ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డును ఏర్పాటు చేశారు.
- ఎస్ఇజెడ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నారు.
- రూపాయి పూర్తి మార్పిడి విధానం అమలు చేశారు.
- ఎగుమతుల ప్రోత్సాహక చర్యలు తీసుకొన్నారు.

### ఇండియాలో మొదటి తరం ఆర్థిక సంస్కరణలు

- మొదటి తరం ఆర్థిక సంస్కరణల్లో భాగంగా తీసుకొన్న చర్యలు
- లైసెన్సింగ్ విధానాన్ని సరళీకరించారు.
- ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉన్న పరిశ్రమల సంఖ్యను తగ్గించారు.
- ఎంఆర్‌టిపి యాక్ట్‌ను సవరించారు.
- ఖాయిలా పడిన ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగుల పునరావాసానికి జాతీయ పునరుజ్జీవ నిధిని ఏర్పాటు చేశారు.
- గోల్డెన్ షేక్ హ్యాండ్ కింద సంస్థల్లో స్వచ్ఛంద పదవీవిరమణ విధానం ప్రవేశపెట్టారు.
- మినీ రత్న, నవరత్న, మహారత్న వంటి విధానాలు ప్రవేశపెట్టారు.
- బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు చేశారు.
- సిఆర్ఆర్, ఎస్ఎల్ఆర్ వంటి రేట్లు తగ్గించారు.
- ప్రైవేట్, విదేశీ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నారు.
- బ్యాంకుల కంప్యూటీకరణకు చర్యలు తీసుకొన్నారు.
- ఎన్‌పిఎ తగ్గించేందుకు చర్యలు తీసుకొన్నారు.
- డెట్ రికవరీ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేశారు.
- బిఎస్ఆర్‌బిని రద్దు చేశారు.
- రూపాయి విలువను 1991లో తగ్గించారు.
- సెజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నారు.
- రూపాయి పూర్తి మార్పిడి విధానం అమలు చేశారు.
- సబ్సిడీలు తగ్గించేందుకు చర్యలు తీసుకొన్నారు.
- పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు.
- 1996లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- 1992లో విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డును ఏర్పాటు చేశారు.
- బీమా రంగంలో సంస్కరణలకు 1993లో మల్హోత్ర కమిటీని నియమించారు.
- 1999లో 'ఫెరా' ను 'ఫెమా'గా మార్చారు.

### రెండో తరం సంస్కరణలు

- జాతీయ వ్యవసాయ విధానం 2000లో ప్రవేశపెట్టారు.
- అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్స్ జోన్స్‌ను ఏర్పాటు చేశారు.
- ఎంఆర్‌టిపి స్థానంలో పోటీ చట్టం చేశారు.
- ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్‌ను 2003లో చేశారు.
- వ్యాట్‌ను దేశవ్యాప్తంగా అమలు చేశారు.
- సాంకేతిక విద్య అభివృద్ధికి చర్యలు తీసుకొన్నారు.
- జిఎస్‌టి అమలుకు చర్యలు తీసుకొన్నారు.
- సుస్థిరత అభివృద్ధికి చర్యలు తీసుకొన్నారు.
- ప్రణాళికేతర వ్యవయం పెరుగుదలపై అధ్యయనం చేయడానికి గీతాకృష్ణన్ కమిటీని నియమించారు.

## వ్యవసాయ విత్తం

# అన్నదాతలకు ఆర్థిక ఆసరా!

**దేశంలో అత్యధికుల ఉపాధి వనరు, జీవనాధారం వ్యవసాయం. పండించే రైతుకు పెట్టుబడి ఇక్కడ ప్రధాన సమస్య. అరవయ్యో దశకం వరకు ఎక్కువ శాతం రైతులకు సంస్థాగత పరపతి లభ్యత లేదు. ఫలితంగా వడ్డీవ్యాపారుల దోపిడీతో వ్యవసాయ కుటుంబాలు అప్పులపాలయ్యేవి. దేశంలో సహకార వ్యవస్థ విస్తరణ, బ్యాంకుల జాతీయీకరణ తర్వాతే ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల వృద్ధికి అవసరమయ్యే రుణాలు, వాటిని సంస్థాగతంగా సమకూర్చే విత్తవనరుల సమగ్రస్వరూపం, అభివృద్ధి క్రమంపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. వ్యవసాయ రుణాల రకాలు, వాటిని అందించేందుకు దేశంలో అంచెలవారీగా ఏర్పాటైన సంస్థలు, రైతు శ్రేయస్సు, వ్యవసాయ వృద్ధి కోసం ప్రభుత్వం చూపిన చొరవ, సంబంధిత కమిటీలు, రూపుదిద్దుకున్న వ్యవస్థలు, ప్రవేశపెట్టిన పథకాలు, వాటి పనితీరు గురించి గణాంకాలతో సహా తెలుసుకోవాలి.**




వ్యవసాయానికి అవసరమైన ఉత్పాదకాలు అంటే విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాల కోసం రైతులకు అందించే ఆర్థిక సహాయాన్ని వ్యవసాయ విత్తం లేదా వ్యవసాయ పరపతి అంటారు. దీన్ని కాలం, ఉద్దేశం ఆధారంగా విభజించవచ్చు.

**కాలం ఆధారిత పరపతి:** ఇది మూడు రకాలు.

1) **స్వల్పకాల పరపతి:** 15 నెలల్లోపు తిరిగి చెల్లించే రుణాలను 'స్వల్పకాలిక రుణాలు' అంటారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు, కూలీల వేతనాలు చెల్లించేందుకు తీసుకునే రుణాలివి. వడ్డీవ్యాపారులు, సహకార సంఘాలు ఎక్కువగా ఈ రుణాలిస్తాయి.

2) **మధ్యకాలిక పరపతి:** 15 నెలల నుంచి 5 సంవత్సరాల మధ్య తిరిగి చెల్లించేవి. పశువులు, వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు ఉపయోగించే ఈ రుణాలను వడ్డీవ్యాపారులు, బంధువులు, సహకార సంఘాలతోపాటు వాణిజ్య బ్యాంకులు ఇస్తాయి.

3) **దీర్ఘకాల పరపతి:** ఐదేళ్లపైన తిరిగి చెల్లించే రుణాలివి. 15-20 ఏళ్ల వ్యవధి ఉంటుంది. భూమి అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, ట్రాక్టర్లు, హార్వెస్టర్ల కొనుగోలుకు, పాతరుణాలు తీర్చేందుకు ఈ పరపతిని ఉపయోగిస్తారు. వీటిని ప్రాథమిక పరపతి వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బోర్డులు అందిస్తాయి.

**ఉద్దేశం ఆధారిత పరపతి:** ఇది 3 రకాలు.

1) **ఉత్పాదక రుణం:** ఎరువులు, విత్తనాలు, పనిముట్ల కొనుగోలుకు రైతులు ఉపయోగించే పరపతి.

2) **వినియోగ అవసరాలకు రుణం:** పంటకు, పంటకు మధ్య వ్యవధిలో ఆదాయం లేకపోవడంతో రైతులు వ్యక్తిగత అవసరాలకు అప్పు చేస్తారు. దీనికోసం ఎక్కువగా వడ్డీవ్యాపారులపై ఆధారపడతారు.

3) **అనుత్పాదక రుణం:** కోర్టు వ్యవహారాలు, వివాహాలు, జననాలు, మరణాలు, పండగలు మొదలైన అనుత్పాదక అవసరాలకు తీసుకునే రుణాలు.

**వ్యవసాయ పరపతి ఆధారాలు:** ఇది రెండు రకాలు.

1) **సంస్థాగతం కాని పరపతి:** ఈ పరపతిని అందించేవారు వడ్డీ వ్యాపారులు, భూస్వాములు, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, బంధువులు, స్నేహితులు. 1951 నాటికి సంస్థాగతం కాని పరపతి 93% ఉండేది. వడ్డీ వ్యాపారులు 1950-51లో 72% రుణాలు ఇచ్చేవారు. 2013 నాటికి 25.8% తగ్గింది. వడ్డీవ్యాపారులు విధించే వడ్డీ 18 నుంచి 50% వరకు ఉంటుంది.

2) **సంస్థాగత పరపతి:** ఈ పరపతిలో వాణిజ్య, గ్రామీణ బ్యాంకులు, సహకార సంఘాలు భాగం. రైతులకు తక్కువ వడ్డీకి రుణాలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత పరపతిని విస్తరిస్తోంది.

**గ్రామీణ పరపతి - వాణిజ్య బ్యాంకులు:** 1950-51లో గ్రామీణ పరపతిలో వాణిజ్య బ్యాంకుల వాటా 0.9% మాత్రమే. 1955లో ఎస్‌బీఐ ఏర్పాటు, 1963లో ఏఆర్‌డీసీ, 1969లో 14 వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ, అదే ఏడాదిలో లీడ్‌బ్యాంకు పథకం ప్రారంభం, 1980లో 6 వాణిజ్య బ్యాంకుల జాతీయం, 1989లో సర్వీస్ ఏరియా అప్రోచ్‌ని ప్రవేశపెట్టి గ్రామాల దత్తత ద్వారా పరపతిని అందించారు. 1969లో మొత్తం బ్యాంకు శాఖల్లో గ్రామాల్లో 22% మాత్రమే ఉండేవి. 2020-21 నాటికి 34.9 శాతానికి పెరిగాయి. 2021-22 నాటికి మొత్తం వ్యవసాయ పరపతిలో 76% వాణిజ్య బ్యాంకులు అందిస్తున్నాయి. 1970-71లో మొత్తం వ్యవసాయ పరపతి రూ.744 కోట్లు ఉండగా, 2022-23 బడ్జెట్‌లో రూ.18 లక్షల కోట్లకు పెరిగింది. 2023-24 బడ్జెట్‌లో రూ.20 లక్షల కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

**లీడ్‌బ్యాంకు పథకం (1969):** గాడ్గిల్ అధ్యక్షతన ఏర్పాటైన అధ్యయన బృందం బ్యాంకులు ప్రాంతాలవారీ విధానాన్ని (ఏరియా అప్రోచ్) అనుసరించాలని సూచించింది. నారీమన్ అధ్యక్షతన నియమించిన బ్యాంకర్ల సంఘం ఏరియా అప్రోచ్‌ని లీడ్‌బ్యాంకు పథకంగా మార్చింది. ఒక్కో జిల్లాకు జాతీయ బ్యాంకును లేదా ప్రైవేటు బ్యాంకును లీడ్‌బ్యాంక్‌గా నియమించారు.

**గ్రామీణ పరపతి - సహకార బ్యాంకులు:** భారత్‌లో సహకార ఉద్యమం 1904లో ప్రారంభమైంది. 1912లో సహకార చట్టం చేశారు. ప్రస్తుతం స్వల్పకాలిక రుణాలకు మూడు అంచెలు, దీర్ఘకాలిక రుణాలకు రెండు అంచెల విధానాల్లో సహకార రంగం పనిచేస్తోంది.

**మూడు అంచెల విధానం:**

**జనరల్ స్టడీస్**
**ఇండియన్ ఎకానమీ**

1) **ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్):** 10 లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఈ సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. ఇవి రైతులకు స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలిస్తాయి. ప్రస్తుతం ఇవి 1,02,559 ఉన్నాయి.

2) **జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ):** పీఏసీఎస్‌లకు, రాష్ట్ర సహకార బ్యాంకుకు మధ్యవర్తిగా జిల్లాలో డీసీసీబీ ఉంటుంది. ప్రస్తుతం 351 ఉన్నాయి.

3) **రాష్ట్ర సహకార బ్యాంకు (ఎస్‌సీబీ):** సహకార పరపతి వ్యవస్థలో ఇది శిఖరాగ్ర సంస్థ. నాబార్డు నుంచి రుణాలను సేకరిస్తుంది. ప్రస్తుతం వీటి సంఖ్య 34.

**రెండంచెల విధానం:** దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి ఏర్పాటైన వీటిని మొదట్లో భూమి తనఖా బ్యాంకులు అనేవారు. 1986 నుంచి భూమి అభివృద్ధి బ్యాంకులుగా, 2002 నుంచి వ్యవసాయ సహకార గ్రామీణ అభివృద్ధి బ్యాంకులుగా పిలుస్తున్నారు.

**ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు:** ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను(ఆర్ఆర్‌బీలు) నరసింహన్ కమిటీ సిఫార్సు చేసింది. ఇందిరాగాంధీ 20 అంశాల కార్యక్రమంలో 1975, అక్టోబరు 2న తొలుత 5 బ్యాంకులు ప్రారంభించారు. అవి మొరాదాబాద్, గోరఖ్‌పూర్(ఉత్తర్‌ప్రదేశ్), భివానీ(హరియాణా), జైపుర్(రాజస్థాన్), మాల్దా(బెంగాల్). ఒక్కో ఆర్ఆర్‌బీ అధీకృత మూలధనం రూ.కోటి. ఈ మొత్తాన్ని కేంద్రం, రాష్ట్రం, స్పాన్సర్ బ్యాంకులు 50:15:35 శాతం చొప్పున సమకూరుస్తాయి. ప్రస్తుతం వీటి సంఖ్య 43. ఆర్ఆర్‌బీలపై 1977లో లింగాలయ కమిటీ, 2001లో వ్యాస్ కమిటీ, 2005లో సర్దేశాయ్ కమిటీలు ఏర్పాటయ్యాయి.

### నాబార్డు

1979లో శివరామన్ అధ్యక్షతన ఏర్పాటైన 'వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సంస్థాగత పరపతి కమిటీ' (క్రికార్డ్) సిఫార్సు మేరకు 1982, జులై 12న నాబార్డు ఏర్పాటైంది. గ్రామీణ పరపతిలో నాబార్డు శిఖరాగ్ర సంస్థ. నాబార్డు ప్రధాన కార్యాలయం ముంబయిలో ఉంది. ప్రస్తుత ఛైర్మన్ షాజీ కె.వి. నాబార్డు వ్యవసాయానికి అందించే పరపతి పలు రకాలుగా ఉంటుంది.

1) **పరపతి విస్తరణ:** నాబార్డు సహకార సంఘాలకు రుణాలు మంజూరు చేస్తుంది.

2) **గ్రామీణ అవస్థాపన సౌకర్యాల నిధి:** 1995-96లో నాబార్డు ఈ నిధిని ప్రారంభించింది. దీన్నుంచి నీటిపారుదల ప్రాజెక్టులు, వాటర్ షెడ్‌లు, గ్రామీణ రహదారులు, వంతెన నిర్మాణాలకు రుణాలిస్తారు.

3) **సూక్ష్మవిత్తం:** 'పేదవారికి బ్యాంకింగ్' నినాదంతో సూక్ష్మ విత్తం ప్రారంభించారు. ఎలాంటి హామీ లేకుండా రూ.25 వేల వరకు పేదలకు స్వయంఉపాధి ప్రాజెక్టులకు రుణాలిస్తారు.



4) **కిసాన్ క్రెడిట్ కార్డు:** 1998లో ఎస్.పి.గుప్తా కమిటీ సిఫార్సులపై రైతుకు స్వల్పకాలిక రుణాలిచ్చేందుకు ప్రవేశపెట్టిన పథకమిది. 2004లో సాగు అనుబంధ రంగాలకు విస్తరించారు. 2020లో సవరించిన కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ప్రారంభించారు. ఉపాంత రైతులకు రూ.50 వేల వరకు రుణం అందిస్తారు.

5) **సహకార అభివృద్ధి నిధి:** 1993లో సహకార పరపతి సంస్థల్లో అభివృద్ధి వనరుల సమీకరణ, ఇచ్చిన రుణాల వసూళ్ల కోసం ఏర్పాటు చేశారు.



రచయిత: ధరణి శ్రీనివాస్

# ఆర్థిక మాంద్యం అంటే ఏమిటి?

## మాదిరి ప్రశ్నలు




**1.** నాలుగో పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం?
1) సామాజిక న్యాయం 2) ప్రాంతీయాభివృద్ధి
3) స్థిరత్వంతో కూడిన అభివృద్ధి
4) పేదరికాన్ని తగ్గించడం

**2.** పనికి ఆహార పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 1977-78 2) 1975-76
3) 1980-81 4) 1998-99

**3.** కిందివాటిలో ఆర్థిక సంస్కరణల కాలంలో లేని అంశం?
1) బహుళజాతి సంస్థల పెట్టుబడుల ఆహ్వానం
2) ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ
3) పన్నుల విధానం సరళీకరణ
4) స్వదేశీ సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

**4.** దేశంలో అతి తక్కువ త్రైమాసిక వృద్ధిరేటు నమోదైన ఆర్థిక సంవత్సరం?
1) 1957-58 2) 1965-66
3) 1979-80 4) 2019-20



రచయిత
డి. రామానుజులు
అసిస్టెంట్ ప్రొఫెసర్


**5.** కిందివాటిలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థ లక్షణం కానిది?
1) ప్రైవేటు యాజమాన్యంలో వనరులు
2) ఆర్థిక స్వేచ్ఛ
3) అన్ని రంగాల్లో పోటీ ఉండటం
4) ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

**6.** మన దేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జీడీపీ లెక్కింపు సమగ్రంగా ఉండకపోవడానికి కారణం?
ఎ) అవ్యవస్థీకృత రంగం ఎక్కువ
బి) మార్కెట్‌కు రాని చాలా వస్తువులు
సి) చట్ట విరుద్ధ ఆర్థిక కార్యకలాపాలు
డి) ప్రజల నిరక్షరాస్యత
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

**7.** 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో అధిక వాటా నిధులు పొందిన రాష్ట్రం?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) రాజస్థాన్
3) ఆంధ్రప్రదేశ్ 4) పశ్చిమ్ బంగ

**8.** గత 70 సంవత్సరాల ప్రణాళిక ప్రగతిలో కనిపించని లక్షణం?
1) క్రమంగా అడవుల విస్తీర్ణం పెరుగుదల
2) తలసరి ఆదాయాల నిలకడ వృద్ధి
3) నెమ్మదిగా పారిశ్రామికాభివృద్ధి
4) ఆలస్యంగా జనాభా నియంత్రణ

**9.** మన దేశంలో 2018-19 ఆర్థిక సంవత్సరానికి నిరుద్యోగ శాతం?
1) 6.1% 2) 5.5% 3) 7.2% 4) 8.1%

**10.** జవహర్‌లాల్ నెహ్రూ ప్రకారం ఆధునిక దేవాలయాలు అంటే?
1) భారీ పరిశ్రమలు
2) భారీ నీటిపారుదల ప్రాజెక్టులు
3) చిన్న తరహా పరిశ్రమలు
4) చిన్న డ్యామ్‌లు

**11.** 1951 నాటికి మన దేశ ఉపాధిలో వ్యవసాయ రంగం వాటా?
1) ప్రస్తుతం కంటే తక్కువ
2) ప్రస్తుతం కంటే ఎక్కువ
3) మార్పు లేదు
4) చెప్పలేం

**12.** రైతులు తమ ఉత్పాదకాలను మార్కెట్‌పై ఆధారపడకుండా సొంతంగా సమకూర్చుకొని సాగు చేసే వ్యవసాయం?
1) విజ్ఞాన వ్యవసాయం
2) బహిర్గత వ్యవసాయం
3) అంతర్గత వ్యవసాయం
4) ప్రకృతి వ్యవసాయం

## ఆర్‌ఆర్‌బీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ ఎకానమీ

**13.** కనీస మద్దతు ధర ఏ పంటలకు ఉంటుంది?
1) ఆహార పంటలు 2) వాణిజ్య పంటలు
3) నూనె పంటలు 4) అన్నీ

**14.** ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం?
1) అధిక వడ్డీకి తెచ్చిన ప్రైవేటు రుణాలు
2) ఆస్తుల తగాదాలు
3) పేదరికం
4) పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం

**15.** గాంధీ అభివృద్ధి నమూనా ఏ రంగానికి ప్రాధాన్యం ఇచ్చింది?
1) వ్యవసాయం 2) కుటీర పరిశ్రమలు
3) పశుపోషణ 4) కీలక పరిశ్రమలు

**16.** మన దేశంలో 1951 నాటి ప్రణాళికల ప్రధాన లక్షణం?
1) కేంద్రీకృత ప్రణాళిక 2) నిర్దేశిక ప్రణాళిక
3) దీర్ఘదర్శి ప్రణాళిక 4) అన్నీ

**17.** హరిత విప్లవానికి నాంది పలికిన కార్యక్రమం?
1) సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం
2) సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం
3) రసాయనిక ఎరువులు, మందుల వాడకం
4) అధిక దిగుబడి ఇచ్చే విత్తనాల వాడకం

**18.** MRTP చట్టం స్థానంలో వచ్చిన చట్టం?
1) మార్కెట్ నియంత్రణ చట్టం
2) ఏకస్వామ్య నియంత్రణ చట్టం
3) విదేశీ మారక చట్టం
4) పోటీ చట్టం

**19.** పేదరిక నిర్మూలన పథకమైన స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజనను ప్రస్తుతం ఏమని పిలుస్తున్నారు?
1) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన
2) సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన
3) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన
4) దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన

**20.** 2018 - 19 నాటికి గ్రామీణ రహదారులను ఎక్కువగా నిర్మించిన రాష్ట్రం?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**21.** దారిద్ర్య రేఖ - భావన రూపకల్పనలో కనీస ఆహార ధాన్యాలను కొలమానంగా తీసుకున్న శాస్త్రవేత్త?
1) అమర్త్యసేన్ 2) రంగరాజన్
3) నీలకంఠ రత్, దండేకర్ 4) మహావీర్ త్యాగి

**22.** ఆర్థిక మాంద్యం అంటే?
1) అమ్మకాలు పడిపోవడం
2) అమ్మకాలు పెరగడం
3) కొనుగోళ్లు పెరగడం
4) దిగుమతులు పడిపోవడం

**23.** బిమల్ జలాన్ కమిటీ దేనికి సంబంధించింది?
1) రిజర్వు బ్యాంక్ పనితీరు అధ్యయనం
2) రిజర్వు బ్యాంక్ వద్ద ఉన్న నిల్వలు
3) రిజర్వు బ్యాంక్ గవర్నర్ నియామకం
4) రిజర్వు బ్యాంక్ ద్రవ్య విధానం

**24.** మధ్యతరగతి ప్రజల జీవన వ్యయానికి ఆధారం?
1) బ్యాంకుల వడ్డీ రేటు
2) టోకు ధరల సూచీ సంఖ్య
3) చిల్లర ధరల సూచీ సంఖ్య
4) ఏదీకాదు

**25.** మానవుడు తయారుచేసిన ఉత్పత్తి కారకం?
1) శ్రమ 2) భూమి
3) వ్యవస్థాపన 4) మూలధనం

**26.** ఆర్థిక రంగంలో ప్రణాళికలను అమలుచేసిన మొదటి దేశం?
1) సోవియట్ రష్యా 2) చైనా
3) భారత్ 4) ఇంగ్లండ్

**27.** స్వచ్ఛ భారత్ అభియాన్ పథకం ఎప్పటిలోగా పరిశుభ్ర భారత్‌ను సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది?
1) 2020, అక్టోబరు 2
2) 2019, అక్టోబరు 2
3) 2021, అక్టోబరు 2 4) 2022, అక్టోబరు 2

**28.** మన దేశంలో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మొదటి మహిళా మంత్రి?
1) నిర్మలా సీతారామన్
2) మేనకా గాంధీ
3) ఇందిరా గాంధీ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్

### సమాధానాలు

1-3; 2-1; 3-4; 4-3; 5-4; 6-4; 7-3; 8-2; 9-1; 10-2; 11-2; 12-3; 13-4; 14-4; 15-2; 16-4; 17-1; 18-4; 19-1; 20-4; 21-3; 22-1; 23-2; 24-3; 25-4; 26-1; 27-2; 28-3.



## ఈ ఐదు అలవడితే.. జీవితం ఫలదాయకం!

మీ జీవితాన్ని ఫలదాయకంగా, సానుకూలంగా మార్చుకోవాలంటే ఈ ఐదింటిని అలవాట్లుగా మార్చుకోండి.

1. ఫోన్‌లో వీడియోలు చూడటానికి బదులు పుస్తకాలు చదవండి.
2. ఊహాగానాలు, వదంతులు కాకుండా.. సంగీతం వినండి.
3. భవిష్యత్తు గురించి ఆందోళన చెందడం మానుకొని.. ఏరోజుకారోజు కష్టపడి పనిచేయండి.
4. ఫోన్‌లో కాకుండా ప్రకృతిలో ఆటలాడండి.
5. తెల్లవారుజామున నిద్ర లేచాక తొలి గంట సమయాన్ని మీరు శక్తిమంతులుగా మారేందుకు ఉపయోగించుకోండి.

– రాబిన్ శర్మ, రచయిత



## సమాజం కోసమే మీ జ్ఞానం

యుక్త వయసులోనే సాధ్యమైనన్ని పుస్తకాలు చదవండి. ప్రత్యేకించి విభిన్నమైన అంశాలపై లోతైన అవగాహన కల్పించేవాటిని ఎంచుకోండి. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వ్యక్తులతో సంభాషిస్తూ, వారి జీవితానుభవాలను సంగ్రహించండి. అలా పొందిన జ్ఞానాన్ని సామాజిక ప్రయోజనం కోసం వినియోగించే మార్గాలను అన్వేషించండి. సమాజం మీకు ఇచ్చిన వనరుల కన్నా అధికంగా తిరిగిచ్చేందుకు ప్రయత్నించండి.

– ఎలాన్ మస్క్, వ్యాపారవేత్త

# ఆర్థిక వ్యవస్థలకు ప్రామాణిక కొలమానం!

ఆర్థిక రంగానికి సంబంధించి తరచూ వినిపించే పదం జీడీపీ. ఇది దేశ ఆర్థిక స్థితిని ప్రతిఫలిస్తుంది. జీడీపీ అంటే ఏమిటి? అందులో ఎన్ని రకాలు ఉంటాయి? ఎలా లెక్కిస్తారు? జీడీపీ వృద్ధిరేటు అంటే ఏమిటి? మొదలైనవన్నీ జీడీపీకి సంబంధించి పోటీ పరీక్షల అభ్యర్థులు తెలుసుకోవాల్సిన అంశాలే.




## ఆర్థిక వృద్ధి, జీడీపీ, ఇతర సూచికలు

- స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) అనేది నిర్ణీత (ఏడాది) కాలంలో ఒక దేశ ప్రాదేశిక సరిహద్దుల లోపల ఉత్పత్తయిన అన్ని వస్తువులు, సేవల ద్రవ్య విలువ. జీడీపీ సాధారణంగా ఆ దేశ జీవన ప్రమాణాన్ని, ఆర్థిక సౌభాగ్యాన్ని సూచిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో అధిక వస్తువులు, సేవల ఉత్పత్తి అక్కడి ప్రజల అధిక వినియోగ స్థాయిని తెలుపుతుంది. అధిక వినియోగ స్థాయి అధిక జీవన ప్రమాణ స్థాయిని సూచిస్తుంది.




రచయిత

దాడి నారాయణ రావు

అసిస్టెంట్ ప్రొఫెసర్


- విమర్శ: చట్టబద్ధంకాని వ్యవహారాలు, ప్రభుత్వానికి లెక్కల్లో చూపని పన్ను ఎగవేత చర్యల వల్ల ఆ ఆదాయం జీడీపీ పరిధిలోకి రాకపోవడం ప్రధాన లోపం. సమాజ సంక్షేమానికి హాని చేసే కాలుష్యం లాంటివి కలగజేసే నష్టాలు జీడీపీలో లెక్కింపునకు తగిన ప్రాతినిధ్యం వహించవు.

### జీడీపీ లెక్కింపు

జీడీపీని లెక్కించడంలో వ్యయ పద్ధతి, ఉత్పత్తి పద్ధతి, ఆదాయ పద్ధతి అనే అంశాలను ఉపయోగిస్తారు. వ్యయ పద్ధతిలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న అంతిమ వస్తువుల మొత్తం విలువను లెక్కిస్తే, ఉత్పత్తి పద్ధతిలో మొత్తం ఉత్పత్తి విలువలో నుంచి వస్తువుల వ్యయాలను తీసివేసి, విలువను లెక్కిస్తారు. ఉత్పత్తి, వ్యయ పద్ధతులకు మధ్యస్థంగా ఆదాయ పద్ధతి ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మొత్తం దేశీయాదాయాన్ని ఆదాయ పద్ధతిలో సూచిస్తారు.

భారతదేశంలో జీడీపీని కేంద్ర గణాంక సంస్థ (CSO) అంచనా వేస్తుంది. జీడీపీపరమైన అంచనాల పరంగా ప్రపంచంలో భారతదేశం ఏడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. కొనుగోలు శక్తి ఆధారిత అంచనాల (PPP) పరంగా భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత తృతీయ స్థానంలో ఉంది.

### నామమాత్రపు జీడీపీ, వాస్తవ జీడీపీ మధ్య తేడా

జీడీపీని ప్రస్తుత ధరల్లో లెక్కిస్తే, అది నామమాత్రపు జీడీపీ. స్థిర ధరల్లో లెక్కిస్తే అది వాస్తవ జీడీపీ.

### కొనుగోలు శక్తి ఆధారిత భావన

ఒక దేశ మార్కెట్లో కొన్ని వస్తువులు, సేవలను అంతే పరిమాణంలో వివిధ దేశాల్లో కొనుగోలు చేయడానికి కావాల్సిన నగదును కొనుగోలు శక్తి ఆధారిత భావన (పర్చేజింగ్ పవర్ పారిటీ - PPP) పేర్కొంటుంది. దీన్ని అమెరికన్ డాలర్లలో సూచిస్తారు. రెండు విభిన్న దేశాల మధ్య కొనుగోలు చేయదగిన వస్తువులు, సేవల మారకపు రేటును; ఆయా దేశాల కచ్చితమైన జీవన ప్రమాణాన్ని PPP సూచిస్తుంది. కొనుగోలు శక్తి ఆధారిత భావనను ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తుంది. 2014లో ₹17.12 = US$1 గా ప్రపంచ బ్యాంకు లెక్కగట్టింది.

## జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

- నామమాత్రపు (Nominal) జీడీపీ
  = వస్తువులు, సేవల ప్రస్తుత ఉత్పత్తి × ప్రస్తుత ధరలు
- వాస్తవ (Real) జీడీపీ
  = ప్రస్తుత వస్తువులు, సేవలు × ప్రాతిపదిక సంవత్సరం ధరలు (స్థిర ధరలు)
- జీడీపీ డిఫ్లేటర్ $= \dfrac{\text{నామమాత్రపు జీడీపీ}}{\text{వాస్తవ జీడీపీ}} \times 100$

### జీడీపీ వృద్ధిరేటు

ఒక సంవత్సరం జీడీపీని గత సంవత్సరం జీడీపీతో పోల్చి, శాతంలో తెలిపితే దాన్ని జీడీపీ వృద్ధిరేటుగా చెబుతారు. జీడీపీ వృద్ధిరేటు అనేది ఒక దేశ ఆర్థిక వృద్ధిరేటుగా పేర్కొనవచ్చు. ఈ వృద్ధిరేటును శాతంలో తెలిపినప్పుడు అది ధనాత్మకం కావచ్చు. రుణాత్మకం కావచ్చు.

$$\text{వాస్తవ జీడీపీ} = \frac{\text{జీడీపీ}}{1 + \text{ప్రాతిపదిక సంవత్సర ద్రవ్యోల్బణం}}$$

- వాస్తవ జీడీపీ వృద్ధిరేటు

$$= \frac{\text{ప్రస్తుత సం. వాస్తవ జీడీపీ} - \text{గత సం.వాస్తవ జీడీపీ}}{\text{గత సంవత్సర వాస్తవ జీడీపీ}} \times 100$$

### ప్రాతిపదిక సంవత్సరం (Base year)

జీడీపీని గణించేటప్పుడు స్థిర ధరల్లో వాస్తవ జీడీపీని గణించేందుకు ప్రాతిపదిక సంవత్సర ధరలను పరిగణనలోకి తీసుకుంటారు. ప్రస్తుతం మన దేశ జీడీపీ లెక్కింపులో 2011-12 సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా పరిగణిస్తున్నారు.

### కారకపు (Factor) వ్యయం

ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే కారకాలైన భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపనం మొదలైన వాటికి చెల్లించే ప్రతిఫలాలను కారకపు వ్యయాలుగా చెప్పవచ్చు. భాటకం, వేతనం, వడ్డీ, లాభాలు అనేవి కారకపు ప్రతిఫలాలుగా పేర్కొనవచ్చు. పరోక్ష పన్నులు అనేవి కారకపు వ్యయాల్లో భాగం కావు. అయితే సబ్సిడీలను కారకపు ప్రతిఫలాల్లో భాగంగా చూపిస్తారు.

### మార్కెట్ ధర

మార్కెట్లో వస్తువులు, సేవలకు కొనుగోలుదారుడు చెల్లించే ధర. ఇది ఒక రకంగా డిమాండ్, సప్లయ్‌లను బట్టి నిర్ణయమవుతుంది. అయితే దీనిలో పరోక్ష పన్నులు కలుస్తాయి. కారకాలకు లభించే సబ్సిడీ విలువను తీసివేయాలి.

- మార్కెట్ ధరల్లో జీడీపీ, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జీడీపీ మధ్య సంబంధం:

ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జీడీపీ = మార్కెట్ ధరల్లో జీడీపీ – పరోక్ష పన్నులు + సబ్సిడీలు

- స్థూల విలువ మదింపు (Gross Value Added), జీడీపీ:
  జీవీఏ + పరోక్ష పన్నులు – సబ్సిడీలు = జీడీపీ

### జీవీఏ, జీడీపీ

జీవీఏ, జీడీపీ అనేవి ఉత్పత్తిదారులు, వినియోగదారుల ఆర్థిక కార్యకలాపాల ద్వారా నిర్ధారితమవుతాయి. జీవీఏ ఉత్పత్తిదారుల నికర జమ అయితే, జీడీపీ వినియోగదారుల ఖర్చు. జీడీపీ అనేది జీవీఏ, నికర పరోక్ష పన్నుల సమ్మిళితం. జీవీఏని ఆర్థిక కార్యకలాపానికి సరైన సూచికగా చెప్పవచ్చు. ఇందులో పరోక్ష పన్నుల ప్రభావం ఉండదు. 2015 జనవరి నుంచి కేంద్ర గణాంక సంస్థ (CSO) వివిధ రంగాలవారీగా జీవీఏ అంచనాలను ప్రారంభించింది.

- ప్రాతిపదిక ధరల్లో జీవీఏ (GVA) = ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జీవీఏ + పరోక్ష పన్నులు – సబ్సిడీలు
- మార్కెట్ ధరల్లో జీడీపీ = ప్రాతిపదిక ధరల్లో జీవీఏ + పరోక్ష పన్నులు – సబ్సిడీలు

### ప్రాతిపదిక ధరల్లో జీవీఏ (GVA) Vs కారకాల వ్యయం

మధ్యంతర వస్తువుల విలువ, అంతిమ వస్తువుల విలువ మధ్య తేడాను జీవీఏగా పేర్కొనవచ్చు. అంతిమ వస్తువుల విలువను ప్రాతిపదిక ధరల్లో, ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా చెప్పవచ్చు. ఉత్పత్తిదారుడి దృష్ట్యా వస్తువులు, సేవల విలువను ప్రాతిపదిక ధరల్లో చెప్పినట్లే ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా వస్తువులు, సేవల విలువ అవి పొందే ఆదాయాలకు లేదా ప్రతిఫలాలకు సమానం.

### స్థూల జాతీయోత్పత్తి (Gross National Product - GNP)

దేశం లోపల, వెలుపల (abroad) దేశీయులు ఉత్పత్తి చేసిన వస్తువులు, సేవల విలువ. సాధారణంగా దీన్ని నిర్ణీత కాలం లేదా సంవత్సర కాలానికి పేర్కొంటారు.

జీఎన్‌పీ (GNP) = జీడీపీ (GDP) + నికర విదేశీకారక ఆదాయం.

### ఉత్పత్తి జరిగినా, జరగకపోయినా విధించే పన్నులు, సబ్సిడీలు

ల్యాండ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఆస్తి పన్ను, వృత్తి పన్ను లాంటి పన్నులను ప్రొడక్షన్ పన్నులు అంటారు. ట్రాక్టర్లపై సబ్సిడీ, రుణాలపై వడ్డీ మాఫీ లాంటి వాటిని ప్రొడక్షన్ సబ్సిడీలు అంటారు. దీనికి భిన్నంగా ఉత్పత్తి చేసిన తర్వాత వస్తువులపై విధించే ఎక్సైజ్, అమ్మకం, జీఎస్‌టీ, ఎగుమతి, దిగుమతి సుంకాలను ప్రొడక్ట్ పన్నులుగా పేర్కొంటారు. ఆహారం, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులైన గ్యాస్ మొదలైన వాటికి ఇచ్చే సబ్సిడీలను ప్రొడక్ట్ సబ్సిడీలు అంటారు

**జీడీపీ, జీఎన్‌పీ:** దేశ ప్రాదేశిక సరిహద్దులకు లోబడి ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువులు, సేవల ద్రవ్య విలువ జీడీపీ. దేశీయులు ప్రాదేశిక సరిహద్దుల వెలుపల (Abroad) ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువులు, సేవల ద్రవ్య విలువ జీఎన్‌పీ.

**తరుగుదల (Depreciation):** స్థిర మూలధన వినియోగమే తరుగుదల. అంటే మూలధన ఆస్తుల వినియోగం పెరిగే కొద్దీ తరిగే విలువ.

- నికర దేశీయోత్పత్తి (NDP) మార్కెట్ ధరల్లో:
  ఎన్‌డీపీ (NDP) = జీడీపీ (GDP) – తరుగుదల
- జాతీయదాయం లేదా ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి:

$NNP_{fc} = GNP_{mp}$ – Depreciation (తరుగుదల) – పరోక్ష పన్నులు + సబ్సిడీలు

- తలసరి ఆదాయం $= \dfrac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$
- వాస్తవ తలసరి ఆదాయం

$$= \frac{\text{నామమాత్రపు (Nominal) తలసరి ఆదాయం}}{(1 + \text{ద్రవ్యోల్బణ రేటు})}$$

### ఆర్థిక వృద్ధికి సరైన సూచిక (జీడీపీ లేదా తలసరి ఆదాయం)

జనాభా వృద్ధిరేటు జీడీపీ వృద్ధిరేటు కంటే అధికంగా ఉన్నప్పుడు తలసరి ఆదాయంలో తగ్గుదల కనిపిస్తుంది. అందుకే 'ఆర్థిక వృద్ధిరేటు' గణనకు తలసరి ఆదాయం సరైన సూచిక అని పేర్కొనవచ్చు.

### ఇంక్రిమెంటల్ క్యాపిటల్ – అవుట్‌పుట్ నిష్పత్తి (ICOR):

ఉపాధి మూలధన సామర్థ్యం, ఉత్పత్తి మధ్య సంబంధం తెలుపుతుంది. ఒక దేశ ఆర్థిక వృద్ధిరేటు నిర్ధారణకు దీన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు.

ఉదా: 9% వృద్ధిరేటు సాధించాలంటే ICOR 4గా నిర్ధారిస్తే అప్పుడు పెట్టుబడి వృద్ధి 36% ఉండాలి. (9 × 4 = 36) అంటే ఒక రూపాయి విలువైన వస్తూత్పత్తికి కావాల్సిన అదనపు మూలధనాన్ని ICOR తెలుపుతుంది. ఇంకొక రకంగా చెప్పాలంటే 32 రూపాయల పెట్టుబడితో 8 రూపాయలు విలువైన వస్తూత్పత్తి జరిగిందనుకుంటే

ICOR విలువ 4 అవుతుంది. $\left(\dfrac{32}{8} = 4\right)$ అంటే ఒక యూనిట్ ఉత్పత్తికి 4 యూనిట్ల మూలధనం కావాలి అని అర్థం. ICOR విలువ పెరిగిందంటే మూలధన ఉపాంత సామర్థ్యం తగ్గిందని అర్థం. ICOR పెట్టుబడి, 'ఆర్థిక వృద్ధి' మధ్య సంబంధం తెలుపుతుంది.

ఆర్థిక వృద్ధి $G = \dfrac{S}{V}$ దీనిలో 'S' అనేది GDP లో పొదుపు శాతం 'V' అనేది క్యాపిటల్ అవుట్‌పుట్ నిష్పత్తి. తక్కువ ICOR విలువ అధిక ఉపాంత మూలధన సామర్థ్యాన్ని తెలుపుతుంది.

$$\text{పొదుపు రేటు} = \frac{\text{పొదుపు}}{\text{ఆదాయం}} \times 100$$

ఆర్థిక వృద్ధి పెట్టుబడి రేటు, ICOR పై ఆధారపడి ఉంటుంది.

$$ICOR = \frac{\text{ఒక సంవత్సరంలో మొత్తం పెట్టుబడి}}{\text{ఆ సంవత్సరంలో GDP లో పెరుగుదల}}$$

# ఏపీ టెట్
## సోషల్ స్టడీస్

★ ఆర్థిక వ్యవస్థ నవీకరణను సూచించేది?
ఎ) ద్వితీయ రంగం బి) ప్రాథమిక రంగం
సి) వ్యవసాయ రంగం డి) తృతీయ రంగం
జవాబు: డి

★ మాధ్యమిక వస్తువులకు ఉదాహరణ?
ఎ) ముడి పత్తి బి) యంత్ర పరికరాలు
సి) ఎరువులు డి) గడియారాలు
జవాబు: ఎ

# వస్తు ఉత్పత్తి మీద విధించే పన్ను ఏది...?




రచయిత
- పెసల వెంకట చక్రధర్
విషయ నిపుణులు


1. హరిత విప్లవం వల్ల ప్రతికూల ప్రభావం ఏది?
ఎ) దేశంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది
బి) బోరు బావుల సంఖ్య పెరగడం వల్ల భూగర్భ జల మట్టం వేగంగా పడిపోసాగింది
సి) కృత్రిమ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం వల్ల పర్యావరణ అసమతౌల్యం ఏర్పడింది
డి) పైవన్నీ

2. రైతులలోని రకాల విషయంలో సరిగా జతపరిచింది ఏది?

| | |
|---|---|
| A) ఉపాంత రైతులు (Marginal) | I) 2.5 ఎకరాలు/ 1 హెక్టారు |
| B) చిన్నకారు (Small) | II) 2.6 నుంచి 5 ఎకరాలు |
| C) సన్నకారు (Semi-medium) | III) 5.1 నుంచి 10 ఎకరాలు |
| D) మధ్యతరహా (Medium) | IV) 10.1 నుంచి 25 ఎకరాలు |
| E) పెద్ద రైతులు (Large) | V) 25 ఎకరాల కంటే ఎక్కువ |

ఎ) A-II, B-I, C-IV, D-III, E-V
బి) A-II, B-I, C-III, D-IV, E-V
సి) A-I, B-II, C-III, D-IV, E-V
డి) A-I, B-IV, C-III, D-II, E-V

3. హరిత విప్లవం ప్రభావం విషయంలో సరికానిది?
ఎ) ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగాయి
బి) ఆహారధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించాం
సి) ఉపాధి తగ్గి, పేదరికం పెరిగింది
డి) వ్యవసాయ పెట్టుబడులు పెరిగాయి

4. వ్యవసాయం తర్వాత అధిక ఉపాధిని కల్పించే పరిశ్రమ ఏది?
ఎ) ఇనుము - ఉక్కు బి) జనపనార పరిశ్రమ
సి) పంచదార పరిశ్రమ డి) వస్త్ర పరిశ్రమ

5. జనపనార ఉత్పత్తి చేసే పరిశ్రమలను హుగ్లీ తీరం వెంట నెలకొల్పడానికి కారణమేమిటి?
ఎ) జనపనార ఉత్పత్తి చేసే ప్రాంతాలు దగ్గరగా ఉండటం
బి) చౌకగా లభ్యమయ్యే కార్మికులు
సి) ఎగుమతులకు కోల్‌కతా రేవు అనువుగా ఉండటం
డి) పైవన్నీ

6. జాతీయ జనపనార విధానాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 2000 బి) 2005 సి) 2010 డి) 1998

7. భారత్‌లో మొదటి సిమెంట్ పరిశ్రమను 1904 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) బొంబాయి బి) కలకత్తా
సి) మద్రాస్ డి) పోరుబందరు

8. ఉపాధిని అందించే విషయంలో 3 ఆర్థికరంగాల క్రమాన్ని గుర్తించండి.
ఎ) వ్యవసాయ రంగం - పారిశ్రామిక రంగం - సేవా రంగం
బి) వ్యవసాయ రంగం - సేవా రంగం - పారిశ్రామిక రంగం
సి) సేవా రంగం - వ్యవసాయ రంగం - పారిశ్రామిక రంగం
డి) సేవా రంగం - పారిశ్రామిక రంగం - వ్యవసాయ రంగం

9. కిందివాటిలో సరిగా విస్తరించని పదాన్ని గుర్తించండి.
ఎ) BPO - Business Processes Outsourcing
బి) NABARD - National Bank for Agricultural And Rural Development
సి) ATM - Automatic Teller Machine
డి) AEPS - Aadhar Enabled Payment System

10. మన రాష్ట్రంలో సహకార సంఘాలను ఏ సంవత్సరంలో రూపొందించిన చట్టం ప్రకారం ఏర్పాటు చేశారు?
ఎ) 1964 బి) 1995 సి) పై రెండూ డి) 1956

11. ద్రవ్యోల్బణం వల్ల కింది ఎవరిపై ప్రతికూల ప్రభావం పడుతుంది?
i) అవ్యవస్థీకృత రంగంలోని వేతనదారులు
ii) లాభాలను ఆర్జించేవారు
iii) జీతాలను పొందేవారు
iv) స్థిరంగా పెన్షన్ పొందేవారు
ఎ) ii, iii బి) i, iv సి) iii, iv డి) i, ii

12. ద్రవ్యోల్బణ పరిస్థితులను సరిదిద్దడానికి ప్రభుత్వం కిందివాటిలో ఏ చర్య తీసుకుంటుంది?
ఎ) ధరలు పెరిగే నిత్యావసర వస్తువుల ఎగుమతులను నియంత్రిస్తుంది
బి) సంపన్న వర్గాలపై పన్నులు విధించడం ద్వారా ద్రవ్యసరఫరాను తగ్గిస్తుంది
సి) వ్యాపారుల అక్రమ నిల్వలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది
డి) పైవన్నీ

13. భారతదేశంలో నల్ల ధనం ప్రభావం ఏమిటి?
ఎ) ప్రభుత్వ రాబడి తగ్గుతుంది
బి) ధరలు పెరుగుతాయి
సి) ఆడంబర వినియోగం పెరుగుతుంది
డి) పైవన్నీ

14. దిగువ పేర్కొన్న ఏ వస్తువు ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో మొదటిస్థానంలో లేదు?
ఎ) దుక్క ఇనుము బి) బెల్లం, ఖండసారి చక్కెర
సి) జనపనార డి) నత్రజని ఎరువులు

15. భారతదేశానికి ఎలక్ట్రానిక్స్ రాజధానిగా పేరుగాంచింది ఏది?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) పుణె డి) కోయంబత్తూరు

16. నూతన పారిశ్రామిక తీర్మానాన్ని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 1992 బి) 1991 సి) 1973 డి) 1956

17. సంస్థతో సంబంధం లేని వ్యక్తులతో పనిచేయించుకునే విధానాన్ని ఏమంటారు?
ఎ) పొరుగు సేవలు బి) సొంత సేవలు
సి) ఇన్‌సోర్సింగ్ విధానం డి) అన్నీ

18. భారత జాతీయాదాయంలో అధిక భాగం ఉన్న రంగం ఏది?
ఎ) వ్యవసాయ రంగం బి) సేవా రంగం
సి) పారిశ్రామిక రంగం డి) ఏదీకాదు

19. VAT దేనిపై విధిస్తారు?
ఎ) నేరుగా వినియోగదారుడిపై
బి) ఉత్పత్తి చేసే మొదటి దశలో
సి) ఉత్పత్తి అంతిమ దశలో
డి) అన్ని దశల్లో

20. దిగువ పేర్కొన్న ఏ సేవలపై సేవాపన్ను విధిస్తారు?
ఎ) రైల్వేలు బి) టెలిఫోన్
సి) స్పీడ్ పోస్టు డి) పైవన్నీ

21. వస్తు ఉత్పత్తి మీద విధించే పన్ను?
ఎ) కార్పొరేషన్ పన్ను బి) ఆదాయపు పన్ను
సి) ఎక్సైజ్ పన్ను డి) అమ్మకం పన్ను

22. అనియత రుణ వనరులు కానివి ఏవి?
ఎ) తాకట్టు వ్యాపారులు బి) వడ్డీవ్యాపారులు
సి) ఎల్ఐసీ డి) భూస్వాములు

23. వస్తూత్పత్తి కోసం చేసే రుణాన్ని ఏమంటారు?
ఎ) నియత రుణం బి) అనియత రుణం
సి) ఉత్పాదక రుణం డి) అనుత్పాదక రుణం

24. భారతదేశ ద్రవ్య వ్యవస్థను పర్యవేక్షించేది ఎవరు?
ఎ) ఆర్‌బీఐ బి) ఎస్‌బీఐ
సి) సహకార సంస్థలు డి) భారతదేశ ఆర్థిక శాఖ

25. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) విధి కానిది?
ఎ) కరెన్సీ నోట్లను ప్రభుత్వం తరపున ముద్రిస్తుంది
బి) నియత, అనియత రుణాలను పర్యవేక్షిస్తుంది
సి) పరపతిని నియంత్రిస్తుంది
డి) వాణిజ్య బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది

26. కరెంట్ ఖాతా విషయంలో సరైంది?
ఎ) ఈ ఖాతా నుంచి ఎన్నిసార్లయినా లావాదేవీలు నిర్వహించవచ్చు
బి) నగదు, చెక్కు ద్వారా లావాదేవీలు నిర్వహించవచ్చు బ్యాంకులు అవసరమైతే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కల్పిస్తాయి.
సి) బ్యాంక్ నామమాత్రపు వడ్డీని చెల్లిస్తుంది.
డి) సేవా రుసుము వసూలు చేస్తుంది.

27. దిలీప్ ఉత్పత్తి చేసిన చొక్కెట్ల విలువ రూ. 1000. వాటి తయారీకి ఉపయోగించిన ముడిపదార్థాల విలువ రూ. 400. వ్యాట్ 10% అయితే దిలీప్ చెల్లించే పన్ను ఎంత?
ఎ) రూ. 140 బి) రూ. 60
సి) రూ. 100 డి) రూ. 40

28. దిగువ పేర్కొన్న అంశాల్లో ఏది సరైంది?
ఎ) ప్రపంచంలో మొదటి సహకార సంఘం ఇంగ్లండ్‌లోని రోక్‌డేల్ పట్టణంలో నమోదైంది
బి) అంతర్జాతీయ సహకార సమితి (ICA) ప్రధాన కార్యాలయం జెనీవాలో ఉంది.
సి) మన దేశంలో సహకార వారోత్సవాలు ప్రతి సంవత్సరం నవంబరు 14 నుంచి 21 వరకు జరుగుతాయి.
డి) పైవన్నీ

29. బొగ్గు క్షేత్రాలు - అవి విస్తరించిన రాష్ట్రాలను జత పరచండి.

| | |
|---|---|
| A) తాల్చేర్ | I) ఛత్తీస్‌గఢ్ |
| B) కోర్బా | II) ఒడిశా |
| C) రాణిగంజ్ | III) మధ్యప్రదేశ్ |
| D) సింగ్రౌలి | IV) పశ్చిమ్ బంగ |

ఎ) A-I, B-III, C-IV, D-II
బి) A-III, B-I, C-IV, D-II
సి) A-II, B-I, C-IV, D-III
డి) A-II, B-III, C-IV, D-I

30. 1972-73 తో పోలిస్తే 2009-10 నాటికి 3 ఆర్థిక రంగాల్లో ఉపాధి విషయంలో సరైంది ఏది?
ఎ) వ్యవసాయ రంగం అత్యధిక ఉపాధిని కల్పిస్తోంది. ఉపాధి 74 శాతం నుంచి 53 శాతానికి తగ్గింది.
బి) పారిశ్రామిక రంగంలో ఉపాధి రెట్టింపు అయ్యింది.
సి) సేవారంగంలో ఉపాధి గణనీయంగా పెరిగింది
డి) పైవన్నీ

31. దిగువ పేర్కొన్న అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) కార్పొరేట్ పన్ను | I) వ్యక్తుల సంవత్సర ఆదాయంపై విధించేది |
| B) ఆదాయ పన్ను | II) వస్తువుల ఉత్పత్తి మీద విధించేది |
| C) కస్టమ్స్ పన్ను | III) వస్తువుల ఎగుమతులు, దిగుమతులపై విధించేది |
| D) ఎక్సైజ్ సుంకం | IV) వాణిజ్య సంస్థల వార్షిక ఆదాయంపై విధించేది |

ఎ) A-IV, B-I, C-III, D-II
బి) A-IV, B-I, C-II, D-III
సి) A-II, B-I, C-III, D-IV
డి) A-II, B-I, C-IV, D-II

32. ప్రజలు గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లడాన్ని ఏమంటారు?
ఎ) పారిశ్రామికీకరణ బి) పట్టణీకరణ
సి) గ్రామీణీకరణ డి) విద్యుదీకరణ

33. ఎరుకల భాష కింది ఏ భాషలతో మిళితమై ఉంటుంది?
ఎ) తెలుగు బి) తమిళం
సి) కన్నడ డి) పైవన్నీ

34. పట్టుదారాలకు రంగు అద్దడాన్ని ఏమంటారు?
ఎ) అచ్చుపోయడం బి) టై అండ్ డై పద్ధతి
సి) లోముడి డి) సప్పూరి

35. చేనేత పరిశ్రమలు ఉన్న ప్రదేశాల విషయంలో సరైన జత కానిది
ఎ) ఉప్పాడ - తూర్పుగోదావరి
బి) మంగళగిరి - గుంటూరు
సి) పొందూరు - విజయనగరం
డి) చీరాల - ప్రకాశం

36. పారిశ్రామిక విప్లవం ఎక్కడ ప్రారంభమైంది?
ఎ) బ్రిటన్ బి) ఇటలీ సి) ఫ్రాన్స్ డి) జర్మనీ

37. కంకర రాళ్లతో పక్కారోడ్లను నిర్మించే పద్ధతిని కనుక్కున్నది ఎవరు?
ఎ) జాన్ లేడన్ మెక్‌డమ్ బి) జేమ్స్‌వాట్
సి) బౌల్టన్ డి) జార్జి స్టీఫెన్‌సన్

38. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), ఆరోగ్య బీమా మొదలైనవి ఉన్న ఉద్యోగిని ఏమంటారు?
ఎ) శాశ్వత ఉద్యోగి బి) కాంట్రాక్ట్ ఉద్యోగి
సి) దినసరి ఉద్యోగి డి) తాత్కాలిక ఉద్యోగి

39. పేపర్ తయారీలో ప్రస్తుతం ఏ ముడిసరుకును ఎక్కువగా ఉపయోగిస్తున్నారు?
ఎ) యూకలిప్టస్ బి) సుబాబుల్
సి) వెదురు డి) ఏదీకాదు

40. ఎన్ హెచ్ - 7 ఏ రాష్ట్రం మీదుగా వెళ్లదు?
ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) ఛత్తీస్‌గఢ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) తమిళనాడు

41. ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వేలైన్ల మొత్తం దూరం (సుమారు కి.మీ.లలో) ఎంత?
ఎ) 5000 బి) 4000 సి) 3000 డి) 6000

42. ఆంధ్రప్రదేశ్ రోడ్లపై తిరిగే వాహనాల్లో అత్యధికం ఏవి?
ఎ) ద్విచక్ర వాహనాలు బి) త్రిచక్ర వాహనాలు
సి) నాలుగు చక్రాల వాహనాలు డి) ఏదీకాదు

43. అనియత వనరుల నుంచి కాకుండా నియత వనరుల నుంచి రుణాలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి?
ఎ) నియత రుణాలు తక్కువ వడ్డీరేటు కలిగి ఉంటాయి.
బి) రుణ వసూలులో కొంత సరళత ఉంటుంది. ప్రభుత్వ ప్రమేయంతో రుణమాఫీ జరగవచ్చు
సి) నియత రుణాలు ఆర్‌బీఐ నిబంధనలకు అనుగుణంగా ఇస్తారు.
డి) పైవన్నీ

## జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1-డి | 10-సి | 19-డి | 28-డి | 37-ఎ |
| 2-సి | 11-బి | 20-డి | 29-సి | 38-ఎ |
| 3-సి | 12-డి | 21-సి | 30-డి | 39-బి |
| 4-డి | 13-డి | 22-సి | 31-ఎ | 40-బి |
| 5-డి | 14-డి | 23-సి | 32-బి | 41-ఎ |
| 6-బి | 15-ఎ | 24-ఎ | 33-డి | 42-ఎ |
| 7-సి | 16-బి | 25-బి | 34-బి | 43-డి |
| 8-బి | 17-ఎ | 26-సి | 35-సి | |
| 9-సి | 18-బి | 27-బి | 36-ఎ | |


మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

# ఏపీ టెట్

## సోషల్ స్టడీస్

★ కిందివాటిలో రబీ పంట కానిది?
1) వరి 2) గోధుమ 3) బార్లీ 4) శనగలు **జ: 1**

★ అధిక శ్రామికులు, అధిక ఎరువులు, అధిక నీటి వనరులు ఉపయోగించడం ఏ వ్యవసాయ లక్షణం?
1) పోడు వ్యవసాయం 2) సాంద్ర వ్యవసాయం
3) విస్తృత వ్యవసాయం 4) వాణిజ్య వ్యవసాయం **జ: 2**

# సేవారంగానికి చెందిన అంశం ఏది..?




రచయిత:
పి.వి. చక్రధర్
విషయ నిపుణులు


**1.** ఇండో ఆర్యన్ భాషా కుటుంబానికి చెందని భాష ఏది?
1) సంస్కృతం 2) హిందీ, మరాఠీ
3) స్వాహిలీ 4) బెంగాలీ

**2.** ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన భాష ఏది?
1) తెలుగు, కన్నడం 2) తమిళం, మళయాళం
3) గోండు 4) పైవన్నీ

**3.** తెలుగు, తమిళం, దేవనాగరి లాంటి భారతీయ భాషలన్నింటికీ మూల లిపి ఏది?
1) సంస్కృతం 2) బ్రహ్మీలిపి
3) ప్రాకృతం 4) స్వాహిలీ

**4.** ప్రపంచంలోకెల్లా ఎక్కువ శ్లోకాలు, వందలకొద్దీ చిన్న చిన్న కథలు ఉన్న కావ్యం ఏది?
1) రామాయణం 2) మహాభాగవతం
3) మహాభారతం 4) సంగమ వాఙ్మయం

**5.** కింది గ్రంథాలను, వాటికి సంబంధించిన అంశాలను జతపరచండి.

| గ్రంథం | సంబంధించిన అంశం |
|---|---|
| a) చరక సంహిత | i) ఖగోళశాస్త్రం |
| b) శుశ్రుత సంహిత | ii) ఆయుర్వేద వైద్యం |
| c) ఆర్యభట్టీయం | iii) శస్త్ర చికిత్స |

1) a-iii, b-ii, c-i 2) a-i, b-ii, c-iii
3) a-ii, b-iii, c-i 4) a-ii, b-i, c-iii

**6.** అశోక చక్రవర్తికి చెందిన రాతి చెక్కడపు బొమ్మ ఇటీవల ఎక్కడ దొరికింది?
1) సారనాథ్ (ఉత్తర్ ప్రదేశ్) 2) మస్కి (కర్ణాటక)
3) రుమ్మిందై (నేపాల్) 4) కనగనహల్లి (కర్ణాటక)

**7.** కింది అంశాలను జతపరచండి.
a) చైత్యం — i) బౌద్ధుల పూజామందిరం
b) విహారం — ii) బౌద్ధ సన్యాసులు (లేదా) బుద్ధుడి అవశేషాల మీద నిర్మించిన కట్టడం
c) స్తూపం — iii) బౌద్ధ భిక్షువులు నివసించిన ఆవాసాలు, విద్యా కేంద్రాలు
1) a-i, b-ii, c-iii 2) a-i, b-iii, c-ii
3) a-iii, b-i, c-ii 4) a-ii, b-iii, c-i

**8.** కింది అంశాల్లో సరికానిది?
1) అమరావతి స్తూపాన్ని శాతవాహనుల కాలంలో నిర్మించారు
2) భట్టిప్రోలు వద్ద బుద్ధుడి అస్థిక ఉన్న స్ఫటిక పేటికను కనుక్కున్నారు
3) పిచ్చిపట్టిన నలగిరి అనే ఏనుగును బుద్ధుడు శాంతింపజేసే చిత్రం అమరావతిలో ఉంది
4) బుద్ధుడి సందర్శనం, గ్రామాల్లో దినచర్య చిత్రాన్ని నాగార్జునకొండలో కనుక్కున్నారు

**9.** బౌద్ధ మతానికి సంబంధించని పదం?
1) త్రిరత్నాలు 2) త్రిపిటకాలు
3) విహారం 4) స్తూపం

**10.** కింది అంశాలను జతపరచండి.
a) భట్టిప్రోలు — i) శ్రీకాకుళం
b) సాలిగుండం — ii) నల్గొండ
c) రామతీర్థం — iii) విజయనగరం
d) నాగార్జునకొండ — iv) గుంటూరు
1) a-iv, b-i, c-iii, d-ii 2) a-i, b-ii, c-iii, d-iv
3) a-i, b-iii, c-iv, d-ii 4) a-i, b-iv, c-iii, d-ii

**11.** కింది అంశాలను జతపరచండి.
a) అరకు లోయలో గిరిజనులు చేసే నాట్యం — i) చుట్టు కాముడు
b) ఆదిలాబాద్‌కు చెంది, నెమలి ఈకలు, దుప్పి కొమ్ములతో అలంకరించుకుని చేసే నాట్యం — ii) థింసా
c) తెలంగాణలో వ్యవసాయ కూలీల రోజువారీ శ్రమ నుంచి వచ్చిన కళారూపం — iii) గుస్సాడి
d) తమిళనాడులో దేవాలయాల్లో దేవదాసీలు చేసే నాట్యం — iv) సదిర్
1) a-ii, b-iii, c-i, d-iv 2) a-iv, b-iii, c-ii, d-i
3) a-i, b-ii, c-iv, d-iii 4) a-iii, b-ii, c-i, d-iv

**12.** వేరుగా ఉన్నదాన్ని గుర్తించండి.
1) రచయితలు 2) శిల్ప కళాకారులు
3) చిత్రకళాకారులు 4) ప్రదర్శన కళాకారులు

**13.** బృందంగా ప్రదర్శించని ఒకే ఒక థింసా నృత్యం?
1) బాగ్ థింసా 2) కుంద థింసా
3) బోడ థింసా 4) నటికరి థింసా

**14.** అమ్మాయిలు ప్రేమికుడి ప్రేమను పొందే అంశంతో సాహిత్యం లేదా కవిత రూపంలో ప్రదర్శించే బృంద నాట్యం?
1) గుస్సాడి 2) కురవంజి 3) థింసా 4) కూచిపూడి

**15.** బుర్రకథను రాయలసీమలో ఏ పేరుతో పిలుస్తారు?
1) జంగమ కథ 2) తంబూర కథ
3) తందాన తాన 4) ఒగ్గు కథ

**16.** 'వినరా భారత వీర కుమార విజయం మనదేరా' అనే పల్లవి దేనిలో తరచూ వినిపిస్తారు?
1) బుర్రకథ 2) హరికథ
3) తోలుబొమ్మలాట 4) ఒగ్గు కథ

**17.** దేవదాసి వ్యవస్థను వ్యతిరేకించింది ఎవరు?
1) భాగ్యరెడ్డి వర్మ 2) వీరేశలింగం
3) 1, 2 4) రుక్మిణీదేవి

**18.** 'కళాక్షేత్ర' అనే సంస్థను నెలకొల్పడం ద్వారా భరత నాట్య కళ పునరుద్ధరణకు పూనుకున్నది ఎవరు?
1) బాల సరస్వతి 2) రుక్మిణీదేవి
3) నాగరత్నమ్మ 4) కృష్ణ అయ్యర్

**19.** 'మాస్కో పొలిమేరలోన' అనే బుర్రకథతో ప్రజాదరణ పొందిన వ్యక్తి?
1) నాజర్ 2) సుంకర సత్యనారాయణ
3) తిరునగరి రామాంజనేయులు 4) ఎస్.కె. చౌదరి

**20.** సంప్రదాయ ప్రదర్శనా కళల పట్ల నేడు ప్రజాదరణ తగ్గిపోవడానికి ప్రధాన కారణం?
1) జానపద కళాకారుల నైపుణ్యం తగ్గడం వల్ల
2) ప్రభుత్వ సహకారం లేకపోవడం వల్ల
3) గతంలో మాదిరి భూస్వాములు, గ్రామ పెద్దలు ఆదరించకపోవడం వల్ల
4) ఆధునిక వినోద రూపాలు అందుబాటులోకి రావడంతో ప్రజల అభిరుచి మారడం వల్ల

**21.** బుర్రకథ పితామహుడు ఎవరు? (ఈయన జీవిత చరిత్ర 'పింజారి' పేరుతో సినిమాగా విడుదలైంది)
1) నాజర్ 2) సుంకర సత్యనారాయణ
3) ఆదిభట్ల హరినారాయణ దాసు 4) ఎస్.కె. చౌదరి

**22.** తెలుగు చలనచిత్ర అత్యున్నత సినీరంగ అవార్డు?
1) ఎన్టీఆర్ అవార్డు 2) బి.ఎన్.రెడ్డి అవార్డు
3) అక్కినేని నాగేశ్వరరావు అవార్డు
4) రఘుపతి వెంకయ్య అవార్డు

**23.** జతపరచండి.
a) దేశంలో మొదటి మూకీ చిత్రం — i) ఆలం అరా
b) దేశంలో మొదటి టాకీ చిత్రం — ii) రాజా హరిశ్చంద్ర
c) తెలుగులో మొదటి మూకీ చిత్రం — iii) భీష్మ ప్రతిజ్ఞ
d) తెలుగులో మొదటి టాకీ చిత్రం — iv) భక్త ప్రహ్లాద
1) a-ii, b-i, c-iv, d-iii 2) a-ii, b-i, c-iii, d-iv
3) a-i, b-iv, c-iii, d-ii 4) a-i, b-ii, c-iii, d-iv

**24.** భారతదేశంలోని మొదటి వార్తా పత్రిక?
1) బెంగాల్ గెజిట్ 2) ఇండియన్ గెజిట్
3) కలకత్తా గెజిట్ 4) బెంగాల్ జర్నల్

**25.** పత్రికలు, వాటి సంపాదకులను జతపరచండి.
a) అమృత్‌బజార్ — i) శిశిర్‌కుమార్ ఘోష్
b) బెంగాలీ — ii) ముట్నూరి కృష్ణారావు
c) ది హిందూ — iii) బాలగంగాధర తిలక్
d) కేసరి — iv) జి. సుబ్రమణ్య అయ్యర్
e) కృష్ణా పత్రిక — v) సురేంద్రనాథ్ బెనర్జీ
1) a-i, b-v, c-iv, d-iii, e-ii
2) a-v, b-iv, c-i, d-iii, e-ii
3) a-i, b-ii, c-iii, d-iv, e-v
4) a-iv, b-i, c-v, d-iii, e-ii

**26.** దేవదాసి వ్యవస్థను అంతం చేయడానికి హైదరాబాద్ రాష్ట్రంలో ఉద్యమాన్ని నడిపింది ఎవరు?
1) అరిగె రామస్వామి 2) భాగ్యరెడ్డి వర్మ
3) రుక్మిణీదేవి బ్యాలే 4) అన్నా పావ్‌లోవా

**27.** ఆదిలాబాద్‌లో గోండుజాతి గిరిజనులపై ప్రభుత్వం సాగిస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన కొమురం భీంను ఏ ప్రదేశంలో హత్య చేశారు? (టీఎస్ టెట్ - 2016)
1) బాబేఝరి 2) జోడే ఘాట్
3) పోచెర 4) కేస్లాపూర్

**28.** కింది అంశాలను జతపరచండి.
a) క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లు మొదలైన సంవత్సరం — i) 1983
b) భారత్ ఆడిన తొలి టెస్ట్ మ్యాచ్ — ii) 1975
c) తొలి ప్రపంచ కప్ క్రికెట్ ఆడింది — iii) 1932
d) భారత్ తొలిగా ప్రపంచకప్ గెలిచింది — iv) 1877
1) a-i, b-iv, c-iii, d-ii 2) a-iv, b-iii, c-ii, d-i
3) a-i, b-iii, c-iv, d-ii 4) a-iv, b-ii, c-iii, d-i

**29.** కిందివాటిలో సరైంది ఏది?
1) భారతీయులు ఆడిన క్రికెట్ బొంబాయిలో పుట్టింది
2) భారతదేశ మొదటి క్రికెట్ క్లబ్ ఓరియంటల్ క్రికెట్ క్లబ్
3) సొంత జింఖానాను ఏర్పాటు చేసుకున్న మతస్థులు పార్శీలు
4) పైవన్నీ

**30.** కిందివాటిలో సరికానిది?
1) క్రికెట్ ఇంగ్లండ్‌లో పుట్టింది
2) మొదట్లో ఇది సంపన్న పురుషుల ఆట
3) క్రికెట్ బ్రిటిష్ పాలించిన దేశాల్లో మాత్రమే బాగా విస్తరించింది
4) ICC (International Cricket Council) ప్రధాన కార్యాలయం ఇంగ్లండ్‌లోని లండన్‌లో ఉంది

**31.** భారతదేశంలో మొదటి క్రికెట్ క్లబ్ స్థాపించిన ప్రదేశం?
1) మద్రాస్ 2) కలకత్తా 3) బొంబాయి 4) పుణె

**32.** దూస్రా, రివర్స్ స్వింగ్ అనే నైపుణ్యాలకు బీజం వేసిన దేశం?
1) ఆస్ట్రేలియా 2) ఇండియా
3) పాకిస్థాన్ 4) వెస్టిండీస్

**33.** కిందివాటిలో మహాత్మాగాంధీ నడిపిన పత్రిక ఏది?
1) యంగ్ ఇండియా 2) నవజీవన్
3) 1, 2 4) సత్యాగ్రహి

**34.** కిందివాటిలో సరిగా విస్తరించింది.
1) BMI - Body Mass Index
2) SEZ - Special Economic Zones
3) MNC - Multi National Corporation
4) పైవన్నీ

**35.** బహుళ పంటల సాగు అంటే....?
1) ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో కనీసం రెండు పంటలు పండించటం
2) ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు సాగు చేయడం
3) ఒక పంట కాలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు సాగు చేయడం
4) ఏదీకాదు

**36.** ప్రస్తుత భారతదేశ వ్యవసాయ రంగానికి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) సాగు విస్తీర్ణంలో సగం కంటే ఎక్కువ విస్తీర్ణానికి సాగునీటి సదుపాయం ఉంది
2) గతంలో కంటే నేడు దిగుబడులు, ఉత్పత్తి పెరిగాయి
3) రసాయనిక ఎరువులను అధికంగా వాడటం వల్ల భూసారం తగ్గింది
4) వ్యవసాయ పెట్టుబడులు పెరిగాయి, భూగర్భజలాలు పడిపోతున్నాయి

**37.** దేశంలోని వ్యవసాయ కమతాల విషయంలో సరికానిది?
1) దేశంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న రైతులు ఉపాంత రైతులు
2) పెద్ద, మధ్యతరహా రైతులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ వారి అధీనంలో ఉన్న కమతాల విస్తీర్ణం ఎక్కువ
3) 2010-11 నాటికి సగటు రైతు కమత పరిమాణం 1.15 హెక్టార్లు
4) దేశంలో సగటు కమత పరిమాణం పెరుగుతోంది

**38.** ప్రత్యేక ఆర్థిక మండళ్ల (SEZ) విషయంలో సరైంది?
1) పెట్టుబడులను ఆకర్షించి, ఉపాధి అవకాశాలు పెంచడానికి తోడ్పడతాయి
2) విద్యుత్, నీళ్లు, రోడ్లు, రవాణా లాంటి అవస్థాపనా సదుపాయాలను ప్రభుత్వాలు ఆ ప్రాంతంలో కల్పిస్తాయి
3) కార్మిక చట్టాల సడలింపు, పన్ను రాయితీల ద్వారా వీటి ఏర్పాటును ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి.
4) పైవన్నీ

**39.** కరెంట్ ఖాతా లక్షణం కానిది?
1) ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం ఉంటుంది
2) వడ్డీ రేటు తక్కువ లేదా అసలు ఉండదు
3) ఖాతాలో కనీస మొత్తం ఉండాల్సిన అవసరం లేదు
4) రోజులో కొన్నిసార్లు మాత్రమే లావాదేవీలు జరపాలి

**40.** కిందివాటిలో దేని నుంచి అధిక వడ్డీ లభిస్తుంది?
1) పొదుపు ఖాతా 2) కరెంట్ ఖాతా
3) రికరింగ్ డిపాజిట్లు 4) ఫిక్స్‌డ్ డిపాజిట్లు

**41.** కిందివాటిలో ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలకు వీలు లేనిది?
1) నెట్ బ్యాంకింగ్ 2) ఫోన్ బ్యాంకింగ్
3) క్రెడిట్ కార్డు 4) చెక్కు

**42.** సేవారంగానికి చెందిన అంశం ఏది?
1) పశుసంపద 2) పరిశ్రమలు 3) బీమా 4) గనులు

**43.** 'టంకా' అనే వెండి ప్రామాణిక నాణేన్ని ప్రవేశపెట్టింది?
1) మౌర్యులు 2) శాతవాహనులు
3) గుప్తులు 4) ఢిల్లీ సుల్తానులు

**44.** భూమధ్య రేఖా ప్రాంతపు పంట ఏది??
1) చెరకు 2) తేయాకు 3) వరి 4) రబ్బరు

**45.** మిత ఉష్ణోగ్రత, సుమారు 50 నుంచి 70 సెం.మీల వర్షపాతం అవసరమైన పంట?
1) వరి 2) గోధుమ 3) చెరకు 4) మొక్కజొన్న

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3 | 10-1 | 19-1 | 28-2 | 37-4 |
| 2-4 | 11-1 | 20-4 | 29-4 | 38-4 |
| 3-2 | 12-4 | 21-1 | 30-4 | 39-4 |
| 4-3 | 13-4 | 22-4 | 31-3 | 40-4 |
| 5-3 | 14-2 | 23-2 | 32-3 | 41-4 |
| 6-4 | 15-3 | 24-1 | 33-3 | 42-3 |
| 7-2 | 16-1 | 25-1 | 34-4 | 43-1 |
| 8-4 | 17-3 | 26-2 | 35-2 | 44-4 |
| 9-1 | 18-2 | 27-1 | 36-1 | 45-2 |

రెండో ప్రపంచ యుద్ధం చివరివరకూ పేద దేశాల సమస్యలపై ఆర్థికవేత్తలు దృష్టి సారించలేదు. పెట్టుబడిదారీ, వృద్ధి చెందిన దేశాల అస్థిరత్వ, వ్యాపార చక్రాల సమస్యల గురించే శ్రద్ధ వహించారు. వలస పాలిత దేశాల స్వాతంత్ర్యంతో, మూడో ప్రపంచ దేశాలు తెర ముందుకు వచ్చాయి. 1950 వ దశకం నుంచి వృద్ధి, అభివృద్ధి అనే రెండు సమస్యలను గుర్తించారు. ఆర్థిక వ్యవస్థ స్వభావం, అభివృద్ధి స్థాయులతో సంబంధం లేకుండా, ప్రతి దేశం శీఘ్రవృద్ధి, అభివృద్ధి అనే ధ్యేయంతో ఉన్నాయి.

# సమ్మిళిత వృద్ధి ప్రధాన లక్ష్యం ఏమిటి?

### ఆర్థిక వృద్ధి - అభివృద్ధి భావనలు

నిత్య జీవితంలో అభివృద్ధి అనే పదాన్ని తరచుగా వింటుంటాం. సాధారణంగా అభివృద్ధి అనే పదాన్ని బాగు పడటం, పురోగతి సాధించడం అనే అర్థంలో ఉపయోగిస్తారు. అంటే ఆర్థికాభివృద్ధిని (Economic Development), ఆర్థిక వృద్ధిని (Economic Growth) పర్యాయ పదాలుగా వాడుతున్నప్పటికీ, హిక్స్, షుంపీటర్ లాంటి ఆర్థికవేత్తలు వీటి మధ్య స్పష్టమైన వ్యత్యాసాలు చూపించారు.

**ఆర్థిక వృద్ధి:**

'దీర్ఘకాలంలో తలసరి వాస్తవ స్థూల జాతీయోత్పత్తిలో వచ్చే పెరుగుదలను ఆర్థిక వృద్ధి తెలియజేస్తుంది.' ఈ నిర్వచనంలో దీర్ఘకాలం, తలసరి, వాస్తవ అనే మూడు పదాల ప్రాధాన్యాన్ని గుర్తించాలి.

ఎ) జాతీయోత్పత్తిలో పెరుగుదల అనేది వ్యాపార చక్రాల వల్ల తాత్కాలికంగా సంభవించవచ్చు. దీన్ని ఆర్థిక వృద్ధిగా పరిగణించరు. జాతీయోత్పత్తి పెరుగుదల అనేది దీర్ఘకాలంలో కొనసాగాలి.

బి) స్థూల జాతీయోత్పత్తి కంటే జనాభా వేగంగా పెరిగితే తలసరి ఆదాయం తగ్గుతుంది. కాబట్టి జనాభా పెరుగుదల కంటే స్థూల జాతీయోత్పత్తి ఎక్కువ రేటులో పెరగాలి. అందుకే తలసరి స్థూల జాతీయోత్పత్తి ఆధారంగా ఆర్థిక వృద్ధిని నిర్వచిస్తారు.

సి) ధరల పెరుగుదల వల్ల జాతీయాదాయం పెరగవచ్చు. ఆ రకమైన పెరుగుదల ఆర్థిక వృద్ధి కాదు. ధరల పెరుగుదల ప్రభావాన్ని తొలగించి స్థిర ధరల్లో లెక్కించిన వాస్తవ జాతీయాదాయ పెరుగుదలే ఆర్థిక వృద్ధి.

ఆర్థికవేత్తల అభిప్రాయంలో ఒక దేశ ఆర్థిక వృద్ధి కింది నాలుగు కారణాలపై ఆధారపడి ఉంటుంది.

i) శ్రామిక శక్తి, నాణ్యత, పరిమాణం
ii) భూమి, ఇతర సహజ వనరులు అధికంగా ఉండటం
iii) మూలధన కల్పన ఎక్కువగా ఉండటం
iv) సాంకేతిక విజ్ఞానంలో మార్పులు, నవకల్పనలు

**ఆర్థిక వృద్ధి సూచికలు:** ఒక దేశంలో జరిగే ఆర్థిక వృద్ధిని కింది సూచికల ద్వారా లెక్కిస్తారు.

ఎ) నామమాత్రపు స్థూల దేశీయోత్పత్తి
బి) వాస్తవ స్థూల దేశీయోత్పత్తి
సి) నామమాత్రపు తలసరి ఆదాయం
డి) వాస్తవ తలసరి ఆదాయం

**ఆధునిక ఆర్థిక వృద్ధి లక్షణాలు:**

ఆధునిక ఆర్థిక వృద్ధి ఒక ప్రత్యేకమైన ఆర్థిక శకాన్ని సూచిస్తుంది. ప్రొఫెసర్ సైమన్ కుజ్నెట్స్ ప్రస్తుతం అభివృద్ధిచెందిన దేశాల చారిత్రక అనుభవాల దృష్ట్యా ఆధునిక ఆర్థికవృద్ధికి సంబంధించి ఆరు లక్షణాలను గుర్తించారు.

1. తలసరి ఉత్పత్తి, జనాభా పెరుగదల
2. తలసరి ఉత్పత్తి సామర్థ్యం పెరగడం
3. నిర్మాణాత్మక మార్పుల రేటు ఎక్కువగా ఉండటం
4. సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామికీకరణ, రవాణా, సమాచార సౌకర్యాల పెరుగుదల వల్ల పట్టణీకరణ పెరగడం
5. అభివృద్ధి చెందిన దేశాల పరదేశ విస్తరణ
6. మూలధనం, వస్తువులు, మానవ వనరుల అంతర్జాతీయ ప్రవాహాలు

**ఆర్థికాభివృద్ధి (Economic Development)**

ఆర్థికాభివృద్ధి అంటే ఉత్పత్తిలో పెరుగుదలే కాకుండా,



ఆ పెరుగుదలను సాధించడానికి అవసరమైన సాంకేతిక, వ్యవస్థాపూర్వక, సాంఘిక మార్పులతో కూడిన గుణాత్మక మార్పును కూడా సూచిస్తుంది. ఇది ఆర్థిక వృద్ధి కంటే ఎక్కువ సమగ్రమైంది. వస్తువుల స్వరూపంలో, వస్తూత్పత్తికి ఉపయోగించే సాంకేతిక ఉత్పత్తి పద్ధతుల్లో, ఆర్థిక వ్యవస్థలోని ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల స్వరూపంలో ఉత్పత్తిని ప్రభావితం చేసే సాంఘిక, ఆర్థిక వ్యవస్థల్లో, సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు వస్తాయి. కాబట్టి ఆర్థికాభివృద్ధిలో ఈ వ్యవస్థాపూర్వక సాంకేతిక మార్పులు ఇమిడి ఉంటాయి.

**ఆర్థికాభివృద్ధి లక్షణాలు**

★ తలసరి వాస్తవ జాతీయాదాయంలో పెరుగుదల.
★ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధికి దోహదపడే నిర్మాణాత్మక మార్పులు రావడం.
★ ఆర్థిక వ్యవస్థలో సంస్థాగత, సాంకేతిక మార్పులు రావడం.
★ పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు తగ్గి, ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడటం.
★ సంపద సమానంగా, న్యాయంగా పంపిణీ కావడం.
★ నిర్ణయాల్లో సాధికారత పెరగడం.

**ఆర్థికాభివృద్ధి - వివిధ ఆర్థికవేత్తల అభిప్రాయాలు**

- **గున్నార్ మిర్డాల్:** ఆర్థిక వ్యవస్థ, పూర్తి సాంఘిక వ్యవస్థ కింది స్థాయి నుంచి పైస్థాయికి కదలడాన్నే ఆర్థికాభివృద్ధి అంటారు.
- **డడ్లీశీర్స్:** ఏ దేశంలోనైతే పేదరికాన్ని అసమానతలను, నిరుద్యోగితను వాటి అధిక స్థాయుల నుంచి తగ్గించగలుగుతారో, ఆ దేశంలో ఆ కాలాన్ని అభివృద్ధి కాలంగా చెప్పవచ్చు.
- **సి.ఇ.బ్లాక్:** ఒక దేశం అనేక ఆధునికీకరణ ఆదర్శాలను సాధించడమే ఆర్థికాభివృద్ధి అవుతుంది.
- **మైఖేల్.పి.తొడారో:** ఆర్థికాభివృద్ధి ఒక బహుముఖమైన అభివృద్ధి ప్రక్రియ. సామాజిక నిర్మాణంలో ప్రజామోదమైన వైఖరులు, జాతీయ సంస్థల్లో చెప్పుకోదగిన మార్పులు ఈ ప్రక్రియలో భాగం. అంతేకాకుండా త్వరిత గతిన ఆదాయ పెరుగుదల, అసమానతల తగ్గుదల, సాపేక్ష పేదరిక నిర్మూలన ఈ ప్రక్రియలో ఉంటాయి.
- **కిండల్ బెర్జర్:** ఆర్థికాభివృద్ధి అంటే ఉత్పత్తిలో పెరుగుదలే కాకుండా, ఆ పెరుగుదలను సాధించడానికి అవసరమైన సాంకేతిక, వ్యవస్థాపూర్వక మార్పులు కూడా ఇమిడి ఉంటాయి.
- **జి.ఇ. మేయర్, జె.ఇ.రాచ్:** అమెరికా డాలర్లలో లెక్కించిన తలసరి జాతీయాదాయం దీర్ఘకాల పెరుగుదలను ఆర్థికాభివృద్ధి అంటారు.
- **కొలిన్ క్లార్క్:** వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక, సేవా రంగాలకు శ్రామికులు తరలివెళ్లడాన్ని ఆర్థికాభివృద్ధి అంటారు.
- **సుమన్. కె. ముఖర్జీ:** ఒక దేశంలో లేదా ఒక ప్రాంతంలో లభించే వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వస్తు, సేవల సగటు ఉత్పత్తిలో నిరంతర పెరుగుదలను తెచ్చే ప్రక్రియ ఆర్థికాభివృద్ధి.

**ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు:**

- ఆర్థిక వృద్ధితోపాటు ప్రజల జీవన ప్రమాణ స్థాయిలో పెరుగుదల.
- సామాజిక న్యాయం చేకూర్చడం.
- సాంకేతిక నైపుణ్యంలో పెరుగుదల.
- ఆర్థిక స్థిరీకరణ.
- సమ్మిళితమైన అభివృద్ధి.
- ఆర్థిక స్వావలంబన.

**ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే అంశాలు:**

- సహజ వనరుల లభ్యత.
- మూలధన లభ్యత.
- సాంకేతిక అభివృద్ధి.
- మూలధన ఉత్పత్తి నిష్పత్తి.
- మానవ వనరుల సద్వినియోగం.
- సమర్థవంతమైన ఉద్యమిత్వం.
- నిర్మాణాత్మక మార్పులు సంభవించడం.
- విదేశీ వ్యాపారం, విదేశీ మూలధనం.
- ప్రభుత్వ పాత్ర.
- సాంఘిక వ్యవస్థ అనుకూలత, రాజకీయ స్థిరత్వం.

**ఆర్థికాభివృద్ధికి నిరోధకాలు:**

- మూలధన పెరుగుదల రేటు తక్కువగా ఉండటం.
- పేదరిక విష వలయాలు
- మార్కెట్ అసంపూర్ణతలు.
- అల్ప సాంకేతిక పరిజ్ఞానం
- మూలధన ఉత్పత్తి - నిష్పత్తి ఎక్కువగా ఉండటం.
- అభివృద్ధి చెందని మానవ వనరులు.
- వ్యవసాయ రంగ ప్రగతి తక్కువగా ఉండటం.
- ఉమ్మడి కుటుంబ వ్యవస్థ.
- విదేశీ వాణిజ్య లోటు ఎక్కువగా ఉండటం.
- ప్రదర్శనా ప్రభావానికి గురికావడం
- జాతీయాదాయ వృద్ధిరేటు కంటే జనాభా వృద్ధిరేటు ఎక్కువగా ఉండటం.
- సామాజిక కారణాలు.

**నిలకడ గల అభివృద్ధి లేదా సుస్థిర అభివృద్ధి (Sustainable Development)**

సహజ వనరుల క్షీణత జరగకుండా ఆర్థికాభివృద్ధిని సాధించడాన్నే 'నిలకడగల అభివృద్ధి'గా చెప్పవచ్చు. ఒకవైపు మానవుల జీవన విధానాన్ని, శ్రేయస్సును పెంచవలసిన అవసరానికి, మరోవైపు భవిష్యత్ తరాలవారు ఆధారపడే సహజ వనరులు, జీవావరణ వ్యవస్థ సంరక్షణకు మధ్య సున్నితమైన సంతులనాన్ని సాధించడాన్నే నిలకడ గల అభివృద్ధి తెలియజేస్తుంది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్, 'అవర్ కామన్ ఫ్యూచర్' అనే సెమినార్ నివేదికలో మొదటిసారిగా నిలకడ గల అభివృద్ధి అనే పదాన్ని ఉపయోగించింది. ఐక్య రాజ్య సమితి ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్ ఇచ్చిన నిర్వచనం ప్రకారం 'నేటితరం ప్రజల అవసరాలు ఇదే స్థాయిలో తీరుస్తూ, భావితరాల అవసరాలతో ఏ విధంగానూ రాజీ పడకుండా చూడటమే నిలకడ గల అభివృద్ధి.'

- 1987లో బ్రట్‌లాండ్ కమిషన్ 'భవిష్యత్ తరాలవారి అవసరాలు తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరాలవారు తమ అవసరాలు తీర్చుకోగలగడమే నిలకడ గల అభివృద్ధి' అని నిర్వచించింది. మరోవిధంగా చెప్పాలంటే దీర్ఘకాలంలో మానవుల అత్యవసర అవసరాలను సంతృప్తిపరిచే లక్ష్యంతో మానవ, ప్రకృతి, ఆర్థిక వనరుల సమర్థవంతమైన నిర్వహణను ఈ భావన తెలియజేస్తుంది.

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు:**

- సుస్థిర అభివృద్ధి అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే ఉద్దేశంతో ఉంటుంది.
- సుస్థిర అభివృద్ధిలో భౌతిక, మానవపరమైన సహజ మూలధనాలను పరిరక్షించి, నియమబద్ధంగా ఉపయోగిస్తారు.
- ఆర్థికాభివృద్ధి పర్యావరణ క్షీణతకు దారితీస్తూ, నాణ్యమైన జీవన విధానానికి హాని కలిగించే రీతిలో ఉండకూడదు.
- సుస్థిర అభివృద్ధి జీవ వైవిధ్య రక్షణకు ప్రాధాన్యాన్నిస్తుంది.
- పర్యావరణానికి ఉన్న శోషక సామర్థ్యాన్ని (absorbing capacity) దృష్టిలో ఉంచుకుని ఆర్థిక కార్యకలాపాలకు పరిమితులను విధిస్తుంది.

**సమ్మిళిత వృద్ధి భావన (Concept of Inclusive Growth)**

భారత ఆర్థిక వ్యవస్థ స్థూల ఆర్థిక అంశాల్లో సంతృప్తికరమైన ప్రగతి సాధించినా, సంస్కరణల కాలంలో పేదరిక నిర్మూలన, గ్రామీణ, పట్టణ వ్యత్యాసాలు, ఆదాయ అసమానతలు, ప్రాంతీయ అసమానతలు అంతగా తగ్గలేదు. వ్యవసాయ రంగంలో వృద్ధిరేటు స్వల్పంగా ఉండి రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని పదకొండో ప్రణాళికలో సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యానికి ప్రాధాన్యమిచ్చారు. పన్నెండో ప్రణాళికలో కూడా దీన్ని కొనసాగించారు.

సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందే విధంగా వనరులను న్యాయబద్ధంగా కేటాయించడం ద్వారా సాధించే అభివృద్ధిని సమ్మిళిత అభివృద్ధి'గా నిర్వచించవచ్చు.

- సమ్మిళిత వృద్ధి అనేది ఒక విస్తృత భావన. సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక అంశాలు ఇందులో అంతర్భాగాలు. వ్యవసాయ రంగంలో వృద్ధి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన, ప్రాంతీయ అసమానతల తగ్గింపు, న్యాయబద్ధమైన వృద్ధి, వైద్య సదుపాయాలు, అందరికీ సార్వత్రిక ప్రాథమిక విద్య అందుబాటు, ఉన్నత విద్యలో నమోదు, నాణ్యత పెరగడం, నైపుణ్యాల పెంపు, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ మొదలైన అంశాలు భారతదేశ సమ్మిళిత వృద్ధిలో ప్రధాన భాగాలుగా ఉన్నాయి.
- **ప్రధానం లక్ష్యం:** ఇప్పటివరకూ విస్మరించిన వర్గాలకు ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చడమే సమ్మిళిత వృద్ధి ప్రధాన లక్ష్యం. ఆర్థిక వ్యవస్థ సమవృద్ధి మార్గంలో ముందుకు వెళ్లడానికి ఈ లక్ష్య సాధన వీలు కల్పిస్తుంది.

**ఆర్థిక వృద్ధి - ఆర్థికాభివృద్ధి మధ్య తేడాలు**

| ఆర్థిక వృద్ధి | ఆర్థికాభివృద్ధి |
|---|---|
| 1. అభివృద్ధి చెందిన దేశాల సమస్యకు చెందిన భావన. | 1. అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యకు చెందిన భావన. |
| 2. వాస్తవిక వస్తు, సేవల ఉత్పత్తిలో వచ్చిన పెరుగుదలను తెలుపుతుంది. | 2. ఉత్పత్తిలోని పెరుగుదలతో పాటు దేశంలో ఆర్థిక, సాంఘిక వ్యవస్థాపరమైన మార్పులను తెలుపుతుంది. |
| 3. ఆర్థిక వృద్ధి ఏక ముఖమైంది. | 3. ఆర్థికాభివృద్ధి బహుముఖమైన అభివృద్ధి ప్రక్రియ. |
| 4. పరిమాణాత్మక మార్పులను తెలియజేస్తుంది. | 4. గుణాత్మక మార్పులను తెలియజేస్తుంది. |
| 5. సంకుచిత భావన. | 5. విస్తృత భావన. |
| 6. ప్రభుత్వ జోక్యం లేకుండా సాధించగలం. | 6. ప్రాథమిక దశలో ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వ ప్రమేయం అవసరం. |
| 7. కిండల్ బర్గర్ చెప్పినట్లుగా శారీరక పరిమాణంలో వచ్చే మార్పును తెలిపేది వృద్ధి. | 7. శారీరక పెరుగుదలతో పాటు వ్యక్తిత్వంలో, మేధస్సులో వచ్చే మార్పును తెలుపుతుంది. |
| 8. ఆదాయ పంపిణీని సూచించదు. | 8. ఆదాయ పెరుగుదల, ఆదాయ పంపిణీని తెలుపుతుంది. |
| 9. సంప్రదాయ అర్థశాస్త్ర నేపథ్యంలో ఆర్థిక వృద్ధి అనేది ఒక కీలక అంశం. | 9. ఆధునిక అర్థశాస్త్ర సాహిత్యంలో ఆర్థికాభివృద్ధి అనేది ముఖ్యమైన అంశం. |

# అభివృద్ధి ప్రణాళికలు

పోటీ పరీక్షలకు సంసిద్ధమయ్యే విద్యార్థులకు చాలా వరకు చిన్నచిన్న అంశాలలో పొరపాట్లు జరుగుతుంటాయి. కేవలం ఒక్క మార్కులో ర్యాంకు మారిపోతుంది. ఫలితంగా ఉద్యోగం అర్హత సాధించలేకపోతున్నాడు. ఒక అంశాన్ని వివిధ కోణాల్లో క్లుప్తంగా చదివి అర్థం చేసుకోవాలి. ఎకానమిలో అభివృద్ధి ప్రణాళికల అంశాలు చాలా వరకు ఉపయోగపడతాయి.

### ఆర్థికవృద్ధి :

దీర్ఘకాలంలో వాస్తవిక సమిష్టి ఉత్పత్తి క్రమంగా పెరిగే దానిని ఆర్థిక వృద్ధి అంటారు. ఇది ఒక దేశంలోని స్థూల దేశీయ ఉత్పత్తిలోని పెరుగుదలను తెలుపును. లేదా తలసరి ఉత్పత్తిలో పెరుగుదలను ఆర్థిక వృద్ధి అంటారు.

- ఆర్థిక వృద్ధి, వ్యాపార చక్రాల ప్రభావం వల్ల కాకుండా జనాభా పెరుగుదల కన్నా ఎక్కువగా ధరల ప్రభావం లేకుండా స్థిర ధరల్లో వాస్తవిక జాతీయ ఆదాయంలో పెరుగుదలను ఆర్థిక వృద్ధి అంటారు.

### ఆర్థికాభివృద్ధి :

- ఆర్థికాభివృద్ధి, ఆర్థిక వృద్ధి కంటే విస్తృతం అయిన భావన. ఇది ఒక దేశంలో వచ్చే సాంఘిక, ఆర్థిక వ్యవస్థా పూర్వక, ప్రగతిశీల గుణాత్మక మార్పులను ఆర్థికాభివృద్ధి అంటారు.

**పలువురు ఆర్తిక వేత్తలు....**

- సి. కిండల్ బర్గర్ ప్రకారం.....
  ఆర్థిక ఉత్పత్తి,, దానికి దోహదం చేయు సాంకేతిక, సంస్థాగత మార్పులు.
- మేయర్ ప్రకారం .....
  దీర్ఘకాలంలో వాస్తవిక తలసరి ఆదాయంలో పెరుగుదల
- కోలిన్ క్లార్క్ ప్రకారం....
  ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదల
- యు.ఎన్.ఓ నిపుణుల కమిటీ ప్రకారం...
  మనిషి సామాజిక జీవనంలో మార్పు

### ఆర్థికాభివృద్ధి ముఖ్య లక్షణాలు :

- ఇది ఒక చలన ప్రక్రియ
- ఇది దీర్ఘకాల భావన
- వాస్తవిక తలసరి ఆదాయంతో కొలుస్తారు.
- ఆర్థికవృద్ధిని వ్యవస్థ మార్పులను తెలుపును.
- సంపద మరియు సమాన పంపిణీ అంశాల గురించి తెలుపును.
- ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచును.

**ఆర్థికవృద్ధి సూచికలు :**

- తలసరి వినియోగ వ్యయం
- వాస్తవ స్థూల దేశీయ ఉత్పత్తి
- నామమాత్రపు స్థూల దేశీయ ఉత్పత్తి
- వాస్తవ తలసరి ఆదాయం
- నామమాత్రపు తలసరి ఆదాయం

**ఆర్థిక వృద్ధి నిర్ణయాంశాలు :**

- సాంకేతిక పరిజ్ఞానం
- మూలధన కల్పన
- ఉద్యమిత్వ నైపుణ్యాలు
- దీర్ఘకాల భావన
- ఇది ఒక చలన ప్రక్రియ
- వాస్తవిక తలసరి ఆదాయంతో కొలుస్తారు.
- ఆర్థిక వృద్ధిని వ్యవస్థ మార్పులను తెలుపును.
- ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచును.

### ఆర్థికాభివృద్ధి - ఆర్థికవృద్ధి తేడాలు :

| ఆర్థికాభివృద్ధి | ఆర్థికవృద్ధి |
|---|---|
| 1. ఆర్థిక వృద్ధి, సాంఘిక, ఆర్థిక వ్యవస్థా మార్పులు | 1. వాస్తవిక తలసరి ఉత్పత్తిలో పెరుగుదల |
| 2. ఇది బహుముఖ స్థాయిలో ఉంటుంది. | 2. ఇది కేవలం ఒకే స్థాయిలో ఉంటుంది |
| 3. అభివృద్ధి చెందుతున్న దేశాల భావన | 3. అభివృద్ధి చెందిన దేశాల భావన |
| 4. గుణాత్మక మార్పులు ఉంటాయి | 4. పరిమాణాత్మక మార్పులను తెలుపును |
| 5. సంస్థాగత, వ్యవస్థాపరమైన మార్పులుంటాయి | 5. వస్తుసేవలు, అధిక ఉత్పత్తి |
| 6. ప్రభుత్వ జోక్యం చాలా ఉంటుంది | 6. ప్రభుత్వ జోక్యం అవసరం లేదు |
| 7. విలువలను లెక్కించడం సాధ్యం కాదు | 7. కొలవటం, లెక్కించడం సాధ్యం అవుతుంది |
| 8. సంస్థాగతమార్పులను పరిగణలోకితీసుకుంటారు | 8. సంస్థాగత మార్పులను పరిగణలోకితీసుకోదు |
| 9. ఆదాయ, సంపద పంపిణీ సమానంగా ఉండును | 9. ఆదాయ సంపద పంపిణీ సమానంగా ఉండదు |
| 10. ఇది విస్తృత భావన | 10.ఇది సంకుచితభావన |
| 11. దీనిని వ్యక్తి, శారీరక, మానసిక పెరుగుదలతో పోల్చవచ్చు | 11. కిండల్ బర్గర్ ప్రకారం వ్యక్తి శారీరక పెరుగుదలతో ఆర్థిక వృద్ధిని పోలుస్తారు. |

**ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేయు కారకాలు :**

ఆర్థికాభివృద్ధిని కింది అంశాలు ప్రభావితం చేస్తాయి.

- సహజ వనరులు, భూమి
- ఆర్థికాంశాలు
- మూలధన కల్పన
- విక్రయం. కాగల మిగులు
- అంతర్జాతీయ వ్యాపారం
- ఆర్థికేతర అంశాలు
- మానవ వనరులు
- సాంకేతిక ప్రగతి
- రాజకీయ స్వాతంత్ర్యం
- అభివృద్ధి చెందాలనే ఉద్దేశం
- సామాజిక వ్యవస్థ

**ఆర్థికాభివృద్ధి సూచికలు :**

- అల్పజనాభా వృద్ధిరేటు
- ఆదాయ అసమానతలను తగ్గించుట
- అక్షరాస్యతా స్థాయిని పెంచుట
- సేవారంగ ప్రాధాన్యతను పెంచుట

### ఆర్థిక వృద్ధి - సంక్షేమం

ఆర్థిక వేత్త ఫిగూ ప్రకారం... జాతీయ ఆదాయం (ఆర్థిక వృద్ధి) పెరిగితే సంక్షేమం పెరుగును. కాని ఇది కొన్నిసార్లు సంక్షేమానికి దోహదపడక పోవచ్చు. ఎందుకంటే....?

- జనాభా పెరుగుదల
- అనుత్పాదక వ్యయం పెరుగుదల
- ఆదాయ పంపిణీ అసమానతలు
- అధిక శ్రామిక పనిగంటలు
- ధరల పెరుగుదల

**అమర్త్యసేన్ సంక్షేమ సూత్రం :**

సంక్షేమ సూత్రాన్ని అమర్త్యసేన్ వివరణ....

$$W = u(1 - G)$$

ఇక్కడ

W = సంక్షేమం, u = తలసరి ఆదాయం

G = ఆదాయ అసమానతల సూచీ

పై సమీకరణం ద్వారా

ఆదాయ అసమానతలు తగ్గడం ద్వారా తలసరి ఆదాయం పెరిగి తద్వారా సంక్షేమం పెరుగుతుందని తెలుస్తుంది.

**సుస్థిరాభివృద్ధి : (Sustainable Development)**

- ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్ "OUR Common FUTURE" అనే సమావేశంలో సుస్థిరాభివృద్ధి అనే అంశాన్ని ప్రస్తావించారు.
- బ్రట్ లాండ్ కమిషన్ (1987) ప్రకారం.. భవిష్యత్ తరాల సంక్షేమం దెబ్బ తినకుండా ప్రస్తుత తరం సంపూర్ణ అవసరాలను తీర్చడమే సుస్థిరాభివృద్ధి అంటారు.
- ఇందులో పర్యావరణ వనరులు, పునరావృతం కాని వనరులు ఉంటాయి.
- పర్యావరణం, సమాజం, ఆర్థిక వ్యవస్థ మధ్య సమతుల్యాన్ని సాధిస్తూ వృద్ధిని కొనసాగించటమే సుస్థిరాభివృద్ధి అంటారు.

సుస్థిరాభివృద్ధి కింది విధంగా తెలుపవచ్చు.




### సుస్థిరాభివృద్ధి విధానాలు : -

- మార్కెట్ ఆధారిత వ్యూహాలు
- క్రమబద్ధీకరణ విధానాలు
- పేదరికాన్ని తగ్గించుట
- ఆర్థిక ప్రోత్సాహకాలు
- మేథోసంపత్తి హక్కుల విస్తరణ

## ఆర్ఆర్‌బీ, గ్రూప్-2, 3, ఎస్సై, కానిస్టేబుల్, ఆర్‌పీఎఫ్




- సబ్సిడీల తొలగింపు
- క్రమ బాగస్వామ్యం పర్యావరణంలో పెంచుట
- గ్రీన్ నేషనల్ అకౌంటింగ్ పై 2013 ఏప్రిల్ 5న న్యూఢిల్లీలో సుస్థిరాభివృద్ధిపై వర్క్‌షాప్ నిర్వహించారు.
- సుస్థిరాభివృద్ధి సాధనకు భారత్ తీసుకుంటున్న చర్యలను అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ వివరించారు.

### సంస్థల ప్రాధాన్యత :

- ఆర్థికాభివృద్ధికి ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగం ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ఈ రెండు రంగాల సమ్మేళనమే ఆర్థికాభివృద్ధికి సహాయం చేయును.

**ప్రభుత్వ రంగం ప్రాధాన్యత : -**

ద్రవ్యకోశ విధానాల అమలు
సంపూర్ణ ఉద్యోగితా సాధన
పెట్టుబడుల క్రమబద్ధీకరణ
వనరుల కేటాయింపు అమలు
అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన
ప్రజా సేవలను అందించుట
పాలనా పరమైన మార్పులను తేవటం
సాంఘిక సంక్షేమం జీవన ప్రమాణాల పెంపు
వ్యవసాయ పారిశ్రామిక రంగాల అభివృద్ధి
నియమ నిబంధనలను సక్రమంగా అమలు పరుచుట
ధరల విధానాన్ని క్రమబద్ధం చేయుట
ఆదాయ పునఃపంపిణీ చేయుట
ఆర్థిక వ్యవస్థ సిరాభివృద్ధికి సహాయ పడుట
అవస్థాపనా మౌళిక సదుపాయాల కల్పన.

ఈ విధంగా పైన సూచించిన అంశాలు అన్ని ఆర్థిక వృద్ధికి మరియు ఆర్థికాభివృద్ధికి వివిధ రకాలుగా సహాయపడును. తద్వారా ఒక దేశ ఆర్థిక మరియు సాంఘిక పురోభివృద్ధిని అంచనా వేయవచ్చు.

## మాదిరి ప్రశ్నలు

1. ఆర్థిక వృద్ధి అనగానేమి?
   1. వాస్తవిక సమిష్టి పెట్టుబడుల పెరుగుదల
   2. వాస్తవిక సమిష్టి వ్యయ పెరుగుదల
   3. వాస్తవిక సమిష్టి ఉత్పత్తి పెరుగుదల
   4. వాస్తవిక సమిష్టి పొదుపు పెరుగుదల
2. అల్పాభివృద్ధి దేశాల లక్షణం కానిది ఏది?
   1. అధిక మూలధనం 2.ముడిసరుకుల ఎగుమతులు
   3. వనరుల అల్పవినియోగం
   4. వ్యవసాయ ప్రాధాన్యత
3. హారడ్ వృద్ధిరేటు తెలిపేది?
   1. s/cor 2. corxs
   3. cor + s 4. cor/s
4. బిగ్‌పుష్ సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
   1. సింగర్ 2. మాల్థస్
   3. ఘుంపీటర్ 4. రోడాన్
5. ఆధునిక ఆర్థిక వృద్ధిని తెలిపినది ఎవరు?
   1. మేయర్ 2. కుజ్నెట్స్
   3. హారడ్ 4. శ్యాముల్ సన్
6. సుస్థిర అభివృద్ధి సాధనం కానిది?
   1. పేదరికం తగ్గింపు 2. ఆర్థిక ప్రొత్సాహకాలు
   3. సబ్సిడీల పెంపు 4. మార్కెట్ ఆదారిత వ్యూహాలు
7. సుస్థిరాభివృద్ధి భావనను తెలిపిన కమిషన్ ఏది?
   1. బ్రట్‌లాండ్ కమిషన్ 2. వెస్ట్‌లాండ్ కమిషన్
   3. హెరాల్డ్ కమిషన్ 4. శ్యాంసన్ కమిషన్
8. సాంఘిక ఉపాంత ఉత్పాదక సూత్రాన్ని తెలిపినది ఎవరు?
   1. గాలెన్ సన్ 2. బుకానన్
   3. ఎక్‌స్టెయిన్ 4. చెనరీ
9. మిర్డాల్ ప్రకారం ఆర్థికాభివృద్ధి ఎప్పుడు జరుగుతుంది?
   1. వెనుకబాటు ప్రభావాలు > విస్తరణ ప్రభావాలు
   2. వెనుకబాటు ప్రభావాలు < విస్తరణ ప్రభావాలు
   3. జనాభా > అభివృద్ధి
   4. జనాభా పెరుగుదల < మూలధనం దగ్గుదల
10. ఆర్థిక శ్రేయస్సులో పెరుగుదల ఆధికాభివృద్ధి అన్నది?
    1. క్లార్క్ 2. తొడారీ
    3. యు.ఎన్.డి 4. కిండర్ బర్గర్
11. ఆర్థికాభివృద్ధిని ప్రభావితం షేయు ఆర్థికేతర కారకం?
    1. విక్రయం కాగల మిగులు 2. మూలధన కల్పన
    3. మానవ వనరులు 4. అంతర్జాతీయ వ్యాపారం
12. ఆర్థికాభివృద్ధి సూచిక కానిది ఏది?
    1. ఆదాయ సమానత
    2. ఆదాయ అసమానతలు పెరుగుట
    3. అల్ప జనాభా 4. అక్షరాస్యత
13. పేదరిక విషవలయాల్లో లేని అంశం ఏది?
    1. అల్ప ఆదాయం 2. అల్ప ఉత్పత్తి
    3. అల్ప డిమాండ్ 4. అధిక మూలధనం
14. ఆర్థికవృద్ధి నిర్ణయించు అంశం ఏది?
    1. శ్రామికులు 2. మూలధనం
    3. ఉద్యమిత్వం 4. పైవన్నీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 3 | 2. 1 | 3. 1 | 4. 4 | 5. 2 |
| 6. 3 | 7. 1 | 8. 4 | 9. 2 | 10. 1 |
| 11. 3 | 12. 2 | 13. 4 | 14. 4 | |

Dr.M.Reddi Ramu
Associate professor
Academic Coordinator
Kuppam Engineering College
Cell: 08897892659



# క్షీణోపాంత ప్రయోజన సూత్రానికి పేరు పెట్టిందెవరు?

1. షేర్లు, డీబెంచర్ల మార్పిడిలో ఈ మార్పు సంభవిస్తుంది?
   1. జాతీయాదాయంలో పెరుగుదల
   2. జాతీయాదాయంలో తరుగుదల
   3. జాతీయాదాయానికి సంబంధం లేదు
   4. ఏదీ కాదు

**2. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక విషయంలో సర్దుబాటు జరుగు విధం?**
   1. పన్నులు పంచుకోవడం ద్వారా
   2. గ్రాంట్స్ ఇన్-ఎయిడ్ 3. ఋణాల ద్వారా
   4. పైవన్నీ

3. Phisical polaci యొక్క ముఖ్య ఉద్దేశ్యం?
   1. పెట్టుబడి రేటు పెంచుట
   2. సామాజిక రంగాల్లో పెట్టుబడి
   3. ఉద్యోగ అవకాశాల్లో పెర్గుదల 4. పై వన్నీ

**4. 1986లో చేసిన వినియోగదారుల వరిరక్షణ చట్టం ఏ రాష్ట్రంలో వర్తించదు?**
   1. అస్సాం 2. జమ్ము-కాశ్మీర్
   3. ఆంధ్ర 4. గోవా

**5. కరెన్సీ యొక్క exchang రేటును మారకవిలువ నిర్ణయించేది?**
   1. IMF 2. IBRD 3. మోడిస్ ఏజెన్సీ
   4. డిమాండ్ సరఫరాల మధ్య గల బేధం

**6. ప్లానింగ్ కమీషన్ దేనిని ప్రామాణీకరించుటకు National Miniyal Needs ను ప్రవేశపెట్టింది?**
   1. పేదరికం 2. అసమానతలు
   3. పోషకాహార స్థాయి 4. నిజ వినియోగస్థాయి

**7. కార్పొరేషన్ వన్ను విధించే అధికారం ఎవరి జాబితాలో ఉంది?**
   1. కేంద్రం 2. రాష్ట్రం



   3. ఉమ్మడి జాబితా 4. ఏదీ కాదు

**8. స్వాతంత్ర్యానికి పూర్వం పూర్వ భారతీయ వరిశ్రమల్లో అధిక భాగం దేనిపై ఆధారవడి ఉంది?**
   1. వ్యవసాయరంగం 2. ఇనుము పరిశ్రమలపై
   3. రసాయనాలపై 4. ఏదీ కాదు

**9. ఉపాంత ప్రయోజనం 0 (సున్నాగా) ఎప్పుడు ఉంటుంది?**
   1. సగటు ప్రయోజనం పెరుగుతున్నప్పుడు
   2. మొత్తం ప్రయోజనం గరిష్టంగా ఉన్నప్పుడు
   3. మొత్తం ప్రయోజనం పెరుగుతున్నప్పుడు
   4. సగటు ప్రయోజనం గరిష్టంగా ఉన్నప్పుడు

**10. మొత్తం ప్రయోజనం తగ్గుతున్నప్పుడు ఉపాంత ప్రయోజనం ఏమవుతుంది?**
   1. పెరుగుతుంది 2. తగ్గుతుంది
   3. నిలకడగా ఉంటుంది 4. ఋణాత్మకమవుతుంది

**11. వన్నులను పురోగామి వన్నులుగా చేయుటకు ఏ సూత్రం ఉవయోగవడుతుంది?**
   1. డిమాండ్ సూత్రం 2. పన్నుల సూత్రం
   3. క్షీణోపాంత సూత్రం 4. సమోపాంత సూత్రం

**12. గాసెన్స్ రెండో సూత్రం అని దేనినంటారు?**
   1. క్షీణోపాంత ప్రయోజన సూత్రం
   2. సమోపాంత 3. ఉదాసీన వక్రరేఖల సూత్రం
   4. ఏదీ కాదు

**13. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని మొట్టమొదట ప్రతిపాదించింది ఎవరు? ఏ సం.?**
   1. గాసెన్ 1860 2. మార్షల్ 1854
   3. గాసన్ 1854 4. మార్షల్ 1860

**14. క్షీణోపాంత ప్రయోజన సూత్రానికి పేరు పెట్టిందెవరు?**
   1. గాసెన్ 2. మార్షల్
   3. రాబిన్స్ 4. ఆడమ్ స్మిత్

**15. కార్డినల్ విశ్లేషణ ఏం తెలియజేస్తుంది?**
   1. ప్రయోజనాన్ని కొలవవచ్చు
   2. ప్రయోజనాన్ని ఇధమిత్తంగా కొలవవచ్చు
   3. ప్రయోజనాన్ని అసలు కొలవలేము
   4. ప్రయోజనం నిశ్చలమైంది

**16. ఆర్కో వద్ధతిని దేన్ని కొలవడానికి ఉవయోగిస్తారు?**
   1. డిమాండ్‌ను 2. డిమాండ్ వ్యాకోచత్వాన్ని
   3. ప్రయోజనాన్ని 4. ఉదాసీన వక్రరేఖలను

**17. గిఫెన్ వైవరీత్యం అమనది ఏ సూత్రానికి మినహాయింపు?**
   1. క్షీణోపాంత సూత్రానికి
   2. సమోపాంత సూత్రానికి
   3. డిమాండ్ సూత్రానికి 4. సప్లయ్ సూత్రానికి

**18. ధరకు డిమాండ్‌కు ఈ సంబంధం ఉంటుంది?**
   1. అనులోమ 2. విలోమ
   3. రెండు 4. ఏదీ కాదు

**19. ధరల సిద్ధాంతమని దేన్ని అంటారు?**
   1. సూక్ష్మ అర్థశాస్త్రం 2. స్థూల అర్థశాస్త్రం
   3. మార్కెట్ సిద్ధాంతం 4. డిమాండ్ సిద్ధాంతం

**20. కెమరాతో తీసిన స్టిల్ వంటిదని ఏ విశ్లేషణను పేర్కొంటారు?**
   1. చలన విశ్లేషణ 2. నిశ్చల విశ్లేషణ
   3. ప్రయోజన విశ్లేషణ 4. ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణ

**21. నిశ్చల విశ్లేషణ యొక్క లక్షణం?**
   1. ఇతర విషయాల్లో మార్పులుంటాయని ఊహించడం
   2. ఇతర విషయాల్లో మార్పులుండవని ఊహించడం
   3. ఇతర విషయాల్లో కొద్దిగా మారుతుందని ఊహించండం 4. ఏదీ కాదు

**22. సామాజిక శాస్త్రాల్లో నిశ్చల చలన విశ్లేషణ ప్రవేశపెట్టిన వారు ఎవరు?**
   1. ఆగస్టిన్ కోమ్ట్ 2. కీన్స్
   3. మార్షల్ 4. రాబిన్స్

23. "Planned economic for India" గ్రంథ రచయిత ఎవరు?
   1. సుభాష్ చంద్రబోస్ 2. ఆగర్వాల్
   3. మహలానోబిస్ 4. మోక్షగుండం విశ్వేశ్వరయ్య

24. Technology mission దేనికి సంబంధించింది?
   1. వ్యవసాయ రంగంలో సాంకేతికత పెంపునకు
   2. రెండవ హరిత విప్లవం
   3. నూనె గింజల ఉత్పత్తి పెంపు
   4. పాడిపరిశ్రమ అభివృద్ధి

**26. కేంద్ర వరి వరిశోధన కేంద్రం ఎచ్చుట ఉంది?**
   1. పూనె 2. హైదరాబాద్
   3. లడక్ 4. కటక్

**27. అభివృద్ధి వ్యూహం ఎంపికను దేన్ని బట్టి నిర్ణయిస్తారు?**
   1. జనాభాస్థాయి
   2. ఉత్పత్తి పద్ధతుల యాంత్రిక స్థాయి
   3. ఆర్థికాభివృద్ధి 4. 1, 2

28. "Das capital" గ్రంథ రచయిత ఎవరు?
   1. రాగ్నర్ ప్రిష్ 2. ఘంపీటర్
   3. కార్ల్‌మార్క్స్ 4. మాథూర్

**29. లైబిన్‌స్టీన్‌తో ముడివడిన సిద్ధాంతం ఏది?**
   1. క్రిటికల్ మినియం ఎఫర్ట్
   2. అభిలాషనీయ జనాభా సిద్ధాంతం
   3. జనాభా పరిణామ సిద్ధాంతం
   4. పునఃపెట్టుబడి సూత్రం

**30. గ్రేషమ్స్ లా అవగానేమి?**
   1. పాతద్రవ్యం కొత్త ద్రవ్యాన్ని తరిమి వేయటం
   2. కొత్త ద్రవ్యం పాత ద్రవ్యాన్ని తరిమి వేయటం
   3. నాణేల అంతర్గత, బహిర్గత విలువలు సమానంగా ఉండటం
   4. నాణేల అంతర్గత, బహిర్గత విలువలు సమానంగా లేకపోవడం

## డీఎస్సీ ఎకనామిక్స్ స్పెషల్

**34. వ్యాకోచత్వం భావన ప్రవేశపెట్టిన ఆర్థిక వేత్త ఎవరు?**
   1. రికార్డ్ 2. మార్షల్
   3. రాబిన్స్ 4. శ్యాముల్సన్

**35. డిమాండ్ రేఖ ఎందుకు క్రిందికి వాలి ఉంటుంది?**
   1. ఉపాంత ప్రయోజనం క్షీణిస్తుంది కావున
   2. కోరికలు తగ్గడం 3. ఉపాంత ప్రయోజనం పెర్గడం 4. ఏదీ కాదు

**33. సంయుక్త డిమాండ్‌ను తెలిపే వస్తువులు ఏవి?**
   1. గిఫెన్ వస్తువులు 2. పత్యామ్నాయ వస్తువులు
   3. నాసికరం వస్తువులు 4. పూరక వస్తువులు

**34. ప్లవణ దశల ప్రతిపాదకుడు ఎవరు?**
   1. ఆడమ్‌స్మిత్ 2. రాబిన్స్
   3. రోడాన్ 4. రోస్టాప్

**35. సంపూర్ణ పోటీల్లో దీర్ఘకాలంలో సంస్థ సమతౌల్యంలో ఉన్నప్పుడు ఎలాంటి లాభాలు వస్తాయి?**
   1. అధిక లాభాలు 2. సామాన్య లాభాలు
   3. నష్టాలు 4. ఏదీ కాదు

**36. అర్థశాస్త్రాన్ని నిరాశ పూర్వక శాస్త్రం అన్నది ఎవరు?**
   1. కెర్లైత్ 2. మెంజర్
   3. రస్కిన్ 4. 1 మరియు 2

**37. ఈ విశ్లేషణలో కాలానికి ప్రాధాన్యత ఉంటుంది?**
   1. నిశ్చల విశ్లేషణ 2. పాక్షిక సమతౌల్యం
   3. సమగ్ర సమతౌల్యం 4. చలన విశ్లేషణ

**38. ఆధునిక ఆర్థిక వృద్ధి గురించి చెప్పిన ఆర్థిక వేత్త ఎవరు?**
   1. సైమన్ కూజ్ నామ్స్ 2. గాసెన్ ప్రథమ సూత్రం
   3. ఉదాసీన సూత్రంఅ
   4. వినియోగ దారుని మిగులు సూత్రం

40. Principales of political economi and Taxetion గ్రంథ కర్త ఎవరు?
   1. మార్షల్ 2. రాబిన్స్
   3. రికార్డో 4. ఆడమ్‌స్మిత్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 3 | 4. 2 | 5. 4 |
| 6. 2 | 7. 1 | 8. 1 | 9. 2 | 10. 4 |
| 11. 4 | 12. 2 | 13. 1 | 14. 2 | 15. 2 |
| 16. 2 | 17. 3 | 18. 2 | 19. 1 | 20. 2 |
| 21. 2 | 22. 1 | 23. 4 | 24. 4 | 25. 3 |
| 26. 4 | 27. 3 | 28. 3 | 29. 1 | 30. 1 |
| 31. 2 | 32. 1 | 33. 4 | 34. 4 | 35. 2 |
| 36. 4 | 37. 4 | 38. 1 | 39. 2 | 40. 3 |


**ఎస్.పి. క్రిష్ణవేణి**
అసిస్టెంట్ ప్రొఫెసర్




# రాజా చెల్లయ్య ప్రవేశపెట్టిన పన్ను ఏది?

1. ఆదాయపు పన్నును మనదేశంలో మొదటిసారిగా విధించిన సంవత్సరం ఏది?
   1. 1957  2. 1950
   3. 1980  4. 1990
2. వ్యయపన్నును ప్రతిపాదించినది ఎవరు?
   1. నికోలస్ కాల్డర్  2. షెనాయ్
   3. చెల్లయ్య  4. కన్నా
3. అదనపు ఆదాయం కోసం తాత్కాలికంగా విధించేది?
   1. సెస్సు  2. ఫీజు
   3. రేట్  4. సర్‌చార్జీ
4. EXIM బ్యాంకును ఏర్పర్చిన సంవత్సరం ఏది?
   1. 1980  2. 1982
   3. 1983  4. 1981
5. ఖనిజ వనరులను అన్వేషించినది ఎవరు?
   1. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
   2. O, N, G, C  3. I, O, C
   4. కోల్ ఇండియా లిమిటెడ్
6. మన దేశానికి లభించిన విదేశీ సహాయంతో అత్యధిక భాగం?
   1. ఋణాలు  2. గ్రాంట్స్ ఇన్ ఎయిడ్
   3. విదేశీ పెట్టుబడి  4. ఏదీ కాదు
7. RBI ఈ క్రింది వాటిలో దేనికి ద్రవ్యాన్ని సమకూరుస్తుంది?
   1. వ్యవసాయం  2. ప్రైమరీ కోపరేటింగ్ సొసైటీలకు
   3. రాష్ట్ర కోపరేటివ్ బ్యాంకులకు  4. ఏదీ కాదు
8. బ్యాంకుల జాతీయీకరణలో రెండవ దశ జరిగిన సంవత్సరం?
   1. 1979  2. 1966
   3. 1980  4. 1989
9. రాష్ట్ర ప్రణాళికను అనుసరించిన భారత ప్రణాళిక?
   1. మొదటి  2. రెండవ
   3. మూడవ  4. నాల్గవ
10. ఫియట్ మని అనగానేమి?
    1. గోల్డ్ లోన్‌కి మార్పుగల ద్రవ్యం
    2. ప్రభుత్వంచే న్యాయబద్ధమైనదిగా ప్రకటించబడిన ద్రవ్యం
    3. ఐచ్చికమైన ద్రవ్యం  4. ఏదీ కాదు
11. బైలదిల్లా గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
    1. యు.పీ  2. ఒరిస్సా
    3. మధ్యప్రదేశ్  4. గోవా
12. ఈ క్రింది వానిలో ప్లాన్ హాలిడే ఏ సంవత్సరం?
    1. 1956-59  2. 1966-69
    3. 1976-79  4. 1996-99
13. ధర ఉపాంత వ్యయంతో సమానమైనప్పుడు ఉత్పత్తిదారు ఉత్పత్తిని.....?
    1. కొనసాగనివ్వడు  2. కొనసాగనిస్తాడు
    3. స్థిరంగా ఉంచుతాడు  4. ఏదీ కాదు
14. ఉత్పత్తి కారకాలను వాటివల్ల ఉత్పత్తి అయ్యే వస్తురాశికి మధ్య గల సంబంధాన్ని ఏమంటారు?
    1. ఉత్పత్తి  2. ఉత్పత్తిఫలం
    3. సప్లయ్ ఫలం  4. మొత్తం ఉత్పత్తి
15. శ్రామికులకు ప్రతిఫలంగా ఇచ్చే వేతనాలు, జీతాలను ఏ మూలధనంగా పరిగణిస్తారు?
    1. సహాయక మూలధనం  2. స్థిర మూలధనం
    3. ప్రతిఫలాత్మక మూలధనం  4. చల మూలధనం
16. ఈ క్రింది వానిలో స్థిర మూలధనం ఏది?
    1. పనిముట్లు  2. ముడి సరుకు
    3. బొగ్గు  4. ఇంధనం
17. ప్రైవేటు మూలధనం అనగా?
    1. వ్యక్తి ఆదీనంలో ఉండేది
    2. ప్రభుత్వం ఆధీనంలో ఉండేది
    3. బ్యాంకు ఆధీనంలో ఉండేది  4. విదేశీ పెట్టుబడి
18. ద్రవ్యోల్బణం వలన ధరలు....?
    1. పెరుగుతాయి  2. తగ్గుతాయి
    3. స్థిరంగా ఉంటాయి  4. ఏదీ కాదు
19. ద్రవ్యం పెరిగిన మేరకు వస్తూత్పత్తి పెరగకపోతే ద్రవ్యం విలువ తగ్గి వస్తువుల ధరలు ఏమవుతాయి?
    1. తగ్గుతాయి  2. పెరుగుతాయి
    3. మార్పు ఉండదు 4. ఏదీ కాదు
20. నిరుద్యోగం వలన మానవ శ్రమ?
    1. నిల్వ అవుతుంది 2. వృథా అవుతుంది
    3. ఖర్చు అవుతుంది 4. నిలకడగా ఉంటుంది
21. ఉత్పత్తి కారకాల్లో మూలధనానికి ప్రతిఫలం..?
    1. బాటకం  2. లాభం
    3. వడ్డీ  4. వేతనం
22. ఉత్పత్తి సాధనాలనగానేమి?
    1. భూమి-శ్రమ  2. మూలధనం
    3. వ్యవస్థాపన  4. పైవన్నీ
23. ప్రయోజన విశ్లేషణ కన్నా ఉదాసీనత వక్రరేఖ విశ్లేషణ?
    1. మెరుగైనది కాదు  2. ఎక్కువ మెరుగైనది
    3. మెరుగైనది  4. అత్యధిక మెరుగైనది
24. ఆదాయం పెరిగేకొద్దీ ఒక వస్తువును తక్కువ పరిమాణంలో కొంటే ఆ వస్తువును ఏమంటారు?





    1. మేలురకం వస్తువులు
    2. నాసిరకం వస్తువులు
    3. మధ్యరకం వస్తువులు
    4. ఏదీ కాదు
25. బడ్జెట్ రేఖను ఈ క్రింది విధంగా వ్యవహరిస్తారు?
    1. ఆదాయరేఖ
    2. కొనుగోలు రేఖ
    3. వినిమయ రేఖ
    4. వినియోగ రేఖ, ధర రేఖ
26. పొందగలిగే వస్తువుల సముదాయాల రేఖ - అని ఏ రేఖను పిలుస్తారు?
    1. ఉదాసీనత రేఖ 2. డిమాండ్ రేఖ
    3. సప్లయ్ రేఖ  4. బడ్జెట్ రేఖ
27. ఉదాసీనత వక్రరేఖలు పరస్పరం....
    1. ఖండించుకుంటాయి 2. స్పర్శించుకుంటాయి
    3. స్పర్శించుకుంటాయి, ఖండించుకుంటాయి
    4. స్పర్శించుకుంటాయి, ఖండించుకోవు
28. ఉదాసీనత వక్రరేఖ మూలబిందువుకు ఏ విధంగా ఉంటుంది?
    1. పుటాకారంగా  2. కుంభాకారంగా
    3. లంబ అతిపరావలయంగా  4. ఋణాత్మకంగా
29. వినియోగదారుని మిగులు అధికంగా ఉన్నప్పుడు ఏక స్వామ్యదారుడు....
    1. వస్తువలకు తక్కువ ధర వసూలు చేస్తాడు.
    2. వస్తువులకు ఎక్కువ ధర వసూలు చేస్తాడు
    3. ధరలు మార్పు చేయడం
    4. వినియోగదారుని మిగులును తగ్గిస్తాడు
30. వినియోగదారుని మిగులు ఏ ప్రమేయంపై ఆధారపడి ఉంటుంది?
    1. యూనిట్ ధర వస్తువు ఉపాంత ప్రయోజనానికి సమానం
    2. ధర మొత్తం ప్రయోజనానికి సమానం
    3. ధర సగటు ప్రయోజనానికి సమానం
    4. సగటు, ఉపాంత ప్రయోజనాలు సమానం
31. Planned horizon అనగా నేమి?
    1. ప్రణాళిక వృద్ధి రేటు  2. ప్రణాళిక లక్ష్యం
    3. ప్రణాళిక తీరు  4. ప్రణాళిక కాలం
32. రాజా చెల్లయ్య ప్రవేశపెట్టిన పన్ను ఏది?
    1. విద్యా పన్ను  2. సంభావన పన్ను
    3. వృత్తి పన్ను  4. ఏదీ కాదు
33. ఒక SDR విలువ ఎంత?
    1. 0.888671  2. 888671
    3. 0.88671  4. 0.85679
34. పన్ను నియమాల గురించి వివరించిందెవరు?
    1. డాల్టన్  2. కెల్డర్
    3. ఏ.పీ. లెన్నర్  4. ఆడమ్‌స్మిత్
35. బదిలీ చేయడానికి వీలులేని పన్నులను ఏమంటారు?
    1. పరోక్ష పన్ను  2. ప్రత్యక్ష పన్ను
    3. పురోగామి పన్ను 4. తిరోగామి పన్ను
36. రాష్ట్రాలకు ఈ పన్ను కామధేనువు లాంటిది?
    1. అమ్మకం పన్ను 2.అక్సాయి పన్ను
    3. ఎక్సేంజ్ పన్ను 4. భూమి శిస్తు

## డీఎస్సీ స్పెషల్

37. ఎవరి సూచనల మేరకు IMF, IBRD ఏర్పర్చారు?
    1.హెచ్.డి. వైట్  2. జె.ఎం. కీన్స్
    3. 1, 2  4. ఎవరూ కాదు
38. SFDA, MFAL పథకాలు ఏ ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టారు?
    1. 5  2. 6  3. 4  4. 3
39. ఎగ్జిమ్ బ్యాంక్ ఎప్పుడు స్థాపించారు?
    1. 1980  2.1985
    3. 1982  4.1984
40. దత్ కమిటీ దేనికి సంబంధించింది?
    1. పారిశ్రామిక తీర్మానం  2. ప్రత్యక్ష పన్ను
    3. పరోక్ష పన్ను  4. వ్యాట్ అమలుపై
41. IRDP కి అనుబంధంగా ఏర్పర్చిన పథకం ఏది?
    1. TRVSEM  2. JKY
    3. DWACRA  4. JRY
42. P. L. 480 నిబంధన దేనికి సంబంధించినది?
    1. ఆహార ధాన్యాల దిగుమతి
    2. గ్రామీణాభివృద్ధి పథకం
    3. ఎగుమతి విస్తరణ 4. నూతన గోధుమ వంగడం

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 1 | 2. 1 | 3. 4 | 4. 2 | 5. 1 |
| 6. 2 | 7. 3 | 8. 3 | 9. 2 | 10. 2 |
| 11. 2 | 12. 2 | 13. 3 | 14. 2 | 15. 3 |
| 16. 1 | 17. 1 | 18. 1 | 19. 2 | 20. 2 |
| 21. 3 | 22. 4 | 23. 3 | 24. 2 | 25. 1 |
| 26. 1 | 27. 4 | 28. 2 | 29. 2 | 30. 1 |
| 31. 4 | 32. 2 | 33. 1 | 34. 4 | 35. 2 |
| 36. 1 | 37. 3 | 38. 3 | 39. 3 | 40. 1 |
| 41. 3 | 42. 1 | | | |


ఎస్.పి. కృష్ణవేణి
అసిస్టెంట్ ప్రొఫెసర్




# డీఎస్సీ సోషల్ స్టడీస్

బిట్ బ్యాంక్



## జనాభా- అక్షరాస్యత

☛ మానావాభివృద్ధి, చరిత్ర పరిణామ క్రమ కాలసూచి ప్రకారం వేట సేకరణ ఎన్ని సంవత్సరాల క్రితం ప్రారంభం అయింది?
- 2 లక్షల సంవత్సరాలు

☛ వ్యవసాయం ప్రారంభించి సుమారు ఎన్ని సంవత్సరాలైంది?
- 12వేల సంవత్సరాలు

☛ పారిశ్రామికీకరణ మొదలై ఎన్ని సంవత్సరాలు ?
- 400 సంవత్సరాలు

☛ కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం ఎక్కడ కలదు?
- తమిళనాడులోని తిరుణవెల్లి జిల్లాలో

☛ దేశ వాసులందరి ఆదాయాన్ని కలిపి ఏమంటారు?
- జాతీయ ఆదాయం

☛ దేశం మొత్తం ఆదాయాన్ని సూచించేది?
- జాతీయ ఆదాయం

☛ ఒక దేశంలోని ప్రజలు మరో దేశం ప్రజల కంటే మెరుగ్గా ఉన్నారా లేదా అనే విషయం తెలుసుకోవడానికి ఉపయోగించేది?
- తలసరి ఆదాయం

☛ అన్ని దేశాల తలసరి ఆదాయంను వర్గీకరించటానికి ప్రపంచ బ్యాంకు ఏ ప్రామాణికాన్ని ఉపయోగించింది?
- అమెరికన్ డార్లు

☛ 2012 సంత్సరానికి ఎన్ని అమెరికన్ డాల ర్లు లేదా అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలను అధిక ఆదాయ దేశాలు లేక ధనిక దేశాలు అంటారు?
- 12600 అమెరికన్ డాలర్లు

☛ ఎంత తలసరి ఆదాయం కంటే తక్కువ ఉంటే తక్కువ ఆదాయ దేశాలు అంటారు?
- 1,035 అమెరికన్ డాలర్లు

☛ ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రచురించిన మానవాభివృద్ధి నివేదిక దేశాలను దేనిని బట్టి పోల్చింది?
- విద్యాస్థాయి, ఆరోగ్య స్థితి, తలసరి ఆదాయాలు

☛ మానవాభివృద్ధి సూచిక ఎన్ని దేశాలకు సంభందించిన నివేధికను ఇస్తుంది?
- 187 దేశాలు (పాత పుస్తకాల ప్రకారం 177)

☛ 2005 సంవత్సరంలో రాష్ట్రప్రభుత్వాలు విద్యపై సగటున ప్రతి విద్యార్థికి ఎంత ఖర్చు పెట్టాయి?
- రూ. 1,049

☛ 2005 సంవత్సరంలో హిమాచల్ ప్రదేశ్ ప్రతి విద్యార్థిపై ఎంత ఖర్చు పెట్టింది?
- రూ. 2500

☛ 2012- 13 సంవత్సరంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి ఎంత?
- కేవలం 5 శాతం మాత్రమే

☛ 1972-73లో మనదేశంలో వ్యవసాయ, పరిశ్రమ, సేవారంగాలలో ఉపాధి పొందినవారి శాతాలు?
- వ్యవసాయ రంగం- 74 శాతం
  పరిశ్రమ రంగం- 11 శాతం
  సేవా రంగం - 15 శాతం

☛ 2011-12లో మనదేశంలో మూడు రంగాలలో ఉపాధి శాతాలు?
  వ్యవసాయ రంగం- 49 శాతం
  పరిశ్రమ రంగం- 24 శాతం
  సేవారంగం - 27 శాతం

☛ 2011-12లో అధిక ఉత్పత్తిని సాధించిన రంగం?
- సేవారంగం

☛ 1972-73, 2011-12 సంవత్సరాల మ ధ్య భారతదేశంలో మొత్తం వస్తువులు, సే వల ఉత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది?
- 8 రెట్లు

☛ ఒక సంవత్సరంలో ఒక రంగంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువుల లేదా సేవల వి లువ ఆ సంవత్సరానికి, ఆ రంగంలోని దేనిని సూచిస్తుంది?
- మొత్తం ఉత్పత్తిని

☛ వ్యవసాయ రంగం, పరిశ్రమల రంగం, సేవల రంగాల ఉత్పత్తిని కలిపితే వచ్చేది?
- దేశ స్థూల దేశీయోత్పత్తి

☛ స్థూల దేశీయోత్పత్తి దేనిని తెలియజేస్తుంది?
- ఒక ఏడాదిలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువను తెలియచేస్తుంది.

☛ ఉత్పత్తి అయిన అంత్య వస్తువుల సేవల మార్కెట్ విలువను నమోదు చేసేది?
- జీడీపీ

☛ 2011 జనాభా లెక్కల ప్రకారం 120 కోట్ల జనాభాలో ఎంత మంది పనిచేస్తున్నారు?
- 46 కోట్ల మంది

☛ కార్మికులలో సగం మంది వ్యవసాయ రంగంలో ఉండి ఎన్నో వంతు ఉత్పత్తికి మాత్రమే దోహదం చేస్తున్నారు?
- 1/6 వ వంతు

☛ స్థూల దేశీయోత్పత్తిలో 75 శాతం వాటా ఉన్న పారిశ్రామిక, సేవా రంగాలు మొత్తం కార్మికులలో దాదాపు ఎంత ఉపాధి కల్పిస్తున్నాయి?
- సగం మందికి మాత్రమే

☛ వ్యవసాయ రంగంలో అత్యధిక మంది కార్మికులు ఎక్కడ నివసిస్తున్నారు?
- గ్రామాలలో 90 శాతం కంటే అధికంగా

☛ పట్టణ ప్రాంత పనివారు ఉపాధి పొం దుతున్నది?
- పారిశ్రామిక, సేవా రంగాలలో

☛ దేశంలో అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న కార్మికులు?
- 92 శాతం మంది

☛ దేశంలో వ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ?
- 8 శాతం

☛ వ్యవస్థీకృత రంగం కిందకు వచ్చేవి?
- ఉపాధి షరతులు ఉండి నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు. ఇవి ప్రభుత్వం వద్ద నమోదు చేసుకుని ఉంటాయి.

☛ అవ్యవస్థీకృత రంగం కిందకు వచ్చేవి?
- పట్టణ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలు, భవన నిర్మాణం, వ్యాపారం, రవాణా వంటి వాటిలో రోజు వారీ కూలీలు, బజారులో అమ్మకాలు చేసే వారు, బరువులు మోసేవాళ్లు, బట్టలు కుట్టే వాళ్లు.. మొదలగువారు అవ్యవస్థీకృత కార్మికుల కిందకు వస్తారు.

☛ 2004- 05లో మొత్తం కార్మికులలో 92 శాతం మంది అవ్యవస్థీకృత కార్మికులు ఎంత ఉత్పత్తికి దోహదం చేశారు?
- దాదాపు సగం ఉత్పత్తి

☛ 2004-05లో మొత్తం కార్మికులలో 8 శాతం మంది వ్యవస్థీకృత రంగంలో ఉండగా మొత్తం వస్తువులు, సేవలలో ఎంత ఉత్పత్తికి దోహదం చేశారు?
- 50 శాతం ఉత్పత్తి

☛ 1 హెక్టారు భూమి అనగా?
- సుమారు 2.5 ఎకరాలు

☛ ఒక ప్రాంతంలోని, ఒక నిర్దిష్ట కాలానికి చెందిన సూర్యరశ్మి, ఉష్ణోగ్రత, వాతావరణ పీడనం, పవనాలు, ఆర్ద్రత, మేఘాలు, అవపాతం వంటి స్థితిని ఏమంటారు?
- వాతావరణం

☛ సాధారణంగా ఒక విశాలమైన ప్రాంతం లో 30 లేక అంతకన్నా ఎక్కువ సంవ త్సరాలపాటు ఒకే మాదిరి కనిపించేలా ఉన్న వాతావరణ పరిస్థితులను ఏమంటారు?
- శీతోష్ణస్థితి

☛ ఒక ప్రదేశం యొక్క వాతావరణం, శీతో ష్ణస్థితి అంశాల క్రమాన్ని దేని ద్వారా చూపించవచ్చు?
- క్లైమోగ్రాఫ్‌లు లేదా క్లైమాటోగ్రాఫ్

☛ ఒక ప్రదేశం యొక్క నెలవారీ సగటు అత్యధిక ఉష్ణోగ్రతలు, అత్యల్ప ఉష్ణోగ్ర తలు, వర్షపాతాలను సూచించేది?
- క్లైమోగ్రాఫ

☛ శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలను ఏమంటారు?
- శీతోష్ణస్థితికారకాలు అంటారు
  1. అక్షాంశం లేదా భూమధ్యరేఖ నుంచి దూరం
  2. భూమికి - నీటికి గల సంబంధం
  3. భౌగోళిక స్వరూపం
  4. ఉపరితల గాలి ప్రసరణ

☛ భూమధ్య రేఖ నుంచి దూరం పెరుగుతున్న కొద్దీ వార్షిక సగటు ఉష్ణోగ్రతలు ?
- తగ్గుతూ ఉంటాయి

☛ అక్షాంశాన్ని బట్టి దేని తీవ్రత ఆధారపడి ఉంటుంది?
- ఉష్ణోగ్రత

☛ భూమి ఉపరితలంపైప ఉష్ణోగ్రత ఆప్రాంతంలో దేని మీద ఆధారపడి ఉంటుంది?
- సూర్య కిరణాల నుంచి వచ్చే వేడిమి (సూర్య పుటము)

☛ భూమధ్యరేఖ నుంచి ధృవాల వైపుకు వెళ్తున్న కొద్దీ సగటు వార్షిక ఉష్ణోగ్రతలు ?
- తగ్గుతూ ఉంటాయి

☛ భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమభాగాలుగా చేసే రేఖ ఏది?
- కర్కట రేఖ

☛ భూమితో పోలిస్తే సముద్రం?
- నిదానంగా వేడెక్కుతుంది, నిదానంగా చల్లబడుతుంది.

☛ మైదాన ప్రాంతాల కంటే కొండలు, పర్వతాల మీద ఉష్ణోగ్రత ?
- తక్కువగా ఉటుంది

☛ వ్యాపార పవనాలకు ఇంగ్లీష్‌లో ఏమంటారు?
- ట్రేడ్ విండ్స్

☛ ట్రేడ్ అనే జర్మన్ పదానికి అర్థం ?
- ట్రాక్ అని అర్థం

☛ భారతదేశ శీతోష్ణస్థితి ఉపరితల వాయు ప్రవాహాల వల్ల కూడా ప్రభావితం అవుతుంది, ఈ ప్రవాహాలను ఏమంటారు?
- జెట్ ప్రవాహాలు

☛ జెట్ ప్రవాహాలు నేల నుంచి ఎన్ని మీటర్ల ఎత్తులో సన్నటి మేఖలలో వేగంగా ప్రవహిస్తాయి?
- 12000 మీటర్ల ఎత్తులో

☛ జెట్ ప్రవాహాల వేగం గంటకి ఎన్ని కి.మీ ఉంటుంది?
- వేసవిలో 110 కి.మీ, శీతాకాలంలో 184 కి.మీ వేగంతో

వీస్తాయి.

- తూర్పు జెట్ ప్రవాహం ఎక్కడ ఏర్పడుతుంది?

– 25 డిగ్రీల ఉత్తర అక్షాంశం

- పశ్చిమ విక్షోభాలు అనగా ?

– మధ్యధరా సముద్రం నుంచి వచ్చే తుఫాను వాయుగుండాలు

- పశ్చిమ విక్షోభాలు ఎక్కడ ఓ మోస్తారు వర్షపాతానికి కారణం అవుతాయి?

– ఉత్తర భారతదేశంలో

- ఈశాన్య గాలులు బంగాళాఖాతాన్ని దాటే క్రమంలో ఎక్కడ కొంత వర్షం కురుస్తుంది?

– తమిళనాడులోని కోర మండల్ తీరంలో

- వేసవి కాలంలో ఉత్తరాది మైదానాలలో పొడిగా, వేడిగా ఉండే స్థానిక పవనాలను ఏమంటారు?

– లూ పవనాలు

- వేసవి ముగిసే సమయంలో ఎక్కడ తొలకరి జల్లులు పడతాయి?

– దక్కన్ పీఠభూమిలో

- తొలకరి జల్లులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో స్థానికంగా ఏమని పిలుస్తారు?

– మామిడి జల్లులు

- గాలుల దిశ మారడాన్ని అరబ్ వర్తకులు ఏమని పేరు పెట్టారు?

– మాన్సూన్

- భారత దేశంలో అత్యధిక వర్షపాతం ఏ రుతుపవనాల కాలంలో సంభవిస్తుంది?

– నైరుతి రుతుపవన కాలంలో

- కోరమాండల్ ప్రాంతంలో అధిక శాతం వర్షం సంభవించేది?

– తుఫానులు, వాయుగుండాల వల్ల

- భూమిని చేరుకునే సౌరశక్తి అంతా తిరిగి రోదసీలోకి వికిరణం చెందకుండా వాతావరణం కొంత శక్తిని ఉంచటాన్ని ఏమంటారు?

– హరిత గృహ ప్రభావం

- భారతదేశంలో గృహ అవసరాలకు ఎంత శాతం నీటిని ఉపయోగిస్తున్నారు?

– 5 శాతం

- భారతదేశంలో ఎన్ని కోట్ల ఎకరాల భూమి వరదకు గురయ్యే ప్రమాదం ఉంది?

– 10 కోట్ల ఎకరాలు

- ఉపరితల నీటి వనరులలో సుమారు ఎంత శాతం నీరు కలుషితం అయింది?

– 70 శాతం

## జనాభా

### లింగనిష్పత్తి ప్రతి వెయ్యిమంది పురుషులకు స్త్రీలు



హర్యానా- 870
పంజాబ్‌లో- 880
ఆంధ్రప్రదేశ్-970
కేరళ- 1040
అమెరికా-1050

## జనగణన



- దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని ఎవరు అందిస్తారు?

– భారతదేశ జనగణన (సెన్సెస్ ఆఫ్ ఇండియా)

- సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయటాన్ని ఏమంటారు?

– జనగణన

- ఎన్ని సంవత్సరాలకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు?

– 10 ఏళ్లకు ఒకసారి

- భారతదేశంలో మొదటి జనగణన ఎప్పుడు జరిగింది?

– 1872

- మొదటి సంపూర్ణ జనగణన ఎప్పుడు జరిగింది?

– 1881

- 2011లో భారతదేశ జనాభా ఎంత?

– 121,01,93,422

- పురుషులు- 62,37,24,248
స్త్రీలు-58, 64,69,174

- పిల్లలు అని ఏ వయసు వారిని అంటారు?

– 15 సంవత్సరాల లోపు

- పనిచేసే వయస్సు సాధారణంగా ..?

– 15 నుంచి 59 ఏళ్లు

- వృద్ధులు అనగా సాధారణంగా ఎన్ని సంవత్సరాల పైబడిన వారు?

– 59 సంవత్సరాలు

- జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలిపేది?

– లింగనిష్పత్తి

- భారతదేశంలో లింగ నిష్పత్తి ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

– కేరళ

- ఏడు సంవత్సరాల పైన వయసు ఉండి ఏదో ఒక భాషలో అర్థవంతంగా చదవటం, రాయటం చేయగలిగే వారిని ఏమంటారు?

– అక్షరాస్యులు

- భారతదేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జనాభాలో అక్షరాస్యులు ఎంత శాతం ఉన్నారు?

– 12 శాతం

## అక్షరాస్యత

2001లో- 64.84 శాతం
2011లో- 74.04 శాతం
2011 (పురుషులు)- 82.14 శాతం
2011 (స్త్రీలు)- 65.46

- 15 నుంచి 59 సంవత్సరాల వయస్సు సమూహాన్ని ఏమంటారు?

– శ్రామిక జనాభా

- భారత జనాభా గణన జనాభాను ఎన్ని భాగాలుగా వర్గీకరిస్తుంది?

– నాలుగు భాగాలుగా

1. సొంత భూమిని లేదా కౌలుకు తీసుకున్న భూమిని సాగుచేస్తున్న రైతులు
2. వ్యవసాయ కూలీలు
3. గృహ సంబంధ పరిశ్రమలలోనూ, రైస్ మిల్లులలోనూ, బీడీలు, కుండలు తయారు చేయడం, బుట్టలు అల్లడం, పాదరక్షలు తయారు చేయడం, అగిపుల్లలు, బొమ్మల





ఆంధ్రప్రభ
విద్యాప్రభ
పోటీ పరీక్షల ప్రత్యేకం
సోమవారం
8 అక్టోబర్ 2018
16/17 పేజీలు

తయారీ మొదలైన చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేసేవారు

4. ఫ్యాక్టరీలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, రోజు వారీ కూలీలు, ఇతర వృత్తుల వారు.

☛ 2011 జనగణన ప్రకారం వివిధ వృత్తుల వారు ఎంత శాతం ఉన్నారు?

రైతులు - 25 శాతం
వ్యవసాయ కూలీలు - 30 శాతం
గృహ సంబంధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు - 4 శాతం
ఇతర పనులు చేసేవారు - 41 శాతం

☛ ప్రతి దశాబ్దానికి చేరిన అదనపు మనుషుల సంఖ్య దేనిని సూచిస్తుంది?

- అదనపు పెరుగుదలను

ఒక ఏడాదిలో 1000 మంది జనాభాకి ఎంత మంది సజీవ పిల్లలు పుట్టారో తెలిపేదే?

- జననాల రేటు



☛ 1992లో భారతదేశంలో జననాల రేటు?

- 29 శాతం

☛ 1992లో జనాభా పెరుగుదల శాతం ఎంత?

- 1.9 శాతం

☛ ఎప్పటి నుంచి జననాల శాతం క్రమంగా తగ్గుతుంది?

- 1981

☛ 1960లో భారతదేశంలో ఫెర్టిలిటీ శాతం?

- 5.6 శాతం కంటే ఎక్కువ

☛ భారతదేశ ప్రస్తుత ఫెర్టిలిటీ శాతం?

- 2.7 శాతం

☛ జనాభా విస్తరణను తెలియజేసేది?



- జన సాంద్రత

☛ జన సాంద్రతను ఎలా లెక్కిస్తారు?

- ఒక నిర్దిష్ట వైశాల్యంలో ఉండే ప్రజల సంఖ్య ఆధారంగా..

☛ 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జన సాంద్రత ఎంత?

- చ.కి.మీకు 904

☛ అరుణాచల్ ప్రదేశ్ జన సాంద్రత చదరపు కి.మీకి ఎంత?

- 13

☛ ఉత్తరమైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలలో దేని ఫలితంగా జనసాంద్రత ఎక్కువగా ఉంది?

- అధిక వర్షపాతం

☛ మానవులు సుమారు ఎన్ని సంవత్సరాల పాటు సేకరణ-వేటగాళ్లుగా గుంపులుగా జీవించారు?

- 1.8 లక్షల సంవత్సరాలు

☛ భీంబేడ్కాలో ఆదిమానవులు నివసించిన రాతి గుహ ఏ రాష్ట్రంలో ఉంది?

- మధ్యప్రదేశ్

☛ ఢిల్లీ భారతదేశానికి ఎప్పటి నుంచి రాజధానిగా కొనసాగుతుంది?

- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి

☛ 1951లో ఢిల్లీ జనాభా ఎంత?

- 20 లక్షలు

☛ ప్రస్తుత ఢిల్లీ జనాభా ?

- కోటి అరవై లక్షలు

☛ 1951 నుంచి ఇప్పటి వరకు ఢిల్లీ జనాభా ఎన్ని రెట్లు పెరిగింది?

- 8 రెట్లు

☛ ఢిల్లీ జనాభాలో ఎంత శాతం మంది పూర్తి చట్ట బద్ధ కాలనీలలో నివసిస్తున్నారు?

- 24 శాతం

☛ ఢిల్లీ నగరానికి వివిధ రకాల ప్రాంతాలు రూపొందించటానికి ఎన్ని సార్లు మాస్టర్ ప్రణాళికలు తయారు చేశారు?

- 3 సార్లు మాస్టర్ ప్రణాళికలు చేశారు.

☛ ఛత్రపతి శివాజీ మహారాష్ట్రలో ఎక్కడ కోటను నిర్మించాడు?

- ప్రతాప్ ఘడ్ వద్ద

☛ 19వ శతాబ్దంలో విశాఖపట్నంపై ఆధిపత్యం కోసం నావికా యుద్ధానికి దిగిన దేశాలు ?

- బ్రిటిన్, ఫ్రెంచ్

☛ భారతదేశంలో సుమారు ఎంత మంది ప్రజలు నగరాలు, పట్టణాలలో నివసిస్తున్నారు?

- 35 కోట్ల మంది (మూడింట ఒక వంతుకు మించి)

☛ ప్రజలు ఎక్కువగా వ్యవసాయేతర పనులు చేపడుతూ నగరాలు, పట్టాణాలలో నివాసం ఏర్పరచుకునే స్థితిని ఏమంటారు?

- పట్టణీకరణ

☛ 1950లలో గ్రామాలు, నగరాలు, పట్టణాలలో జనాభా ?

- గ్రామాలు- 5.6 లక్షలు
నగరాలలో - 10 లక్షలు ( 5 నగరాలుండేవి)
పట్టణాలు- లక్ష జనాభా దాటినవి (40 పట్టణాలుండేవి)

☛ ప్రస్తుతం గ్రామాల సంఖ్య సుమారుగా ఎంత?

- 6.4 లక్షలు

☛ ప్రస్తుతం గ్రామీణ జనాభా సుమారుగా..?

- 85 కోట్లు

☛ ప్రస్తుతం పది లక్షల జనాబా దాటిన నగరాలు ఎన్ని ఉన్నాయి?

- 50కి పైగా

☛ ఢిల్లీ, కలకత్తా, ముంబయి వంటి పెద్ద నగరాలలో సుమారు జనాభా ఎంత ఉంది?

- కోటికి పైగా

☛ జనాభా వృద్ధిలో ఎన్నవ వంతు మాత్రమే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతానికి వచ్చిన వలసల వల్ల సంభవించింది?

- అయిదింట ఒక వంతు

☛ పట్టణీకరణ పెరగడం అంటే?

- అవకాశాలు పెరగటం, ఆర్థిక కార్యకలాపాలు పెరగటం వంటివి

☛ జనాభా వృద్ధిలో ఎన్ని వంతులు మాత్రమే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతానికి వచ్చిన వలసల వల్ల సంభవించింది?

- అయిదింట ఒక వంతు

- కూసు ఫరీద్ చౌదరి

దిక్సూచి
DIKSUCHI

పోటీ పరీక్షల ప్రత్యేకం

# కేంద్ర బడ్జెట్ 2023-24

**2023-14 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అమృత్ కాలానికి ఇది తొలి పద్దు అని ఆమె వ్యాఖ్యానించారు. సప్తర్షి(సప్తరుషులు) రీతిలోనే బడ్జెట్‌లో ఏడు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు.**




- ఈ బడ్జెట్‌లో రెవెన్యూ లోటు: రూ.8,69,855 కోట్లు
- జీడీపీలో రెవెన్యూ లోటు : 2.9%
- ప్రభావిత రెవెన్యూ లోటు : రూ.4,99,867 కోట్లు
- జీడీపీలో ప్రభావిత రెవెన్యూ లోటు శాతం: 1.7 శాతం
- ద్రవ్యలోటు : రూ.17,86,816 కోట్లు
- జీడీపీలో ద్రవ్యలోటు: 5.9 శాతం
- ప్రాథమిక లోటు: రూ.7,06,845 కోట్లు
- జీడీపీలో ప్రాథమిక లోటు శాతం : 2.3 శాతం

## ప్రధాన మంత్రిత్వశాఖకు బడ్జెట్ కేటాయింపులు

- రక్షణ మంత్రిత్వశాఖ : రూ.5.94 లక్షల కోట్లు
- రోడ్లు, రవాణా : రూ.2.70 లక్షల కోట్లు
- రైల్వే: రూ.2.41 లక్షల కోట్లు
- ఆహార, ప్రజా పంపిణీ: రూ.2.06 లక్షల కోట్లు
- హోం మంత్రిత్వశాఖ: రూ.1.96 లక్షల కోట్లు
- ఎరువులు, రసాయనాల మంత్రిత్వశాఖ - రూ. 1.78 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ : రూ.1.60 లక్షల కోట్లు
- వ్యవసాయం, రైతుల సంక్షేమం : రూ.1.25 లక్షల కోట్లు
- సమాచార మంత్రిత్వశాఖ : రూ. 1.23 కోట్లు
- నూతన విధానంలో సెక్షన్ 87ఎ కింద ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేని ట్యాక్స్ రిబేట్ పరిధిని రూ.5 లక్షల నుంచి 7 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.
- పాత పన్నుల విధానం ఎంచుకునే వారికి ఈ నూతన పన్ను విధానంలోని అంశాలు వర్తించవు
- రూ.2 కోట్లు వార్షికాదాయం దాటిన వారిపై విధించే సర్‌చార్జీ 37% నుంచి 25% తగ్గించారు.

### బడ్జెట్ స్వరూపం

- మొత్తం బడ్జెట్ అంచనా : రూ.45, 03, 097 కోట్లు
- రెవెన్యూ వసూళ్లు : రూ.26,32,281 కోట్లు
- మూలధన వసూళ్లు: రూ.18,79, 816 కోట్లు
- రెవెన్యూ వ్యయం : రూ. 35, 02, 136 కోట్లు
- మూలధన వ్యయం: రూ.10,00, 961 కోట్లు

### రూపాయి రాక

- కార్పొరేట్ పన్ను: 15 పైసలు
- ఆదాయ పన్ను : 15 పైసలు
- జీఎస్టీ : 12 పైసలు
- కేంద్ర ఎక్సైజ్ సుంకాలు: 07 పైసలు
- కస్టమ్స్ సుంకాలు: 04 పైసలు
- పన్నేతర రాబడి : 06 పైసలు
- రుణేతర మూలధన రాబడి : 02 పైసలు
- ఇతర అప్పులు : 23 పైసలు

### రూపాయి పోక

- వడ్డీ చెల్లింపులు: 20 పైసలు
- పన్నులు, సుంకాల్లో రాష్ట్రాల వాటా: 18 పైసలు
- కేంద్ర పథకాలు: 17 పైసలు
- కేంద్ర ప్రాయోజిత పథకాలు:09 పైసలు
- ఆర్థిక సంఘం, ఇతర వ్యయాలు: 09 పైసలు
- ఇతర వ్యయం: 08 పైసలు
- రక్షణ వ్యయం: 08 పైసలు
- రాయితీలు: 07 పైసలు
- పెన్షన్లు: 04 పైసలు

### కొత్త ఆదాయ పన్ను విధానంలో మారిన శ్లాబులు

| ప్రస్తుత శ్లాబులు | శ్లాబు మార్పు ప్రతిపాదనలు |
|---|---|
| 1. 2.5 లక్షల వరకు - లేదు | 0-3లక్షల వరకు - లేదు |
| 2. 2.5 లక్షలు - 5 లక్షలు - 5 % | 3-6 లక్షలు - 5% |
| 3. 5 లక్షలు - 7.5 లక్షలు - 10% | 6-9 లక్షలు - 10% |
| 4. 7.5 లక్షలు - 10 లక్షలు - 15% | 9-12 లక్షలు - 15% |
| 5. 12.5 లక్షలు - 15 లక్షలు - 25% | 15 లక్షలు పైన - 30% |
| 6. 15 లక్షలు పైన 30% | |

## బడ్జెట్ ముఖ్యాంశాలు

- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.60,000 కోట్లు కేటాయించారు.
- 2023-24లో 38,000 కిలో మీటర్ల మేర పక్కా రోడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.
- భారత్ నెట్ కింద దేశంలోని పల్లెలన్నింటికీ ఆప్టికల్ ఫైబర్ నెట్ వర్క్‌ను ఏర్పాటు చేయాలనేది కేంద్రం లక్ష్యం. దీనిలో భాగంగా 2023-24లో 17,000 గ్రామ పంచాయతీలకు కొత్తగా హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ ద్వారా అనుసంధానించనున్నా రు. దీనికోసం ఈ బెడ్జట్‌లో రూ.10,400 కోట్లు కేటాయించారు.
- జాతీయ రహదారుల నిర్మాణానికి రూ.2.70 లక్షల కోట్లు కేటాయించారు.
- దేశాన్ని తృణధాన్యాల హబ్‌గా మార్చేందుకు ‘ శ్రీ అన్న’ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. హైదరాబాద్ లోని ‘ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్’ను వేదికగా ఎంచుకున్నారు.
- పీఎం- ప్రణామ్ అనే పథకాన్ని ఈ బడ్జెట్‌లో రూపొందించారు. పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి ప్రత్యా మ్నాయ ఎరువుల వినియోగాన్ని ప్రోత్స హించడం, భూపరిరక్షణ చేపట్టడం ముఖ్య ఉద్దేశం.
- టైర్-2, టైర్-3 పట్టణాల్లో మౌలిక వసతుల అభి వృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయించేలా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్(యూ ఐడీఎఫ్)ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐఆర్‌డీఎఫ్ తరహాలో యూఐడీఎఫ్‌ని ఏర్పాటు చేస్తారు. దీని నిర్వహణను నేషనల్ హౌసింగ్ బ్యాంక్ చేపడుతుంది.
- వ్యవసాయ రంగానికి రుణ సాయంగా రూ. 20లక్షలకోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
- ఈ బడ్జెట్‌లో కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కశ్మీర్‌కు రూ.35,581 కోట్లు కేటాయించారు.
- అంతరిక్ష రంగానికి రూ.12,544 కోట్లు కేటాయించారు.
- ఆట బొమ్మలు(టాయ్స్), వాటి విడి భాగాల దిగుమతులపై 60 శాతంగా ఉన్న సుంకాన్ని 70 శాతానికి పెంచారు.
- సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ పరిమితిని రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచారు. ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశం ఉద్యోగ విరమణ చేసినవారికి క్రమం తప్పకుండా ఆదాయాన్ని అందించడం. ఈ పొదుపుపై 8% వార్షిక వడ్డీ లభిస్తుంది.
- విలువైన ఉద్యాన పంటలు వేసేందుకు నాణ్యమైన పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా రూ.2200 కోట్లతో ‘ఆత్మనిర్భర్ క్లీన్ ప్లాంట్ ప్రోగ్రామ్’ను ప్రారంభించనున్నారు.
- చిత్తడి నేలలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు, జీవ వైవిధ్యాన్ని పెంపొందించేందుకు రానున్న కాలంలో ‘అమృత్ ధరోహర్’ పథకాన్ని అమలు చేస్తారు.
- చక్రీయ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించేందుకు రూ.10 వేల కోట్లు పెట్టుబడితో ‘గోవర్ధన్’ పథకాన్ని ప్రకటించారు.
- తొలి దశలో లక్ష పురాతన శిలా శాసనాల్లోని వివరాలను డిజిటల్ రూపంలో భద్రపర్చడానికి గాను డిజిటల్ ఎపిగ్రఫీ మ్యూజియంలో ప్రత్యేకంగా శాసన భండాగారాన్ని ఏర్పాటు చేయనున్నారు.
- 30 అంతర్జాతీయ నైపుణ్య భారత్ కేంద్రాలు ఏర్పాటు చేసి, లక్షల మంది యువత కోసం ‘ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0’ ప్రారంభించనున్నారు.
- కొత్తగా మిష్టీ పథకం కింద తీర ప్రాంతాల వెంట మడ అడవులను పెంచనున్నారు.
- ఒక జిల్లా పరిధిలోని ఉత్పత్తులు, జియోగ్రాఫికల్ ఇండికేషన్(జీఐ) వస్తువుల ప్రచారం, విక్రయాల కోసం యూనిట్ మాల్‌లను ఏర్పాటు చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహం ఇవ్వనున్నారు.
- కెవైసి ప్రక్రియను సరళీకరించడంతో పాటు వ్యక్తిగత డేటాను గోప్యంగా ఉంచేందుకు జాతీయ డేటా గవర్నెన్స్ విధానం రూపొందిస్తారు.
- గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి(ఆర్ ఐడీఎఫ్) తరహాలో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధిని ఏర్పాటు చేయనున్నారు.
- ఆదిమ కాలంనాటి గిరిజన తెగల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు రాబోయే మూడేళ్లలో ప్రధానమంత్రి నిర్దిష్ట గిరిజన తెగల పథకాన్ని ప్రారంభించనున్నారు.



రాయల రాధాకృష్ణ
(సీనియర్ ఫ్యాకల్టీ)



# సాగురంగంలో వృద్ధి స్థిరం!

దేశ ఆర్థికస్థితికి అద్దంపట్టే అధికారిక వార్షిక నివేదిక కేంద్ర ఆర్థిక సర్వే. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఏటా కేంద్ర బడ్జెట్‌కు ముందు పార్లమెంటుకు ఈ రిపోర్టును సమర్పిస్తుంది. గత సంవత్సరం ఆర్థిక వ్యవస్థలో జరిగిన ప్రధాన మార్పులు, పరిణామాలను తెలియజేసి భవిష్యత్తు ప్రణాళికలు ఏవిధంగా ఉండాలో మార్గదర్శనం చేస్తుంది. ముఖ్యమైన రంగాలకు సంబంధించిన ప్రభుత్వ విధానాలను, పథకాల అమలుతీరును సమీక్షిస్తుంది. ఈ సర్వే ప్రాముఖ్యత, వెల్లడించే వివరాలపై పోటీపరీక్షలు రాసే వారికి అవగాహన ఉండాలి. 2023-24 సర్వేలో వ్యవసాయం, ఆహార నిర్వహణ గురించి చెప్పిన ముఖ్యాంశాలు, సాగు రంగంతోపాటు రైతుల ఆర్థిక వృద్ధికి కేంద్రం చేపట్టిన పథకాలు, సంస్కరణలు, అవి ఇస్తున్న ఫలితాలు, దేశవ్యాప్తంగా ఆహార పంటల సాగు తీరుతెన్నులు, వృద్ధి రేట్లు, పరపతి గణాంకాలను అర్థంచేసుకుని గుర్తుంచుకోవాలి.




## భారత ఆర్థిక సర్వే 2023-24

(వ్యవసాయం, ఆహార నిర్వహణ)

కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024, జులై 22న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ పనితీరు, తదుపరి సంవత్సరంలో చేపట్టాల్సిన విధానాలు, సంస్కరణలు లాంటివివరాలు ఉన్నాయి.


కేంద్ర ఆరికమంత్రి నిర్మలా సీతారామన్

**భారత వ్యవసాయ రంగం-స్థితి స్థాపకత వృద్ధి:** ★ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో గత అయిదేళ్లుగా స్థిరమైన ధరల్లో 4.18% వార్షిక వృద్ధి రేటు నమోదైంది. ★ పశు సంవర్ధక రంగంలో 2014-15 నుంచి 2022 వరకు స్థిర ధరల్లో 7.38% సమ్మిళిత వృద్ధి రేటు నమోదైంది. ★ మత్స్య రంగం 2014-15, 2022-23 మధ్య స్థిర ధరల్లో 8.9% సమ్మిళిత వార్షిక వృద్ధి చెందింది. ★ 2014-15 నుంచి 2023-24 వరకు 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కింద దేశంలో 90 లక్షల హెక్టార్ల విస్తీర్ణం సూక్ష్మసేద్యం కిందకు వచ్చింది. ★ 2024, ఫిబ్రవరి 29 నాటికి 8,195 రైతు ఉత్పాదక సంస్థలు నూతన ఎఫ్‌పీఓల పథకం కింద నమోదయ్యాయి. ★ 'పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజన' కింద 81.35 కోట్ల లబ్ధిదారులకు వచ్చే అయిదేళ్లపాటు ఉచిత ఆహారధాన్యాల సరఫరా కొనసాగిస్తారు.

**వ్యవసాయం (జీడీపీలో వాటా - జీవనోపాధి):** వ్యవసాయ రంగం దేశ జనాభాలో 42.3% మందికి జీవనోపాధి కల్పిస్తూ, జీడీపీలో 18.2% వాటా కలిగి ఉంది. సాగు అనుబంధ రంగాలైన పశుపోషణ, మత్స్య పరిశ్రమలు సంప్రదాయ ఆహార పంటల కంటే మెరుగ్గా ఉన్నాయి. చిన్నరైతులు అధిక విలువైన వ్యవసాయంపై మొగ్గు చూపాలని ఆర్థిక సర్వే పేర్కొంది.

**ఆహార ధాన్యాల ఉత్పత్తి:** 2022-23లో ఆహారధాన్యాల ఉత్పత్తి ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 329.7 మి.టన్నులకు చేరుకోగా, నూనెగింజల దిగుబడి 41.4 మి.టన్నులకు చేరింది. 2023-24లో రుతుపవనాల ఆలస్యంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి కొద్దిగా తగ్గి 328.8 మి.టన్నులుగా నమోదైంది. వంటనూనెల లభ్యత 2015-16లో 86.30 లక్షల టన్నులు ఉండగా, 2022-23 నాటికి 121.33 లక్షల టన్నులకు పెరిగింది. నూనెగింజల సాగు విస్తీర్ణం 2014-15లో 25.60 మి.హెక్టార్ల నుంచి 30.08 మి.హెక్టార్ల (17.58% వృద్ధి)కు పెరిగింది. ఫలితంగా దేశీయంగా డిమాండ్ పెరుగుతున్నప్పటికీ వంటనూనెల దిగుమతి 2015-16లో ఉన్న 63.2% నుంచి 2022-23 నాటికి 57.3 శాతానికి తగ్గింది.

**వ్యవసాయ రంగం వృద్ధి- పెట్టుబడులు:** గత అయిదేళ్లలో స్థిర ధరల వద్ద వ్యవసాయ రంగం సగటు వార్షిక వృద్ధి రేటు 4.18%. 2023-24 తాత్కాలిక అంచనాల ప్రకారం వ్యవసాయ పరిశోధనలో పెట్టుబడులు, సంబంధిత విధానాలు ఆహార భద్రతకు గణనీయంగా దోహదపడ్డాయి. వ్యవసాయ పరిశోధనలో పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయికి రూ.13.85 తిరిగి ప్రతిఫలం ఉంటుందని అంచనా. 2022-23లో వ్యవసాయ పరిశోధన కోసం రూ.19.65 వేల కోట్లు ఖర్చు చేశారు. వ్యవసాయంలో ప్రైవేటు రంగ పెట్టుబడులను పెంపొందించాలని ఆర్థిక సర్వే పేర్కొంది. సాంకేతికత, ఉత్పత్తి పద్ధతులు, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలు, పంట అనంతర నష్టాలు తగ్గించడం అవసరమని, ఆహారశుద్ధి రంగం అభివృద్ధి రైతుల ఉత్పత్తులకు మంచి ధరలు దక్కే విధంగా చేస్తుందని వివరించింది.

**వ్యవసాయ మార్కెటింగ్:** వ్యవసాయ మార్కెటింగ్‌లో సమర్థతను ప్రోత్సహించేందుకు, ధరలవిధానాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అమలుచేసిన ఇ-నామ్ పథకంలో 2024, మార్చి 14 నాటికి 1.77కోట్లమంది రైతులు, 2.56 లక్షలమంది వ్యాపారులు నమోదు(ఇ-నామ్ పోర్టల్) చేసుకున్నారు. ఈ పథకం 2020 నాటికి 10,000 రైతుఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్‌పీవో)లు ఏర్పడేందుకు దోహదపడింది. 2024, ఫిబ్రవరి 29 నాటికి కొత్త ఎఫ్‌పీఓ పథకం కింద 8,195 సంఘాలు నమోదయ్యాయి. 3,325 ఎఫ్‌పీఓలకు రూ.157.4 కోట్లు ఈక్విటీ గ్రాంటుగా విడుదలైంది.

**రైతులకు సామాజిక భద్రత:** ఆర్థికంగా వెనుకబడిన చిన్న, సన్నకారు రైతు కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం 'ప్రధానమంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన (పీఎంకేఎంవై)' పథకాన్ని అమలుచేస్తోంది. ఈ పథకాన్ని కేంద్రం 2019, సెప్టెంబరులో ప్రారంభించింది. 18-40 సంవత్సరాల్లోపు రైతులు నెలకు రూ.55 - రూ.200 నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే వారికి 60 ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూ.3000 పింఛను అందించే పథకమిది. మినహాయింపు ప్రమాణాలకు లోబడి 2024, జులై 7 నాటికి 23.41 లక్షల మంది ఈ పథకంలో నమోదయ్యారు.

**ప్రత్యామ్నాయ ఎరువుల వాడకం - పీఎం ప్రణామ్:** రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడంపైనా ఆర్థిక సర్వే దృష్టి సారించింది. 'మదర్ ఎర్త్' పునరుద్ధరణ, ఉత్పత్తి, పోషణ, మెరుగుదలపై అవగాహన కల్పించడంతోపాటు 'పీఎం ప్రణామ్' పథకంలో భాగంగా రసాయనిక ఎరువుల స్థానంలో ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీ, సేంద్రియ ఎరువులు.. లాంటి స్థిరమైన పద్ధతులు పాటించేలా రాష్ట్రాలను ప్రోత్సహిస్తుంది.

**కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ):** వ్యవసాయ మద్దతు ధరలు రైతులకు లాభదాయకమైన రాబడికి హామీ ఇవ్వడంతోపాటు ఆదాయాన్ని పెంచుతాయని ఆర్థిక సర్వే పేర్కొంది. 2018-19 సంవత్సరం నుంచి ప్రభుత్వం అన్ని ఖరీఫ్, రబీ, ఇతర వాణిజ్య పంటలకు అఖిలభారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 50% పెంపుతో ఎంఎస్‌పీని ప్రకటిస్తోంది.

**వ్యవసాయ బీమా పథకం: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై):** రైతుల పంటభద్రతపై దృష్టి సారించిన ఆర్థిక సర్వే పీఎం ఫసల్ బీమా యోజనకు అధిక ప్రాముఖ్యత ఇచ్చింది. కేంద్రం 2016, జనవరి 13న ప్రారంభించిన సాంకేతిక ఆధారిత పంటల బీమా పథకమిది. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు, వ్యాధుల కారణంగా పంట నష్టాల నుంచి రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించి, వారి జీవనోపాధిని కాపాడుతుంది. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతికతలను అవలంబించేలా ప్రోత్సహిస్తుంది. నమోదుపరంగా పీఎంఎఫ్‌బీవై ప్రపంచంలోనే అతిపెద్ద పంటల బీమా పథకం. బీమా ప్రీమియం పరంగా మూడో అతిపెద్ద పథకం. విత్తడానికి ముందు నుంచి కోత అనంతరం వరకు నివారించలేని సహజ ప్రమాదాల నుంచి పంటలకు సమగ్ర బీమా కవరేజీని ఈ పథకం కల్పిస్తుంది. పంటల బీమా విస్తీర్ణం 2022-23లో 500.2 లక్షల హెక్టార్లతో పోలిస్తే 2023-24లో 610 ల.హెక్టార్లకు చేరింది. ఈ పథకం కింద మొత్తం 5549.4 లక్షల రైతులు బీమా చేయగా, రూ.1,50,589.10 కోట్ల మొత్తాన్ని పరిహారంగా చెల్లించారు.



రచయిత:
వమరవల్లి రమణయ్య

# మొదటి ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?




డాక్టర్ తమ్మా కోటిరెడ్డి

ప్రొఫెసర్,

ఐబీఎస్, హైదరాబాద్





## రాష్ట్ర ఆర్థిక సంఘం - పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు

ఎన్.కె. సింగ్ అధ్యక్షతన నలుగురు సభ్యులతో కూడిన 15వ కేంద్ర ఆర్థిక సంఘాన్ని రాష్ట్రపతి 2017 నవంబర్ 27న ఆర్టికల్ 280 (క్లాజ్-1), ఆర్థిక సంఘం (Miscellaneous provisions) Act 1951 ప్రకారం ఏర్పాటు చేశారు. 15వ ఆర్థిక సంఘం ఏప్రిల్ 2020 - మార్చి 2025 మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాబడి/నిధుల పంపిణీకి సంబంధించి ఫార్ములాను రూపొందిస్తుంది. ఇటీవల నరేంద్ర మోదీ అధ్యక్షత వహించిన కేంద్ర కేబినెట్ 15వ ఆర్థిక సంఘం తన నివేదికను సమర్పించడానికి 2019 నవంబర్ 30ను తుది గడువుగా నిర్ణయించింది.

## రాష్ట్ర ఆర్థిక సంఘం

73, 74 రాజ్యాంగ సవరణ చట్టం 1992 ఆర్టికల్ 243-1 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ సంస్థల మధ్య వనరుల పంపిణీకి సంబంధించి తగిన సిఫార్సు చేయడానికి ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి గవర్నర్ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. ఆర్టికల్ 243-Y ప్రకారం నగర కౌన్సిల్స్ లేదా మున్సిపాలిటీలను రాష్ట్ర ఆర్థిక సంఘం పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక సంస్థలు (పంచాయతీలు, మున్సిపాలిటీల) ఆర్థిక స్థితిగతులను రాష్ట్ర ఆర్థిక సంఘం సమీక్షించి కింది అంశాలకు సంబంధించి సిఫార్సులు చేస్తుంది.

- పన్నులు, సుంకాలు (Duties), టోల్స్, ఫీజు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నికర రాబడిని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వాల (పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు) మధ్య పంపిణీ చేయడం.
- వివిధ పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల మధ్య ఫార్ములా ఆధారంగా వనరుల పంపిణీని సిఫార్సు చేయడం.
- వివిధ స్థానిక సంస్థలు విధించగలిగే పన్నులు, సుంకాలు, టోల్స్, ఫీజులను నిర్ణయించడం
- రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి స్థానిక సంస్థలకు గ్రాంట్-ఇన్ ఎయిడ్ సిఫార్సు చేయడం
- పంచాయతీల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి చర్యలను సూచించడం
- పంచాయతీల ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి గవర్నర్, కమిషన్‌కు సూచించిన ఏ అంశం పైనైనా సిఫార్సులు చేయడం

## గ్రామ పంచాయతీల రాబడి ఆధారాలు

పంచాయతీ స్థాయిలో పన్ను రాబడి తక్కువగా ఉండటం వల్ల Fiscal federalism (ఆర్థిక సమాఖ్యత్వం), జవాబుదారీతనానికి సవాలుగా పరిణమించింది. పంచాయతీల రాబడిలో 95 శాతం కేంద్రం/రాష్ట్రం నుంచి కేటాయించిన నిధులే. పంచాయతీల మొత్తం రాబడిలో 5 శాతం మాత్రమే సొంత వనరుల వాటాగా గమనించవచ్చు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళలాంటి రాష్ట్రల్లో పంచాయతీలు కొన్ని ప్రత్యక్ష పన్నులను విధించడం ద్వారా రాబడి సమీకరణపై దృష్టి సారించినప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లోని పంచాయతీలోని పంచాయతీలు కేటాయించే నిధులపైనే ఆధారపడ్డాయి. కొన్ని రాష్ట్రాలు పంచాయతీలకు అవసరమైన పన్ను విధింపు అవకాశాలను ఇవ్వలేదు. ఆస్తిపన్ను, వినోద పన్నును దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పంచాయతీలు విధిస్తుండగా భూమి శిస్తు, టోల్ విధింపులకు కొన్ని రాష్ట్రాల్లోని పంచాయతీలకు అనుమతి లేదు.

## గ్రామ పంచాయతీలకు రాబడి

1. **సొంత పన్ను రాబడి:** (గ్రామ పంచాయతీలు సమీకరించే పన్ను, పన్నేతర రాబడి, ప్రజల నుంచి స్వీకరించే విరాళాలు, ఇతర ఆదాయాలు)
2. రాష్ట్ర ఆర్థిక సంఘాల సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వివిధ రాబడి ఆధారాలు
   - ఎ. అభివృద్ధినిధి (సాధారణ, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్, షెడ్యూల్డ్ తెగల సబ్ ప్లాన్)
   - బి. నిర్వహణ నిధి (గ్రామపంచాయతీల యాజమాన్యంలోని రోడ్ల నిర్వహణకు, గ్రామపంచాయతీలకు సంబంధించిన సంస్థల సేవల డెలివరీని మెరుగు పరచడం)
   - సి. సాధారణనిధి (సాంప్రదాయ విధుల నిర్వహణకు వ్యయం, ఎస్టాబ్లిష్‌మెంట్ వ్యయాల నిమిత్తం)
3. **పథకాల నిధులు:**
   - ఎ. రాష్ట్ర స్పాన్సర్డ్ పథకాలు (రాష్ట్ర స్పాన్సర్డ్ పథకాల అమలుకు గ్రాంట్- ఇన్ - ఎయిడ్, సాంఘిక భద్రతా పెన్షన్, ప్రత్యేక పథకాలకు సంబంధించి డిపార్ట్‌మెంట్స్



నుంచి లభించే నిరుద్యోగ వేతనాలు, ఇతర గ్రాంట్లు).
4. **విచక్షణా గ్రాంట్లు:** (**Discretionary Grants**): గ్రామపంచాయతీలకు బదిలీ చేసిన కొన్ని సంస్థల పరిపాలనా సంబంధిత వ్యయాల నిమిత్తం అనేక డిపార్ట్‌మెంట్ల నుంచి ఈ మొత్తం లభిస్తుంది.
5. **కేంద్ర ప్రభుత్వం నుంచి కేటాయింపు**
   - ఎ. కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సులు, కేంద్ర స్పాన్సర్డ్ పథకాల అమలు నిమిత్తం, గ్రామపంచాయతీలకు నిధుల ప్రవాహం ఉంటుంది.
   - బి. కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు అభివృద్ధి పథకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీలకు నిధుల బదిలీ జరుగుతుంది.
   - సి. కేంద్ర స్పాన్సర్డ్ పథకాల అమలు నిమిత్తం పేదరిక నిర్మూలనా యూనిట్లు, జిల్లా కలెక్టర్ ద్వారా భారత ప్రభుత్వం నుంచి నిధుల లభ్యత
   - డి. కరువు, వరదలు ఉపశమనం (Relief) నిమిత్తం జిల్లా కలెక్టర్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు
6. **బహిర్గత ఏజెన్సీల నుంచి నిధులు:** ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులాంటి అంతర్జాతీయ ఏజెన్సీల నుంచి అభివృద్ధి కార్యకలాపాల నిమిత్తం రాష్ట్రాలు నిధులను పొందుతాయి. ఈ నిధులను గ్రామపంచాయతీలకు బదిలీ చేయడం జరుగుతుంది.
7. **విత్త సంస్థల నుంచి రుణం:** ప్రత్యేక చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం, గ్రామపంచాయతీలను విత్త సంస్థల నుంచి కొన్ని ప్రత్యేక ఉద్దేశాల నిమిత్తం రుణాన్ని పొందడానికి అనుమతించవచ్చు.
8. **విరాళాలు, కంట్రిబ్యూషన్స్:** ప్రజలు, ప్రభుత్వేతర ఏజెన్సీల నుంచి కొన్ని పథకాల అమలుకు సంబంధించి వనరుల సమీకరణలో భాగంగా గ్రామ పంచాయతీలకు విరాళాలు, కంట్రిబ్యూషన్స్

## పట్టణ స్థానిక సంస్థలు - విధులు

అన్నీ ముఖ్య రాష్ట్రాల్లో పట్టణ స్థానిక సంస్థల బాధ్యతలు కింది విధంగా ఉన్నాయి.

- ప్రజారోగ్యం, పారిశుధ్యం, ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ
- పట్టణ ప్రాంతాల్లో పార్కులు, గార్డెన్‌లు, ఆటస్థలాల వంటి మౌలిక సౌకర్యాల కల్పన
- టౌన్ ప్లానింగ్‌తో కూడిన పట్టణ ప్రణాళిక, భూమి వినియోగం, నియంత్రణ
- జనన, మరణాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి గణాంకాల నిర్వహణ
- సామాజిక అడవుల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ఫైర్ సర్వీసులు
- కుటుంబ, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు నీటి సప్లయ్
- రోడ్లు, బ్రిడ్జిలు, స్ట్రీట్ లైటింగ్, బస్‌స్టాప్‌ల ఏర్పాటు
- సమాజంలోని బలహీనవర్గాలు, వికలాంగులు, మానసిక పరిపక్వత లేనివారి ప్రయోజనాల పరిరక్షణ కోసం కార్యక్రమాలు
- సాంస్కృతిక, విద్య అంశాలను ప్రోత్సహించడం, మురికి వాడలను ఆధునీ కరించడం.

## పట్టణ స్థానిక సంస్థల రాబడి ఆధారాలు

1. **పన్ను రాబడి:** (ఆస్తి పన్ను, ఖాళీగా ఉన్న భూమిపై పన్ను, జంతువులపై పన్ను Carriages and carts పై పన్ను ఆక్ట్రాయ్, ప్రకటనలపై పన్ను)
2. పన్నేతర రాబడి (యూజర్ ఛార్జీలు, మున్సిపల్ ఫీజు, మున్సిపల్ ఆస్తుల నుంచి అద్దె, మున్సిపల్ Undertakings, పెట్టుబడుల నుంచి ఆదాయం)
3. రాష్ట్ర పన్ను రాబడిలో వాటా (వృత్తి పన్ను, స్టాంప్ డ్యూటీపై సర్‌ఛార్జి, వినోదపన్ను, మోటారు వాహనాలపై పన్ను)
4. రుణం (మూలధన పనుల నిమిత్తం హడ్కో, ఎల్.ఐ.సి. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకులు, మున్సిపల్ బాండ్ల ద్వారా రుణాల సమీకరణ)
5. గ్రాంట్-ఇన్-ఎయిడ్ (ప్రణాళిక, ప్రణాళికేతర గ్రాంట్లు)
6. ఇతర రాబడులు (వివిధ రశీదుల ద్వారా లభించిన మొత్తం Lapsed డిపాజిట్లు జరిమానాలు, Forfeitures).

## కేంద్ర ఆర్థిక సంఘ సిఫార్సులు

14వ ఆర్థిక సంఘం 2015-20 కాలానికి సంబంధించి గ్రామపంచాయతీలకు బేసిక్ గ్రాంటుగా రూ.1,80,262 కోట్లను సిఫార్సు చేసింది. రాష్ట్ర ఆర్థిక సంఘాలు వనరుల పంపిణీకి సంబంధించి రూపొందించిన ఫార్ములా ప్రకారం బేసిక్ గ్రాంటు గ్రామ పంచాయతీల మధ్య పంపిణీ చేస్తారు. ఆర్థిక సంఘం ఫార్ములా లభ్యం కానప్పుడు ఈ మొత్తాన్ని గ్రామపంచాయతీలకు పంపిణీ చేయడానికి 2011 జనాభా గణాంకాల ఆధారంగా జనాభాకు 90 శాతం, విస్తీర్ణానికి 10 శాతం భారితాన్ని (Weight) ఇవ్వడం ద్వారా పంపిణీ చేస్తారు. గ్రామ పంచాయతీ గ్రాంట్లలో 90 శాతం బేసిక్ గ్రాంటుగా 10 శాతం ప్రతిభ (Performance) గ్రాంటుగా ఉంటుంది.

పట్టణ స్థానిక సంస్థలను ఆర్థికంగా పటిష్టపరచవలసిన ఆవశ్యకతను కేంద్ర ఆర్థిక సంఘాలు పేర్కొన్నాయి. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లను మొదటగా పదో ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. మున్సిపల్ ఫైనాన్స్, అర్బన్ గవర్నెన్స్‌ను పటిష్ట పరచడానికి పదమూడో ఆర్థిక సంఘం పట్టణ స్థానిక సంస్థలకు రూ. 23,111 కోట్లు కేటాయించాలని సిఫార్సు చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పట్టణ స్థానిక సంస్థలకు రూ.87,144 కోట్లను గ్రాంట్లుగా సిఫార్సు చేసింది. ఈ మొత్తంలో 80 శాతం బేసిక్ గ్రాంటు కాగా మిగిలిన 20 శాతం Performance Grant. స్మార్ట్ సిటీ మిషన్, అమృత్, HRIDAY, PMAY-U లాంటి పథకాలు పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధికి దోహదపడతాయి.

## మాదిరి ప్రశ్నలు

1. 14వ ఆర్థిక సంఘానికి సంబంధించిన సిఫార్సుల్లో సరికానిది ఏది?
   1) కేంద్ర పన్ను రాబడిలో రాష్ట్రాల వాటా 42 శాతం
   2) కేంద్ర పన్ను రాబడి బదిలీలో మహారాష్ట్ర వాటా అధికం
   3) రెవెన్యూ లోటు 2019-20 నాటికి జి.డి.పి.లో సున్నాకు చేరుకోవాలి
   4) ద్రవ్యలోటును 2016-17 నాటికి జి.డి.పి.లో 3 శాతానికి తగ్గించడం
2. రాజ్యాంగంలోని ఆర్టికల్ 280 ప్రకారం ఆర్థిక సంఘాన్ని నియమించేది?
   1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి
   3) అటార్నీ జనరల్
   4) కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ
3. 15వ ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 2014 2) 2015
   3) 2016 4) 2017
4. 14వ ఆర్థిక సంఘం 2015-20 కాలానికి సంబంధించి గ్రామ పంచాయతీలకు Performance (ప్రతిభ ఆధారిత) గ్రాంటును ఎంతగా సిఫార్సు చేసింది?
   1) రూ. 20,029 కోట్లు
   2) రూ. 25,029 కోట్లు
   3) రూ. 26,050 కోట్లు
   4) రూ. 27,970 కోట్లు
5. 14వ ఆర్థిక సంఘం మొత్తం గ్రాంటు పరిమాణాన్ని ఎంతగా అంచనా వేసింది?
   1) రూ. 2,57,000 కోట్లు
   2) రూ. 2,77,000 కోట్లు
   3) రూ. 2,87,436 కోట్లు
   4) రూ. 2,97,476 కోట్లు
6. కేంద్ర ఆర్థిక సంఘం తన నివేదికను కింది వారిలో ఎవరికి సమర్పిస్తుంది?
   1) రాష్ట్రపతి
   2) పార్లమెంటు
   3) ప్రధానమంత్రి 4) ఆర్థిక మంత్రి
7. 14వ ఆర్థిక సంఘం కేంద్ర పన్ను రాబడిని రాష్ట్రాల మధ్య పంపిణీలో భాగంగా కింది వాటిలో దేనికి అధిక భారితం (Weight) ఇచ్చింది?
   1) 1971 జనాభా
   2) 2011 జనాభా
   3) Income distance
   4) విస్తీర్ణం
8. విజయ్ కేల్కర్ ఎన్నో ఆర్థిక సంఘం అధ్యక్షుడు?
   1) 12 2) 13
   3) 14 4) 15
9. మొదటి ఆర్థిక సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1951 2) 1952
   3) 1953 4) 1956
10. కేంద్ర ఆర్థిక సంఘంలో సభ్యుల సంఖ్య ఎంత?
    1) 2 2) 3
    3) 4 4) 6
11. 14వ ఆర్థిక సంఘం కింది వాటిలో దేనికి సంబంధించి రాష్ట్రాలకు గ్రాంట్లను సిఫార్సు చేసింది?
    1) విపత్తు ఉపశమనం
    2) స్థానిక సంస్థలు
    3) రెవెన్యూ లోటు 4) పైవన్నీ
12. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఎవరు నియమిస్తారు?
    1) రాష్ట్రపతి
    2) గవర్నర్ 3) ముఖ్యమంత్రి
    4) రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి
13. భారత్‌లో ఆర్థిక సంఘం ఏర్పాటు సమయంలో న్యాయశాఖ మంత్రిగా వ్యవహరించినవారు?
    1) బి.ఆర్. అంబేడ్కర్
    2) కె.సి. నియోగి
    3) సంతానం 4) బ్రహ్మానందరెడ్డి
14. 15వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎవరు?
    1) కె.సి. పంత్
    2) వై.వి. రెడ్డి 3) ఎన్.కె. సింగ్
    4) ఖుస్రో
15. పట్టణ స్థానిక సంస్థలు విధించే పన్నేతర రాబడిలో కానిది ఏది?
    1) యూజర్ ఛార్జీలు
    2) ఆక్ట్రాయ్
    3) మున్సిపల్ ఫీజు
    4) మున్సిపల్ పెట్టుబడుల నుంచి ఆదాయం

## సమాధానాలు

1) 2 2) 2 3) 4 4) 1 5) 3
6) 1 7) 3 8) 2 9) 1 10) 3
11) 4 12) 2 13) 1 14) 3 15) 2

# నవ్య భారత్‌కు నవీన పంథా!

**ఏపీపీఎస్సీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమీ**

**21వ శతాబ్దపు సవాళ్లను అధిగమించి నవ్య భారత్‌ను నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది. గ్రామస్థాయి నుంచి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, రాష్ట్రాలను ఆర్థికంగా బలోపేతం చేయడం దీని లక్ష్యం. నీతి ఆయోగ్ నిర్మాణం, ఆవశ్యకత, లక్ష్యాలు తదితర అంశాలను పోటీపరీక్షార్థులు సమగ్రంగా తెలుసుకోవాలి.**




## నీతి ఆయోగ్

ప్రణాళికా సంఘం 1950లో పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టింది. ఇవి దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదం చేశాయి. మారుతున్న సామాజిక పరిస్థితుల దృష్ట్యా వీటి అమలుకు అనేక సమస్యలు, సవాళ్లు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో 2014లో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి దాని స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది. ఇది 2015, జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది. నీతి ఆయోగ్ (NITI Aayog) అంటే నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా. దీన్నే పాలసీ కమిషన్ అని కూడా అంటారు. ఇది చైనాలో 2003లో స్థాపించిన జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ (NDRC)ను పోలి ఉందని అనేకమంది ఆర్థికవేత్తల అభిప్రాయం.


రచయిత
డి. రామానుజులు
అసిస్టెంట్ ప్రొఫెసర్, IEA సభ్యులు

### నిర్మాణం

నీతి ఆయోగ్ కూర్పులో మార్పులు తీసుకొచ్చి 'థింక్ ట్యాంక్ అండ్ టీం ఇండియా' నినాదంతో విస్తృత సభ్యత్వాన్ని కల్పించారు. ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగే ఈ సమావేశాలకు పూర్తికాల సభ్యులతో పాటు, నలుగురు కేంద్ర క్యాబినెట్ మంత్రులు (ఆర్థిక, హోం, రక్షణ, వ్యవసాయ శాఖలు), ప్రత్యేక ఆహ్వానితులుగా నలుగురు ఇతర మంత్రులు హాజరవుతారు.




దీనికి ఒక వైస్‌ఛైర్మన్, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉంటారు. వీరిని ప్రధానమంత్రి నియమిస్తారు. ప్రస్తుతం డాక్టర్ రాజీవ్ కుమార్ వైస్‌ఛైర్మన్‌గా, అమితాబ్ కాంత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా ఉన్నారు.

నీతి ఆయోగ్‌లోని గవర్నింగ్ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల గవర్నర్లు, ఢిల్లీ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు, అండమాన్ నికోబార్ లెఫ్టినెంట్ గవర్నర్లకు సభ్యత్వం కల్పించారు. అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలను సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ కౌన్సిల్‌లో రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, కేంద్రపాలిత లెఫ్టినెంట్ గవర్నర్లకు సభ్యత్వం ఇచ్చి ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి ప్రయత్నించారు.

### ఆవశ్యకత

65 ఏళ్లుగా దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించిన ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసి నీతి ఆయోగ్ ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణాలు...

- 1950 నాటి భారతదేశ ఆర్థిక పరిస్థితులు వేరు. అప్పుడు ఆదాయవనరులు, అవకాశాలు, సామర్థ్యాలు తక్కువగా ఉండేవి. ప్రస్తుతం మారుతున్న ఆర్థిక స్థితిగతులకు కొత్త వ్యవస్థ అవసరం.
- 1991లో ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల వల్ల కొంతమంది ఆర్థికవేత్తలు, పాలకులు మారిన పరిస్థితులకు తగినట్లుగా ప్రణాళికా సంఘంలో మార్పులు చేయాలని అభిప్రాయపడ్డారు. వారిలో ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఒకరు.
- ప్రపంచ జనాభాలో మనం రెండో స్థానంలో ఉన్నాం. దేశంలో ఎక్కువ మంది యువత ఉన్నారు. వారు తమ ఆశలు, ఆశయాలు సాధించుకునేలా నైపుణ్యాలను పెంచే యంత్రాంగం కావాలి.
- ఒకప్పటి పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు. మరింత వేగంగా వారి అంచనాలు అందుకోవాలంటే పరిపాలనలో సంస్థాగత మార్పులు అవసరం.
- ప్రస్తుతం ప్రభుత్వ లక్ష్యం పేదరిక నిర్మూలన. దీన్ని సాధించేందుకు పటిష్ఠ కార్యాచరణ కావాలి.
- కొన్ని దశాబ్దాలుగా దేశంలో రాష్ట్రాల మధ్య ఆర్థికంగా, రాజకీయంగా పోటీ పెరిగింది. రాష్ట్రాల సహకారం లేకుండా బలమైన దేశాన్ని నిర్మించుకోలేం. నవ్యభారత్ నిర్మాణంలో, విధానాల రూపకల్పనలో రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- అందరికీ ఒకే వ్యూహం (one size fit for all) పాటించిన కేంద్రీకృత ప్రణాళిక కాకుండా ప్రాంతీయ అవసరాలు, అభిప్రాయాలకు గుర్తింపు, విలువనిచ్చే పరిస్థితులు ఉండాలి.
- ప్రపంచవ్యాప్తంగా సాంకేతికపరంగా అనేక విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అస్థిర మార్కెట్‌లో ఊహకందని అనేక మార్పులు జరుగుతుంటాయి. వాటిని ఎదుర్కొనేందుకు ముందుగానే తయారు చేసిన ప్రణాళిక సరిపోదు. కాబట్టి పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపకల్పన చేయాలి.
- ప్రస్తుతం పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రైవేటు రంగం విస్తరించింది. ఈ సందర్భంలో ప్రభుత్వం పాత్ర అన్నింటిని అందించడం (provider of all) కాదు, కేవలం సహకరించడానికి (facilitator) మాత్రమే పరిమితం అయ్యింది. సముచిత విధానాలు, చట్టాలు, నిబంధనల రూపకల్పనకే ప్రభుత్వం పరిమితం కావాలి.
- 1991 నుంచి మనం అనుసరించిన ప్రపంచీకరణ వల్ల గ్లోబల్ విలేజ్‌లో భాగమయ్యాము. ఇతర దేశాల్లోని రాజకీయ, ఆర్థిక సమస్యలు మనపై ప్రభావం చూపుతున్నాయి. ఈ సందర్భంలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను కాపాడుకునేందుకు బలమైన నాయకత్వాన్ని అందించాల్సిన అవసరం ఉంది.
- మధ్యతరగతి ప్రజలు ఉన్నత విద్య, గమనశీలత, మార్పు కోరుకునే చొరవ కలిగి ఉంటారు. 200లకు పైగా దేశాల్లో పనిచేస్తున్న మన భారతీయుల (NRI) ఆదాయాలను, సాంకేతిక, నిర్వహణ సామర్థ్యాలను నూతన భారత్ నిర్మాణంలో అందిపుచ్చుకునే వ్యవస్థ కావాలి.
- వేగవంతమైన వృద్ధి రేటు మాత్రమే కాదు, సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి (inclusive) సాకారమయ్యే సంస్థాగత ఏర్పాటు ఎంతో అవసరం.

## అభివృద్ధి మార్గం

పూర్తిగా మారిన పరిస్థితుల్లో నిర్ణయించుకున్న లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి నీతి ఆయోగ్ విభిన్నమైన, విలక్షణమైన మార్గాన్ని ఎంచుకుంది.

**మేధో సంస్థ (Think Tank):** నీతి ఆయోగ్ కేవలం విధానాలను రూపొందిస్తుంది. ఇది సలహాలు అందించే నిపుణులు కలిగిన మేధో సంస్థ. ప్రణాళిక సంఘంలా రాష్ట్రాలకు నిధులు కేటాయించే అధికారం లేదు. ఆ బాధ్యతను ఆర్థిక శాఖకు కేటాయించారు.

**జాతీయ భద్రత:** ఆర్థిక విధానాల రూపకల్పనలో మొదటిసారి దేశ భద్రతను భాగం చేసి వ్యూహాలను రచించడం.

**కింది నుంచి ప్రణాళిక (bottom up plan):**

ఇప్పటివరకు కొనసాగిన కేంద్రీకృత ప్రణాళిక స్థానంలో గ్రామాల అవసరాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యమిస్తూ వికేంద్రీకృత ప్రణాళిక తీసుకురావడం.

**సహకార, పోటీ సమాఖ్య:** విధానాల రూపకల్పన, వాటి అమల్లో కేంద్రం ఒంటెద్దు పోకడలు, పెత్తందారీతనాన్ని తగ్గించి రాష్ట్రాల అభిప్రాయాలకు, అనుభవాలకు ప్రాధాన్యమిచ్చారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీని ప్రోత్సహించేందుకు వివిధ అభివృద్ధి అంశాల ప్రగతిపై నీతి ఆయోగ్ ర్యాంకులు ప్రకటిస్తుంది. ఇది సమాఖ్య వ్యవస్థను సుస్థిరం చేస్తుంది. ఇటీవల ఆరోగ్య రంగంలో కేరళ, ఆంధ్రప్రదేశ్ మొదటి, రెండో స్థానాల్లో నిలవగా, ఉత్తర్ ప్రదేశ్ చివరి స్థానం పొందింది.

**ఉత్తమ పద్ధతులు స్వీకరించడం:** దేశంలో, విదేశాల్లో ఉత్తమ అభివృద్ధి పద్ధతులను చర్చించి, వాటిని స్వీకరించి అవసరమైన ప్రాంతాల్లో అమలుచేయడానికి కార్యాచరణ రూపొందిస్తుంది.

**విశ్వ వేదికపై గొంతుక :** అంతర్జాతీయ వివాద అంశాలకు సంబంధించి మన వాదనలను బలంగా వినిపించడానికి వివిధ సంఘాల్లో (WTO, BRICS, G-20, BIMSTEC etc.,) సభ్యత్వం కలిగి దేశ రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడే వ్యూహ రచన కావాలి.

**సాంకేతికతలో ఆధునికత:** ప్రపంచం నాలుగో పారిశ్రామిక విప్లవం వైపు వేగంగా అడుగులు వేస్తోంది. మన దేశం కూడా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ టెక్నాలజీ వంటి వాటిని అందిపుచ్చుకుని, వాటి అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రచిస్తోంది. అలాగే జాతీయ సైబర్ భద్రతా విధానానికి ప్రాధాన్యనిస్తూ డిజిటల్ ఇండియాగా మార్చడం.

**సుస్థిర, సమ్మిళిత:** వేగవంతమైన వృద్ధితో పాటు అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. భవిష్యత్తు తరాలకు పచ్చని ప్రకృతి అందించే సుస్థిర విధానాల రూపకల్పన చేయడం.

**భారతీయత:** 1951 నుంచి సోషలిస్టు విధానాన్ని, 1991 నుంచి మార్కెట్ ఆధారిత పెట్టుబడి విధానాన్ని పాటించాం. కానీ ఇక నుంచి మనదైన సొంత పంథాను రూపొందించి భారతీయత ప్రతి అంశంలో ఉట్టిపడేట్లు జాగ్రత్తలు తీసుకుంటుంది.

## లక్ష్యాలు

మారిన దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా నీతి ఆయోగ్ లక్ష్యాలను రూపొందించారు.

- రాష్ట్రాల చురుకైన పాత్రతో జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా రంగాల వారి ప్రాధాన్యతలు తెలిపే షేర్డ్ విజన్‌ను రూపొందించడం.
- బలమైన రాష్ట్రాలతోనే బలమైన దేశమని నమ్మి సహకార సమాఖ్య వ్యవస్థ కోసం కృషి చేయడం.
- గ్రామ స్థాయి నుంచి విశ్వసనీయ ప్రణాళిక యంత్రాంగాన్ని నిర్మించి పైస్థాయిలో వాటిని సమీకరించి సమష్టి ప్రణాళికలు తయారుచేయడం.
- దేశ భద్రత, ప్రయోజన అంశాలను ఆర్థిక విధానాల రూపకల్పనలో ఉండేలా చూడటం. అభివృద్ధి ఫలాలు అందని వెనుకబడిన వర్గాల లబ్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం. దీర్ఘకాల విధానాలను, వ్యూహాలను రచించడం, వాటి అమలును పర్యవేక్షించి అవసరమైతే సవరణలు చేయడం.
- సలహాలు అందించడం, సంబంధిత జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, పరిశోధన సంస్థలు, అన్ని రకాల భాగస్వాముల సహకారాన్ని ప్రోత్సహించడం.
- జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, అనుభవజ్ఞుల సంయుక్త కలయికతో విజ్ఞాన, సృజనాత్మక, ఉద్యమిత్వ సహాయ యంత్రాంగాన్ని అందించడం.
- వివిధ రంగాలు, శాఖల మధ్య సమస్యలను తగ్గించే వేదికగా పనిచేయడం.
- పాలనాపరమైన అంశాల్లో నిత్యం పరిశోధన చేస్తూ ఉత్తమ పాలనా సంప్రదాయాలను అందరికీ పంచే నిపుణుల ఘని (State Of The Art Resource Centre)గా అందుబాటులో ఉండటం.
- ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, జాతీయ అభివృద్ధి అజెండా అమలులో అవసరమైన చర్యలు తీసుకోవడం. ఇరవై ఒకటవ శతాబ్ది సవాళ్లను అధిగమించే నూతన భారత్‌ను నిర్మించడం.

# భారత జాతీయాదాయ భావనలు

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమీ**



ఒక దేశ ఆర్థికాభివృద్ధి ఆ దేశం మొత్తం ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. దేశంలోని వ్యక్తులు, సంస్థలు సంపాదించిన మొత్తం ఆదాయమే జాతీయాదాయం. ఆర్థికశాస్త్ర పరిభాషలో దేశంలో సంవత్సరంలో ఉత్పత్తి అయిన అంత్య వస్తువుల, సేవల విలువల మొత్తాన్ని జాతీయాదాయం అంటారు. మనదేశ జాతీయాదాయాన్ని మొదటగా మదింపు చేసింది.. దాదాభాయ్ నౌరోజీ.

జాతీయాదాయ అంచనాల సంఘం నిర్వచనం ప్రకారం.. నిర్ణీత కాలంలో ఉత్పత్తి చేసి ఒకసారి మాత్రమే లెక్కలోకి తీసుకున్న వస్తుసేవల సముదాయమే జాతీయాదాయం. దీన్ని సహజ వనరుల లభ్యత, ఉత్పత్తి కారకాలు- వాటి నాణ్యత, శ్రామిక శక్తి, సమర్థ వ్యవస్థాపకులు, ప్రభుత్వ విధానాలు, రాజకీయ సుస్థిరత, పటిష్ఠ ప్రణాళిక రచన అమలు, సాంకేతిక విజ్ఞాన ప్రగతి మొదలైనవి ప్రభావితం చేస్తాయి.

## జాతీయాదాయాన్ని లెక్కించేటప్పుడు పరిగణనలోకి తీసుకునే అంశాలు

- **వినియోగ వస్తుసేవల విలువ (C):** వినియోగదారులు (ప్రజలు) వినియోగించిన మొత్తం వస్తువులు, సేవల విలువ.
- **సమగ్ర దేశీయ పెట్టుబడి (I):** దేశీయంగా పెట్టిన మొత్తం మూలనిధి పెట్టుబడి విలువ.
- **ప్రభుత్వ వ్యయం (G):** ప్రభుత్వం ఉత్పత్తి చేసిన వస్తు సేవల వ్యయం విలువ.
- **విదేశాల నుంచి వచ్చిన నికర రాబడులు: (X–M):** దేశ ఎగుమతుల (X) నుంచి దిగుమతులను(M) తీసివేస్తే వచ్చే విలువ.
- **విదేశాల నుంచి వచ్చిన నికర ఆదాయ బదిలీల విలువ (R–P):** విదేశాల నుంచి వచ్చే ఆదాయం (R) నుంచి విదేశాలకు చేసే చెల్లింపులు (P) తీసివేస్తే వచ్చే విలువ.
- **పరోక్ష పన్నులు (IT):** ఏదైనా ఒక వస్తువు ధరలో ఉత్పత్తి ఖర్చుతోపాటు ఉండే పరోక్ష పన్నుల విలువ.
- **సబ్సిడీలు (S):** ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీల విలువ.
- **తరుగుదల(D):** వస్తువుల ఉత్పత్తి క్రమంలో మూలధన సామగ్రి (యంత్రాలు, భవనాలు మొదలైనవి) విలువ రోజురోజుకూ తగ్గుతుంది. ఈ తరుగుదల విలువనే user cost అంటారు.

## జాతీయ భావనలు

**1. స్థూల జాతీయోత్పత్తి (GNP):** ఒక సంవత్సరంలో ఒకదేశంలో ఉత్పత్తి చేసిన వస్తు సేవల మొత్తం విలువను స్థూల జాతీయోత్పత్తి అంటారు. ఈ భావనలో జాతీయాదాయాన్ని ఎవరు ఉత్పత్తి చేశారనేదే ముఖ్యం. ఎక్కడ ఉత్పత్తి అయిందో ప్రధానం కాదు. విదేశాల్లో సంపాదించి, స్వదేశానికి పంపిన డబ్బును కూడా జాతీయాదాయంలో కలపాలి. ఇది దేశ ఆర్థిక వృద్ధికి నిజమైన సూచిక.

- మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి = వినియోగ వస్తు సేవల విలువ (C)+ పెట్టుబడి (I) + ప్రభుత్వ వ్యయం (G) + విదేశాల నుంచి వచ్చిన నికర రాబడి (X–M) + విదేశాల నుంచి వచ్చిన నికర ఆదాయం (R– P).

  GNP at market price = $C + I + G + (X-M) + (R-P)$

- **ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి:** సాధారణంగా వస్తువుల ధరలో ఉత్పత్తి ఖర్చు, పరోక్ష పన్ను (అమ్మకపు పన్ను) కలిసి ఉంటాయి. కాబట్టి మార్కెట్‌లోని వస్తువు ధర, వస్తువు అసలు ధరను తెలపదు. అంటే అసలు ధర (కారకపు ధర)ను తెలుసుకోవాలంటే మార్కెట్ ధర నుంచి పన్ను విలువ (IT) తీసివేయాలి. అలాగే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీల వల్ల కూడా వస్తువు అసలు ధర మారుతుంది. సబ్సిడీల వల్ల మార్కెట్‌లో వస్తువు ధర తక్కువగా ఉంటుంది. దానికి సబ్సిడీల(S)ల విలువను చేర్చినపుడు అసలు ధరను మదింపు చేయవచ్చు. కాబట్టి మార్కెట్ ధరలో స్థూల జాతీయోత్పత్తికి సబ్సిడీలు కలిపి పన్నులను తీసివేస్తే ఉత్పత్తి కారకాల దృష్ట్యా స్థూల జాతీయోత్పత్తి తెలుస్తుంది.

  GNP at factor cost = $C+I+G+(X-M)+(R-P)-IT+S$

**2. స్థూల దేశీయోత్పత్తి (GDP):** దేశంలో ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన వస్తు సేవల మార్కెట్ విలువను స్థూల దేశీయోత్పత్తి అంటారు. ఇది ఎవరు ఉత్పత్తి చేశారు అనేదానికంటే ఎక్కడ ఉత్పత్తి చేశారు అనేదానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. దీనిలో విదేశాల నుంచి ఆదాయం (R–P) ఉండదు.

- మార్కెట్ ధరల్లో స్థూల దేశీయోత్పత్తి = GNP at market price – $(R-P) = C + I + G + (X-M)$
- ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా స్థూల దేశీయోత్పత్తి = GNP at factor cost – $(R-P) = C+I+G+(X-M)-IT+S$

**3. నికర జాతీయోత్పత్తి (NNP):** స్థూల జాతీయోత్పత్తి నుంచి తరుగుదలను(D) తీసివేస్తే నికర జాతీయోత్పత్తి వస్తుంది. వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పుడు మూలధన సామగ్రి తరుగుదల పొంది మూలధన ఆస్తుల విలువ తక్కువవుతుంది.

- మార్కెట్ ధరల్లో నికర జాతీయోత్పత్తి= GNP at market price – D $\Rightarrow C+I+G+(X-M)+(R-P)-D$
- ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా నికర జాతీయోత్పత్తి = GNP at factor cost –D $\Rightarrow C+I+G+(X-M)+(R-P)-IT+S-D$ దీన్నే జాతీయాదాయం అంటారు.

**4. నికర దేశీయోత్పత్తి (NDP):** స్థూల దేశీయోత్పత్తి నుంచి తరుగుదల (D)ను తీసివేయాలి.

- మార్కెట్ ధరలతో నికర దేశీయోత్పత్తి = GDP at market price – D $\Rightarrow C+I+G+(X-M)-D$
- ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర దేశీయోత్పత్తి= GDP at factor cost – D $\Rightarrow C+I+G+(X-M)-IT+S-D$.

## ఆర్థికాభివృద్ధి - సూచికలు

ఉత్పత్తిలో పెరుగుదల ఆర్థిక పెరుగుదలను ప్రతిబింబిస్తుంది. ఆర్థిక పెరుగుదల ఆర్థిక వృద్ధికి సంకేతం. ఆర్థికవృద్ధితోపాటు సామాజిక, సాంకేతిక వ్యవస్థాపూర్వక అభివృద్ధిని ఆర్థికాభివృద్ధి అంటారు. దీన్నిబట్టి ఆర్థికాభివృద్ధిలో ఆర్థికవృద్ధి ఒక భాగమని గమనించవచ్చు. ఆర్థికాభివృద్ధి కింది అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**1. తలసరి ఆదాయం:** ఒక సంవత్సర కాలంలో ఒకదేశ జాతీయాదాయాన్ని ఆ దేశ జనాభాతో భాగిస్తే వచ్చే మొత్తం తలసరి ఆదాయం.

- తలసరి ఆదాయం= జాతీయాదాయం ÷ జనాభా
- వాస్తవ తలసరి ఆదాయం = వాస్తవ జాతీయాదాయం ÷ జనాభా

తలసరి ఆదాయం ఆర్థికాభివృద్ధికి ఆదర్శనీయమైన సూచిక కాదు ఎందుకంటే జనాభాలో అతి తక్కువ మందికి ఎక్కువ ఆదాయం ఉండి, ఎక్కువ మందికి అతి తక్కువ ఆదాయం ఉండవచ్చు. కానీ, తలసరి ఆదాయం... మొత్తం ఆదాయం సగటును తెలుపుతుంది. కాబట్టి జనాభాలోని ప్రతి ఒక్కరి ఆదాయం తలసరి ఆదాయానికి సమానంగా ఉంటుందని అంచనాకు రావడం వాస్తవ విరుద్ధం.

**2. వాస్తవ జాతీయాదాయం:** ఒక ఆధార సంవత్సరంలోని ధరలతో ప్రస్తుత సంవత్సర ఉత్పత్తులను గుణించగా వచ్చేదే నిలకడ ధరల్లో జాతీయాదాయం. అదే వాస్తవ జాతీయాదాయం. దీనివల్ల ఉత్పత్తి పెరిగితేనే జాతీయాదాయం పెరిగినట్లు కచ్చితంగా తెలుస్తుంది. ఈ వాస్తవిక జాతీయాదాయం కాలక్రమేణా పెరగాలి. జనాభా పెరుగుదలను మించి ఆదాయ పెరుగుదల ఉండాలి. అప్పుడే ఇది ఆర్థికాభివృద్ధికి మంచి సూచిక అవుతుంది.

**3. దారిద్ర్య రేఖ:** పేదరికాన్ని కొలవడానికి పేదరికపు గీత (దారిద్ర్య రేఖ)ను ఉపయోగిస్తారు. ఈ గీతకు కిందనున్న వారిని పేదవారుగా, పైనున్న వారిని పేదలు కానివారుగా నిర్ణయిస్తారు. ప్రజలు కనీస అవసరాల పరిమాణాలను మొదట నిర్ధారిస్తారు. వాటి విలువను అంచనా వేసి కనీస జీవనావసర వినియోగ వ్యయాన్ని నిర్ణయిస్తారు. ఈ కనీస వ్యయస్థాయిని పేదరిక గీత (దారిద్ర్య రేఖ) అంటారు. ఈ కనీస వ్యయాన్ని కూడా చేయలేని స్థితినే పేదరికంగా పేర్కొంటారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజల సంఖ్య తగ్గితే ఆర్థికాభివృద్ధి మెరుగైనట్లుగా భావించవచ్చు.

**4. నిరుద్యోగం:** మార్కెట్ వేతనాలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఉపాధి లభించని స్థితే నిరుద్యోగం. నిరుద్యోగం తగ్గి, ఉపాధి పెరిగినప్పుడు ఆదాయం పెరుగుతుంది. ఇది ప్రజా సంక్షేమాన్ని పెంచి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది.

**5. ఆదాయ అసమానతలు:** ఆదాయంలో అసమానతలు తగ్గినప్పుడు ఆర్థికాభివృద్ధి ముందుకు సాగుతుంది.

**6. అక్షరాస్యత:** దేశంలో ఒక భాషను చదవడం, రాయగలగే జ్ఞానం ఉన్న ప్రజల సంఖ్యను అక్షరాస్యత అంటారు. జనాభాలో ఏడేళ్లు పూర్తిచేసుకున్న వారి సంఖ్యతో అక్షరాస్యుల సంఖ్యను భాగించి అక్షరాస్యత రేటును కనుగొంటారు. ముఖ్యంగా స్త్రీల అక్షరాస్యతలో పెరుగుదల ఆర్థికాభివృద్ధికి మంచి సూచిక.

**7. నగరీకరణ:** అధికసంఖ్యలో పట్టణాల పెరుగుదలను పట్టణీకరణ లేదా నగరీకరణ అంటారు. పట్టణాల పెరుగుదల.. పట్టణాల్లో నివసించేవారి సంఖ్య పెరుగుతున్నట్లుగా తెలుపుతుంది. ఇది ఆధునికతను సూచిస్తుంది.

**8. జనన రేటు:** తక్కువ జనన రేటు అభివృద్ధికి ముఖ్య సూచిక. ఇది జనాభా పెరుగుదలను అరికడుతుంది. దేశంలో ప్రతి వెయ్యిమంది జనాభాకి పుట్టిన పిల్లలను పరిగణించడం ద్వారా జనన రేటును నిర్ధారిస్తారు.

**9. మరణ రేటు:** తక్కువ మరణ రేటు కూడా అభివృద్ధికి సూచికమే. మంచి ఆరోగ్యం మరణ రేటును తగ్గిస్తుంది.

**10. శిశు మరణ రేటు:** పుట్టిన ప్రతి వెయ్యిమంది పిల్లల్లో ఏడాది వయసులోపు పిల్లల మరణాలను గణించి శిశుమరణాల రేటును వెల్లడిస్తారు. ఆర్థికాభివృద్ధికి మాతా శిశువుల ఆరోగ్యం ముఖ్యం.

- బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు



రాయల రాధాకృష్ణ

## సుస్థిర అభివృద్ధి భావన

పర్యావరణ విధ్వంసం లేకుండా జరిగే ఆర్థికాభివృద్ధిని సుస్థిర అభివృద్ధి అంటారు. అంటే వర్తమానంలో అవసరాలను తీర్చుకుంటూ భావితరాల అవసరాలు సమకూర్చుకోవడంలో రాజీలేని అభివృద్ధిని సుస్థిర అభివృద్ధి అంటారు. మానవాళి సంక్షేమానికి ఆర్థిక వృద్ధి ఒక్కటే సరిపోదు. వనరుల వినియోగం, పునఃకల్పనల మధ్య సమతౌల్యత ఏర్పరచి అభివృద్ధి ప్రక్రియను కొనసాగిస్తే సుస్థిర వృద్ధి సాధ్యపడుతుంది. కాబట్టి ప్రస్తుత కాలంలో అభివృద్ధి వ్యూహాలు సుస్థిర అభివృద్ధి సాధించడంపై దృష్టి సారిస్తున్నాయి. సుస్థిర రూపంలో ఉన్న అభివృద్ధి నిరాటకంగా కొనసాగుతుంది.

- ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్ 'Our common future' అనే సెమినార్ రిపోర్టులో ఈ పదాన్ని తొలిసారిగా వాడారు.
- సుస్థిర అభివృద్ధికి మొదటి నిర్వచనం ఇచ్చిన వారు - బ్రిట్‌లాండ్ కమిషన్
- సుస్థిర అభివృద్ధిని నిలకడ గల వృద్ధి, పోషించగల వృద్ధి, కొనసాగించగల అభివృద్ధి, నిరంతర స్థిర వృద్ధి అని కూడా పిలుస్తారు.
- డాలీ 1990లో సుస్థిర అభివృద్ధికి మూడు నియమాలు తెలియజేశాడు. అవి..

1. పునరుద్ధరించగల వనరులను వాటి ఉత్పత్తికి మించి ఉపయోగించరాదు.
2. పునరుద్ధరించడానికి వీలులేని వనరులు ప్రత్యామ్నాయ వనరులు లభించే రేటు కంటే ఎక్కువ రేటుతో ఉపయోగించకూడదు.
3. పర్యావరణ విలీనం చేసుకోగలిగిన సామర్థ్యం కంటే ఎక్కువ పరిమాణంలో కాలుష్య పదార్థాలను పర్యావరణంలోకి విసర్జించరాదు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు-ఐక్య రాజ్య సమితి

భవిష్యత్ తరాల వారికి ఎలాంటి నష్టం కలగకుండా ఉండాలంటే కింది లక్ష్యాలు ఉండాలని యుఎన్‌ఒ ప్రకటించింది.

- ఐక్యరాజ్య సమితి 2016 నుంచి 2030 వరకు సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా 17 లక్ష్యాలు సాధించాలని న్యూయార్క్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ స్థానంలో నూతన సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17 లక్ష్యాలను 2015 సెప్టెంబర్ 25న విడుదల చేశారు. అవి..

1. పేదరికాన్ని నిర్మూలించడం
2. ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి, పోషకత్వాన్ని మెరుగుపర్చడం
3. ప్రజలందరికీ ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించడం
4. అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర శక్తి వనరులు అందించడం
5. లింగ సమానత్వం సాధించి మహిళా సాధి కారతను పెంపొందించడం
6. అందరికీ తాగునీటి వసతిని కల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం
7. భవిష్యత్‌కాల విద్యను అందిస్తూ నాణ్యతను పెంచడం
8. దేశం లోపల, వెలుపల అంతరాలను తగ్గించడం
9. మౌళిక సదుపాయాలు కల్పిస్తూ పారిశ్రామికీకరణకు తోడ్పడటం
10. ఉత్పత్తిని పెంచుతూ సుస్థిర వినియోగానికి తోడ్పడటం
11. సమ్మిళిత, సురక్షిత నగరాల అభివృద్ధికి తోడ్పడటం
12. సంపూర్ణ ఉద్యోగిత కల్పిస్తూ సుస్థిర అభివృద్ధిని సాధించడం
13. సముద్ర జలవనరులను పరిరక్షించడం
14. శాంతియుత, సమ్మిళిత సమాజాన్ని ప్రోత్సహించడం
15. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ జీవవైవిద్యాన్ని కాపాడటం
16. అడవులను సంరక్షిస్తూ ఎడారీకరణను నిరోధించడం
17. సుస్థిర అభివృద్ధిలో భాగంగా సార్వత్రిక భాగస్వామాన్ని పెంపొందిచడం.

## సుస్థిర అభివృద్ధి కొలమానానికి సూచికలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఆచార్య భరత్‌వాల్ సుస్థిర అభివృద్ధి సూచికలను కింది విధంగా ప్రతిపాదించారు. అవి...

> ఐక్యరాజ్య సమితి 2016 నుంచి 2030 వరకు సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా 17 లక్ష్యాలు సాధించాలని న్యూయార్క్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ స్థానంలో నూతన సుస్థిర అభివృద్ధికి సంబంధించిన 17 లక్ష్యాలను 2015 సెప్టెంబర్ 25న విడుదల చేశారు.

1. జీడీపీ రేటులో పెరుగుదల
2. జనాభా స్థిరత్వం
3. మానవాభివృద్ధి సూచిక
4. శక్తి సాంద్రత
5. పరిశుద్ధమైన గాలి సూచిక
6. పునఃసృష్టి శక్తి శాతం
7. వస్తు సాంద్రత
8. నీటి వనరుల ఉపయోగం
9. భూసార క్షీణత
10. అటవీ విస్తీర్ణం
11. రవాణా సాంద్రత
12. వస్తువుల రీసైక్లింగ్ విధానం

పై సూచికల ఆధారంగా సుస్థిర అభివృద్ధి బలం, బలహీనతలు తెలుసుకోవచ్చు అని ఆచార్య భరత్‌వాల్ అభిప్రాయపడ్డారు.

### ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (OECD)

ఒఇసిడి సుస్థిర అభివృద్ధి కొలమానాలను కింది విధంగా ప్రతిపాదించింది.

1. శక్తి వనరుల వినియోగం
2. జీవ వైవిధ్యం
3. నీటి వనరుల సాంద్రత
4. వాయు నాణ్యత
5. ఉత్పత్తి చేసిన ఆస్తులు
6. మానవ మూలధనం
7. విద్యపై పెట్టుబడి
8. సుస్థిర వినియోగం
9. ఆదాయ పంపిణీ
10. ఆరోగ్యం
11. ఉపాధి అవకాశాలు
12. విద్య నమోదు నిష్పత్తి
13. పట్టణ వాయు నాణ్యత
14. కరెంట్ అకౌంట్ బ్యాలెన్స్
15. నికర మూలధన రాశి పరిమాణం

### సుస్థిర అభివృద్ధిలో భాగంగా వాతావరణ మార్పులపై జరిగిన సమావేశాలు

**1. రియోడి-జెనిరో(బ్రెజిల్) సమావేశం**

- ఈ సమావేశం 1992లో జరిగింది
- వాతావరణ మార్పులపై జరిగిన తొలి సమావేశం
- ఈ సమావేశంలో 160 దేశాలు సంతకం చేశాయి

**2. బాలి(ఇండోనేషియా) సమావేశం**

- ఈ సమావేశం 2007లో జరిగింది

**గ్రూప్స్ ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమీ**

- క్యోటో ప్రోటోకాల్ ముగిసిన అనంతరం రూపొందించాల్సిన లక్ష్యాల గురించి చర్చించారు.
- 162 దేశాలు సంతకాలు చేశాయి.

**3. కోపన్ హెగెన్(డెన్మార్క్) సమావేశం**

- ఈ సమావేశం 2009లో జరిగింది
- గ్లోబల్ వార్మింగ్‌కు కారణమైన ఉష్ణోగ్రత పెరుగుదలను తగ్గించే చర్యలపై చర్చించారు.
- 192 దేశాలు సంతకం చేశాయి.

**4. డర్బన్(దక్షిణాఫ్రికా)**

- ఈ సమావేశం 2011లో జరిగింది
- క్యోటో ప్రోటోకాల్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించారు.
- 95 దేశాలు పాల్గొన్నాయి

**5. పారిస్ సదస్సు**

- ప్రపంచ వాతావరణ మార్పుపై 2015 నవంబర్ 30 నుంచి డిసెంబర్ 31 వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ సదస్సు జరిగింది.
- ఇది వాతావరణ మార్పులపై యుఎన్‌ఒ ముసాయిదా సదస్సు. 'Change' అనే సంస్థ ఆధ్వర్యంలో జరిగింది.
- ఈ సదస్సును Conference of parties(cop-21) అని పిలుస్తారు. వాతావరణ మార్పులపై జరిగిన 21వ సదస్సు ఇది. ఈ ముసాయిదాపై 195 దేశాలు సంతకాలు చేశాయి. ఈ సదస్సుకు భారత్ తరపున ప్రకాశ్ జవదేకర్ హాజరయ్యారు.

## ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకొన్న చర్యలు

- 1972లో పర్యావరణ హక్కుల పరిరక్షణ మీద యుఎన్‌ఒ ఆధ్వర్యంలో స్టాక్ హోంలో మొదటి సదస్సు జరిగింది.
- 1997లో ధరిత్రీ సదస్సు న్యూయార్క్‌లో యుఎన్‌ఒ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో 170 దేశాలు పాల్గొన్నాయి.
- 1997లో జపాన్‌లోని క్యోటో నగరంలో యుఎన్‌ఒ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ఒప్పందం కుదిరింది. దీనినే క్యోటో ప్రోటోకాల్ ఒప్పందం అంటారు. ఈ ఒప్పందంపై 192 దేశాలు సంతకాలు చేశాయి. కానీ, అమెరికా చేయలేదు.
- 2001లో మొరాకోలోని మారికేస్ నగరంలో క్యోటో ప్రోటోకాల్‌కు చట్టబద్ధత కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. దీనిపై 179 దేశాలు సంతకాలు చేశాయి.
- 2002 ఆగస్టు 26న దక్షిణాఫ్రికాలో జోహెన్స్ బర్గ్‌లో ధరిత్రీ సదస్సు నిర్వహించారు.
- 2007లో ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గ్లోబల్ వార్మింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడానికి 'ఎర్త్ అవర్'ను ప్రారంభించారు.
- 2009 డిసెంబర్ 7 నుంచి 18 వరకు పర్యావరణ పరిరక్షణ కోసం డెన్మార్క్‌లోని కోపెన్ హెగెన్‌లో సమావేశం జరిగింది.
- 2010 డిసెంబర్‌లో మెక్సికోలోని కాన్‌కూన్‌లో యుఎన్‌ఒ వాతావరణ సదస్సు జరిగింది.
- 2015 నవంబర్ 30 నుంచి డిసెంబర్ 11 వరకు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రపంచ వాతావరణ సదస్సు నిర్వహించారు. భూతాపాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

### సుస్థిర అభివృద్ధి వల్ల కలిగే ప్రయోజనాలు

- పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు.
- ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంచవచ్చు.
- నిరంతర వృద్ధిని సాధించవచ్చు.
- భవిష్యత్ తరాల వారికి మేలు చేయవచ్చు.
- సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాల మధ్య సమతౌల్యత సాధించవచ్చు.
- జీవ వైవిద్యాన్ని కాపాడుకోవచ్చు.
- ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించవచ్చు.
- సంపూర్ణ ఉద్యోగిత కల్పించవచ్చు.
- జాతీయ, తలసరి ఆదాయ వృద్ధి రేట్లు పెంచవచ్చు.
- వనరులను కాపాడుకోవచ్చు.

## ఇండస్ట్రియల్ అండ్ గ్లోబల్ డెవలప్‌మెంట్ రిపోర్ట్

ఈ నివేదికలో పర్యావరణ పరిరక్షణ ద్వారా సుస్థిరత అభివృద్ధి సాధించాలంటే 4 'R' లకు ప్రాధాన్యం ఇచ్చారు.

1. **Reduce:** వనరుల వాడకాన్ని తగ్గించడం
2. **Recover:** వ్యర్థాల నుంచి సాధ్యమైనంత వరకు ప్రయోజనం రాబట్టడం
3. **Recycle:** వ్యర్థాలను తిరిగి ఉపయోగించడం
4. **Re use:** సాధ్యమైనన్ని సార్లు వ్యర్థాలను ఉపయోగించడం

## సుస్థిర అభివృద్ధి- భారతదేశం

- ఇండియాలో సుస్థిర అభివృద్ధికి సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి చర్యలు తీసుకొన్నారు.
- కాలుష్య నియంత్రణ కోసం ప్రత్యేకంగా 1974లో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌ను ఏర్పాటు చేశారు.
- 1982లో ఎన్విరాన్‌మెంటల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ప్రారంభించారు.
- 1986లో ఇండియాలో పర్యావరణ పరిరక్షణ చట్టం చేశారు.
- 1991లో భారతదేశంలో తీర ప్రాంత పరిరక్షణ కోసం కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌ను ఏర్పాటు చేశారు.
- 2006లో జాతీయ పర్యావరణ విధానాన్ని ప్రవేశపెట్టారు.
- 12వ ప్రణాళికలో వాతావరణంలో ఉద్గారాలను ప్రస్తుతం ఉన్న రేటులో 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.
- 12వ ప్రణాళికలో పునరుత్పత్తి అయ్యే ఇంధన వనరుల సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.



# నిత్యనూతనంగా మానవాభివృద్ధి!

**అభివృద్ధి అంటే ఆర్థికంగా ఎదగడం ఒక్కటే కాదు. ఆరోగ్యం, విద్య, లింగ సమానత్వం తదితరాల్లో కూడా వృద్ధిని సాధించడం. అందుకే ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని యూఎన్‌డీపీ ఏటా మానవాభివృద్ధి సూచీని రూపొందిస్తోంది. ఇది ఆధునిక దేశాల ప్రగతికి కొలమానంగా మారింది. ఈ సూచిక పరిగణలోనికి తీసుకునే అంశాలపై అభ్యర్థులు తగిన అవగాహన పెంపొందించుకోవాలి.**

## మానవాభివృద్ధి సూచీ

ప్రపంచంలో అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ప్రగతికి కొలమానంగా 1990 నుంచి మానవాభివృద్ధి సూచీ (Human Development Index)ని ఉపయోగిస్తున్నాయి. కాలానుగుణంగా సూచిక అంశాలు, లెక్కింపు విధానంలో మార్పులు చెందుతూ ఇది నిత్య జీవన కొలమానంగా కొనసాగుతోంది. ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యూఎన్‌డీపీ (United Nations Development Programme) 1990 నుంచి ఏటా ఈ సూచికను మానవాభివృద్ధి నివేదికలో తెలుపుతుంది. మానవ శ్రేయస్సును పెంచే అవకాశాలను విస్తృతం చేసే ప్రక్రియనే మానవాభివృద్ధి అంటారు. నిత్య జీవితంలో మనిషి తన ఎదుగుదల కోసం అనేక అంశాలను సేకరిస్తాడు. మానవాభివృద్ధికి తోడ్పడే అనేక అంశాల్లో ఆదాయం ఒకటి అని తీర్మానించారు. ఆర్థికాభివృద్ధి అంతిమంగా మానవాభివృద్ధికి తోడ్పడాలని దేశాల లక్ష్యాల్లో మార్పులు తీసుకొచ్చారు.




రచయిత

డి. రామానుజులు

అసిస్టెంట్ ప్రొఫెసర్, IEA సభ్యులు


### లింగ అభివృద్ధి సూచిక (GDI - 1995)

మానవాభివృద్ధి సూచికను స్త్రీలకు ప్రత్యేకంగా వర్తింపజేసి అందులోని మూడు అంశాల్లో సాధారణ అభివృద్ధితో పాటు స్త్రీ - పురుషుల మధ్య పంపిణీలో అసమానతలను గుర్తిస్తుంది. హెచ్‌డీఐ, జీడీఐ మధ్య తేడా స్త్రీల వెనుకబాటుతనాన్ని తెలియజేస్తుంది.

### లింగ సాధికారిక సూచిక (1995)

ఈ సూచిక ద్వారా మూడు అంశాల ఆధారంగా స్త్రీల సాధికారతను కొలవవచ్చు.

1) జాతీయ పార్లమెంట్‌లో మహిళలు పొందిన సీట్లు
2) ఆర్థిక నిర్ణయ స్థానాల్లో మహిళల శాతం
3) ఆదాయంలో స్త్రీల వాటా

★ వీటిపై కూడా అనేక విమర్శలు వచ్చాయి. సాంకేతిక అంశాలు ఎక్కువగా ఉండటం వల్ల దీన్ని అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సరైన గణాంకాలు అందుబాటులో లేవు. వివిధ దేశాలతో పోల్చుకోవడం సముచితంగా లేదు.

★ అభివృద్ధి చెందిన సమాజాలకు మాత్రమే వర్తిస్తాయి.

★ స్థానిక, గ్రామీణ స్థాయి, అసంఘటిత రంగంలోని స్త్రీల ప్రాధాన్యత, పాత్రను గుర్తించడం లేదు.



### మానవ పేదరిక సూచిక (1997)

1997లో విడుదల చేసిన మానవాభివృద్ధి నివేదికలో సరికొత్త కొలమానంగా మానవ పేదరిక సూచిక (Human Poverty Index)ను ప్రవేశపెట్టారు. మానవ జీవన ప్రమాణాన్ని తెలపడంలో మానవాభివృద్ధి సూచికకు సహాయకారిగా ఉంటూ జీవనకాలం, విద్య, జీవన ప్రమాణాల్లో వెనుకబాటుతనాన్ని తెలియజేస్తుంది. అభివృద్ధి చెందుతున్న, చెందిన దేశాలకు వేర్వేరుగా లెక్కించి సామాజిక బహిర్గతను బయటపెడుతుంది.

### సూచికలో మార్పులు

రెండు దశాబ్దాల తర్వాత లోపాలను సవరించుకొని 2010 నుంచి కొన్ని మార్పులతో మానవాభివృద్ధి సూచికను గణిస్తున్నారు.

1) సుదీర్ఘమైన ఆరోగ్య జీవన కాలం లెక్కింపులో మార్పు చేయలేదు.
2) విజ్ఞాన సూచిక కోసం రెండు కొత్త అంశాలను ఎంచుకున్నారు.
   i) 25 ఏళ్లు, ఆపైన వయసు గలవారు చదువుకున్న సగటు సంవత్సరాలు. (Mean Years of Schooling Index – MYSI),

$$MYSI = \frac{MYS}{15}$$

   గరిష్ఠంగా ఒక వ్యక్తి 15 సంవత్సరాలు నియత విద్యను పొందుతాడని అంచనా.

   ii) పాఠశాలలో 18 ఏళ్ల లోపు పిల్లలు కొనసాగే అంచనా సంవత్సరాలు (Expected Years of Schooling Index - EYSI)

$$EYSI = \frac{EYS}{18}$$

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**ఇండియన్ ఎకానమి**

చాలా దేశాల్లో మాస్టర్ డిగ్రీని 18 ఏళ్లకే పొందుతారు.

$$\text{సంయుక్తంగా విజ్ఞాన సూచిక} = \frac{MYSI + EYSI}{2}$$

3) ఒక దేశానికి విదేశాల్లో ఉన్న తమ పౌరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని కలుపుతూ GDP per capita బదులు GNP per capita ఉపయోగించారు. వాటి కనీస, గరిష్ఠ విలువల్లో మార్పులు తీసుకొచ్చారు.

ఈ మూడింటి సాధారణ సగటు బదులు గుణాత్మక సగటు (geometric mean)ను వాడుతున్నారు.

### అసమానతల సర్దుబాటుతో హెచ్‌డీఐ

యూఎన్‌డీపీ 2010లో ఈ సూచికను ప్రవేశపెట్టింది. మానవాభివృద్ధి సూచిక దాగి ఉన్న మానవాభివృద్ధిని తెలియజేస్తుంది. అసమానతల సర్దుబాటుతో మానవాభివృద్ధి సూచిక (Inequality adjusted Human Development Index - IHDI) అసమానతలు లేకుండా వాస్తవంగా సాధించిన అభివృద్ధిని తెలుపుతుంది. ఆరోగ్యం, విజ్ఞానం, ఆదాయాల్లో అసమానతల వల్ల మానవాభివృద్ధికి వాటిల్లిన నష్టాన్ని గుర్తిస్తుంది.

### లింగ అసమానతల సూచిక

లింగ అభివృద్ధి సూచిక, లింగ సాధికారిక సూచిక (1995)లోని లోపాలను సవరించి 2010లో వాటి స్థానంలో లింగ అసమానతల సూచికను (Gender Inequality Index – GII) ప్రవేశపెట్టారు. దీన్ని మూడు ప్రధాన అంశాల విలువల ఆధారంగా లెక్కిస్తారు.

1) **పునరుత్పాదక ఆరోగ్యం (Reproductive health):** దీనిలో మాతా మరణాల నిష్పత్తి (Maternal Mortality Ratio - MMR), వయోజనుల సంతానోత్పత్తి రేటు (Adolescent Fertility Rate - AFR) అనే రెండు అంశాలు ఉంటాయి.
2) **సాధికారత (Empowerment):** దీనిలో పార్లమెంట్ సీట్లలో వాటా, ఉన్నత విద్యలో అవకాశాలకు సంబంధించిన అంశాలు ఉంటాయి.
3) **కార్మిక మార్కెట్‌లో భాగస్వామ్యం (Labour market participation)**

ఈ మూడు అంశాల్లో వెనుకబాటుతనం వల్ల మానవాభివృద్ధికి జరిగిన నష్టాన్ని తెలుసుకోవచ్చు.

#### ప్రస్తుత మూడు అంశాలు

1) సుదీర్ఘమైన ఆరోగ్య జీవనకాలం సూచిక (LEI)
2) విజ్ఞాన సూచిక (చదువుకునే అంచనా సంవత్సరాలు + చదువులో పిల్లలు కొనసాగే సగటు సంవత్సరాలు) (EI)
3) GNP per capita (ppp US $) (Income Index - II)

| సూచిక అంశం | కనీస విలువ | గరిష్ఠ విలువ |
|---|---|---|
| జీవితకాలం | 20 | 85 |
| అంచనా పాఠశాల సంవత్సరాలు | 0 | 100 |
| పాఠశాలలో పిల్లలు కొనసాగే సగటు సంవత్సరాలు | 0 | 100 |
| GNP per capital (ppp US $) | 100 | 75,000 |

$$HDI = 3\sqrt{LEI + EI + II}$$

### బహుళ అంశాల పేదరిక సూచిక

ఈ సూచికను 2010లో మానవ పేదరిక సూచిక స్థానంలో ప్రవేశపెట్టారు. పేదరికాన్ని కేవలం ఆదాయం ఆధారంగా కాకుండా ఒక వ్యక్తి ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలకు చెందిన పది అంశాల ఆధారంగా లెక్కిస్తారు. అయితే అన్ని అంశాలకు చెందిన గణాంకాలు లభ్యం కాకపోవడంతో 100 దేశాల్లో మాత్రమే బహుళ అంశాల పేదరిక సూచిక (Multidimensional Poverty Index)ను లెక్కిస్తున్నారు. అనేక మార్పులు జరుగుతున్నప్పటికీ కొన్ని అధ్యయనాలు మానవాభివృద్ధి సూచికను విమర్శిస్తూనే ఉన్నాయి.

## మానవాభివృద్ధి సూచిక - రూపకల్పన

పాకిస్థాన్‌కు చెందినఆర్థికవేత్త మహబూబ్-ఉల్-హక్ సూచన మేరకు మానవాభివృద్ధికి ప్రధానమైన మూడు అంశాలను పరిగణనలోకి తీసుకొని 1990లో మొదటిసారి 130 దేశాల గణాంకాల సహాయంతో ర్యాంకులను ప్రకటించారు. ఇది 2018 నాటికి 189 దేశాలకు విస్తరించింది. ప్రస్తుతం నార్వే ప్రథమ స్థానంలో ఉండగా భారత్ 130వ స్థానంలో ఉంది.

1) సుదీర్ఘ ఆరోగ్య జీవనకాల సూచీ (Life expectancy index)
2) విద్యా సూచిక (Education index) (వయోజన అక్షరాస్యత 2/3 + స్థూల నమోదు నిష్పత్తి 1/3)
3) GDP per capita (ppp US $) తో కొలిచే జీవన ప్రమాణ సూచిక (Standard of living index). ప్రతి అంశంలోని కనీస, గరిష్ఠ విలువల ఆధారంగా సూచిక విలువను నిర్ణయిస్తారు.

| సూచిక అంశం | కనీస విలువ | గరిష్ఠ విలువ |
|---|---|---|
| జీవితకాలం | 25 | 85 |
| వయోజన విద్య | 0 | 100 |
| స్థూల నమోదు నిష్పత్తి | 0 | 100 |
| GDP per capita (ppp US $) | 100 | 40,000 |

ఈ విలువలను కింది సూత్రంలో ఉపయోగించి సూచిక విలువను లెక్క కడతారు.

$$\text{అంశం సూచిక} = \frac{\text{వాస్తవ విలువ} - \text{కనీస విలువ}}{\text{గరిష్ఠ విలువ} - \text{కనీస విలువ}}$$

ప్రతి అంశం విలువను 0 నుంచి 1 మధ్య తెలుపుతారు.

$$\text{మానవాభివృద్ధి సూచిక} = \frac{\text{జీవనకాల సూచిక} + \text{విద్యా సూచిక} + \text{జీవన ప్రమాణ సూచిక}}{3}$$

మానవాభివృద్ధి సూచిక పైమూడు అంశాల సూచికల విలువల సాధారణ సగటు. ఈ సూచిక అనేక విమర్శలను ఎదుర్కొంది.

### విమర్శలు

★ మానవాభివృద్ధి అనేది విశాలమైన భావన. కేవలం మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవడం సంకుచిత కొలమానం అవుతుంది. వీటి గణాంకాలు వెనుకబడిన దేశాల్లో విశ్వసనీయంగా ఉండవు.

★ విద్యా, ఆరోగ్యం, ఆదాయం మూడింటికీ సమ ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఏ రెండింటిలో మార్పులకైనా ఒకే విలువను పరిగణిస్తున్నారు. దీంతో విజ్ఞానం పెరగకపోయినా ఆదాయం పెరుగుదలతో అభివృద్ధి చెందినట్లు ఈ సూచీ తెలుపుతుంది.

★ తలసరి ఆదాయాలు పెరిగినా అవి కొంత మంది ధనవంతులవే కావచ్చు. ఆదాయ అసమానతలను తెలియజేయలేదు.

★ విజ్ఞానం, ఆరోగ్యం నాణ్యత గురించి పేర్కొనలేదు. ఇవి తలసరి ఆదాయంతో పటిష్ఠ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. వీటినే పరిగణనలోకి తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండదు. బహుళ విభిన్న అంశాలు ఉంటే మంచిదని కొంత మంది అభిప్రాయం.

★ సమగ్ర మానవాభివృద్ధికి అవసరమైన శాంతి, స్వేచ్ఛ, పారదర్శకమైన పాలన, పర్యావరణ పరిరక్షణ గురించి చర్చించలేదు. దేశ ప్రగతిలో సాంకేతిక పరిజ్ఞానం పాత్రను మానవాభివృద్ధి సూచీ విస్మరించింది. ఈ విమర్శలను తగ్గించుకోవడానికి మానవాభివృద్ధి సూచిక నిర్మాతలు ఎప్పటికప్పుడు లెక్కించే అంశాలు, విధానాల్లో మార్పులు తీసుకొస్తున్నారు.

# లెక్కింపు శాస్త్రీయంగా.. సమగ్రంగా!

**ఒక దేశ అభివృద్ధి ఆ దేశ జాతీయాదాయ వృద్ధి రేటుపై ఆధారపడి ఉంటుంది. జాతీయాదాయ భావన, నిర్ణయించే అంశాలు, దాన్ని కొలిచే విధానం మొదలైనవాటి గురించి పోటీ పరీక్షార్థులకు అవగాహన అవసరం.**

## జాతీయాదాయ వృద్ధి రేటు

ఒక దేశ అభివృద్ధి గురించి రాజకీయ వర్గాల్లో చర్చ జరిగినప్పుడు అందరి దృష్టి ఒకే అంశంపై ఉంటుంది. అదే ఆ దేశ జాతీయాదాయ వృద్ధిరేటు. దీని గురించి అవగాహన ఉంటే ఆర్థికాభివృద్ధిలోని ఎత్తుపల్లాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు.

ఒక దేశ ప్రగతిని ఆ దేశ స్థూల జాతీయాదాయం ద్వారా తెలుసుకోవచ్చు. ఒక సంవత్సర కాలంలో ఉత్పత్తయిన అంతిమ వస్తుసేవల మార్కెట్ విలువల మొత్తాన్ని స్థూల జాతీయాదాయం (Gross National Income) అంటారు. దేశ సరిహద్దు లోపల ఒక ఏడాదిలో ఉత్పత్తయ్యే వస్తుసేవల మార్కెట్ విలువల మొత్తాన్ని స్థూల దేశీయ ఆదాయం (Gross Domestic Income) అంటారు. ఎక్కువ దేశాలు జీడీపీని దేశ అభివృద్ధికి కొలమానంగా ఉపయోగిస్తున్నాయి.




రచయిత

డి. రామానుజులు

అసిస్టెంట్ ప్రొఫెసర్


GNP = GDP + విదేశీ ఆదాయం

అంటే ఒక ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తయిన మొత్తం వస్తుసేవల విలువల నుంచి మాధ్యమిక వస్తువుల విలువను తీసివేయగా మిగిలిన అంతిమ వస్తుసేవల విలువలను కూడితే జాతీయాదాయం వస్తుంది. మాధ్యమిక వస్తువుల విలువ కూడా అంతిమ వస్తువు విలువలో కలిసి ఉంటుంది. కాబట్టి మాధ్యమిక వస్తువుల విలువ తీసివేయకపోతే జాతీయాదాయం అధికంగా, అవాస్తవంగా లెక్కించబడుతుంది.

**ఉదా:** సెల్‌ఫోన్ తయారీలో దాని విడిభాగాలు మాధ్యమిక వస్తువులు అవుతాయి. వాటన్నింటి విలువలు కలిసి సెల్‌ఫోన్ విలువ అవుతుంది. కాబట్టి విడిభాగాల విలువలు విడిగా లెక్కించనవసరం లేదు.

### లభించే మార్గాలు

ఒక దేశానికి జాతీయాదాయం ప్రధానంగా నాలుగు మార్గాల ద్వారా లభిస్తుంది.

ప్రజలు ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో ప్రవేశించి కింది విధులు నిర్వర్తించడం ద్వారా జాతీయాదాయం లభిస్తుంది.

**ప్రజల వినియోగం** (Consumption): కుటుంబాలు తమ అవసరాలు తీర్చుకోవడానికి అనేక రకాల వస్తుసేవలపై వ్యయం చేస్తుంటారు. అలా ఖర్చు చేసే ప్రతి రూపాయి అమ్మకందారుడికి ఆదాయం అవుతుంది. ఆ ఆదాయం మరో కొత్త వస్తుసేవలకు డిమాండ్‌ను సృష్టిస్తుంది. అలా ఆర్థిక వ్యవస్థలో ఆదాయం చక్రంలా ఒకరి నుంచి మరొకరికి ప్రయాణించి జాతీయాదాయాన్ని పెంచుతుంది.

**పెట్టుబడి వ్యయం** (Investment): వ్యాపార సంస్థలు ప్రజల డిమాండ్ ఆధారంగా వస్తువులను తయారుచేసి సప్లయ్ చేయడానికి పెట్టుబడులు పెడతాయి. ఇది కొత్త ఉద్యోగాలను కల్పిస్తుంది. వారి జీతాలు పెరిగి, కొనుగోలు శక్తిని పెంచుతుంది. యజమానుల లాభాలు పెరిగితే మూలధన సంచయనం జరిగి కొత్త సంస్థలు, వస్తువులు, ఉద్యోగాల ద్వారా జాతీయాదాయం పెరుగుతుంది.

**ప్రభుత్వ వ్యయం** (Government expenditure): ఇది మరో ప్రధాన సూత్రధారి. ప్రజల అవసరాలు, అవస్థాపన సౌకర్యాలు కల్పించడానికి, శాంతిభద్రతల కోసం ప్రభుత్వం ఏటా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఈ వ్యయం ప్రజల ఉపాధిని, ఆదాయాలను, కొనుగోలుశక్తిని, జీవన ప్రమాణాలను పెంచుతుంది. సంస్థలకు అనుకూల పెట్టుబడి వాతావరణాన్ని కల్పిస్తుంది.

**విదేశీ ఆర్థిక వ్యవహారాలు** (Foreign economic transactions): ఒక దేశం వివిధ ప్రపంచ దేశాలతో వస్తుసేవల వ్యాపారం చేస్తుంది. దాంతో పెట్టుబడులు వివిధ దేశాల మధ్య ప్రవహిస్తాయి. దీనివల్ల ఇతర దేశాలకు చెల్లింపులు జరిగి వాటి నుంచి ఆదాయాలు వస్తాయి. చెల్లింపుల కంటే ఆదాయాలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆదాయానికి కలుపుతాం. తక్కువగా ఉంటే దేశ ఆదాయం నుంచి తీసివేస్తాం.

ప్రస్తుతం ప్రపంచీకరణ కాలంలో మన దేశంతో పాటు అనేక దేశాలు అంతర్జాతీయ వ్యాపారంలో భాగమయ్యాయి. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల పనితీరు ప్రభావం మన ఆదాయవృద్ధిపై పడుతుంది.




**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమి**

GNP = C + I + G + (X – M) + (R – P)

C = వినియోగం, I = పెట్టుబడులు,

G = ప్రభుత్వ వ్యయం

X – M = విదేశీ వ్యాపార శేషం,

R – P = విదేశీ చెల్లింపుల శేషం

### లెక్కింపు

జాతీయాదాయం లెక్కింపు పద్ధతి వీలైనంత సమగ్రంగా, శాస్త్రీయంగా ఉంటే ఒక దేశ అభివృద్ధి తాలూకు దశదిశలను సులభంగా అంచనా వేయవచ్చు.

జాతీయాదాయం విలువ రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

1) వస్తు సేవల పరిమాణంలో మార్పు

2) వాటి ధరల్లో మార్పు

ఈ రెండింటలో కలిసి లేదా ఏ ఒక్కదానిలోనైనా మార్పు వచ్చినప్పుడు జాతీయాదాయం విలువ మారుతుంది. వస్తుసేవల పరిమాణం పెరగడమే నిజమైన అభివృద్ధి. అయితే ఒక్కోసారి వస్తుసేవల సంఖ్య పెరగకుండానే కేవలం వాటి ధరలు పెరగడం వల్ల జాతీయాదాయం పెరిగినట్లుగా కనిపిస్తుంది. కానీ అది వాంఛనీయ అభివృద్ధి కాదు.

మన దేశంలో జీడీపీ డిఫ్లేటర్‌ను కేంద్ర గణాంక, కార్యక్రమ అమలు శాఖ నిర్ణయిస్తుంది. జీడీపీని త్రైమాసికానికి ఒకసారి చొప్పున ప్రతి ఏడాది కేంద్ర గణాంక సంస్థ లెక్కిస్తుంది. మన దేశంలో గత 7 త్రైమాసికాలుగా జీడీపీ వృద్ధిరేటు క్షీణిస్తూ వస్తుంది. ఇటీవల సవరించిన అంచనాల ప్రకారం 2019-20 ఏప్రిల్ - డిసెంబరు మధ్య కాలంలో కేవలం 5.1% వృద్ధి రేటు నమోదైంది. 2012 - 13లో నమోదైన 4.3% తర్వాత ఇదే అతి తక్కువ వృద్ధిరేటు. మన దేశ వృద్ధిరేటు పడిపోయి ప్రపంచ అత్యధిక వృద్ధిరేటు కలిగిన దేశంగా చైనా నిలిచింది. పైన పేర్కొన్న ప్రజల వినియోగం, పెట్టుబడులు, విదేశీ ఎగుమతుల్లో (ప్రైవేటు రంగం) క్షీణత కనిపిస్తుంది. డిమాండ్ కొరత వల్ల వ్యాపారులు కొత్త పెట్టుబడులు పెట్టడానికి, రుణాలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదు.

ప్రధానంగా కీలక పరిశ్రమల వృద్ధి బాగా తగ్గింది. అమెరికా, చైనా వాణిజ్య యుద్ధ ప్రభావం ప్రపంచ ప్రగతిపై పడి మన దేశ వృద్ధిరేటు తగ్గుదలకు కారణమైంది.

2016లో నోట్ల రద్దు, 2017లో జీఎస్టీ అమలుచేయడం వల్ల స్వదేశీ మార్కెట్‌లో కొంత అనిశ్చితి ఏర్పడింది. దీనివల్ల ముఖ్యంగా గ్రామీణ ఆదాయాలు తగ్గి, డిమాండ్ తగ్గింది. వ్యాపారాల్లో మార్పు సంధి దశలో అనుమానాలు, భయాలు కూడా కొంతమేర అమ్మకాలు పడిపోవడానికి కారణమయ్యాయని నిపుణుల అంచనా.

నమోదైన వృద్ధిరేటుకు ప్రధాన చోదకం ప్రభుత్వ వ్యయం. ఇప్పటికే ప్రభుత్వం విత్తలోటుకు సమానంగా నిధులు అప్పులుగా తెచ్చి వివిధ కార్యక్రమాలపై వెచ్చిస్తుంది. మన ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటురంగం సుమారు 87% కలిగి ఉన్నా, గత తొమ్మిది నెలల్లో కేవలం 4.01% వృద్ధి నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలుపుతోంది. అయితే ప్రభుత్వ వ్యయం అంచనాలకు మించి 15.64% పెరిగింది. ఆర్థిక మందగమన కాలంలో ప్రైవేటురంగం వెనకడుగు వేసినప్పుడు ప్రభుత్వ రంగం కీలకపాత్ర పోషించాల్సి వస్తుందని ఇది రుజువు చేస్తుంది.

## మార్పులు - గణన

జాతీయాదాయంలో మార్పులను రెండు రకాల మార్కెట్ ధరల సహాయంతో గణిస్తారు.

### ఆధార సంవత్సర ధరల్లో

**(GNP at Base Year or Constant Price)**

ప్రజలకు అవసరమైన వస్తుసేవలు పెరగడమే నిజమైన అభివృద్ధి. కాబట్టి ధరలతో ప్రమేయం లేకుండా వస్తుసేవల పరిమాణంలో మార్పులు లెక్కించాలి. దీనికి గణాంక శాస్త్రవేత్తలు ఆధార సంవత్సరాన్ని సూచించారు. ఒడిదొడుకులు లేని సాధారణ పరిస్థితులు కలిగిన సంవత్సరాన్ని ఎన్నుకుంటారు. ఒక నిర్దిష్ట కాల వ్యవధి తర్వాత ఈ ఆధార సంవత్సరాన్ని మారుస్తుంటారు. ఆధార సంవత్సర ధరల్లో తర్వాతి సంవత్సరాల వస్తుసేవల ఉత్పత్తి విలువను లెక్కిస్తారు. దీనివల్ల ధరలు మారకుండా కేవలం వస్తుసేవల పరిమాణం మార్పులను తెలుపుతుంది. ధరలు మారవు కాబట్టి దీన్ని స్థిర ధరల్లో జాతీయాదాయం లేదా వాస్తవిక ఆదాయం అని పిలుస్తారు. మన దేశంలో ఇప్పుడు ఆధార సంవత్సరంగా 2011 - 12ను ఉపయోగిస్తున్నారు. త్వరలో 2017 - 18కి మారాలని గణాంక మంత్రిత్వ శాఖ ఆలోచిస్తుంది. పట్టికలోని చక్కెర, పాలు, టీ పొడి విలువలను 2011 - 12 నాటి ధరల్లో 2018, 2019 నాటి ఉత్పత్తులను లెక్కిస్తారు. అప్పుడు ధరల్లో మార్పు ఉండకుండా వాస్తవ ఆదాయంలో మార్పులను సులభంగా తెలుసుకోవచ్చు.

సాధారణంగా వాస్తవ ఆదాయం కంటే ద్రవ్యోల్బణం సమయంలో ధరలు పెరుగుతుండటం వల్ల నామమాత్ర ఆదాయం ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక మాంద్యకాలంలో వాస్తవ ఆదాయం కంటే నామమాత్రపు ఆదాయం తక్కువగా ఉంటుంది. వాస్తవ ఆదాయ విలువను కింది సూత్రం ఆధారంగా లెక్కిస్తారు.

$$\text{వాస్తవ ఆదాయం} = \frac{\text{నామమాత్ర ఆదాయం}}{\text{డిఫ్లేటర్}}$$

డిఫ్లేటర్ అంటే ప్రస్తుత సంవత్సర ధరలకు, ఆధార సంవత్సర ధరలకు మధ్య ఉన్న నిష్పత్తి. ఇది వినియోగదారుల సూచిక మాదిరి (CPI) ధరల స్థాయిని తెలియజేస్తుంది.

$$\text{జీడీపీ డిఫ్లేటర్} = \frac{\text{నామమాత్ర ఆదాయం}}{\text{వాస్తవ ఆదాయం}} \times 100$$

### ప్రస్తుత ధరల్లో జాతీయాదాయం (GNP at Current Price)

ఏ సంవత్సరంలో ఉత్పత్తయిన వస్తుసేవల విలువలను అదే సంవత్సర ధరల్లో లెక్కిస్తే దాన్ని నామమాత్రపు జాతీయాదాయం అంటారు. 2018లో ఒక లక్ష కార్లు తయారైతే వాటి విలువను అదే సంవత్సర ధరల్లో లెక్కిస్తాం. ఇక్కడ ధరల మార్పు జాతీయాదాయ విలువపై పడుతుంది. వస్తువుల సంఖ్య పెరిగినా, తగ్గినా, స్థిరంగా ఉన్నా వాటి ధరల్లో పెరుగుదల ఉంటే జాతీయాదాయం పెరుగుతుంది. ధరలు తగ్గితే జాతీయాదాయం తగ్గుతుంది. ఇది ద్రవ్యోల్బణం వల్ల పెరిగినట్లు కనిపిస్తుంది. అసలైన అభివృద్ధిని తెలుపదు.

| వస్తువులు | 2018 ధర | వస్తువుల పరిమాణం | విలువ | 2019 ధర | పరిమాణం | విలువ |
|---|---|---|---|---|---|---|
| చక్కెర | కిలో రూ. 40 | 10 | రూ. 400 | 50 | 10 | రూ. 500 |
| పాలు | లీటర్ రూ. 45 | 20 | రూ. 900 | 35 | 25 | రూ. 875 |
| టీ పొడి | కిలో రూ. 400 | 100 | రూ. 40000 | 320 | 120 | రూ. 38400 |

పట్టికలో చూపినట్లుగా ధరల్లో మార్పు వచ్చినప్పుడు వస్తువు విలువలో మార్పు కనిపిస్తుంది. కానీ, ప్రజలకు కావాల్సిన వస్తుసేవల పరిమాణంలో మార్పులను ఇది తెలపడం లేదు.

# విలువలకు కొలమానం!

ఆర్థిక వ్యవస్థలన్నింటికీ మూలం .. ధనం. అదే ఆర్థిక పరిభాషలో ద్రవ్యం. అసలు ఈ ద్రవ్యం అంటే ఏమిటి... దీన్ని ఎవరు సృష్టించారు, ఇది ఏంచేస్తుంది... ఇలాంటి మౌలికాంశాలను పోటీపరీక్షల అభ్యర్థులు అధ్యయనం చేయాలి. అప్పుడే ఎకానమీని ఎలాంటి తడబాటు లేకుండా తెలుసుకోగలుగుతారు.




## ద్రవ్యం

ద్రవ్యం అనే పదం 'మానేటా' అనే లాటిన్ పదం నుంచి ఉద్భవించింది. రోమన్ దేవత 'మనేటా' ఆలయంలో నాణేలు ముద్రించడం వల్ల ఈ పదం వచ్చింది.

★ క్రౌథర్ ప్రకారం మానవ కల్పనల్లో ద్రవ్యం అతి ముఖ్యమైంది.

### నిర్వచనాలు

★ 'ద్రవ్యం ఏ పనులను నిర్వహిస్తుందో అదే ద్రవ్యం' - వాకర్

★ 'విలువల కొలమానం, వినిమయ సాధనంగా ఉండేది' - క్రౌథర్

★ 'సర్వాంగీకారం పొందింది - సెలీగ్మన్

రచయిత
దాసరి రాజేందర్
విషయ నిపుణులు

### ద్రవ్యం - లక్షణాలు

★ సర్వాంగీకారం ★ విభాజ్యత ★ సజాతీయత ★ వ్యాకోచత్వం ★ మూల్య స్థిరత్వం ★ గుర్తింపు ★ మన్నిక

### వస్తు వినిమయ పద్ధతి (Barter System)

★ ద్రవ్యం లేని కాలంలో ప్రజలు వస్తు వినిమయ పద్ధతిని పాటించేవారు. వస్తువును ఇచ్చి దానికి బదులు మరో వస్తువును పొందడాన్నే వస్తుమార్పిడి పద్ధతి అంటారు. ఆర్థిక వ్యవహారాలు పెరిగే కొద్దీ ఈ విధానంలో అనేక సమస్యలు వచ్చాయి.

### వస్తుమార్పిడి పద్ధతి సమస్యలు

★ వస్తు విలువల్లో తేడా ★ కోరికల్లో తేడాలు ★ విలువల కొలమానంలో తేడా ★ వస్తువుల అవిభాజ్యత ★ సంపదను నిల్వ చేయలేకపోవడం ★ సేవల మార్పిడి కష్టం ★ వాయిదాల చెల్లింపులు ★ రవాణా కష్టం

### ద్రవ్య పరిణామ క్రమం

★ వస్తువు ★ లోహం ★ కాగితం ★ పరపతి ద్రవ్యం (చెక్‌లు, క్రెడిట్ కార్డులు)

### ద్రవ్యం రకాలు

**ప్రమాణ ద్రవ్యం:** అంతర్గత, బహిర్గత విలువలు సమానంగా ఉంటాయి.

**టోకెన్ ద్రవ్యం:** బహిర్గత విలువ ఎక్కువగా ఉంటుంది.

**ప్రాతినిధ్య ద్రవ్యం:** పూర్తిగా బంగారం, వెండికి మారేవి.

**పరిమిత చట్టబద్ధ ద్రవ్యం:** 50 పైసల నాణేలను రూ. 25 వరకు మాత్రమే అంగీకరించడం.

**సమీప ద్రవ్యం:** ద్రవ్యానికి దగ్గరగా ఉండేవి. **ఉదా:** బాండ్లు, డిబెంచర్లు, చెక్కులు, డీడీలు, ట్రెజరీ బిల్లులు.

**పరపతి ద్రవ్యం:** బ్యాంకులు సృష్టించే ద్రవ్యం.

**చట్టబద్ధ ద్రవ్యం/ ఫియట్ ద్రవ్యం:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అమల్లో ఉండేవి.

**బ్యాంకు ద్రవ్యం:** చెక్కులు, డీడీలు

**చీప్ మనీ:** ఆర్థిక వ్యవస్థలో అల్పవడ్డీకి సులభంగా లభించే ద్రవ్యం.

**డియర్ మనీ:** ఆర్థిక వ్యవస్థలో అధిక వడ్డీకి లభించే ద్రవ్యం.

**హాట్ మనీ:** దేశంలోకి వచ్చే విదేశీ సంస్థాగత పెట్టుబడులు (FII).

## ఆర్ఆర్‌బీ, ఆర్‌పీఎఫ్ ప్రత్యేకం

### భారత ఆర్థిక వ్యవస్థ

### ద్రవ్యం విధులు

★ ద్రవ్య విధులను కిన్లే 3 రకాలుగా వర్గీకరించాడు. అవి:1) ప్రాథమిక 2) ద్వితీయ 3) అనుషంగిక

**ప్రాథమిక విధులు**

a) **వినిమయ మాధ్యమం:** వస్తు సేవల క్రయ విక్రయాలకు ద్రవ్యం ఒక మాధ్యమంగా ఉపయోగపడుతుంది.

b) **విలువల కొలమానం:** అన్ని వస్తు సేవల విలువలను కొలిచే సాధనంగా ద్రవ్యం ఉపయోగపడుతుంది.

**ద్వితీయ విధులు:**

a) **విలువల విధి:** కీన్స్ ప్రకారం ద్రవ్య విధుల్లో ముఖ్యమైంది.

★ ద్రవ్యం ప్రస్తుత వినియోగం కోసమే కాకుండా భవిష్యత్ వినియోగానికి కూడా ఉపయోగపడటం దీని ముఖ్య ఉద్దేశం.


కీన్స్

b) **వాయిదా చెల్లింపులు:** రుణాల చెల్లింపులు, స్వీకారం మొదలైనవి వాయిదా పద్ధతిలో చెల్లించేందుకు ద్రవ్యం ఉపయోగపడుతుంది.

c) **విలువల బదిలీ:** ద్రవ్యం విలువను వ్యక్తులు, ప్రదేశాల మధ్య బదిలీ చేయవచ్చు.

**అనుషంగిక విధులు:**

a) జాతీయ ఆదాయ పంపిణీ, మదింపు
b) పరపతి వ్యవస్థ మూలం
c) ఉపాంత ప్రయోజనాల సమానత్వం
d) సంపదకు ద్రవ్యత్వాన్ని కల్పించడం

★ 'చెడు ద్రవ్యం మంచి ద్రవ్యాన్ని చలామణి నుంచి తరిమేస్తుంది' - గ్రేషమ్స్‌లా

### ద్రవ్యోల్బణం

★ నిరంతరం ధరలు పెరిగే ప్రక్రియను ద్రవ్యోల్బణం అంటారు. అంటే ద్రవ్యం విలువ తగ్గుదల అని చెప్పవచ్చు. సామాన్యుడు సాధారణ ధరల స్థాయి పెరుగుదలనే ద్రవ్యోల్బణంగా భావిస్తాడు.

**ద్రవ్యోల్బణం రకాలు**

★ ద్రవ్యోల్బణం కింది నాలుగు అంశాల ఆధారంగా వివిధ రకాలుగా ఉంటుంది. అవి:

1) ధరల పెరుగుదల శాతం
2) నియంత్రణ
3) ద్రవ్యం, ప్రసారవేగం
4) ధరల పెరుగుదల కారణం

**ధరల పెరుగుదల శాతం ఆధారంగా రకాలు**

★ పాకుతున్న ద్రవ్యోల్బణం: 2%-3% ధరల పెరుగుదల
★ నడుస్తున్న ద్రవ్యోల్బణం: 4%-5% ధరల పెరుగుదల
★ పరిగెత్తే ద్రవ్యోల్బణం: 5% - 10% ధరల పెరుగుదల
★ ఉరకలు వేసే ద్రవ్యోల్బణం: 10% - 100% ధరల పెరుగుదల

**నియంత్రణ ఆధారంగా ద్రవ్యోల్బణం రకాలు**

**బహిరంగ ద్రవ్యోల్బణం:** ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనందు వల్ల ధరలు పెరిగితే దాన్ని బహిరంగ ద్రవ్యోల్బణం అంటారు.

**అణిచివేయబడిన ద్రవ్యోల్బణం:** ప్రభుత్వ జోక్యం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడాన్ని అణిచివేయబడిన ద్రవ్యోల్బణం అంటారు.

**ద్రవ్యం, ప్రసార వేగం ఆధారంగా**

**ద్రవ్య ద్రవ్యోల్బణం:** ద్రవ్యం పెరుగుదల వల్ల ధరలు పెరిగితే దాన్ని ద్రవ్య ద్రవ్యోల్బణం అంటారు.

**ధరల ద్రవ్యోల్బణం:** ద్రవ్య ప్రసార వేగం పెరుగుదల వల్ల ధరల్లో మరింత పెరుగుదల వస్తే దాన్ని ధరల ద్రవ్యోల్బణం అంటారు.

**ధరల పెరుగుదల ఎందుకు?**

1) సమష్టి సప్లయి కంటే సమష్టి డిమాండ్ ఎక్కువగా ఉండటం వల్ల డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.
2) ఉత్పత్తి వ్యయాలు పెరగడం వల్ల వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.
3) వేతనాల పెంపు వల్ల ఉత్పత్తి వ్యయాలు పెరిగి, ధరలు కూడా పెరగడంతో వేతన ప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.
4) ముడిపదార్థాల కొరత లేదా వాటి ధరల పెరుగుదల వల్ల ముడిపదార్థాల ప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది.

**ద్రవ్యోల్బణం కారణాలు**

★ ఇది రెండు కారణాల వల్ల ఏర్పడుతుంది.
1) డిమాండ్ పెరుగుదల 2) సప్లయి తగ్గుదల

**డిమాండ్ ఎప్పుడు పెరుగుతుంది?**

★ జనాభా పెరుగుదల ★ ఆదాయంలో పెరుగుదల ★ వినియోగంలో పెరుగుదల ★ ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ★ లోటు బడ్జెట్ ★ ప్రభుత్వ రుణాల చెల్లింపులు ★ ఎగుమతుల్లో వృద్ధి ★ నల్లధనంలో వృద్ధి ★ పరపతిలో వృద్ధి

**సప్లయి తగ్గుదల ఎలా?**

★ ప్రకృతి వైపరీత్యాలు (వరదలు, కరవులు, భూకంపాలు)
★ ఉత్పత్తి కారకాల కొరత ★ బ్లాక్ మార్కెటింగ్ ★ పన్నుల్లో పెరుగుదల ★ వ్యవసాయ క్షీణత ★ పారిశ్రామిక రంగ క్షీణత ★ ప్రజల ముందస్తు కొనుగోళ్లు
★ అంతర్జాతీయ మార్పులు

**ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం**

★ వినియోగం తగ్గుతుంది.
★ ఉత్పత్తి - పెట్టుబడిదారుల లాభాలు పెరుగుతాయి.
★ పంపిణీ - ఆదాయ పంపిణీ అసమానతలు పెరుగుతాయి.
★ దిగుమతులు పెరుగుతాయి.

**ద్రవ్యోల్బణం వల్ల లాభం పొందే వర్గాలు**

★ రుణగ్రహీతలు, భూస్వాములు
★ వ్యాపారస్థులు, బ్లాక్ మార్కెటర్స్
★ ఉత్పత్తిదారులు, ధనిక/సంపన్న వర్గం

**ద్రవ్యోల్బణం వల్ల నష్టపోయే వర్గాలు**

★ రుణదాతలు
★ వినియోగదారులు
★ స్థిర ఆదాయం పొందేవారు

## మాదిరి ప్రశ్నలు

**1.** 'ద్రవ్యం ఏ పనులను నిర్వహిస్తుందో అదే ద్రవ్యం' అని అన్నవారు?
1) వాకర్ 2) క్రౌథర్
3) సెలీగ్మన్ 4) ఎవరూ కాదు

**2.** అంతర్గత, బహిర్గత విలువలు సమానంగా ఉండే ద్రవ్యం?
1) టోకెన్ ద్రవ్యం 2) సమీప ద్రవ్యం
3) ప్రమాణ ద్రవ్యం 4) పరపతి ద్రవ్యం

**3.** బ్యాంకులు సృష్టించే ద్రవ్యం?
1) పరపతి ద్రవ్యం 2) ప్రమాణ ద్రవ్యం
3) టోకెన్ ద్రవ్యం 4) సమీప ద్రవ్యం

**4.** ద్రవ్యం ప్రాథమిక విధులు ఏవి?
1) వినిమయ మాధ్యమం 2) విలువల కొలమానం
3) విలువల విధి 4) వాయిదాల చెల్లింపులు
1) 1, 2, 3 2) 2, 3, 4 3) 3, 4 4) 1, 2

**5.** ఆర్థిక వ్యవస్థలో ధరల పెరుగుదల 2% - 3% వరకు ఉంటే ఆ ద్రవ్యోల్బణం?
1) నడిచే ద్రవ్యోల్బణం
2) పరిగెత్తే ద్రవ్యోల్బణం
3) పాకుతున్న ద్రవ్యోల్బణం
4) ఉరకలు వేసే ద్రవ్యోల్బణం

**6.** ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణం?
1) జనాభా పెరుగుదల 2) బ్లాక్ మార్కెటింగ్
3) లోటు బడ్జెట్ 4) అన్నీ

**7.** ద్రవ్యోల్బణానికి కారణమై సప్లయి తగ్గుదలకు దారితీసే అంశాలు?
1) అంతర్జాతీయ మార్పులు 2) వరదలు
3) వ్యవసాయ క్షీణత 4) అన్నీ

**8.** ద్రవ్యోల్బణ సమయంలో ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని...
1) పెంచుతుంది 2) తగ్గిస్తుంది
3) స్థిరంగా ఉంటుంది 4) ఏదీకాదు

**సమాధానాలు**

1) 1 2) 3 3) 1 4) 4 5) 3
6) 4 7) 4 8) 1 9) 4

అదనపు సమాచారం కోసం
https://goo.gl/eBwDFp ఈ లింక్‌ను లేదా
www.eenadupratibha.net చూడవచ్చు.

# ఆదాయ అసమానతలను తెలిపేది?

పేదరికం అంటే ఏమిటి? దానికి కారణాలు... నిర్వచనాలు... నిర్మూలనా చర్యలు.. దాన్ని లెక్కించడానికి ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తోన్న పద్ధతి... పేదరికం అంతరాన్ని తెలిపే సూత్రం... ఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థ అధ్యయనంలో ముఖ్యమైన అంశాలే. అభ్యర్థులు వీటి గురించి సమగ్రంగా తెలుసుకోవాలి.

## పేదరికం

- కనీస అవసరాలు లేని స్థితిని తెలిపేది?
  జ: పేదరికం
- 'పేదరికం విష వలయం' అనే భావనను తెలియజేసింది?
  జ: రాగ్నర్ నర్క్స్
- 'దీర్ఘకాల ఆరోగ్య జీవనానికి సౌకర్యాలు కొరవడటం, స్వేచ్ఛ, స్వాభిమానం ఇతరుల నుంచి గౌరవం తగ్గడమే పేదరికం' అని తెలిపింది?
  జ: మానవాభివృద్ధి నివేదిక
- 'కనీస అవసరాలతో పాటు స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం పొందలేని స్థితిని పేదరికం' అని పేర్కొంది?
  జ: ఐక్యరాజ్య సమితి
- 'పేదరికం అనుభవించే వాడి బాధను గుడ్డివాడు కూడా చూడగలడు' అని అన్నది?
  జ: అమర్త్యసేన్
- సాపేక్ష పేదరికం అంటే ఏమిటి?
  జ: ఆదాయాల్లో హెచ్చుతగ్గులు పోల్చి, అల్పాదాయాల వారిని పేదలుగా పరిగణించడం.
- నిరపేక్ష పేదరికం అంటే?
  జ: కనీస జీవనావసరాలు లేని స్థితి


రచయిత
దాసరి రాజేందర్
విషయ నిపుణులు


- ఆదాయ అసమానతలను తెలిపే పేదరిక భావన ఏది?
  జ: సాపేక్ష పేదరికం
- ఆదాయ అసమానతలు తెలిపే రేఖ?
  జ: లారెంజ్ వక్రరేఖ
- జీవన ప్రమాణాల స్థాయిని పోల్చి చెప్పే పేదరిక భావన?
  జ: సాపేక్ష పేదరికం
- పేదరికపు రేఖ (Poverty line) అంటే?
  జ: వ్యక్తి జీవితానికి అవసరమైన వాటికి చేయాల్సిన కనీస వ్యయాన్ని తెలిపేది.
- ఎగువ పేదరిక రేఖ (APL) అంటే?
  జ: పేదరిక రేఖకు పైన ఉన్నవారిని తెలియజేస్తుంది.
- దిగువ పేదరికపు రేఖ (BPL) అంటే?
  జ: పేదరిక రేఖకు కింద ఉన్నవారిని తెలియజేస్తుంది.
- భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసేది?
  జ: NSSO
- పేదరికం అంచనాలను అధికారికంగా ఎవరు ప్రకటిస్తారు?
  జ: నీతి ఆయోగ్
- మానవ పేదరికం సూచీ - 1ని ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1997



## జనరల్ స్టడీస్
### ఇండియన్ ఎకానమీ

- మానవ పేదరికం సూచీ - 2ను ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1998
- పేదరికం లెక్కింపునకు తల లెక్కింపు నిష్పత్తి (HCR)ని ఎవరు రూపొందించారు?
  జ: దండేకర్, రథ్
- పేదరికం లెక్కింపులో ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తోన్న పద్ధతి?
  జ: తల లెక్కింపు నిష్పత్తి పద్ధతి
- గిని గుణకాన్ని అభివృద్ధి చేసినవారు?
  జ: లారెంజ్
- గిని గుణకం విలువ?
  జ: 0 - 1 మధ్య
- గిని సూచిక ఏ రకమైన పేదరికాన్ని అంచనా వేస్తుంది?
  జ: సాపేక్ష పేదరికం
- సేన్ పేదరికపు సూచీ రూపకర్త?
  జ: అమర్త్యసేన్
- సేన్ పేదరికపు సూచీకి మరో పేరు?
  జ: P. ఇండెక్స్
- పేదరిక అంతర సూచీ (Poverty Gap) రూపకర్తలు?
  జ: గౌరవ్‌దత్, మార్టిన్ రావాలియన్
- బహుముఖ పేదరికం సూచీ (MPI)ని ఎప్పుడు రూపొందించారు?
  జ: 2010
- MPI ని ఎవరు రూపొందించారు?
  జ: UNDP
- తలల లెక్కింపు పద్ధతిలో BPL జనాభాను లెక్కించే సూత్రం?
  జ: $HCR = \frac{\text{BPL జనాభా}}{\text{మొత్తం జనాభా}} \times 100$

| పేదరికం సంబంధ కమిటీలు | - | సంవత్సరం |
|---|---|---|
| వై.కె. అలఘ్ కమిటీ | - | 1977 |
| లక్డావాలా కమిటీ నివేదిక | - | 1989 - 1993 |
| సురేష్ టెండూల్కర్ కమిటీ | - | 2005 - 2009 |
| ఎన్.సి. సక్సేనా కమిటీ | - | 2008 - 2009 |
| రంగరాజన్ కమిటీ | - | 2012 - 2014 |

- పేదరికం అంతరాన్ని తెలిపే సూత్రం?
  జ: పేదరికం అంతరం
  $$= \frac{\text{BPL} - \text{BPL సగటు జీవన వ్యయం}}{\text{BPL}}$$
- యూనిఫాం రీకాల్ పీరియడ్ (URP) లో పేదరికం అంచనా విధానాన్ని ఎలా తెలుపుతారు?
  జ: ఒక నెలలో నిత్యావసరాలకు అయ్యే కనీస సగటు జీవన వ్యయం
- మిక్స్‌డ్ రీకాల్ పీరియడ్ (MRP) ప్రకారం పేదరికాన్ని అంచనా వేసే విధానం?
  జ: URPకి అదనంగా ఒక ఏడాదిలో ఎక్కువ వాడని 5 వస్తువులు వస్త్రం, పాదరక్షలు, విద్యా, వైద్యం, మన్నిక ఉన్న వస్తువులపై చేసే కనిష్ఠ సగటు జీవన వ్యయం ఆధారంగా లెక్కిస్తారు.
- NSSO ఎప్పటి నుంచి పేదరికం లెక్కింపునకు URP, MRP లను ప్రవేశపెట్టింది?
  జ: 61వ రౌండ్ (2004-05) నుంచి ప్రవేశపెట్టింది.
- 'ప్లానింగ్ అండ్ ది పూర్' రచయిత?
  జ: మిన్హాస్
- 'పావర్టీ ఇన్ ఇండియా' రచయిత?
  జ: దండేకర్, రథ్
- లక్డావాల కమిటీ ఎప్పుడు ఏర్పాటైంది?
  జ: 1972
- ఐక్యరాజ్య సమితి పేదరికం నిర్మూలన దశాబ్దం?
  జ: 1997 - 2006

| రంగరాజన్ కమిటీ - పేదరికం అంచనాలు | 2009-10 | 2014-15 |
|---|---|---|
| పేదరికం | 38.2% | 29.5% |
| గ్రామీణ పేదరికం | 39.6% | 30.9% |
| పట్టణ పేదరికం | 31.5% | 26.4% |

- పేదరికం లెక్కింపునకు అవసరమయ్యే ఆహార పదార్థాల కేలరీల విలువ?
  జ: గ్రామాల్లో 2,400 కేలరీలు, పట్టణాల్లో 2,100 కేలరీలు
- రంగరాజన్ కమిటీ ప్రకారం కుటుంబం (5గురు) నెలకు గ్రామీణ, పట్టణాల్లో సగటు వ్యయం ఎంత?
  జ: రూ. 4,860 (గ్రామాల్లో), రూ. 7,035 (పట్టణాల్లో)
- భారతదేశంలో అత్యధిక పేదరికంలో ఉన్న రాష్ట్రాలు?
  జ: 1) ఛత్తీస్‌గఢ్ (49.2%)
  2) ఒడిశా (47.8%)
  3) ఝార్ఖండ్ (45.9%)
- భారతదేశంలో తక్కువ పేదరికంలో ఉన్న రాష్ట్రాలు?
  జ: 1) గోవా (6.3%)
  2) హిమాచల్ ప్రదేశ్ - 10.9%
  3) పంజాబ్ - 11.3%
- భారతదేశంలో పేదరికానికి కారణాలు?
  జ: జనాభావృద్ధి, వ్యవసాయేతర ఉపాధి కొరత, అల్ప ఉన్నత విద్య, నిరుద్యోగిత, అభివృద్ధి వ్యూహం లేకపోవడం, సహజ వనరుల అల్ప వినియోగం, ప్రాంతీయ అసమానతలు, ద్రవ్యోల్బణం.
- పేదరికం నివారణ చర్యలు?
  జ: విద్య, నైపుణ్యాల పెంపు, గృహవసతుల పెంపు, భూసంస్కరణల అమలు, జనాభా నియంత్రణ, సాంకేతిక అభివృద్ధి, చిన్న పరిశ్రమల అభివృద్ధి, అసంఘటిత ఉపాధి పెంపు.
- పేదరిక నిర్మూలనకు లక్షిత వర్గాల వ్యూహాన్ని ఎప్పుడు అమలు చేశారు?
  జ: 1970
- టెండూల్కర్ కమిటీ ప్రకారం దినసరి సగటు వ్యయం ఎంత?
  జ: గ్రామాలు - రూ. 27.20, పట్టణాలు - రూ. 33.33
- రంగరాజన్ కమిటీ ప్రకారం పేదరిక అంచనాకు దినసరి సగటు వ్యయాలు?
  జ: గ్రామాలు - రూ. 32, పట్టణాలు - రూ. 47
- ఆదాయ అసమానతలు అంటే?
  జ: 1. ఆదాయంలో హెచ్చు తగ్గులు ఉండటం.
  2. ఆదాయంలో సమానత్వం లేని స్థితి.
- ఆదాయ అసమానతలను కొలిచే రేఖ?
  జ: లారెంజ్ వక్రరేఖ
- ఆదాయ అసమానతల పంపిణీ అధ్యయన కమిటీ అధ్యక్షుడు?
  జ: మహలనోబిస్ (1960)

## మాదిరి ప్రశ్నలు

1. లారెంజ్ వక్రరేఖ దేన్ని తెలియజేస్తుంది?
   1) ఆదాయ అసమానతలు
   2) స్త్రీ అక్షరాస్యత
   3) నిరుద్యోగం 4) సార్థక డిమాండ్
2. భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసే సంస్థ?
   1) NSDP 2) SEBI
   3) NSSO 4) NSE
3. మానవ పేదరికం సూచీ - 1ని ఎప్పుడు ప్రారంభించారు?
   1) 1995 2) 1996
   3) 1998 4) 1997
4. ఐరాస పేదరిక నిర్మూలన దశాబ్దం?
   1) 2005 - 2015 2) 1997 - 2006
   3) 2000 - 2010 4) 2006 - 2016
5. మహలనోబిస్ కమిటీ అధ్యయనం చేసిన అంశం?
   1) నిరుద్యోగం 2) పేదరికం
   3) ఆదాయ అసమానతలు
   4) శ్రామికుల లభ్యత
6. 'ప్లానింగ్ అండ్ ది పూర్' గ్రంథ రచయిత?
   1) గాడ్గిల్ 2) మిన్హాస్
   3) వి.కె.ఆర్.వి. రావు 4) దత్
7. రంగరాజన్ కమిటీ ప్రకారం పేదరికం శాతం (2014-15)
   1) 29.5% 2) 30.9%
   3) 26.4% 4) 11.8%
8. గిని గుణకం విలువ?
   1) 1 - 100 2) 0 - 1
   3) 5 - 50 4) 6 - 61

### సమాధానాలు

1) 1 2) 3 3) 4 4) 2
5) 4 6) 2 7) 1 8) 2

# పుట్టే ప్రతి బిడ్డతో ప్రగతి!

ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి అభివృద్ధికి, అన్ని రకాల సమస్యలకు కారణాల్లో జనాభా ప్రధానమైంది. అందుకే అన్ని దేశాలు నిర్దిష్ట కాల వ్యవధుల్లో జనగణన నిర్వహిస్తాయి. జనాభా పరిమాణ క్రమంలో వచ్చే మార్పులపై పరీక్షల్లో తరచూ ప్రశ్నలు అడుగుతున్నారు.




## జనరల్ స్టడీస్

### ఇండియన్ ఎకానమీ

### జనాభా

- భారతదేశంలో మొదటి అధికారిక జనగణనను ఏ సంవత్సరంలో నిర్వహించారు?
  - 1872
- మొదటి జనగణన ఎవరి హయాంలో జరిగింది?
  - లార్డ్ మేయో
- జనగణనను పదేళ్లకు ఒకసారి ఎవరి కాలం నుంచి ప్రారంభించారు?
  - లార్డ్ రిప్పన్




రచయిత

దాసరి రాజేందర్

విషయ నిపుణులు


- స్వాతంత్ర్యం తర్వాత తొలి జనగణన ఏ సంవత్సరంలో జరిగింది?
  - 1951
- జనగణన ఏ జాబితాకు చెందినది?
  - కేంద్ర జాబితా
- ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
  - జులై 11
- జులై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా ఎందుకు నిర్వహిస్తారు?
  - 1987, జులై 11లో ప్రపంచ జనాభా 5 బిలియన్లు అయినందువల్ల నిర్వహిస్తున్నారు.
- ప్రపంచంలో తొలిసారిగా కుటుంబ నియంత్రణను అమలు చేసిన దేశం?
  - భారతదేశం
- భారతదేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు ఏ సంవత్సరంలో ప్రారంభమయ్యాయి?
  - 1952
- కుటుంబ నియంత్రణ శాఖను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
  - 1966
- భారత్‌లో మొదటి జాతీయ జనాభా విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించారు?
  - 1976
- మొదటి జాతీయ జనాభా విధానాన్ని ప్రకటించిన ప్రధానమంత్రి?
  - ఇందిరా గాంధీ
- రెండో జాతీయ జనాభా విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించారు?
  - 2000
- 'భూమిపై పుట్టే ప్రతి బిడ్డా ఆర్థిక నరకం సృష్టిస్తాడు' అని ఎవరు చెప్పారు?
  - మాల్థస్
- 'భూమిపై పుట్టే ప్రతి బిడ్డా అభివృద్ధి కారకం' అని చెప్పినది?
  - ఎడ్విన్ కానన్
- జనాభా పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది ఎవరు?
  - టి.ఆర్. మాల్థస్
- 'కుటుంబంలో ప్రతి జననం ఒక శుభ గడియ. కానీ అది కుటుంబం, దేశం భరిస్తుందా అనేది ప్రశ్న' అని ఎవరు చెప్పారు?
  - మాలిని బాలసింగం
- కుటుంబ నియంత్రణను ప్రాధాన్యతా రంగంగా ఏ ప్రణాళిక నుంచి గ్రహించారు?
  - 8వ ప్రణాళిక
- రెండో జాతీయ జనాభా విధానం ప్రకారం ఏ సంవత్సరం నాటికి జనాభా స్థిరీకరణను లక్ష్యంగా నిర్ణయించింది?
  - 2045
- ఏ సంవత్సరంలో భారత జనాభా 100 కోట్లకు చేరింది?
  - 2000, మే 11

### 2011 అంశాలు

| | |
|---|---|
| జననాల రేటు | - 21.8 |
| మరణాల రేటు | - 7.1 |
| సంతాన రేటు | - 2.5 |
| ప్రసూతి మరణాలు | - 212 |
| శిశు మరణాలు | - 44 |
| ఆయుర్దాయం | - 66 |
| పురుషుల ఆయుర్దాయం | - 64.6 |
| స్త్రీల ఆయుర్దాయం | - 67.7 |

| | |
|---|---|
| 2011 ప్రకారం కార్మిక భాగస్వామ్యం రేటు | - 39.8 |
| పురుషుల రేటు | - 53.3, |
| స్త్రీల రేటు | - 25.5 |
| మొత్తం కార్మికుల్లో ప్రధాన కార్మికుల శాతం | - 75.2 |
| పురుషుల శాతం | - 82.3 |
| స్త్రీలు | - 59.6 |
| మొత్తం కార్మికుల్లో ఉపాంత కార్మికులు | - 24.8 |
| పురుషులు | - 17.7 |
| స్త్రీలు | - 40.4 |

- జనాభా స్థిరీకరణకు రూ.100 కోట్ల నిధిని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
  - 2000
- సహజ మానవ వనరుల గుణాత్మక స్థాయి దేన్ని నిర్ణయిస్తుంది?
  - ఆర్థికాభివృద్ధి
- సహజ వనరుల సమర్థ వినియోగం దేని సామర్థ్యంపై ఆధారపడుతుంది?
  - మానవ వనరులు
- మానవ వనరులపై ప్రభుత్వం చేసే వ్యయాన్ని ఏమంటారు?
  - మానవ మూలధనం
- జనాభా పరిణామ సిద్ధాంతం దేన్ని తెలుపుతుంది?
  - జనన మరణాల రేటు, ఆర్థికాభివృద్ధికి మధ్య సంబంధం
- జనాభా పరిణామ సిద్ధాంతంలో ప్రధాన దశలు ఎన్ని?
  - మూడు
- జనాభా సిద్ధాంతం మొదటి దశ స్థితి ఏమిటి?
  - జననాలు, మరణాల రేట్లు ఎక్కువ
- భారతదేశంలో జనాభా పరిణామ సిద్ధాంత మొదటి దశ ఎప్పుడు ఉండేది?
  - 1921కు పూర్వం
- మొదటిదశలో ఆర్థిక వ్యవస్థ ఏ రంగంపై ఆధారపడి ఉండేది?
  - ప్రాథమిక రంగం
- జనాభా పరిణామ సిద్ధాంతం మొదటి దశలో జనాభా పెరుగుదల ఏ విధంగా ఉండేది?
  - స్థిరంగా ఉండేది
- జనాభా పరిణామ సిద్ధాంతంలో రెండో దశ స్థితి ఏ విధంగా ఉండేది?
  - జననాలు ఎక్కువ, మరణాలు తక్కువ.
- భారతదేశంలో జనాభా పరిణామ సిద్ధాంతం రెండో దశ ఏ కాలంలో ఉండేది?
  - 1921
- రెండో దశలో జనాభా పరిస్థితి ఏమిటి?
  - జనాభా విజృంభణ/ విస్ఫోటనం.



### 2011 జనగణన

- 2011 సెన్సెస్ ప్రకారం భారత్ జనాభా?
  - 121 కోట్లు
- 2011 ప్రకారం అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు?
  - ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్
- దేశంలో(2011) తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలు?
  - సిక్కిం, మిజోరాం, అరుణాచల్‌ప్రదేశ్
- అధిక జనాభా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - ఢిల్లీ, పుదుచ్చేరి
- అల్ప జనాభా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు ఏవి?
  - లక్షదీవులు, దమణ్
- భారతదేశ జనాభా వృద్ధిరేటు ఎంత?
  - 17.7%
- జనాభా వృద్ధిరేటు అధికంగా ఉన్న రాష్ట్రాలు?
  - మేఘాలయ 27.9%, అరుణాచల్ ప్రదేశ్ 26.0%
- జనాభా వృద్ధిరేటు తక్కువగా ఉన్న రాష్ట్రాలు?
  - నాగాలాండ్ 0.6%, కేరళ 4.9%
- జనాభా వృద్ధి అధికంగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు?
  - దాద్రానగర్ 55.9%, దమణ్ 53.8%
- జనాభా వృద్ధి రేటు తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - లక్షదీవులు 6.3%, అండమాన్ 6.9%
- భారతదేశ జనసాంద్రత?
  - 382
- దేశంలో జనసాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రాలు?
  - బిహార్ 1106, పశ్చిమ్ బంగ 1028
- దేశంలో అల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు?
  - అరుణాచల్ ప్రదేశ్ 17, మిజోరాం 52
- దేశంలో జనసాంద్రత అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - ఢిల్లీ 11320, చండీగఢ్ 9258
- దేశంలో జనసాంద్రత తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - అండమాన్ 46, దాద్రానగర్ 700
- భారతదేశ స్త్రీ, పురుష నిష్పత్తి?
  - 943
- స్త్రీ, పురుష నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు?
  - కేరళ 1043, తమిళనాడు 996
- అల్ప స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రాలు?
  - హరియాణా 879, జమ్మూ కశ్మీర్ 889
- స్త్రీ, పురుష నిష్పత్తి ఎక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - పుదుచ్చేరి 1037, లక్షదీవులు 947
- స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - దమణ్ 618, దాద్రానగర్ 774
- దేశ సగటు అక్షరాస్యత ఎంత?
  - 73%
- అక్షరాస్యత అధికంగా ఉన్న రాష్ట్రాలు?
  - కేరళ 94%, మిజోరాం 91.3%
- అక్షరాస్యత తక్కువగా ఉన్న రాష్ట్రాలు?
  - బిహార్ 61.8%, అరుణాచల్ ప్రదేశ్ 65.4%
- అక్షరాస్యత అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - లక్షదీవులు 91.8%, దమణ్ 87.1%
- అక్షరాస్యత తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు?
  - దాద్రానగర్ 76.2%, పుదుచ్చేరి 85.8%
- భారతదేశ బాలబాలికల నిష్పత్తి?
  - 919
- బాలబాలికల నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు?
  - అరుణాచల్ ప్రదేశ్ 972, మిజోరాం 970
- బాలబాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న రాష్ట్రాలు?
  - హరియాణా 834, పంజాబ్ 846
- బాలబాలికల నిష్పత్తి అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?
  - అండమాన్ 968
- బాలబాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?
  - చండీగఢ్ 880

# మార్కులు తెచ్చే జనగణన

దేశాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను రూపొందించడంలో జనాభా లెక్కలు కీలకంగా ఉంటాయి. వీటి ఆధారంగానే ప్రభుత్వాలు ఎన్నో పథకాలను చేపడతాయి. అందుకే ముఖ్యమైన జనాభా లెక్కల గురించి పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అడగొచ్చు. ఈ నేపథ్యంలో దేశంలో జనగణన ప్రక్రియ సంబంధిత అంశాలను తెలుసుకుందాం..

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**ఇండియన్ ఎకానమి**

- దేశంలో మొదటిసారిగా జనాభా గణన లార్డ్ మేయో కాలంలో 1872వ సంవత్సరంలో జరిగింది.
- దేశంలో మొదటి సంపూర్ణ జన గణన లార్డ్ రిప్పన్ కాలంలో 1881వ సంవత్సరంలో జరిగింది.
- 1881 నుంచి ప్రతి 10 ఏళ్లకు ఒకసారి క్రమం తప్పకుండా జన గణన చేపడుతున్నారు.
- జనాభా అంతటికీ సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు.
- సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదు ప్రకియను చేపడుతుంది.
- 2011 సెన్సస్ కమిషనర్ డాక్టర్ చంద్రమౌళి
- 2011 జనాభా లెక్కల సేకరణ 15వది, స్వాతంత్ర్యం తరవాత 7వది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభా 1,21,05,69,573 (121 కోట్లు). వీరిలో పురుషులు 62,31,21,848, స్త్రీలు 58,74,47,730.
- దేశ జనాభాలో పురుష జనాభా 51.5 శాతం కాగా, స్త్రీల జనాభా శాతం 48.5
- జనాభా లెక్కల సేకరణలో 1921వ సంవత్సరాన్ని మహా విభాజక సంవత్సరంగా పేర్కొంటారు. దీనికి కారణం ఆ సెన్సెస్‌లో అంతకుముందు దశాబ్దం కంటే జనాభా తగ్గుదల కనిపించడం.
- ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా శాతం 17.5. చైనా తరవాత జనాభాపరంగా రెండో స్థానంలో ఉంది.
- అత్యధిక జనాభా గల రాష్ట్రం ఉత్తరప్రదేశ్ (దేశ జనాభాలో 16.49 శాతం)
- అధిక జనాభా గల రెండో రాష్ట్రం మహారాష్ట్ర, మూడో రాష్ట్రం బీహార్.
- అత్యల్ప జనాభా గల రాష్ట్రాలు సిక్కిం, మిజోరం, అరుణాచల్‌ప్రదేశ్.
- అధిక జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు ఢిల్లీ, పుదుచ్చేరి.
- అత్యల్ప జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు లక్షద్వీప్, డామన్‌డయ్యు.
- జనాభా వృద్ధి రేటు ఎక్కువగా మేఘాలయ (28 శాతం), తక్కువగా నాగాలాండ్ (0.6 శాతం)లో నమోదైంది.
- ఎస్సీ జనాభా శాతం ఎక్కువ గల రాష్ట్రాలు.. పంజాబ్ (31.9 శాతం), హిమాచల్‌ప్రదేశ్ (25 శాతం).

చేసే కార్మికులు - 4 శాతం, ఇతర పనులు చేసేవారు - 41 శాతం.

- ఉపాంత కార్మికులు: ప్రతిపాదిత సంవత్సరంలో 6 నెలల కంటే తక్కువ పనిని కలిగి ఉంటారో వారిని ఉపాంత కార్మికులు అంటారు. 2011 లెక్కల ప్రకారం వీరి శాతం 24.8.
- **లింగ నిష్పత్తి:** ఒక సమాజంలో, నిర్దిష్ట కాలంలో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఎంత ఉందో తెలుసుకోవటానికి ఉపయోపడే ముఖ్యమైన సామాజిక సూచిక లింగ నిష్పత్తి.
- జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది లింగ నిష్పత్తి.
- దేశంలో ప్రతి 100 మంది మగ పిల్లలకు 103 మంది ఆడ పిల్లలు పుడుతున్నారు. కానీ మగ పిల్లల కంటే ఎక్కువ సంఖ్యలో ఆడ పిల్లలు చనిపోతున్నారు.
- 1951లో దేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి - 946:1000
- 2011లో దేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి - 943:1000
- ఎక్కువ స్త్రీ నిష్పత్తి గల రాష్ట్రం కేరళ (1083:1000)
- తక్కువ స్త్రీ నిష్పత్తి గల రాష్ట్రం హర్యానా (879:1000)
- ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ, పురుష నిష్పత్తి - 993:1000

## అక్షరాస్యత

- 7 సంవత్సరాల వయసుపైబడి ఏ భాషలోనైనా చదివి, రాసే సామర్థ్యాన్ని అక్షరాస్యత అంటారు. 2011 లెక్కల ప్రకారం దేశ అక్షరాస్యత శాతం 74.04. పురుషుల అక్షరాస్యత 82.14 శాతం, స్త్రీల అక్షరాస్యత శాతం 65.46.
- అక్షరాస్యత ఎక్కువ గల రాష్ట్రం కేరళ (94 శాతం), తక్కువ గల రాష్ట్రం బీహార్ (63 శాతం).
- అక్షరాస్యత ఎక్కువ గల కేంద్రపాలిత ప్రాంతం లక్షద్వీప్ (91 శాతం), తక్కువ గల కేంద్రపాలిత ప్రాంతం దాద్రానగర్ హవేలి (76 శాతం).
- సంవత్సరాల వారీగా దేశ అక్షరాస్యత శాతం

| | |
|---|---|
| 1947 | 12 |
| 1951 | 18 |
| 1961 | 28 |
| 1971 | 34 |
| 1981 | 43 |
| 1991 | 52.3 |
| 2001 | 64.48 |
| 2011 | 74.04 |

ముందుపేజి తరువాయి భాగం



## జన సాంద్రత

- ప్రాంత జనాభా / ప్రాంత భూభాగ విస్తీర్ణం చ.కి.మీ. లలో = జనసాంద్రత
- ఒక నిర్దిష్ట వైశాల్యంలో ఉండే ప్రజల సంఖ్య ఆధారంగా జనసాంద్రతను లెక్కిస్తారు.
- 2011 లెక్కల ప్రకారం దేశ జన సాంద్రత 382.
- జనసాంద్రత ఎక్కువ గల రాష్ట్రాలు-బీహార్ (1106), పశ్చిమ బెంగాల్ (1028), తక్కువ గల రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్ (17).
- జనసాంద్రత ఎక్కువ గల కేంద్రపాలిత ప్రాంతం ఢిల్లీ (11320), చండీగఢ్ (9258), తక్కువ గల కేంద్రపాలిత ప్రాంతం అండమాన్ నికోబార్ దీవులు (46 మంది).

- ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రాలు.. మిజోరం (0.1 శాతం), మేఘాలయ (0.6 శాతం).
- సంఖ్యాపరంగా ఎస్సీ జనాభా ఎక్కువ గల రాష్ట్రం ఉత్తరప్రదేశ్, తక్కువగా ఉన్న రాష్ట్రం మిజోరం.
- నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేవ్, లక్షదీవులు, అండమాన్ నికోబార్ దీవులలో ఎస్సీలు లేరు.
- సంఖ్యాపరంగా ఎస్టీ జనాభా ఎక్కువగా మధ్యప్రదేశ్‌లో, తక్కువగా గోవాలో ఉంది.
- ఎస్టీ జనాభా శాతం ఎక్కువగా మిజోరం, తక్కువగా ఉత్తరప్రదేశ్‌లో ఉంది.
- ఎస్టీ జనాభా అసలు లేని రాష్ట్రాలు పంజాబ్, హర్యానా.
- 2011 జనాభా లెక్కల నినాదం.. మన జనాభా లెక్కలు - మన భవిష్యత్.

## వయసుల వివరణ

దేశంలో వివిధ వయసు గల స్త్రీలు, పురుషులు ఎంతమంది ఉన్నారో ఇది తెలియజేస్తుంది. జనాభాకు సంబంధించి ఇది అత్యంత మౌలిక లక్షణం. ఒక దేశ జనాభాను ప్రధానంగా మూడు వర్గాలుగా విభజిస్తారు. అవి..

1. పిల్లల జనాభా: సాధారణంగా 14 సంవత్సరాల వయసు వరకు గల జనాభా.
2. పని చేసే వయసు జనాభా: 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల జనాభా. దేశ జనాభాలో వీరి శాతం 64.
3. వృద్ధులు: 59 సంవత్సరాల వయసు పైబడిన వారు. దేశ జనాభాలో వీరి శాతం 5.

- శ్రామిక జనాభా విభజన: 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు గల జనాభాను శ్రామిక జనాభా అంటారు. వీరు పూర్తి సంవత్సరం లేదా సంవత్సరంలో కొంత భాగం పని చేస్తారు. గృహిణులు చేసే ఇంటిపని ఇందులో భాగం కాదు. భారత జనాభా గణన వీరిని నాలుగు భాగాలుగా వర్గీకరించింది. అవి.. రైతులు - 25 శాతం, వ్యవసాయ కూలీలు - 30 శాతం, పరిశ్రమలలో పని

## జనాభా మార్పు

- ఒక దేశంలో లేదా ప్రాంతంలో నిర్దిష్ట కాలంలో ప్రజల సంఖ్యలో మార్పును జనాభా మార్పు అంటారు.
- జనాభా మార్పును అంకెలు, శాతాలలో వ్యక్తం చేయవచ్చు.
- జనాభా మార్పు = (తరవాత కాలం నాటి జనాభా) - (ముందు కాలం నాటి జనాభా).
- ఒక ప్రాంతంలో జనాభా మార్పు = (జననాల సంఖ్య + ప్రాంతంలోకి వలస వచ్చిన వారి సంఖ్య) - (మరణాల సంఖ్య + ప్రాంతం నుంచి బయటకు వలస వెళ్లిన వారి సంఖ్య).
- జనాభా మార్పును ప్రాథమికంగా జనన, మరణాల ఆధారంగా లెక్కిస్తారు.
- జననాల రేటు: ఒక సంవత్సరంలో 1000 మంది జనాభాకు ఎంత మంది సజీవ పిల్లలు పుట్టారో అది జననాల రేటు.
- 1992లో దేశంలో జననాల రేటు 29, మరణాల రేటు 19.
- 1981 నుంచి జననాల శాతం క్రమేపీ తగ్గుతోంది.
- ఫెర్టిలిటీ శాతం: ఒక మహిళ పునరుత్పత్తి వయసు చివరి వరకు జీవించి ఉండి ప్రస్తుత తీరు ప్రకారం పిల్లలను కంటే పుట్టే మొత్తం పిల్లలను ఫెర్టిలిటీ శాతం అంటారు.
- 1960లో ఫెర్టిలిటీ శాతం 5.6 కంటే ఎక్కువ.
- ప్రస్తుత ఫెర్టిలిటీ శాతం 2.7 కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 1.9.




పీ.కె. వీరాంజనేయులు

సీనియర్ ఫ్యాకల్టీ

- సత్వర గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని 1992-93 నుంచి అమలు చేశారు.
- సంపూర్ణ పారిశుద్ధ్య పథకం 1999లో ప్రారంభమైంది.
- ఇందిరా ఆవాస్ యోజన 1985లో ప్రారంభమైంది.
- మానవాభివృద్ధిలో అత్యంత కీలకమైన రంగాలు : విద్య, వైద్యం
- జననీ సురక్షా యోజన 2005 ఏప్రిల్ 12 న ప్రారంభమైంది.
- వందేమాతరం పథకం 2004 ఫిబ్రవరి 9న మొదలైంది.

# సాక్షర భారత్ ఎప్పుడు ప్రారంభమైంది?

## జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ




రచయిత

దాసరి రాజేందర్

విషయ నిపుణులు


### సామాజిక రంగం-అభివృద్ధి

- 6 - 14 సంవత్సరాల బాలబాలికలకు నిర్బంధ ఉచిత విద్య ప్రభుత్వ బాధ్యత అని తెలిపే అధికరణం ఏది?
  జ: 45
- విద్య ఏ జాబితాలో ఉంది?
  జ: ఉమ్మడి జాబితా
- బాలబాలికలకు ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిన రాజ్యాంగ సవరణ ఏది?
  జ: 86 వ రాజ్యాంగ సవరణ
- 86 వ రాజ్యాంగ సవరణ ఎప్పుడు చేశారు?
  జ: 2002 డిసెంబరు 13
- ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చడానికి ఏ అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చారు?
  జ: 21A
- రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ఏ సంవత్సరంలో చేశారు?
  జ: 2009
- రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
  జ: 2010 ఏప్రిల్ 1
- కొఠారి కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
  జ: 1966
- కొఠారి కమిషన్ విద్యపై ఎంత శాతం వ్యయం చేయాలని సిఫారసు చేసింది?
  GDP లో 6%
- 1951 - 52 లో విద్యారంగానికి చేసిన కేటాయింపులు ఎంత?
  జ: రూ. 64.66 కోట్లు (GDP లో 0.64%)
- 1990 - 91 లో విద్య కేటాయింపులు ఎంత?
  జ: రూ. 19,615 కోట్లు (3.84%)
- 2013 - 14 లో విద్య కేటాయింపులు ఎంత?
  జ: రూ. 4.27 లక్షల కోట్లు (3.10%)
- ఆపరేషన్ బ్లాక్ బోర్డును ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1986
- ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకం ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?
  జ: 1987 ఏప్రిల్ 1
- ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకాన్ని ఉన్నత పాఠశాలలకు ఏ సంవత్సరం నుంచి విస్తరించారు?
  జ: 2000 - 01
- సర్వశిక్షా అభియాన్ (SSA) ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 2000-01
- SSA ప్రధాన లక్ష్యం ఏమిటి?
  జ: సార్వత్రిక ప్రాథమిక విద్య
- మానవ వనరుల అభివృద్ధికి దోహదం చేసే ప్రధాన రంగాలు ఏవి?
  జ: విద్య, వైద్యం
- మానవ వనరుల అభివృద్ధికి వెచ్చించే వ్యయాన్ని ఏమంటారు?
  జ: మానవ మూలధనం
- 5 సంవత్సరాల్లోపు ప్రాథమిక పూర్వ విద్యను ఏమంటారు?
  జ: నియత విద్య
- ప్రాథమిక విద్య అంటే ఏమిటి?
  జ: 1 - 5 తరగతుల వరకు విద్య
- ప్రాథమిక ఉన్నత విద్యలో ఏ తరగతులు ఉంటాయి?
  జ: 6 - 7
- 8 - 10 తరగతులు ఉన్న విద్య ఏది?
  జ: మాధ్యమిక విద్య
- హయ్యర్ సెకండరీ (ఇంటర్మీడియట్) విద్య ఏది?
  జ: 11, 12 తరగతులు
- కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBV) ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 2004 జులై 1
- KGBVలు ఎవరి కోసం ఉద్దేశించినవి?
  జ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనాథ బాలికలు
- మధ్యాహ్న భోజన పథకాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టిన రాష్ట్రం ఏది?
  జ: తమిళనాడు
- మధ్యాహ్న భోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1995 ఆగస్టు 15
- రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 2009
- RMSA ప్రధాన లక్ష్యం ఏమిటి?
  జ: మాధ్యమిక స్థాయిలో డ్రాపౌట్స్ తగ్గించి, హాజరు పెంచడం
- సమాచార, సాంకేతిక విజ్ఞానం ద్వారా విద్యను బోధించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం ఏది?
  జ: విద్యావాహిని
- విద్యావాహిని పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 2003 జూన్ 1
- ఆదర్శ పాఠశాలలు (Modal Schools) ఎప్పుడు ప్రారంభం అయ్యాయి?
  జ: 2010 ఏప్రిల్ 1
- సాక్షర భారత్ ఎప్పుడు ప్రారంభమైంది?
  జ: 2010
- కింగ్ సీజోంగ్ లిటరసీ అవార్డు ఎవరు ఇస్తారు?
  జ: UNESCO
- కింగ్ సీజోంగ్ లిటరసీ అవార్డు పొందిన భారత విద్యా పథకం ఏది?
  జ: సాక్షర భారత్
- నేషనల్ స్కిల్ సర్టిఫికేషన్, మానిటరింగ్ రివార్డ్ స్కీమ్ ప్రారంభించిన తేదీ?
  జ: 2013 సెప్టెంబరు 13
- రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (RUSA) ప్రధాన లక్ష్యం ఏది?
  జ: విశ్వవిద్యాలయాలకు నిధుల పెంపు, ఉన్నత విద్య అభివృద్ధి
- RUSA (రూసా) ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 2013 అక్టోబరు 4
- మొదటి జాతీయ విద్యా విధానం ఎప్పుడు ప్రారంభమైంది?
  జ: 1986
- జిల్లా ప్రాథమిక విద్యా పథకం (DPEP) ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1994
- జాతీయ అక్షరాస్యత మిషన్ ఎప్పుడు ఏర్పాటైంది?
  జ: 1988
- శిక్ష కర్మి ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో అమలవుతోంది?
  జ: రాజస్థాన్
- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఎప్పుడు స్థాపించారు?
  జ: 1953
- UGC కి చట్టబద్ధత ఎప్పుడు లభించింది?
  జ: 1956
- నవోదయ పాఠశాలలను ఎప్పుడు స్థాపించారు?
  జ: 1985 - 86
- కేంద్రీయ స్కూళ్లను ఎప్పుడు స్థాపించారు?
  జ: 1962
- 2012 - 13 నాటికి అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన పిల్లల సంఖ్య?
  జ: 35.3 మిలియన్లు
- 2013-14 లో దేశంలోని ప్రాథమిక పాఠశాలల సంఖ్య?
  జ: 8,58,916
- విశ్వవిద్యాలయాల కమిషన్ ఎప్పుడు ఏర్పాటైంది?
  జ: 1948
- స్వాతంత్ర్యానంతరం విద్యపై నియమించిన మొదటి కమిషన్ ఏది?
  జ: విశ్వవిద్యాలయాల కమిషన్/ రాధాకృష్ణన్ కమిషన్
- మొదలియార్ కమిషన్‌కు మరో పేరు?
  జ: సెకండరీ విద్యా కమిషన్
- మొదలియార్ కమిషన్ ఎప్పుడు ప్రారంభించారు?
  జ: 1952 - 53
- ఈశ్వరీబాయ్ పటేల్ కమిటీ ఎప్పుడు ఏర్పాటైంది?
  జ: 1977
- సాంఘిక ఉపయోగ ఉత్పాదక కృత్యాలు (SUPW) ప్రవేశపెట్టాలని తెలిపిన కమిటీ ఏది?
  జ: ఈశ్వరీబాయ్ పటేల్
- నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎప్పుడు రూపొందించారు?
  జ: 1986

### రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం-2009

(Right To Free & Compulsory Education Act-2009)

- ఈ చట్టాన్ని 2009 లో చేశారు.
- ఇది 2010 ఏప్రిల్ 1 నుంచి అమలైంది.

ప్రధాన అంశాలు:

- ఆదేశ సూత్రాల్లో ఆర్టికల్ 45 ద్వారా 6-14 సంవత్సరాల్లోపు పిల్లలకు ప్రాథమిక విద్య అందించడం
- 86 వ సవరణ (2002) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ఒక హక్కుగా మారుస్తూ 21(A) ఆర్టికల్‌ను చేర్చారు.
- అయితే ఈ చట్టం మైనారిటీ విద్యాసంస్థలకు వర్తించదని సుప్రీంకోర్టు 2014 మే 6 న ఇచ్చిన తీర్పులో పేర్కొంది.
- 6 - 14 సంవత్సరాల బాలబాలికలను పాఠశాలలో చేర్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థలు చొరవ తీసుకోవాలి.
- 1 - 5 తరగతి విద్యార్థుల నివాస ప్రాంతానికి కిలోమీటరు పరిధిలోనే పాఠశాల ఉండాలి.
- అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేదలకు కేటాయించాలి.
- ప్రవేశ పరీక్షలు నిర్వహించకూడదు.
- ప్రవేశ రుసుం, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయకూడదు.
- ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1 : 30 గా ఉండాలి.
- ఈ చట్టాన్ని అమలు చేసేందుకయ్యే వ్యయాన్ని కేంద్ర రాష్ట్రాలు 65 : 35 నిష్పత్తిలో పంచుకుంటాయి.
- కేంద్రీయ, నవోదయ పాఠశాలల్లో పేదలకు సీట్లు కేటాయించాలి.
- విద్యార్థులకు ఎట్టిపరిస్థితుల్లోనూ శారీరక, మానసిక శిక్షలు విధించకూడదు.

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

# 'ఆయుష్మాన్ భారత్' పథకం ఉద్దేశం ఏమిటి?

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** కిందివాటిలో 2018-19 బడ్జెట్ ప్రకారం వ్యక్తిగత ఆదాయపుపన్ను, కార్పొరేట్ పన్నులతోపాటు అదనంగా విధించే సెస్ (cess) ఏది?

I. 1% ప్రాథమిక విద్యా సెస్

II. 2% సెకండరీ, ఉన్నత విద్యా సెస్

II. 4% ఆరోగ్య, విద్యా సెస్

1) I సరైంది 2) I, II సరైనవి

3) III సరైంది 4) II సరైంది

**2.** 2018 - 19 బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 80D ప్రకారం వృద్ధులకు మినహాయింపు పరిమితిని రూ.30,000 నుంచి ఎంతకు పెంచారు?

1) రూ.50,000 2) రూ.60,000

3) రూ.70,000 4) రూ.80,000

**3.** 2018 - 19 బడ్జెట్‌లో ప్రకటించిన 'ఆపరేషన్ గ్రీన్స్' లక్ష్యం ఏమిటి?

1) వ్యవసాయ లాజిస్టిక్స్ (logistics) ను ప్రమోట్ చేయడం

2) వ్యవసాయోత్పత్తులకు తగిన ప్రాసెసింగ్ సదుపాయాలు కల్పించడం

3) వ్యవసాయోత్పత్తిదారుల సంఘాలను ప్రమోట్ చేయడం

4) పైవన్నీ

**4.** కిందివాటిలో 2018 - 19 బడ్జెట్‌లో ఏర్పాటు చేయనున్న ఫండ్స్ ఏవి?

I. దీర్ఘకాల నీటిపారుదల అభివృద్ధి నిధి (LTIF)

II. సూక్ష్మ నీటిపారుదల అభివృద్ధి నిధి (MIF)

III. చేపలు, రొయ్యల అవస్థాపనా అభివృద్ధి నిధి (FAIDF)

IV. పశుగణాభివృద్ధి నిధి (AHIDF)

1) I, II సరైనవి 2) III, IV సరైనవి

3) I, II, III సరైనవి 4) అన్నీ సరైనవే

**5.** 2018 - 19 బడ్జెట్‌లో 'సంస్థాగత పరపతి' లక్ష్యం ఏమిటి?

1) రూ.10.5 లక్షల కోట్లు 2) రూ.11 లక్షల కోట్లు

3) రూ.11.5 లక్షల కోట్లు 4) రూ.12 లక్షల కోట్లు

**6.** విద్యాభివృద్ధికి 2018-19 బడ్జెట్‌లో ప్రకటించిన పథకం ఏది?

1) RISE 2) HEFA

3) RITES 4) SANKALP

**7.** 2018 - 19 బడ్జెట్‌లో గోబర్-ధన్ (GOBAR - DHAN) పథకంగా ప్రకటించిన పథకం పూర్తి పేరేమిటి?

1) గాల్వనైజింగ్ ఆర్గానిక్ బయో-అగ్రో రిసోర్స్‌డాన్

2) గోబర్‌గ్యాస్ ఆపరేటింగ్ ప్లాంట్ బేస్డ్ అగ్రి రిసోర్స్ దాన్

3) గోబర్ బేస్డ్ అగ్రి రిసోర్సెస్ దాన్ 4) పైవేవీ కావు

**8.** 2018 -19 లో జి.డి.పి. (GDP) లో కోశ లోటు ఎంత?

1) 3.1% 2) 3.2% 3) 3.3% 4) 3.4%

**9.** కిందివాటిలో 'ఇమాందారీ కా ఉత్సవ్' గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది ఏది?

1) డీమానిటైజేషన్ (పెద్దనోట్ల రద్దు) 2) GST

3) E - NAM 4) పైవన్నీ

**10.** కిందివాటిలో 2018-19 బడ్జెట్‌లో ప్రకటించిన 'ఆయుష్మాన్ భారత్' పథకానికి సంబంధించి సరైనవి?

I. 1.5 లక్షల ఆరోగ్య, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు

II. 10 కోట్ల కుటుంబాల్లో ఇంచుమించు 50 కోట్ల మందికి లబ్ధి చేకూరే విధంగా సంవత్సరంలో ఒక్కో కుటుంబానికి 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించడం

III. ప్రతి 3 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో కనీసం ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం

1) I, II సరైనవి 2) II, III సరైనవి

3) I, III సరైనవి 4) అన్నీ సరైనవే

**11.** ఎన్ని కోట్ల టర్నోవర్ ఉన్న కంపెనీలకు 25% వరకు కార్పొరేట్ పన్ను తగ్గింపును వర్తింపజేయాలని 2016 - 17 లో నిర్ణయించారు?

1) రూ.200 కోట్లు 2) రూ.250 కోట్లు

3) రూ.300 కోట్లు 4) రూ.350 కోట్లు




రచయిత:

దాడి నారాయణరావు

అసిస్టెంట్ ప్రొఫెసర్


**12.** కిందివాటిలో సరైన దాన్ని గుర్తించండి.

I. రూ.76,306 సగటు పన్ను చెల్లింపుతో 2016 - 17లో 1.89 కోట్ల వేతనదారులు రూ.1.44 లక్షల కోట్ల పన్ను చెల్లించారు.

II. రూ.25,753 సగటు పన్ను చెల్లింపుతో 1.88 కోట్ల వ్యాపారులు రూ.48,000 కోట్ల పన్ను చెల్లించారు.

1) I మాత్రమే సరైంది 2) II మాత్రమే సరైంది

3) I, II సరైనవి 4) I, II సరైనవికావు

**13.** 2018-19 బడ్జెట్‌లో పేర్కొన్న 'ప్రధానమంత్రి పరిశోధనాకారుల పథకం' (PMRF) ప్రకారం

I. ప్రతి సంవత్సరం IIT, NIT ల నుంచి 1000 మంది ఉత్తమ బి.టెక్ విద్యార్థులను పరిశోధనలకు ఎంపిక చేస్తారు.

II. తగిన ఫెలోషిప్ ఇవ్వడం ద్వారా IIT, IISc లలో Ph.D ప్రవేశాలు కల్పిస్తారు.

III. దేశంలో అత్యున్నత విద్యా సంస్థల్లో వారంలో కొద్ది గంటలైనా బోధనకు తగిన సామర్థ్యాలు పెంపొందించుకుంటారనేది ఒక లక్ష్యం

1) III మాత్రమే సరైంది 2) II, III మాత్రమే సరైనవి

3) అన్నీ సరైనవే 4) I మాత్రమే సరైంది

**14.** 2018 - 19 బడ్జెట్‌లో బ్యాంకులు, పోస్టాఫీసుల్లో వృద్ధులు చేసిన డిపాజిట్లపై వడ్డీ ఆదాయంపై పన్ను పరిమితిని రూ. 10,000 నుంచి ఎంతకు పెంచారు?

1) రూ.50,000 2) రూ.1,00,000

3) రూ.1,50,000 4) రూ.2,00,000

**15.** కిందివాటిలో 'ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్'కి సంబంధించి సరైనవి ఏవి?

I. 2022 సంవత్సరం నాటికి ఎస్టీ జనాభాలో 50% వరకు కనీసం 20,000 విద్యార్థులకు విద్య లభించేలా చేయడం

II. ఏకలవ్య స్కూళ్లు నవోదయ విద్యాలయాలకు అనుబంధంగా ఉంటాయి.

III. ఏకలవ్య స్కూళ్లు స్థానిక కళలు, సంస్కృతిని పెంపొందించడంతో పాటు విద్యార్థులకు క్రీడలు, నైపుణ్యాభివృద్ధిలో తగిన శిక్షణ ఇస్తాయి.

1) I సరైంది 2) I, II సరైనవి

3) అన్నీ సరైనవే 4) పైవేవీకావు

**16.** 'ప్రధానమంత్రి వయ వందన యోజన్ పథకం (PMVVY) కింద 2018 - 19 బడ్జెట్‌లో పెన్షన్ స్కీమ్‌లో పెట్టుబడి పరిమితి రూ.7.5 లక్షల నుంచి ఎంతకు పెంచారు?

1) రూ.10 లక్షలు 2) రూ.12.5 లక్షలు

3) రూ.15 లక్షలు 4) రూ.25 లక్షలు

**17.** 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని 2018 -19 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా ఆదాయం రెట్టింపు కోసం చేపట్టిన చర్యలేవి?

1) వచ్చే 'ఖరీఫ్' నాటికి ప్రభుత్వం ప్రకటించిన పంటలకు తగిన కనీస మద్దతు ధరను ఇవ్వడం ద్వారా వారి ఉత్పత్తి వ్యయం కంటే కనీసం $1\frac{1}{2}$ రెట్లు ధరలను ప్రకటించడం ఒక ఉద్దేశం.

2) గ్రామీణ వ్యవసాయ మార్కెట్లను (GrAMs) 22,000 గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేసి, నవీకరించడం

3) గ్రామీణ వ్యవసాయ మార్కెట్లను e - NAM లతో అనుసంధానించి, వాటిపై నియంత్రణలను తొలగించి, వాటి ద్వారా వినియోగదారులకు నేరుగా వ్యవసాయదారులు అమ్ముకునే సౌలభ్యం కల్పించడం 4) పైవన్నీ

**18.** ఆదాయపు పన్ను గణనలో 'స్టాండర్డ్ డిడక్షన్' కింద పరిమితికి సంబంధించి 2018 - 19 బడ్జెట్‌లో ప్రతిపాదించిన వాటిలో సరైంది ఏది?

1) ఉద్యోగుల వేతన ఆదాయంలో రూ. 40,000 వరకు మినహాయింపుగా తగ్గించవచ్చు

2) పన్ను వర్తించే ఆదాయం గణించే ముందు వేతన ఆదాయంలో నేరుగా 'స్టాండర్డ్ డిడక్షన్' ఆదాయాన్ని మినహాయించవచ్చు.

3) 2005-06 బడ్జెట్‌లో అప్పటి ఆర్థికమంత్రి పి.చిదంబరం ప్రత్యక్ష పన్ను చట్టంలో ఉన్న 'స్టాండర్డ్ డిడక్షన్‌'ను ఉపసంహరించారు

4) పైవన్నీ

**19.** కిందివాటిలో 2018 -19 బడ్జెట్‌లో 'ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పథకం (EPFO) కింద చేపట్టిన చర్యల్లో సరైంది ఏది?

I. వృత్తి ఉద్యోగాల్లో కొత్తగా ప్రవేశించిన మహిళల వేతనంలో 10%, 12% బదులు 8% సబ్‌స్క్రిప్షన్ చెల్లిస్తే సరిపోతుంది.

II. ఉద్యోగంలో కొత్తగా ప్రవేశించిన ఇతరులు EPFO కింద 12% సబ్‌స్క్రిప్షన్ చెల్లించాలి.

1) I సరైంది 2) II సరైంది

3) I, II సరైనవే 4) I, II సరైనవి కావు

**20.** కింది అంశాల్లో సరైంది ఎంపిక చేయండి.

I. 2012-13 నుంచి 2014 -15 మధ్య 'సామాజిక సేవల'పై చేసిన వ్యయం జీడీపీలో సగటున 6 శాతం వరకు ఉంది.

II. జీడీపీలో సామాజిక సేవలపై చేసిన వ్యయం 2015 -16లో 5.8% నుంచి 2017-18లో 6.6%గా వృద్ధి నమోదైంది.

1) I మాత్రమే సరైంది 2) II మాత్రమే సరైంది

3) I, II సరైనవే 4) I, II సరికావు

**21.** 2014 -15 నుంచి 2017 -18 మధ్య భారత ఆర్థిక వ్యవస్థ సగటు జీడీపీ (GDP) వృద్ధిరేటు ఎంత?

1) 7 శాతం 2) 7.1 శాతం

3) 7.2 శాతం 4) 7.3 శాతం

**22.** 2018 జనవరి 12 నాటికి భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎన్ని బిలియన్ డాలర్లు?

1) 390 బిలియన్ల అమెరికన్ డాలర్లు

2) 414 బిలియన్ల అమెరికన్ డాలర్లు

3) 424 బిలియన్ల అమెరికన్ డాలర్లు

4) 434 బిలియన్ల అమెరికన్ డాలర్లు

**23.** 2017 -18 సేవల రంగ వృద్ధిరేటు (జీడీపీ)లో అంచనా ఎంత?

1) 8 శాతం 2) 8.1 శాతం

3) 8.3 శాతం 4) 8.4 శాతం

**24.** భారతదేశ వాస్తవిక తలసరి ఆదాయం అంచనా ఎంత? (2011 -12 స్థిర ధరల్లో)

1) రూ.86,660 2) రూ.95,660

3) రూ.77,300 4) రూ.85,700

**25.** కిందివాటిలో పొదుపు-పెట్టుబడి అంతరం అధికంగా ఉన్న సంవత్సరం ఏది?

1) 2012 -13 2) 2013 -14

3) 2014 -15 4) 2015 -16

**26.** కిందివాటిలో 2015 -16లో అత్యధిక 'పొదుపు రేటు' ఉన్న రంగం ఏది?

1) ప్రభుత్వ రంగం 2) ప్రైవేట్ కార్పొరేట్ రంగం

3) గృహ రంగం 4) పైవేవీకావు

**27.** 2015 -16లో మొత్తం పొదుపులో 'గృహ రంగం' శాతం ఎంత?

1) 59 శాతం 2) 69 శాతం

3) 60 శాతం 4) 70 శాతం

**28.** 2017 సెప్టెంబరు 30 నాటికి విదేశీ రుణ భారం ఎంత?

1) 480.6 బిలియన్ డాలర్లు

2) 489.5 బిలియన్ డాలర్లు

3) 475.4 బిలియన్ డాలర్లు

4) 495.7 బిలియన్ డాలర్లు

**29.** 2017 అమెరికా 'జియోలాజికల్ సర్వే' అంచనా ప్రకారం ప్రపంచ నికర పంట భూమి విస్తీర్ణంలో 179.8 మిలియన్ హెక్టార్లతో భారతదేశం ఎన్నో స్థానంలో ఉంది?

1) ప్రథమ 2) ద్వితీయ 3) తృతీయ 4) నాలుగో

**30.** 2011 - 12 ప్రాతిపదిక సంవత్సరం ఆధారంగా పారిశ్రామికోత్పత్తి సూచిక (IIP) ప్రకారం 2017 ఏప్రిల్-నవంబరు మధ్య పారిశ్రామికోత్పత్తి వృద్ధిరేటు ఎంత?

1) 3 శాతం 2) 4 శాతం

3) 3.2 శాతం 4) 4.2 శాతం

**31.** 2019 - 20 నాటికి భారత లాజిస్టిక్స్ (logistics) మార్కెట్ ఎన్ని బిలియన్లుగా ఉండబోతోంది?

1) 201 బిలియన్ డాలర్లు

2) 215 బిలియన్ డాలర్లు

3) 210 బిలియన్ డాలర్లు

4) 221 బిలియన్ డాలర్లు

**32.** 2016 -17 సవరించిన జాతీయాదాయ అంచనాల ప్రకారం జీవీఏ (GVA)లో ప్రాథమిక రంగం వాటా ఎంత శాతం? (ప్రస్తుత ధరల్లో)

1) 19.4 శాతం 2) 20.4 శాతం

3) 17.3 శాతం 4) 16.5 శాతం

**33.** 2017-18 మొదటి ముందస్తు అంచనాల ప్రకారం వృద్ధిరేటులో తగ్గుదల కనిపించిన రంగం ఏది?

1) వ్యవసాయం 2) తయారీ రంగం

3) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, రక్షణ, ఇతర సేవలు

4) పైవన్నీ

**34.** కిందివాటిలో 'ఉజ్వల ప్లస్' పథకానికి సంబంధించి సరికానిది ఏది?

1) 2011 సామాజిక - ఆర్థిక కుల గణనలో నమోదు కాని బడుగులకు ఈ పథకాన్ని వర్తింపజేయడం

2) ఉపాంత రైతుల కుటుంబాలకు LPG కనెక్షన్లు ఇవ్వడం

3) దుర్భర ప్రాంతాల్లో నివసించే కుటుంబాలకు LPG కనెక్షన్లు అందజేయడం 4) పైవన్నీ

**35.** 55.2 శాతం వాటాతో భారతదేశ జీవీఏ (GVA)లో భాగంగా ఉన్న సేవల రంగం 2017 - 18లో జీవీఏ (GVA)లో ఎంత శాతం వృద్ధి నమోదు చేసింది?

1) 72.5 శాతం 2) 62.7 శాతం

3) 79.4 శాతం 4) 52.5 శాతం

**36.** కిందివాటిలో భారతదేశ వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి సరైంది ఏది?

1) 2011 - 12 నుంచి వ్యవసాయ రంగ జీవీఏ (GVA)లో పశుగణాభివృద్ధి వాటా పెరుగుతోంది.

2) 2011 -12లో వ్యవసాయంలో పంటల వాటా 65 శాతం నుంచి 2015 -16 నాటికి 60 శాతానికి తగ్గింది.

3) A, B రెండూ సరైనవే

4) A, B రెండూ సరికావు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 11-2 | 21-4 | 31-2 |
| 2-1 | 12-3 | 22-2 | 32-2 |
| 3-4 | 13-3 | 23-3 | 33-4 |
| 4-2 | 14-1 | 24-1 | 34-1 |
| 5-2 | 15-3 | 25-1 | 35-1 |
| 6-1 | 16-3 | 26-2 | 36-3 |
| 7-1 | 17-4 | 27-1 | |
| 8-3 | 18-4 | 28-4 | |
| 9-1 | 19-3 | 29-1 | |
| 10-1 | 20-3 | 30-3 | |

# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

### భారతదేశం - బ్రిటిష్ పాలనా ప్రభావం

★ బ్రిటిష్ పాలనకు పూర్వం భారతదేశంలో ఉన్న సామాజిక వ్యవస్థ లక్షణాలు
1. స్వయం సమృద్ధి
2. సహజవనరుల సుసంపన్నత
3. కుల ప్రాతిపదిక శ్రమ విభజన
4. నైపుణ్యం ఉన్న చేతివృత్తులు
5. వస్తు మార్పిడి పద్ధతి
6. సమష్టి కుటుంబ వ్యవస్థ
7. న్యాయ నిర్ణయాధికారం ఉన్న గ్రామ పంచాయతీలు
8. రాచరిక వ్యవస్థ

# రైత్వారీ పద్ధతిని ప్రారంభించింది?

★ "భారత ప్రజల నుంచి మనం పొందేది ముఖ్యం కానీ వారిని బాగుపరచడం కాదు" అన్నది ఎవరు?
జ: లార్డ్ శాలిస్ ప్రభువు

★ బ్రిటిష్ పాలనా కాలాన్ని ఆర్థిక చరిత్రకారులు ఎన్ని రకాలుగా విభజించారు?
జ: 3 రకాలు. అవి: 1. వాణిజ్య మూలధన దశ
2. పారిశ్రామిక మూలధన దశ
3. మూలధన పెట్టుబడుల దశ

★ లేజాఫేర్ అంటే ఏమిటి?
జ: ఆర్థిక వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోకపోవడం

★ గ్యారంటీ లాభాల ప్రాతిపదికన బ్రిటిషర్లు ఏ రంగంలో నిర్మాణాలు ప్రారంభించారు?
జ: రైల్వేలు

★ నూతన గ్యారంటీ విధానం కింద రైల్వేల్లో బ్రిటిషర్లు చెల్లించిన వడ్డీ రేటు ఎంత?
జ: 3.5%

★ నూతన గ్యారంటీ విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1882

★ భారతదేశ గ్రామాలను 'చిన్నపాటి రిపబ్లిక్‌లు' అని పోల్చింది?
జ: చార్లెస్ మెట్‌కాఫ్

★ బ్రిటిషర్లు తోటల పెంపకంలో అంతర్జాతీయ ఏకస్వామ్యాధికారాన్ని ఏ కాలంలో పొందారు?
జ: 1857 - 60

★ పారిశ్రామిక మూలధన దశలో "బ్రిటన్ పారిశ్రామిక ఉత్పత్తులకు భారత్ మార్కెట్"గా మారింది అన్నది ఎవరు?
జ: హెలెన్ లాంబ్

★ బ్రిటిష్ పాలన అనుకూల ప్రభావాలు ఏవి?
జ: 1. ఆంగ్ల విద్య 2. జాతీయభావం వృద్ధి
3. ఆధునిక దృక్పథం 4. న్యాయ సంస్కరణలు
5. రవాణా, సమాచార రంగాల వృద్ధి
6. రాజకీయ - ఆర్థిక ఐక్యత

★ బ్రిటిష్ పాలన ప్రతికూల ప్రభావాలు ఏవి?
జ: 1. చిన్న పరిశ్రమలు నాశనం
2. భూ దోపిడీ
3. వ్యవసాయ వాణిజ్యీకరణ
4. పారిశ్రామిక తిరోగమనం
5. కరవు కాటకాల వృద్ధి

★ 'ఇండస్ట్రియల్ ఎవల్యూషన్ ఆఫ్ ఇండియా' రచయిత ఎవరు?
జ: డి.ఆర్. గాడ్గిల్

★ బ్రిటిష్ పాలన వల్ల చిన్న పరిశ్రమలు నాశనం కావడానికి కారణాలు ఏవి?
జ: 1. నవాబులు, స్థానిక రాజులు లేకపోవటం
2. బ్రిటిష్ ఆర్థిక విధానాలు
3. విదేశీ వస్తువుల నుంచి పోటీ, వాటి తక్కువ ధరలు
4. విదేశీ వస్తు వ్యామోహం

★ జమీందారీ విధానాన్ని ప్రవేశపెట్టింది ఎవరు?
జ: కారన్‌వాలీస్. (1793 లో బీహార్‌లో, బెంగాల్‌లో ప్రవేశపెట్టారు)

★ జమీందారీ విధానంలో శిస్తు వసూలు అధికారి ఎవరు?
జ: జమీందారు

★ రైత్వారీ పద్ధతిని ఎవరు ప్రారంభించారు?
జ: మన్రో

★ రైత్వారీ పద్ధతిని ఎక్కడ ప్రారంభించారు?
జ: మద్రాసు, బొంబాయి

★ ఏ భూస్వామ్య విధానంలో మధ్యవర్తులు ఉండరు?
జ: రైత్వారీ పద్ధతి




రచయిత:
దాసరి రాజేందర్
విషయ నిపుణులు


★ రైత్వారీ పద్ధతిలోని ప్రధాన అంశం ఏది?
జ: మధ్యవర్తులు లేకపోవటం

★ మహల్వారీ పద్ధతిని ఎవరు ప్రవేశపెట్టారు?
జ: విలియం బెంటింక్ (1833)

★ మహల్వారీ పద్ధతిని ఏ ప్రాంతాల్లో ప్రారంభించారు?
జ: పంజాబ్, ఆగ్రా, అయోధ్య

★ మహల్వారీ పద్ధతిలో భూమి శిస్తు ఎవరు వసూలు చేస్తారు?
జ: గ్రామపెద్ద

★ వ్యవసాయ వాణిజ్యీకరణ ఏ కాలంలో జరిగింది?
జ: 1850 - 1947

★ బ్రిటిషర్లు వ్యవసాయ వాణిజ్యీకరణ విధానంలో అధికంగా ప్రోత్సహించిన పంటలు ఏవి?
జ: పత్తి, జనుము, పొగాకు

★ రైతులను వాణిజ్య పంటలు పండించేలా ప్రోత్సహించడానికి బ్రిటిషర్లు నియమించిన ఉద్యోగులను ఏమంటారు?
జ: గొనుస్తాస్

★ "పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా" గ్రంథ రచయిత?
జ: దాదాభాయ్ నౌరోజీ

★ "డ్రెయిన్ సిద్ధాంతం" తెలిపింది ఎవరు?
జ: నౌరోజీ

★ నౌరోజీ అభిప్రాయం ప్రకారం దేశంలో బ్రిటిషర్లు ఆర్థిక దోపిడీ ఏ రూపంలో చేశారు?
జ: హోమ్‌చార్జీలు

★ హోమ్‌చార్జీలు అంటే ఏమిటి?
జ: పాలనా వ్యయాలు

★ హోమ్‌చార్జీలకు ఉదాహరణలు తెలపండి.
జ: రుణాలు, వాటికి చెల్లించిన వడ్డీలు, రైల్వే పెట్టుబడులు, అధికారుల జీతాలు, పెన్షన్లు, అలవెన్సులు

★ సంపద దోపిడీ (హోమ్ ఛార్జీలు) ప్రభావాలు ఏమిటి?
జ: మూలధనం కొరత, అల్ప ఉత్పత్తి, పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక వ్యవస్థ స్తబ్ధత

★ వ్యవసాయ వాణిజ్యీకరణ ప్రధాన ఫలితం ఏది?
జ: ఆహార ధాన్యాలు

★ ఆహార ధాన్యాల కొరత దేనికి దారి తీసింది?
జ: కరవు కాటకాలు

★ బెంగాల్‌లో ఏ సంవత్సరంలో క్షామం వచ్చింది?
జ: 1943

★ భారత్‌లో అతిపెద్ద క్షామం ఎక్కడ వచ్చింది?
జ: బెంగాల్‌లో

★ భారత్‌లో తొలి రైల్వేలైన్‌ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1853

★ పోస్టల్ వ్యవస్థను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1837

★ బ్యాంక్ ఆఫ్ హిందుస్తాన్‌ను ఏ సంవత్సరంలో స్థాపించారు?
జ: 1770

# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

# ఉజ్వల పథకం ఎవరి కోసం ఉద్దేశించింది..?

✪ కుటుంబ నియంత్రణ బీమా పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2005

✪ జననీ శిశు సురక్ష కార్యక్రమం (JSSK) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2011 అక్టోబరు 2

✪ జవహర్ బాలల ఆరోగ్య రక్ష కార్యక్రమం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2010 నవంబరు 14

✪ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NRHM) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2005 ఏప్రిల్ 12

✪ జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ (NUHM) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2013 ఏప్రిల్ 12

✪ NRHM, NUHM లను ఏ సంవత్సరంలో విలీనం చేశారు?
జ: 2013

✪ NRHM, NUHM ల విలీనం ద్వారా ఏర్పాటైన మిషన్ ఏది?
జ: నేషనల్ హెల్త్ మిషన్ (NHM)

✪ ఇందిరా మాతృత్వ సహయోగ్ యోజన ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2010 అక్టోబరు 2

✪ జాతీయ మలేరియా నియంత్రణ పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1957

✪ క్షయ నియంత్రణ పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1995

✪ జాతీయ కుష్ఠు నిర్మూలన పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1983

✪ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2007

✪ ఇందిరా మహిళా యోజన ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1995 ఆగస్టు 20

✪ ICDS ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1975

✪ లైంగిక దాడికి గురైనవారికి పునరావాసం కల్పించే పథకం ఏది?
జ: ఉజ్వల 2007

✪ మహిళా సమృద్ధి యోజన (MSY) ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1993 అక్టోబరు 2

✪ మొదటి ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు ఎంత?
జ: రూ. 65.2 కోట్లు.

✪ ఎనిమిదో ప్రణాళికలో ఆరోగ్యరంగ కేటాయింపులు ఎంత?
జ: రూ. 7575 కోట్లు.

✪ పదో ప్రణాళికలో ఆరోగ్యరంగ కేటాయింపులు ఎంత?
జ: రూ. 58,920 కోట్లు

✪ 11 వ ప్రణాళికలో ఆరోగ్యరంగ కేటాయింపులు ఎంత?
జ: రూ. 1,40,135 కోట్లు

✪ మొదటి ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు, మొత్తం కేటాయింపుల్లో ఎంత శాతం?
జ: 8.32%

✪ ఎనిమిదో ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు, మొత్తం కేటాయింపుల్లో ఎంత శాతం?
జ: 1.74%

✪ తొమ్మిదో ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు, మొత్తం కేటాయింపుల్లో ఎంత శాతం?
జ: 2.3%

✪ పదో ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు, మొత్తం కేటాయింపుల్లో ఎంత శాతం?
జ: 2.1%

✪ 11వ ప్రణాళికలో ఆరోగ్య రంగ కేటాయింపులు, మొత్తం కేటాయింపుల్లో ఎంత శాతం?
జ: 2.4%

✪ WHO భారత్‌ను పోలియో రహిత దేశంగా ఎప్పుడు ప్రకటించింది?
జ: 2013 జనవరి13

✪ జాతీయ ఆరోగ్య విధానం ఏ సంవత్సరంలో నూతనంగా ప్రవేశపెట్టారు?
జ: 2002

✪ జాతీయ ఆరోగ్య పరిశోధనా విధానం ఏ సంవత్సరంలో రూపొందించారు?
జ: 2011

✪ స్వచ్ఛ భారత్ మిషన్ ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 2014 అక్టోబరు 2

✪ దేశంలో జాతీయ ఫైలేరియా నిర్మూలన పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1955

✪ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1962

✪ జాతీయ అంధత్వ నివారణ పథకం ఏ సంవత్సరం ప్రారంభించారు?
జ: 1976




రచయిత
దాసరి రాజేందర్
విషయ నిపుణులు


✪ జాతీయ క్యాన్సర్ నివారణ పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1975 - 76

✪ పల్స్‌పోలియో పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
జ: 1995 - 96

✪ భారత్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 1951లో ఎన్ని ఉన్నాయి?
జ: 725

### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

★ రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలో నేరుగా ఉన్న ద్రవ్యం ఏది?
జ: హైపవర్డ్ మనీ

★ ప్రభుత్వం హామీ ఇచ్చి, చట్టబద్ధంగా చలామణిలో ఉండే కరెన్సీ ఏది?
జ: ఫియట్ మనీ

★ ద్రవ్యానికి ఉండే లక్షణాలు ఉన్న వాటిని ఏమంటారు?
జ: నియర్ మనీ

★ చట్టవిరుద్ధ విదేశీ మారకాన్ని వైట్‌మనీగా మార్చే విధానం ఏది?
జ: మనీ లాండరింగ్

★ ప్రధాన ఖాతాదారులకు బ్యాంకులు ఇచ్చే రుణాలపై వడ్డీ రేటును ఏమంటారు?
జ: ప్రధాన వడ్డీ రేటు (Prime Lending Rate)

★ భారతదేశంలో నోట్ల జారీకి అనుసరించే పద్ధతి/విధానం ఏది?
జ: కనిష్ఠ నిల్వల పద్ధతి

★ భారత్‌లో కనిష్ఠ నిల్వల పద్ధతి ఎప్పుడు ప్రవేశపెట్టారు?
జ: 1956

# ఇ-క్రాంతి కార్యక్రమం ఉద్దేశం..?

ఏపీపీఎస్సీ ప్రత్యేకం

## ప్రభుత్వ విధానాలు


ఎస్. పార్థసారధి రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ




**ప్రజలకు వీలైనంత సులభ రీతిలో వేగంగా సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రకరకాల డిజిటల్ కార్యక్రమాలను ప్రారంభించింది. మరికొన్నింటిని త్వరలో అందుబాటులోకి తేనుంది. విద్యార్థుల్లో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించేందుకు, గ్రామ ప్రజల్లో డిజిటల్ సాధికారత సాధించేందుకు ప్రత్యేక పోర్టర్లు రూపొందించింది. డిజిటల్ ఇండియాలో భాగంగా 'స్వయం కోర్సులు', 'ఇ- బుక్స్', 'ఇ- క్లాసెస్' వంటి సౌకర్యాలు కల్పిస్తోంది. ఈ వివరాలన్నింటినీ పోటీ ~~పబ్లిక్ సర్వీస్ కమిషన్~~ పరీక్షల కోణంలో సమగ్రంగా తెలుసుకుందాం.**

### జవహర్ నాలెడ్జ్ సెంటర్లు

★ దేశంలోనే మొదటగా మానవ వనరుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004లో జవహర్ నాలెడ్జ్ సెంటర్లను ఏర్పాటు చేసింది.

★ ఇంజనీరింగ్, ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులకు 'లెర్నింగ్ బై లిజనింగ్' పద్ధతి ద్వారా కాకుండా 'లెర్నింగ్ బై డూయింగ్' విధానం ద్వారా వారిలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ప్రయత్నం చేస్తోంది.

### డిజిటల్ లిటరసీ కార్యక్రమం

* ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళల కోసం 2015 నవంబరు 19న 'డిజిటల్ లిటరసీ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది.
* ఈ కార్యక్రమాన్ని ఇంటెల్, ఎయిర్‌టెల్ ఉమ్మడి సహకారంతో విజయవాడలో ఆరంభించారు.
* ఈ డిజిటల్ టెక్నాలజీ ద్వారా మహిళలు కావాల్సిన సమాచారాన్ని తెలుసుకోవడమే కాకుండా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు
* స్వయం సహాయక బృందాల్లోని మహిళలను 2016 మార్చి లోపు సమాచార, సాంకేతిక రంగాల్లో అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ డిజిటల్ టెక్నాలజీ ముఖ్యోద్దేశం.
* ఈ కార్యక్రమం ద్వారా మహిళలు మెయిల్స్ పంపడం, సమాచారం కోసం ఇంటర్నెట్‌ను ఉపయోగించడం వంటివి నేర్చుకుంటారు.

### ఇ - క్యాబినెట్

✦ దేశంలో మొదటగా ఏపీ ప్రభుత్వం 'ఇ - క్యాబినెట్' విధానాన్ని ప్రవేశ పెట్టింది. 'ఇ - క్యాబినెట్' అంటే శాసన సభ, శాసన మండలి కార్యక్రమాల్లో సమాచార సాంకేతిక వ్యవస్థలను ఉపయోగించడం.

✦ ఈ కార్యక్రమం ద్వారా పేపర్ వాడకాన్ని తగ్గించడమే కాకుండా పరోక్షంగా పర్యావరణ సంరక్షణకు వీలు కల్గుతుంది.

### జాతీయ సమాచార కేంద్రం

★ దీనిని 1976లో ప్రారంభించారు.

★ ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించడంలో ఎన్ఐసీ ప్రధాన పాత్ర పోషిస్తోంది.



★ వికేంద్రీకరణ ప్రణాళిక నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో ఎన్ఐసీ కీలక పాత్ర పోషిస్తుంది.

భారతదేశంలో ఇ-గవర్నెన్స్ విధానాలను పైనుంచి కింది స్థాయి వరకు అందించడంలో ఎన్ఐసీ క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.

కేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఇ-గవర్నెన్స్ విధానాలకు సంబంధించిన అప్లికేషన్లను ప్రభుత్వ శాఖల్లో నెలకొల్పడంలో ఎన్ఐసీ ప్రధాన పాత్ర పోషిస్తోంది.

### ప్రధానమంత్రి ఇ - బస్తా

✦ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్రం 'ప్రధానమంత్రి ఇ-బస్తా' కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.

✦ భారత పౌరులు, విద్యార్థుల్లో సాధికారతను సాధించాలనేది ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రచురణ కర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలను ఒకే వేదికమీదికి తీసుకురావడమే 'ఇ బస్తా' ప్రధాన ఉద్దేశం.

✦ హిందీ భాషలో 'బస్తా' అంటే 'స్కూల్ బ్యాగ్' అని అర్థం.

✦ ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ 'ఇ బుక్స్'ను తమ కంప్యూటర్లు, టాబ్లెట్లు, సెల్‌ఫోన్లలోకి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ అయిన బుక్స్‌ను తమకిష్టమైన వేళల్లో విద్యార్థులు చదువుకోవచ్చు.

### ఇ - నిక్షయ్ (e - Nikshay)

★ ఈ కార్యక్రమాన్ని National Informatics Center అభివృద్ధి పరచింది.

★ జాతీయ క్షయ నిర్మూలనా కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకుగాను 'నిక్షయ్' అనే డిజిటల్ కార్యక్రమాన్ని రూపొందించారు.

★ వివిధ నూతన సాంకేతిక ప్రక్రియల ద్వారా టీబీని అరికట్టేందుకు అవసరమైన పలు అంశాలను నిక్షయ్ తెలియజేస్తుంది.

★ వెబ్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం, షార్ట్ మెసేజ్ సర్వీసెస్ (సంక్షిప్త సేవలు) ద్వారా నిక్షయ్ పేషెంట్లకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తారు.

### ఇ - సహయోగ్ (e - Sahayog)

✦ చిన్న పన్ను చెల్లింపుదారుల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం కోసం ఆదాయపన్ను శాఖ ప్రవేశపెట్టిన పైలట్ పథకమే 'ఇ సహయోగ్'.

### డిజిటల్ ఇండియా

❖ భారతదేశాన్ని డిజిటల్ సాధికారత గల దేశంగా మేథో ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

❖ డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా సమాచార సాంకేతిక వ్యవస్థల సహాయంతో ప్రభుత్వం వివిధ రకాల సేవలను పౌరులకు అందిస్తుంది.

❖ గ్రామీణ ప్రాంతాలకు హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా సేవలు అందించగల్గుతుంది

### డిజి లాకర్ (Digi Locker)

ఇందులో పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, మార్క్ షీట్స్, సర్టిఫికెట్ల వివరాలు ఉంటాయి.

### Attendance.gov.in

ప్రభుత్వ ఉద్యోగుల హాజరును ఈ వెబ్‌సైట్లో పొందుపరచవచ్చు.

### My Gov.in

ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు తమ వ్యూహాలు, ఆలోచనలను ఈ వేదిక ద్వారా పంచుకోవచ్చు.

### e - Pramaan

Indian Talent + Information Technology
= India's tomorrow
IT + IT = IT

### e - Kranthi

* 2015 మార్చి 24న కేంద్ర మంత్రివర్గం ఇ - క్రాంతి కార్యక్రమానికి ఆమోదం తెలిపింది.
* డిజిటల్ ఇండియా కార్యక్రమంలో 'ఇ- క్రాంతి' ప్రముఖ పాత్ర వహిస్తుంది.
* పాలనా వ్యవస్థలో పరిపూర్ణ పరివర్తన సహా వివిధ మార్పులు చేసేందుకు వీలుగా ఇ - గవర్నెన్స్ విధానాన్ని రూపొందించడమే ఇ - క్రాంతి ముఖ్య ఉద్దేశం.

### ఇ - క్లాసెస్, ఇ - బుక్స్

* కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ అధికారులు కాలేజీ విద్యార్థులకు 'ఇ-బుక్స్', 'ఇ-క్లాసెస్' సదుపాయాలను కల్పించే ప్రతిపాదనలు చేయనున్నారు.
* వీటి ద్వారా విద్యార్థులకు విద్యను అందించేందుకు 'నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రూ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.
* సుమారు 93,000కు పైగా ఇ - బుక్స్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉంచేందుకు 'SWAYAM' (Study Webs of Active Learning for Young Aspiring Minds) కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.
* ఎన్‌సీఈఆర్‌టీ విద్యార్థుల సౌలభ్యం కోసం 'ఇ - పాఠశాల' అనే వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఇందులో ఎన్‌సీఈఆర్‌టి పుస్తకాలు, ఆడియోలు, వీడియోలు, బొమ్మలు తదితరాలు ఉంటాయి.

### 'స్వయం' కోర్సులు

★ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ఉద్యోగులు, కాలేజ్ డ్రాపౌట్స్‌ను దృష్టిలో ఉంచుకొని 'స్వయం' కార్యక్రమాన్ని ప్రారంభించారు.

★ ఈ కార్యక్రమం ద్వారా ఆన్‌లైన్ పాఠాలు, ఆన్‌లైన్ చర్చలు, క్విజ్‌లు అందిస్తారు. ఇవన్నీ ఉచితమే.

★ ఈ కోర్సులు పూర్తిచేసినవారికి సర్టిఫికెట్లు కూడా ఇస్తారు.

★ ప్రస్తుతం 'స్వయం' కార్యక్రమం కింద మూడు రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అవి
- ✦ Quantum Mechanics and Quantum Computation
- ✦ Introduction to Computer Programming
- ✦ Thermodynamics

★ ఈ కోర్సులను Vc Berkely's Umesh Vazaranis, IIT Bombay, IIm Bangalore అందిస్తున్నాయి.

# ఇంజినీరింగ్ చేసి టీచర్‌గా చేరితే ఏమంటారు?

## నిరుద్యోగం

★ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉన్న ప్రధాన సాంఘిక, ఆర్థిక సమస్యలు ఏవి?

జ: నిరుద్యోగం, పేదరికం

★ 'నిరుద్యోగం సమస్యలకే సమస్య' అన్నది ఎవరు?

జ: వి.వి.గిరి

★ నిరుద్యోగిత అంటే?

జ: పనిచేసే శక్తి, సమర్థత, కోరికతో ఉండి మార్కెట్ వేతనాల వద్ద పని దొరకని స్థితి.




రచయిత

దాసరి రాజేందర్

విషయ నిపుణులు


**అత్యున్నత దేశమైన అమెరికా సహా ప్రపంచంలోని అన్ని దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఉపాధి లేమి. పోటీ పరీక్షల్లో దీనిపై తరచూ ప్రశ్నలు అడుగుతున్నారు. అందుకే అభ్యర్థులు నిరుద్యోగం అంటే ఏమిటి? అది ఎన్నిరకాలు, కారణాలు, ప్రభావాలు తదితర అంశాల గురించి అధ్యయనం చేయాలి.**




★ అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్న నిరుద్యోగిత రకాలు ఏవి?

జ: నిస్వచ్ఛంద, సంఘృష్ట, చక్రీయ నిరుద్యోగితలు.

★ సార్థక డిమాండ్ కొరత వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?

జ: నిస్వచ్ఛంద నిరుద్యోగిత

★ సార్థక డిమాండ్ పెంపు ద్వారా ఏ రకమైన నిరుద్యోగితను తగ్గించవచ్చు?

జ: నిస్వచ్ఛంద నిరుద్యోగిత

★ శ్రామికులు ఒక రంగం నుంచి మరో రంగానికి మారే కాలంలో ఏర్పడే నిరుద్యోగిత ఏది?

జ: సంఘృష్ట నిరుద్యోగిత

★ తాత్కాలికంగా ఉపాధి కోల్పోవడం వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?

జ: సంఘృష్ట నిరుద్యోగిత

★ సంఘృష్ట నిరుద్యోగితకు ఉన్న ఇతర పేర్లు ఏవి?

జ: ఒరిపిడి/ ఒత్తిడి నిరుద్యోగిత లేదా ఘర్షణ నిరుద్యోగిత.

**నిరుద్యోగిత 2015-16 (UPS) ప్రకారం**

| అంశం | పురుషులు | స్త్రీలు | మొత్తం |
|---|---|---|---|
| గ్రామాలు | 4.2 | 7.8 | 5.1 |
| పట్టణాలు | 3.3 | 12.1 | 4.9 |
| మొత్తం | 4.0 | 8.7 | 5.0 |

★ పరిశ్రమల మార్పు వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?

జ: సంఘృష్ట నిరుద్యోగిత

★ ప్రాంతాలు మారడం వల్ల తాత్కాలికంగా ఏ నిరుద్యోగిత ఏర్పడుతుంది?

జ: సంఘృష్ట నిరుద్యోగిత

★ వ్యాపార చక్రాల వల్ల ఏర్పడే నిరుద్యోగిత?

జ: చక్రీయ నిరుద్యోగిత

★ ఆర్థిక మాంద్యం వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?

జ: చక్రీయ నిరుద్యోగిత

★ 2008లో అమెరికా ఆర్థిక మాంద్యం వల్ల ఎలాంటి నిరుద్యోగిత ఏర్పడింది?

జ: చక్రీయ నిరుద్యోగిత

★ ప్రామాణిక సంవత్సరిక ఉద్యోగి అని ఎవరిని అంటారు?

జ: రోజుకు 8 గంటలు లేదా సంవత్సరంలో 273 రోజులు పనిచేసే వ్యక్తిని ప్రామాణిక సంవత్సరిక ఉద్యోగి అంటారు.

★ అల్ప డిమాండ్ ఏర్పరిచే నిరుద్యోగిత ఏది?

జ: నిస్వచ్ఛంద నిరుద్యోగిత

★ శ్రామిక పెరుగుదల కంటే ఉపాధిరేటు తక్కువగా ఉన్నప్పుడు ఏర్పడే నిరుద్యోగిత?

జ: వ్యవస్థాపరమైన నిరుద్యోగిత

**జనరల్ స్టడీస్**

**భారత ఆర్థిక వ్యవస్థ**

★ వ్యవస్థాపరమైన నిరుద్యోగానికి ప్రధాన కారణం ఏది?

జ: అల్ప ఆర్థికాభివృద్ధి రేటు

★ వ్యవస్థాపరమైన నిరుద్యోగితకు మరో పేరు ఏది?

జ: బహిరంగ నిరుద్యోగిత

★ బహిరంగ నిరుద్యోగితను మార్క్సియన్ నిరుద్యోగితగా పేర్కొంది ఎవరు?

జ: జాన్ రాబిన్సన్

★ అవసరం కంటే ఎక్కువ శ్రామికులున్న స్థితిని ఏమంటారు?

జ: ప్రచ్ఛన్న నిరుద్యోగిత

★ ఉపాంత శ్రామికుల ఉపాంత ఉత్పత్తి ఎంత?

జ: శూన్యం

**NSSO నిరుద్యోగ భావనలు**

1. సాధారణ స్థితి నిరుద్యోగిత (UPS)
   - ★ సంవత్సరంలో అత్యధిక కాలం నిరుద్యోగిగా ఉండటం
   - ★ దీన్నే దీర్ఘకాల నిరుద్యోగిత అంటారు. బహిరంగ నిరుద్యోగితను ఇది లెక్కిస్తుంది.
2. వారంవారీ నిరుద్యోగిత (CWS)
   - ★ వ్యక్తికి వారంలో ఒక గంట కూడా పని దొరకని స్థితి
   - ★ ఒక గంట పని దొరికినా అతడు నిరుద్యోగి కాదు.
3. రోజువారీ నిరుద్యోగిత (CDS)
   - ★ 7 రోజుల్లో నిరుద్యోగిగా ఉన్న శ్రమ దినాల నిష్పత్తిని ఇది తెలుపుతుంది.
   - ★ ఒక వ్యక్తికి ఒక రోజులో ఏ మాత్రం పని దొరకని స్థితి.

★ ఉపాంత శ్రామికులు అంటే?

జ: అదనంగా నియమించిన శ్రామికులు

★ వ్యక్తి తన సామర్థ్యం కంటే తక్కువ స్థాయి పనిచేయడాన్ని ఏమంటారు?

జ: అల్ప ఉద్యోగిత

★ ఇంజినీరింగ్ చదివిన వ్యక్తి టీచర్‌గా పని చేస్తే దాన్ని ఏమంటారు?

జ: అల్ప ఉద్యోగిత

★ కొన్ని రుతువుల్లో ఉపాధిలేని స్థితి ఏమిటి?

జ: రుతు సంబంధ నిరుద్యోగిత

★ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వ్యవసాయం, చక్కెర పరిశ్రమల్లో కొద్ది కాలాల్లో ఉపాధి దొరకని స్థితి ఏది?

జ: రుతు సంబంధ నిరుద్యోగిత

★ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అసంఘటిత రంగంలోని ఉద్యోగితను ఏమని పిలుస్తారు?

జ: అనుద్యోగిత

★ ఉత్పాదక సామర్థ్య లోపం వల్ల ఏ రకమైన నిరుద్యోగిత ఏర్పడుతుంది?

జ: పరిమాణాత్మక నిరుద్యోగిత

★ భారతదేశంలో నిరుద్యోగితను మొదటగా అంచనా వేసిన ఆర్థికవేత్త ఎవరు?

జ: భగవతి (1973)

## నమూనా ప్రశ్నలు

1. 'నిరుద్యోగిత సమస్యలకే సమస్య' అన్నది?
   1) వి.వి.గిరి 2) కలాం
   3) పి.వి. నరసింహారావు
   4) ఎవరూకాదు
2. సార్థక డిమాండ్ కొరత వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?
   1) స్వచ్ఛంద 2) పూరక
   3) ప్రచ్ఛన్న 4) నిస్వచ్ఛంద
3. తాత్కాలిక నిరుద్యోగితను తెలిపే నిరుద్యోగిత ఏది?
   1) సంఘృష్ట 2) స్వచ్ఛంద
   3) చక్రీయ 4) వ్యాపార
4. వ్యాపార చక్రాల వల్ల ఏర్పడే నిరుద్యోగిత ఏది?
   1) చక్రీయ 2) సంఘృష్ట
   3) స్వచ్ఛంద 4) ఏదీకాదు
5. నిస్వచ్ఛంద నిరుద్యోగితకు కారణం?
   1) అధిక డిమాండ్
   2) అల్ప డిమాండ్
   3) అధిక సప్లయ్ 4) అల్ప సప్లయ్
6. శ్రామిక శక్తి వయసు ఏది?
   1) 15 సంవత్సరాల లోపు
   2) 60 సంవత్సరాల పైన
   3) 10-50 సంవత్సరాలు
   4) 15-60 సంవత్సరాలు
7. ఉపాంత శ్రామికుల ఉపాంత ఉత్పత్తి?
   1) అనంతం 2) గరిష్ఠం
   3) అల్పం 4) శూన్యం
8. ఇంజినీరింగ్ పూర్తయిన అభ్యర్థి టీచర్‌గా పనిచేయడాన్ని తెలిపే ఉద్యోగిత?
   1) అధిక ఉద్యోగిత
   2) అల్ప ఉద్యోగిత
   3) చక్రీయ ఉద్యోగిత 4) ఏదీకాదు
9. భారత్‌లో నిరుద్యోగితను మొదటగా అంచనా వేసింది?
   1) భగవతి 2) అమర్త్యసేన్
   3) వి.కె.రావు 4) ఎవరూకాదు
10. భారత గ్రామీణ నిరుద్యోగిత (2015-16) UPS ప్రకారం ఎంత?
    1) 5.1 2) 9.1 3) 10.1 4) 8.8
11. నిరుద్యోగిత నిర్మూలనా చర్యకానిది ఏది?
    1) వ్యవసాయ వృద్ధి
    2) ప్రాంతీయ అసమానతల వృద్ధి
    3) పారిశ్రామిక వృద్ధి
    4) అభివృద్ధి కేంద్రీకరణ

**సమాధానాలు**

1) 1 2) 4 3) 1 4) 1 5) 2 6) 4
7) 4 8) 2 9) 1 10) 1 11) 2

## నిబద్ధత

మాటలో, ప్రవర్తనలో నిబద్ధత కలిగిన మనిషి వ్యక్తిత్వం ప్రకాశిస్తుంది. ప్రత్యేక గుర్తింపు పొందుతుంది. నిబద్ధత అంటే- ఒక ధర్మానికి, ఒక నియమానికి బద్ధుడై ఉండటం. వృత్తిలో ప్రవృత్తిలో నిబద్ధత గల వ్యక్తిని సమాజం గౌరవిస్తుంది. ఆరాధిస్తుంది... అనుసరిస్తుంది! నిబద్ధత రాముడి వ్యక్తిత్వానికి ఎంతో వన్నె తెచ్చి పెట్టింది. ఒకే మాట, ఒకే బాణం, ఒకే భార్య అన్న కీర్తితో అవతార పురుషుడిగా మార్చింది!

నిబద్ధత ఉన్నచోట నీతి ఉంటుంది, నిజాయితీ ఉంటుంది. నిబద్ధత ఉన్న మనిషి నిర్భయంగా ఉంటాడు. ఎవరికీ తలవంచడు. ఎన్ని కష్టాలు వచ్చినా భరిస్తాడు. ఏ పని చేయాలన్నా, ఏ లక్ష్యం సాధించాలన్నా నిబద్ధత అతణ్ని ముందుకు నడిపిస్తుంది. హరిశ్చంద్రుడు ఆడిన మాట తప్పలేదు. సత్యవ్రతాన్ని త్రికరణ శుద్ధిగా పాటించాడు. సత్యం కోసం తన సామ్రాజ్యాన్ని తృణప్రాయంగా వదిలేశాడు. భార్యాబిడ్డల్ని అమ్ముకున్నాడు. చివరకు కాటికాపరిగా దాస్యం చేసి సత్యసంధతకు నిబద్ధుడైన చక్రవర్తిగా చిరకీర్తి పొందాడు.



**అంతర్యామి**

గాంధీజీ తన చిన్నప్పుడు 'సత్య హరిశ్చంద్ర' నాటకం చూసి ఎంతో ప్రభావితుడనయ్యానని చెప్పుకొన్నారు. ఆ ప్రభావం జీవితకాలం సత్యమార్గంలో నిబద్ధుడై నడవడానికి, ఆత్మనిగ్రహం పెంచుకోవడానికి ఎంతో ఉపయోగపడిందని ఆత్మకథలో రాసుకున్నారు!

వ్యక్తే కాదు, ఒక సంస్థ అభివృద్ధి చెందాలన్నా కొన్ని ఉన్నత ప్రమాణాలను పాటించాలి. లక్ష్యసాధనలో అందరూ నిబద్ధత అనే గీత దాటకుండా ప్రయాణం చేయాలి. సంస్థలో ఒకరో ఇద్దరో ప్రలోభాలకు లోనై ఉత్పత్తిని కల్తీ చేశారనుకుందాం. అప్పుడు ఆ సంస్థ ప్రమాణాలు పడిపోతాయి. పేరు చెడిపోతుంది. లక్ష్యాలు దెబ్బతింటాయి. అందరూ నిబద్ధత పాటిస్తేనే విజయగమ్యం చేరుకోవడం సాధ్యమవుతుంది!

మనిషి మంచికే కాదు, చెడుకూ నిబద్ధుడై జీవించవచ్చు. కానీ అలాంటి వ్యక్తి వల్ల సమాజానికి కీడు జరుగుతుంది. అశాంతి... అల్లకల్లోలాలు ఏర్పడతాయి. మంచికి నిబద్ధుడైన మనిషి వల్ల సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుంది. ప్రశాంతత నెలకొంటుంది. వ్యక్తి శక్తిగా, సామాన్యుడు మాన్యుడిగా, మనిషి మహాత్ముడిగా, మానవుడు మహానుభావుడిగా పరివర్తన చెందడానికి నిబద్ధతే మూలకారణం అవుతుంది.

మన భక్తిలోనూ నిబద్ధత ఉండాలి. 'శరీరం, వాక్కు, మనసు ఏకం కావాలి... అంతర్ముఖులమై 'అన్యథా శరణం నాస్తి' అంటూ అంతర్యామిని ప్రార్థించాలి. కర్మలన్నింటినీ నిస్వార్థంగా భగవదర్పణం చేయాలి. అర్పణవల్ల బంధాలు దూరమవుతాయి. బంధాలు లేనప్పుడు వియోగబాధ ఉండదు. అప్పుడు ఈ సమస్త జగత్తును ఈశ్వర రూపంగా భావిస్తావు. ఒక అలౌకిక ఆనందానుభూతి ఎరుకలోకి వస్తుంది' అంటారు భగవాన్ రమణమహర్షి! ఇదంతా మనలోని నిబద్ధతవల్లే సాధ్యమవుతుందన్నది అక్షరసత్యం..!

— శ్రీకంఠమూర్తి

# ప్రపంచ వాణిజ్య సంస్థ ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

## అభ్యాస ప్రశ్నలు

1. 'నిరపేక్ష లాభ సిద్ధాంతం' గురించి వివరించింది ఎవరు?
ఎ) ఆడం స్మిత్ బి) డేవిడ్ రికార్డో
సి) మాల్థస్ డి) ఓహ్లిన్

2. 'సాపేక్ష లాభ సిద్ధాంతం' గురించి వివరించింది ఎవరు?
ఎ) ఆడం స్మిత్ బి) డేవిడ్ రికార్డో
సి) మాల్థస్ డి) ఓహ్లిన్

3. ఆడం స్మిత్ దేని గురించి వివరించారు?
ఎ) స్వేచ్ఛా వ్యాపారం బి) రక్షణాత్మక వ్యాపారం
సి) పైవేవీ కావు డి) పై రెండూ

4. స్వేచ్ఛా వ్యాపారంలో వివిధ దేశాల మధ్య వస్తు సేవల తరలింపులో ........... నిబంధనలు ఉంటాయి.
ఎ) ఎటువంటి నిబంధనలు ఉండవు
బి) మొత్తం సి) కొన్ని డి) చాలా ఎక్కువ

5. ఆడం స్మిత్ ఏ రంగానికి రక్షణాత్మక నిబంధనలు అనుసరించవచ్చని పేర్కొన్నారు?
ఎ) ఆటోమొబైల్స్ బి) హార్డ్‌వేర్
సి) రక్షణ రంగం డి) ఇంజనీరింగ్

6. ఆడం స్మిత్ ప్రకారం స్వేచ్ఛా వ్యాపారం దేనిని సమర్థిస్తుంది?
ఎ) భూమి పంపిణీ బి) పెట్టుబడి పంపిణీ
సి) సాంకేతిక పరిజ్ఞానం పంపిణీ
డి) శ్రమ విభజన

7. ఇతర దేశాల పరిశ్రమల నుంచి స్వదేశీ పరిశ్రమలను కాపాడే విధానాన్ని ఏమంటారు?
ఎ) స్వేచ్ఛా వ్యాపారం బి) రక్షణాత్మక వ్యాపారం
సి) పై రెండూ డి) పైవేవీ కాదు

8. 'శైశవ పరిశ్రమ' సిద్ధాంతాన్ని వివరించింది?
ఎ) ఆడం స్మిత్ బి) డేవిడ్ రికార్డో
సి) ఫ్రెడ్రిక్ లిస్ట్ డి) హెక్సర్

9. రక్షణాత్మక వ్యాపార విధానాన్ని జె.ఎం.కీన్స్, ఏ కమిటీలో సమర్థించారు?
ఎ) మేక్ మిలన్ బి) ఫిషర్
సి) కేంబ్రిడ్జ్ ఆర్థికవేత్తలు డి) డ్యూపిట్

10. మార్షల్, ఎడ్జ్‌వర్త్ సూచించిన ఆఫర్ వక్ర రేఖలను ............. డిమాండ్ రేఖలు అంటారు.
ఎ) అనులోమ బి) విలోమ
సి) వ్యతిరేక డి) శుద్ధ

11. ఒక దేశపు ఎగుమతుల, దిగుమతుల ఆసక్తి గురించి వివరించే రేఖలను ఏ రేఖలుగా పరిగణిస్తారు?
ఎ) లాఫర్ బి) ఆఫర్
సి) ఉదాసీనత డి) సమ ఉత్పత్తి

12. అంతర్జాతీయ వ్యాపారంపై ఉండే ఆంక్షలను వివరించే విధానం?
ఎ) వాణిజ్య బి) కోశ
సి) ద్రవ్య డి) ద్వంద్వ

13. ఒక దేశ సరిహద్దులు దాటి వ్యాపార లావాదేవీలు నిర్వహించేటపుడు విధించే పన్ను?
ఎ) కోటా బి) పెనాల్టీ
సి) టారీఫ్ డి) ఫీజు

14. యాడ్ వేలోరెమ్, స్పెసిఫిక్ పన్నుల కలయికను ఏమని పిలుస్తారు?
ఎ) దిగుమతి టారీఫ్ బి) ఎగుమతి
సి) కాంపౌండ్ డి) పైవేవీ కావు

15. స్టాప్లర్ - శామ్యూల్‌సన్ సిద్ధాంతానికి దేని విధింపుతో సంబంధం ఉంది?
ఎ) కోటా బి) పెనాల్టీ
సి) టారీఫ్ డి) ఫీజు

16. ఒక దేశపు ఎగుమతులు, దిగుమతుల పరిమాణం మీద ఉండే పరిమాణాత్మక నిబంధనలను ఏమంటారు?
ఎ) కోటా బి) పెనాల్టీ
సి) టారిఫ్ డి) ఫీజు

17. 'అటార్కీ' దశకు తీసుకెళ్లే టారిఫ్‌ను ఏమంటారు?
ఎ) ప్రొహిబిటివ్ (నివారణ)
బి) రిస్ట్రిక్టివ్ (నిబంధనలు)
సి) ప్రొటెక్టివ్ (రక్షణ)
డి) ఆప్టిమమ్ (ఎక్కువ లాభసాటి)

18. ఒక టారిఫ్ (సుంకం) వల్ల వ్యాపార నిబంధనల ద్వారా వచ్చే లాభాలు పెరిగి వ్యాపార స్థాయి తగ్గడం వల్ల వచ్చే నష్టాలు తగ్గితే దానిని ఏ టారిఫ్‌గా పిలుస్తారు?
ఎ) ఆప్టిమమ్ బి) ఇంపోర్ట్
సి) ఎక్స్‌పోర్ట్ డి) యాడ్ వెలోరెమ్

19. ఇతర దేశాల్లో తక్కువ ధరకు అమ్మి అదే వస్తువులను స్వదేశంలో ఎక్కువ రేటుకు అమ్మితే దానిని ఏమంటారు?
ఎ) అడ్జస్ట్‌మెంట్ బి) డంపింగ్
సి) బైలేటరల్ వ్యాపారం డి) పెరిల్ పాయింట్

20. దేనిని రద్దు చేయడం ద్వారా గాట్ ఆవిర్భవించింది?
ఎ) డబ్ల్యుటీఓ బి) ఐటీఓ
సి) ఐబీఆర్‌డీ డి) ఐఎంఎఫ్

21. దిగుమతి సుంకాలను నివారించేందుకు చేసే ప్రత్యక్ష పెట్టుబడులను ఏమంటారు?
ఎ) టారీఫ్ ఫ్యాక్టరీలు
బి) ఇంపోర్ట్ ఫ్యాక్టరీలు
సి) ఎక్స్‌పోర్ట్ ఫ్యాక్టరీలు
డి) యాడ్ వెలొరెమ్ ఫ్యాక్టరీలు

## ఏపీపీఎస్సీ ప్రత్యేకం

## ఇండియన్ ఎకానమీ



బి. శ్రీనివాసరావు
సీనియర్ ఫ్యాకల్టీ


22. సభ్య దేశాల మధ్య ధరలు, నిబంధనలు తగ్గించే విధానాన్ని ఏ ఉదాహరణ ద్వారా తెలుసుకోవచ్చు?
ఎ) ఎఫ్‌టీఏ బి) కస్టమ్స్/ ఎకనామిక్ యూనియన్
సి) కామన్ మార్కెట్ డి) పైవన్నీ

23. ఒక సంవత్సరంలో ఒక దేశపు మొత్తం ఎగుమతి, దిగుమతి లావాదేవీలను గురించి వివరించేది?
ఎ) బీఓటీ (వ్యాపార శేషం)
బి) బీఓపీ (చెల్లింపుల శేషం)
సి) ఇన్‌ఫ్లో డి) అవుట్ ఫ్లో

24. ఒక దేశం తనంతట తానుగా విదేశీ మారకపు ధరను పెంచి ద్రవ్యం విలువను తగ్గించే పద్ధతిని ఏమంటారు?
ఎ) మూల్యహీనీకరణ బి) పీపీపీ
సి) ద్వంద్వ ధరలు డి) ద్రవ్యోల్బణం

25. ప్రభుత్వ ప్రమేయం లేకుండా డిమాండ్, సప్లయిల ఆధారంగా నిర్ణయమయ్యే విదేశీ మారకం ధరను ఏమంటారు?
ఎ) స్థిర మారకం రేటు బి) చలన మారకం రేటు
సి) పై రెండూ డి) పైవేవీ కాదు

26. బీఓపీ (వ్యాపార చెల్లింపుల శేషం) పట్టిక ........... సమతౌల్యంలో ఉంటుంది.
ఎ) కొన్నిసార్లు బి) ఎప్పుడూ కాదు
సి) అన్ని వేళలా డి) చాలాసార్లు

27. బీఓపీ (వ్యాపార చెల్లింపుల శేషం) పట్టికలో ఉన్న రెండు అకౌంట్లలో మొదటిది కరెంట్ అకౌంట్ కాగా రెండోదాని పేరు?
ఎ) మ్యూచువల్ బి) స్థిర
సి) చలన డి) క్యాపిటల్

28. కరెంట్ అకౌంట్‌లో ఉన్న అంశాలు?
ఎ) దృశ్య అంశాలు బి) అదృశ్య అంశాలు
సి) పై రెండూ డి) పైవేవీ కాదు

29. బీఓపీ (వ్యాపార చెల్లింపుల శేషం)లో మార్పులు, చేర్పుల కోసం దేనిని ప్రోత్సహిస్తారు?
ఎ) ఎగుమతుల పెంపు బి) దిగుమతుల తగ్గింపు
సి) పర్యాటక రంగం. పెంపు డి) పైవన్నీ

31. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, ఐబీఆర్‌డీ ప్రపంచ బ్యాంకు ............ లో భాగంగా కలసి ఏర్పడ్డాయి
ఎ) వుడ్స్ బ్రెటాన్ బి) వుడ్స్ డిస్పాచ్
సి) బ్రెటాన్‌వుడ్స్ డి) పైవేవీ కాదు

32. ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) ఎప్పుడు ఏర్పడింది?
ఎ) 1955 బి) 1957 సి) 1967 డి) 1969

33. ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ (ఐడీఏ) ఏర్పడిన సంవత్సరం?
ఎ) 1940 బి) 1950
సి) 1960 డి) 1970

34. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్)కు గల మరో పేరు?
ఎ) శుద్ధ బంగారం బి) కాగితపు బంగారం
సి) నల్ల బంగారం డి) పైవేవీ కాదు

35. స్థిర మారకపు రేటు విధానాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎప్పుడు తొలగించారు?
ఎ) 1965 బి) 1971
సి) 1985 డి) 1995

36. డాలర్‌ను అంతర్జాతీయ స్థాయిలో ముఖ్యమైన కరెన్సీగా (కీ కరెన్సీగా) తీసివేసిన సంవత్సరం?
ఎ) 1965 బి) 1971
సి) 1985 డి) 1995

37. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీఓ)ను ప్రారంభించిన సంవత్సరం?
ఎ) 1965 బి) 1971
సి) 1985 డి) 1995

38. గాట్ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
ఎ) 1947 బి) 1957
సి) 1967 డి) 1977

39. ఒక దేశపు సొంత కరెన్సీ రూపంలో రుణ సదుపాయాన్ని కల్పించడాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఏమంటారు?
ఎ) హార్డ్ లోన్స్ బి) సాఫ్ట్ లోన్స్
సి) పై రెండూ డి) పైవేవీ కాదు

40. కేపిటల్ అకౌంట్ కన్వర్టబిలిటీ మీద భారత దేశంలో ఏర్పడిన కమిటీ?
ఎ) తారాపోర్ బి) రాజా చెల్లయ్య
సి) చక్రవర్తి డి) రంగరాజన్

41. 2019 మార్చి నాటికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సభ్య దేశాల సంఖ్య?
ఎ) 190 బి) 171
సి) 198 డి) 181

42. ఒక దేశ అభివృద్ధి ప్రక్రియలో ఆర్థికేతర అంశాలు ఏవి?
ఎ) సంస్కృతి బి) స్త్రీ, పురుష బేధాలు
సి) భౌగోళిక స్వరూపం డి) పైవన్నీ

43. ఒక దేశ అభివృద్ధి ప్రక్రియలో యంత్రాలను ఏమని పిలుస్తారు?
ఎ) మానవ మూలధనం
బి) మానవ నిర్మిత మూలధనం
సి) ఫైనాన్షియల్ మూలధనం
డి) భౌతిక మూలధనం

44. మూలధన ఉత్పత్తి నిష్పత్తి అనేది దేనికి ఉదాహరణ?
ఎ) మానవ మూలధనం బి) ఉత్పాదకత
సి) సాంస్కృతిక అంశాలు డి) నవకల్పనలు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. ఎ | 10. బి | 19. బి | 28. సి | 37. డి |
| 2. బి | 11. బి | 20. బి | 29. డి | 38. ఎ |
| 3. ఎ | 12. ఎ | 21. ఎ | 30. డి | 39. బి |
| 4. ఎ | 13. సి | 22. డి | 31. సి | 40. ఎ |
| 5. సి | 14. సి | 23. ఎ | 32. ఎ | 41. డి |
| 6. డి | 15. సి | 24. ఎ | 33. సి | 42. డి |
| 7. బి | 16. ఎ | 25. బి | 34. సి | 43. బి |
| 8. సి | 17. ఎ | 26. సి | 35. బి | 44. బి |
| 9. ఎ | 18. ఎ | 27. డి | 36. బి | |

### మీరు ఏ రకం?



జీవితంలో రెండు రకాలుగా ఉండొచ్చు.
1. సోమరిగా 2. తీరిక లేకుండా
సోమరుల గురించి వదిలేద్దాం. తీరిక లేకుండా ఉండటంలో మళ్లీ రెండు రకాలు ఉంటాయి.
ఎ) **ఎప్పుడూ బిజీగా ఉండటం:** అంటే ఏ పనిని ముందు చేయాలి, దేనిని తర్వాత చేయొచ్చు అనేవి తెలియకపోవడం. బి) **అధిక ఉత్పాదకత కలిగి ఉండటం:** అంటే ఎప్పుడు దేనికి ప్రాధాన్యమివ్వాలో బాగా తెలిసి ఉండటం.
వీటిలో మీరు ఏ రకానికి చెందినవారు?
– వేలుమణి, వ్యాపారవేత్త

### విజేతల లక్షణం అదే



జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరూ అద్భుతమైన తెలివితేటలు, ప్రతిభ ఉన్న వారు కాదు. వారి కన్నా మేధస్సు ఉన్నవారు కోకొల్లలుగా ఉంటారు. మరి వారు ఇతరుల కన్నా భిన్నంగా ఎలా నిలిచారంటే స్థిరమైన కృషితోనే. అత్యధికులు ఆరంభ శూరత్వంతో ప్రయత్నాలను మొదలుపెట్టి, కొన్నాళ్ల తర్వాత చేతులెత్తేస్తారు. తమ ప్రయత్నాలను స్థిరంగా కొనసాగించేవారే ప్రయాణాన్ని దిగ్విజయంగా ముగిస్తారు.
అద్వైత్ అరోడా, ఇన్వెస్ట్‌మెంట్ ట్రైనర్

# ప్రైవేటీకరణ పదాన్ని మొదట ఉపయోగించింది?

## ప్రైవేటీకరణ - ప్రపంచీకరణ

1. ప్రైవేటీకరణ అనే పదాన్ని మొదటగా తన 'ది ఏజ్ ఆఫ్ డిస్‌కంటిన్యూటీ' అనే పుస్తకంలో ఉపయోగించింది ఎవరు?
ఎ) అమర్త్యసేన్ బి) జోసఫ్ స్టిగ్లిట్జ్
సి) రికార్డో డి) పీటర్ డ్రకర్

2. ప్రైవేటీకరణ భావనను ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ముఖ్య కారణం?
ఎ) మార్గరెట్ థాచర్ బి) బుష్
సి) క్రిస్టీనా లెగార్డ్ డి) జోసెఫ్ ఏలెన్

3. మనదేశంలో మొదటగా 1984లో తన ప్రసంగం ద్వారా ప్రైవేటీకరణ గురించి ప్రస్తావించింది?
ఎ) ఇందిరాగాంధీ బి) రాజీవ్‌గాంధీ
సి) మన్‌మోహన్ సింగ్ డి) పి.వి. నరసింహారావు

4. ప్రైవేటీకరణను మన దేశంలో సాధారణంగా ఏ పేరుతో వ్యవహరిస్తారు?
ఎ) డినేషనలైజేషన్ బి) డిజిన్వెస్ట్‌మెంట్
సి) అసెట్ సేల్స్ డి) ప్రయారిటైజేషన్

5. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం, పబ్లిక్ సంస్థల యాజమాన్యం, ఆస్తులతోపాటు నిర్వహణ భారాన్ని ప్రైవేటుపరం చేయడాన్ని ఏమని వ్యవహరిస్తారు?
ఎ) సరళీకరణ బి) ప్రపంచీకరణ
సి) ప్రైవేటీకరణ డి) సమ్మిళితవృద్ధి

6. నూతన ఆర్థిక సంస్కరణలు లేదా విధానాలుగా పిలిచే L.P.G వ్యూహంలో భాగంగా 1991లో ద్రవ్యలోటును అప్పట్లో ఉన్న 12.5% నుంచి ఎంత శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?
ఎ) 4% బి) 3% సి) 2% డి) 1%

7. నూతన ఆర్థిక విధానంలో 1991లో విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం లోటును జాతీయాదాయంలో ఎంత శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు?
ఎ) 4% బి) 3% సి) 2% డి) 1%

8. ఏ సంవత్సరంలో వచ్చిన MRTP చట్టానికి (ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం) 1991లో మార్పులు చేశారు?
ఎ) 1967 బి) 1968 సి) 1969 డి) 1970

9. విదేశీ మూలధనం పరిమితిని 1991లో 40 శాతం నుంచి ఎంత శాతానికి పెంచారు?
ఎ) 74% బి) 100% సి) 50% డి) 51%

10. పబ్లిక్ రంగ సంస్థల్లో తీవ్ర రుగ్మతకు గురయిన పరిశ్రమలను ఏ సంస్థకు అప్పగించాలని 1991లో పబ్లిక్ రంగ విధానం సూచించింది?
ఎ) BIFQ బి) NCAER
సి) NIPFP డి) IDBI

11. నూతన ఆర్థిక విధానాలను ప్రారంభించిన (1991) తరవాత మొదటి దశాబ్ది కాలంలోని సగటు వృద్ధి రేటు? (1990 - 91 నుంచి 2000 - 01 వరకు)

12. 2001వ సంవత్సరానికి ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత ......... అభిప్రాయంలో ప్రపంచీకరణ అమల్లో లోపాలున్నాయి.
ఎ) అమర్త్యసేన్ బి) జోసఫ్ స్టిగ్లిట్జ్
సి) ఆడం స్మిత్ డి) జె.ఎం.కీన్స్

13. 1991 L.P.G నమూనాలో భాగంగా పబ్లిక్ రంగ సంస్థలు ఎంత శాతం వరకు మూలధనాన్ని మ్యూచువల్ ఫండ్స్ ద్వారా సమకూర్చుకోవచ్చు?
ఎ) 10% బి) 20% సి) 30% డి) 40%

14. 2002 - 03 సంవత్సరంలో పబ్లిక్ రంగ సంస్థల సంస్కరణలో భాగంగా ప్రభుత్వం ఎన్ని పబ్లిక్ రంగ సంస్థలతో MOU (ఒప్పందం) కుదుర్చుకుంది?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

15. సంప్రదాయ ఆర్థిక వేత్తలు ప్రతిపాదించిన ఏ సిద్ధాంతం ప్రపంచీకరణ విధానానికి ఆధారం?
ఎ) క్షీణోపాంత ప్రయోజనం బి) డిమాండ్ సిద్ధాంతం
సి) తులనాత్మక వ్యయ సిద్ధాంతం
డి) నిరపేక్ష వ్యయ సిద్ధాంతం

16. 1991 పబ్లిక్ రంగ విధానంలో ఈ రంగానికి నిర్దేశించిన పరిశ్రమల సంఖ్యను 17 నుంచి ఎంతకి తగ్గించారు?
ఎ) 4 బి) 6 సి) 8 డి) 10

17. 1991 ప్రపంచీకరణ విధానానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థ అవలంబించిన విదేశీ వ్యాపార విధానం?
ఎ) అంతర దృష్టి విధానం బి) సరళీకరణ
సి) ప్రైవేటీకరణ డి) సమ్మిళిత వృద్ధి

## పోటీ పరీక్షల ప్రత్యేకం

### ఇండియన్ ఎకానమి

18. 1991 జూన్‌లో మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు 15 రోజుల దిగుమతులు కూడా చేసుకోలేని విధంగా ఎన్ని డాలర్లకు క్షీణించాయి?
ఎ) 1.1 బిలియన్లు బి) 2.2 బిలియన్లు
సి) 2.3 బిలియన్లు డి) 4.4 బిలియన్లు

19. 1992 - 93లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారక రేటు విధానాన్ని ప్రభుత్వం విదేశీ వ్యాపార విభాగంలో ప్రవేశపెట్టింది. దీనినే ఏమని పిలుస్తారు?
ఎ) లెర్మ్స్ (LERMS) బి) ట్రిప్స్ (TRIPS)
సి) ట్రిమ్స్ (TRIMS) డి) గాట్స్ (GATS)

20. ఎప్పటి నుంచి రూపాయి విదేశీ మారకపు రేటుని నిర్ణయించే ప్రక్రియను పూర్తిగా మార్కెట్ శక్తులకు వదిలివేశారు?
ఎ) 1993 మార్చి 28 బి) 1993 మార్చి 29
సి) 1993 మార్చి 30 డి) 1993 మార్చి 31

21. మూలధన ఖాతా పరివర్తన కోసం నియమించిన కమిటీ ఏది?
ఎ) తారాపూర్ కమిటీ బి) చెల్లయ్య కమిటీ
సి) నరసింహం కమిటీ డి) రంగరాజన్ కమిటీ

22. 1991 ఆగస్టు 13 దిగుమతి విధానంలో ఎన్ని వస్తువుల దిగుమతిని ప్రభుత్వ ఏజెన్సీ ద్వారా దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేకుండా డీకేనలైజ్ చేసింది?
ఎ) 10 బి) 20 సి) 30 డి) 40

23. పేటెంట్ సవరణ చట్టం 2005 ఆధారంగా ఔషధాలకు, ఇతర నవ కల్పనలకు ప్రక్రియ పేటెంట్ స్థానంలో దేనిని కల్పించారు?
ఎ) ధర పేటెంట్ బి) వస్తు పేటెంట్
సి) రవాణా పేటెంట్ డి) అవస్థాపనా పేటెంట్

24. 1991 జూలై పారిశ్రామిక విధానంలో దేశీయ రక్షణ రంగ పరిశ్రమల్లో వంద శాతం వరకు ప్రైవేట్ భాగస్వామ్యం కల్పిస్తూ అందులో ఎంత శాతం మేరకు విదేశీ పెట్టుబడులను అనుమతించారు?
ఎ) 23% బి) 24% సి) 25% డి) 26%

25. 1991 జూలై పారిశ్రామిక విధానం ప్రకారం పట్టణాల అభివృద్ధికి తేయాకు తోటలకు ఎంత శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు?
ఎ) 25% బి) 50% సి) 75% డి) 100 %

26. 1991లో భారతదేశ విదేశీ రుణం ఎన్ని డాలర్లు?
ఎ) 83.8 బిలియన్లు బి) 73.8 బిలియన్లు
సి) 93.8 బిలియన్లు డి) 63.8 బిలియన్లు

27. ప్రణాళికా సంఘం అంచనాల మేరకు 1983 - 94 మధ్య 2.04 గా నమోదైన ఉపాధి కల్పనా రేటు 1994 - 2000 మధ్య ఎంత శాతానికి క్షీణించింది?
ఎ) 0.58% బి) 0.68% సి) 0.78% డి) 0.98%

28. జాతీయ నమూనా సర్వే 61 రౌండ్ ఫలితాల ఆధారంగా దేశంలో 1991-99 కంటే 1999-2008 మధ్య పేదరికం .........
ఎ) గణనీయంగా తగ్గింది బి) పెరిగింది
సి) మార్పు లేదు డి) గణనీయంగా పెరిగింది

29. ఫెమినైజేషన్ ఆఫ్ లేబర్ ఫోర్స్ అంటే శ్రామికుల సంఖ్యలో ............ వాటా పెరగడం.
ఎ) వృద్ధులు బి) బాల కార్మికులు
సి) మహిళలు డి) యువకులు

30. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం రద్దు చేయడమనేది ఏ ప్రక్రియలో భాగం?
ఎ) సరళీకరణ బి) ప్రైవేటీకరణ
సి) ప్రపంచీకరణ డి) సమ్మిళిత వృద్ధి

31. FERA చట్టం (విదేశీ మారక ద్రవ్య క్రమబద్ధీకరణ) స్థానంలో 1991లో ఏ చట్టాన్ని తీసుకొచ్చారు?
ఎ) PETA బి) FEMA సి) MRTP డి) FPI

32. ప్రభుత్వ రంగంలోని పెట్టుబడుల ఉపసంహరణకు 1996లో ప్రభుత్వం నియమించిన కమిటీ?
ఎ) జి.వి రామకృష్ణ బి) బిమల్ జలాన్
సి) తారాపోర్ డి) రాజా చెల్లయ్య



33. కేంద్ర ప్రభుత్వంలో ప్రభుత్వ రంగ సంస్థల వాటాల విక్రయం కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటైన సంవత్సరం?
ఎ) 1997 బి) 1998 సి) 1999 డి) 2000

34. 1990ల్లో కమ్యూనిస్ట్ చైనా చేపట్టిన ఏ విధానంతో ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటీకరణ వాదం పెరగడానికి ప్రోత్సాహం ఇచ్చినట్లయింది?
ఎ) మార్కెట్ సామ్యవాదం
బి) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానం
సి) క్రోనీ క్యాపిటలిజం డి) సుస్థిర అభివృద్ధి వ్యూహం

35. డిస్టేటైజేషన్ అనేది ఏ దేశంలో ప్రైవేటీకరణ విధానానికి మరో పేరు?
ఎ) బొలీవియా బి) బ్రెజిల్
సి) ఆస్ట్రేలియా డి) ఇంగ్లాండ్

36. ఆస్ట్రేలియాలో ప్రైవేటీకరణకు గల మరో పేరు?
ఎ) ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ బి) అసెట్ సేల్స్
సి) ప్రయారిటైజేషన్ డి) డినేషనలైజేషన్

37. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడుల నుంచి ప్రణాళికా సంఘం ఏటా ఆశించిన వృద్ధి రేటు ?
ఎ) 9% బి) 10% సి) 11% డి) 12%

38. పన్నులు, వడ్డీ రేట్లతో కలిపి రాష్ట్ర ప్రభుత్వ సంస్థల పెట్టుబడుల నుంచి ప్రణాళిక సంఘం ఏటా ఆశించిన వృద్ధి రేటు?
ఎ) 10% బి) 15% సి) 20% డి) 25%

39. CIER అధ్యయనం ప్రకారం పబ్లిక్ రంగ సంస్థల పనితీరు లోపభూయిష్టంగా ఉండడానికి గల కారణం ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుతో ............ రంగ పనితీరును కలిపి చూపించడం
ఎ) వ్యవసాయ రంగం బి) రక్షణ రంగం
సి) పాలన వ్యవస్థ సేవల రంగం
డి) విదేశీ వ్యాపార రంగం




బి. శ్రీనివాసరావు
సబ్జెక్టు నిపుణులు


40. ఇంగ్లండ్ దేశం, మన దేశం తీరునకు భిన్నంగా ఎలాంటి సామ్రాజ్యవాద వృద్ధి వ్యూహాన్ని ఎంచుకుంది?
ఎ) దిగుమతి ప్రత్యామ్నాయ బి) ఎగుమతి ప్రాధాన్యత
సి) ప్రభుత్వ రంగ ప్రోత్సాహం
డి) ప్రైవేట్ రంగం ప్రాధాన్యం

41. 1991లో ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు తగ్గించాలని తీసుకున్న నిర్ణయం ఏ విధానానికి సంబంధించింది?
ఎ) కోశ విధానం బి) ద్రవ్య విధానం
సి) ధరల విధానం డి) విదేశీ విధానం

42. 1991లో దేశ రక్షణ, పర్యావరణం, భారీ దిగుమతులపై ఆధారపడే ఎన్ని రకాల పరిశ్రమలకు లైసెన్సింగ్ విధానం అమలు చేసి మిగిలిన అన్నింటికి రద్దు చేశారు?
ఎ) 10 బి) 15 సి) 20 డి) 25

43. 1991 నాటి ఆర్థిక సంస్కరణలు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఎక్కువగా దోహదపడ్డాయని తన పరిశోధనల ద్వారా పేర్కొన్నది ఎవరు?
ఎ) కురియన్ బి) గౌరవ్ దత్త
సి) షరీఫ్ డి) మన్‌మోహన్ సింగ్

44. 1991 నాటి ఆర్థిక సంస్కరణలు అభివృద్ధి చెందిన రాష్ట్రాల అభివృద్ధికి ఎక్కువగా దోహదం చేశాయని తన పరిశోధనల ద్వారా పేర్కొంది?
ఎ) కురియన్ బి) గౌరవ్ దత్త
సి) షరీఫ్ డి) మన్‌మోహన్ సింగ్

45. 1991-92లో జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా 34.08 శాతం ఉండగా 2003-04 నాటికి ఈ రంగం వాటా ఎంత శాతం ఉంది? (1993 - 94 ధరల్లో)
ఎ) 24.03% బి) 25.87%
సి) 26.36% డి) 27.36%

46. 1991 సరళీకృత ఆర్థిక విధానం కారణంగా స్థూలంగా చూస్తే భారత పరిశ్రమల రంగం ప్రాధాన్యం వేటి నుంచి వినియోగ వస్తువుల ఉత్పత్తికి మారింది?
ఎ) మధ్యరకం వస్తువులు బి) మూలధన వస్తువులు
సి) విదేశీ వస్తువులు డి) గ్రామీణ వస్తువులు

47. సంస్కరణల్లో భాగంగా ఎప్పుడు పి.వి. నరసింహారావు నేతృత్వంలో నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించారు?
ఎ) 1991 జూలై 21 బి) 1991 జూలై 22
సి) 1991 జూలై 23 డి) 1991 జూలై 24

48. 1991లో వేసిన పి.ఆర్. నాయక్ కమిటీ దేనికి సంబంధించింది?
ఎ) చిన్న తరహా పరిశ్రమలు
బి) మధ్య తరహా పరిశ్రమలు సి) భారీ పరిశ్రమలు
డి) విదేశీ పరిశ్రమలతో వ్యాపారం

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. డి | 13. బి | 25. డి | 37. డి |
| 2. ఎ | 14. ఎ | 26. ఎ | 38. సి |
| 3. బి | 15. సి | 27. డి | 39. సి |
| 4. బి | 16. సి | 28. ఎ | 40. బి |
| 5. సి | 17. ఎ | 29. సి | 41. ఎ |
| 6. ఎ | 18. ఎ | 30. ఎ | 42. బి |
| 7. సి | 19. ఎ | 31. బి | 43. బి |
| 8. సి | 20. డి | 32. ఎ | 44. ఎ |
| 9. డి | 21. ఎ | 33. డి | 45. ఎ |
| 10. ఎ | 22. బి | 34. ఎ | 46. బి |
| 11. సి | 23. బి | 35. బి | 47. డి |
| 12. బి | 24. డి | 36. సి | 48. ఎ |

# ఎ.పి.ప్రాధాన్యాలు, ప్రగతి!

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ**

**పంచవర్ష ప్రణాళికలు, వాటి విజయాలు , వైఫల్యాలపై సమగ్ర అవగాహన పెంచుకుంటే అభివృద్ధికి సంబంధించిన అంశాలను తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా ప్రణాళిక లక్ష్యాలు ఏమిటి, ఏయే రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు, ఎంత వరకు సఫలీకృతమయ్యారు, ఆ సమయంలో ఎలాంటి పథకాలను అమలు చేశారు.. ఇలాంటి విషయాలపై అభ్యర్థులు దృష్టి పెట్టాలి. గణాంకాలను ఒకటికి రెండుసార్లు మననం చేసుకోవాలి.**



## ప్రణాళికల కాలంలో రాష్ట్రాభివృద్ధి

మిశ్రమ ఆర్థిక వ్యవస్థ కలిగిన భారతదేశంలో పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధికి ప్రయత్నించారు. కేంద్ర ప్రణాళికా సంఘం దేశం మొత్తానికి ఒకే విధమైన కేంద్రీకృత ప్రణాళికను రూపొందిస్తుంది. రాష్ట్రాల సభ్యత్వం కలిగిన జాతీయాభివృద్ధి మండలి ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమై చర్చించి నమూనా ప్రణాళికను ఆమోదిస్తుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రణాళికను అమలు చేస్తాయి.

1951-2017 మధ్య 12 పంచవర్ష ప్రణాళికలు; 1967-69, 1990-92 మధ్య రెండు వార్షిక ప్రణాళికలు, 1978-80 మధ్య ఒక నిరంతర ప్రణాళికను అమలుచేశారు. రాష్ట్రస్థాయిలో స్థానిక అవసరాలు, వనరులకు సరిపడే వార్షిక ప్రణాళికలను బడ్జెట్‌లో భాగంగా రాష్ట్రాలు తయారు చేసుకుంటాయి. వీటిని ప్రణాళికా సంఘం ఆమోదించాలి. రాష్ట్రస్థాయి ప్రణాళికలు జాతీయ ప్రణాళికల లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి. రాష్ట్రాలకు కావాల్సిన ప్రణాళిక నిధులను ప్రణాళికా సంఘం అందిస్తుంది. రాష్ట్ర ప్రణాళికలను ఆయా రాష్ట్రాల ప్రణాళికా బోర్డులు రచిస్తాయి. ముఖ్యమంత్రి అధ్యక్షతన ఆర్థిక మంత్రి, ప్రణాళిక మంత్రి, సాంకేతిక నిపుణులు ప్రణాళిక బోర్డులో సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయిలో పాలనాధికారి అధ్యక్షతన జిల్లా ప్రణాళిక, అభివృద్ధి కమిటీ; మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన 25 మంది సభ్యులతో మండల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ ప్రణాళిక అమలును పర్యవేక్షిస్తాయి.

2015, జనవరి 1 నుంచి ప్రణాళికా సంఘం స్థానంలో ప్రధానమంత్రి అధ్యక్షతన నీతిఆయోగ్‌ను న్యూదిల్లీలో ఏర్పాటు చేశారు. పంచవర్ష ప్రణాళికలు రద్దు చేసి మూడేళ్ల కార్యాచరణ ప్రణాళిక, ఏడేళ్ల విజన్, 15 ఏళ్ల దీర్ఘదర్శి ప్రణాళికను అమలు చేస్తున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ సహా అన్ని రాష్ట్రాలు నీతిఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్‌లో సభ్యత్వం కలిగి గతానికి భిన్నంగా ప్రణాళిక రచనలో పాలు పంచుకుంటున్నాయి. ఇది సహకార సమాఖ్యకు ముందడుగు.


**డి.రామానుజులు**
అసిస్టెంట్ ప్రొఫెసర్

జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేసిన ప్రణాళికలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కింది ప్రాధాన్యాలను కలిగి ఉన్నాయి.

### ప్రాధాన్యాలు

రాష్ట్రంలో ముఖ్యంగా అభివృద్ధి అంశాలను ఎనిమిది ప్రాధాన్యత రంగాలుగా విభజించారు.

1) విద్యుత్తు 2) నీటిపారుదల 3) సామాజిక సేవలు 4) గ్రామీణాభివృద్ధి 5) రవాణా కమ్యూనికేషన్ 6) వ్యవసాయం 7) పరిశ్రమలు, గనులు 8) ఇతర అంశాలు

**జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికలు అమలుచేశారు. స్థానిక పరిస్థితులకు ప్రాధాన్యం ఇచ్చి అభివృద్ధి సాధించారు.**

★ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే నాటికి (1956, నవంబరు 1) దేశవ్యాప్తంగా రెండో పంచవర్ష ప్రణాళిక (1956-61) అమల్లో ఉంది. రాష్ట్రానికి రూ.179.8 కోట్లు కేటాయించారు.

★ మొదటి మూడు ప్రాధాన్య అంశాలు స్థానాలు మార్చుకుంటూ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. నీటిపారుదలకు రెండు, మూడో ప్రణాళికల్లో మొదటి ప్రాధాన్యం ఇచ్చి సగటున 35% నిధులు కేటాయించారు. వ్యవసాయాభివృద్ధికి ఆవశ్యకమైన నీటిపారుదల పెంపు కోసం నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను ప్రారంభించారు.

★ పరిశ్రమల విస్తరణకు ఆధారమైన విద్యుత్ సౌకర్యాల వృద్ధి కోసం విద్యుత్ రంగానికి నాలుగు, ఐదు, ఎనిమిది, తొమ్మిదో పంచవర్ష ప్రణాళికల్లో మొదటి ప్రాధాన్యం కల్పించి దాదాపు 37% పైగా నిధులు కేటాయించారు. థర్మల్, జలవిద్యుత్ ప్లాంట్ల అభివృద్ధికి పునాదులు వేశారు.

★ ఆరు, ఏడు, పది, పదకొండో పంచవర్ష ప్రణాళికల్లో సామాజిక సేవలకు దాదాపు 30% నిధులు కేటాయించి మొదటి ప్రాధాన్యం కల్పించారు. వివిధ సామాజిక సంక్షేమ పథకాలను అమలుచేశారు.

**ఉదా:** సబ్సిడీ బియ్యం, జనతావస్త్రాలు, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ.

★ వ్యవసాయ అనుబంధ రంగాలకు సగటున అన్ని ప్రణాళికల్లోనూ 5%, గ్రామీణాభివృద్ధికి 6% నిధులు కేటాయించారు.

★ పరిశ్రమల కోసం సగటున 4% నిధులు, రవాణా - కమ్యూనికేషన్ లాంటి సేవల రంగాలకు 9% నిధులు మాత్రమే వెచ్చించారు. దీని ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రం సేవలరంగం అభివృద్ధిలో ముందంజలో ఉన్నప్పటికీ పారిశ్రామికంగా వెనుకబడింది. 90వ దశకం నుంచి ఈ ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది.

ఫలితంగా వ్యవసాయ ఆర్థికవ్యవస్థ నుంచి సేవలే ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

★ 2012-17 మధ్యకాలంలో 12వ పంచవర్ష ప్రణాళిక అమల్లో ఉండగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి 2014, జూన్ 2న నవ్యాంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది. ఆ సమయంలో పర్యవేక్షించ గల 50 అభివృద్ధి సూచికలను లక్ష్యంగా కలిగి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఈ ప్రణాళికలో మొత్తం రూ.3,42,842 కోట్ల కేటాయింపులతో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది.

## గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు

**1.** ఆంధ్రప్రదేశ్ పదో పంచవర్ష ప్రణాళికలో అత్యధిక నిధుల వాటా ఏ రంగానిది? (గ్రూప్-2, 2008)
1) శక్తి 2) నీటిపారుదల
3) సామాజిక రంగం 4) గ్రామీణ రంగం

**2.** కేంద్ర ప్రణాళికా సంఘం అనుమతి కోసం రాష్ట్ర పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను ఎవరు సమర్పిస్తారు? (గ్రూప్-2, 2011)
1) ఆర్థిక మంత్రి
2) ముఖ్యమంత్రి
3) రెవెన్యూశాఖ మంత్రి
4) రాష్ట్ర ప్రణాళికా సంఘం కార్యదర్శి

**3.** ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పంచవర్ష ప్రణాళిక విజయం ఎక్కువగా వేటి పనితీరుపై ఆధారపడి ఉంటుంది? (గ్రూప్-2, 2011)
1) సేవల రంగం 2) పారిశ్రామిక రంగం
3) ఎగుమతుల రంగం 4) వ్యవసాయ రంగం

**4.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్నెండో పంచవర్ష ప్రణాళిక ముఖ్య లక్ష్యం వేగవంతమైన, నిలకడగల, అధిక ...... (గ్రూప్-2, 2012)
1) ఎగుమతుల వృద్ధి 2) మూలధన వృద్ధి
3) సమ్మిళిత వృద్ధి 4) అన్నీ

**సమాధానాలు: 1-3; 2-2; 3-4; 4-3.**

మరింత సమాచారం కోసం https://t.ly/VBryV లింక్ లేదా www.eenadupratibha.net చూడవచ్చు

# సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. పల్లె ప్రగతికి బాటలు వేస్తూ!

జనరల్ స్టడీస్
ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ

## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ (2024 - 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 2024, నవంబరు 11న శాసనసభలో ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు 1 నుంచి మిగిలిన నాలుగు నెలల కోసం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రకటించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే తొలి బడ్జెట్. ★ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్‌ను రూ. 2,94,427.25 కోట్లుగా ప్రకటించారు. ఇందులో రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,35,916.99 కోట్లుగా, మూలధన వ్యయం రూ.32,712.84 కోట్లుగా, రుణ తిరిగి చెల్లింపులు రూ.24,498.98 కోట్లు; లోన్లు, అడ్వాన్లు రూ.1,298.44 కోట్లుగా అంచనా వేశారు.

★ తాజా బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.34,743.38 కోట్లుగా, ద్రవ్యలోటు రూ.68,742.65 కోట్లుగా, ప్రాథమిక లోటు రూ.39,988.33 కోట్లుగా అంచనా వేశారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో రెవెన్యూ లోటు 2.12 శాతంగా, ద్రవ్యలోటు 4.19 శాతంగా ఉండవచ్చని లెక్కకట్టారు.

★ మొత్తం బడ్జెట్‌కు సమకూరే ఆదాయంలో రెవెన్యూ రాబడులు రూ.2,01,173.61 కోట్లుగా అంచనా. ఇందులో పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, కేంద్ర పన్నుల్లో వాటా, గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇమిడి ఉన్నాయి. మూలధన రాబడులు రూ.93,253.64 కోట్లుగా పేర్కొన్నారు. మూలధన రాబడుల్లో ప్రజా రుణం, లోన్ రికవరీ (లోన్లు, అడ్వాన్సులు)లు, నికర ప్రజాఖాతా ఇమిడి ఉంటాయి. ★ మొత్తం బడ్జెట్ కేటాయింపుల్లో అత్యధికంగా సాంఘిక సేవలకు 41.75% అంటే రూ.1,22,925.35 కోట్లు, తర్వాత సాధారణ సేవలకు 33.60% అంటే రూ.98,939.21 కోట్లు, ఆర్థిక సేవల కోసం 24.65% అంటే రూ.72,562.68 కోట్లు కేటాయించారు. సాంఘిక సేవల కేటాయింపుల్లో అత్యధికంగా సంక్షేమానికి 16.18% నిధులు కేటాయించగా, ఆర్థిక సేవల కేటాయింపుల్లో గ్రామీణాభివృద్ధికి అత్యధికంగా 5.92% నిధులు కేటాయించారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ, వ్యయాల అంచనాలు చెబుతూ నిధుల కేటాయింపుల తీరును వివరించే దార్శనిక పత్రమే బడ్జెట్. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, రుణభారం, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు, భవిష్యత్తు ప్రణాళికలు, ప్రాధాన్యాలు, సామాజిక లక్ష్యాలు, ఆదాయ పునఃపంపిణీ తదితర అంశాలన్నీ ఇందులో వెల్లడవుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఈ ఏడాది జూన్‌లో అధికారంలోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలోని ప్రత్యేక ఆర్థిక పరిస్థితుల కారణంగా దాదాపు అయిదు నెలలు ఆలస్యంగా నవంబరులో బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర విభజన సమయం నుంచి ఉన్న లోటు బడ్జెట్ కొనసాగుతున్నప్పటికీ మూలధన వ్యయాన్ని పెంచి, రెవెన్యూ లోటు తగ్గించడం ఆశావహ పరిణామంగా కనిపిస్తోంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోణంలో ఉన్న తాజా బడ్జెట్ సమగ్ర స్వరూపం, గణాంకాలను అభ్యర్థులు పోటీ పరీక్షల కోణంలో తెలుసుకోవాలి. వ్యక్తిగత సంక్షేమ పథకాలతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి ప్రాధాన్య రంగాలకు చేసిన కేటాయింపులు, రాష్ట్రం మోస్తున్న రుణభారం, లోటు లెక్కలను సమగ్రంగా అర్థం చేసుకోవాలి.



బడ్జెట్ ప్రతితో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

### బడ్జెట్ ధోరణుల విశ్లేషణ

**1 రెవెన్యూ ఖాతా** తాజా బడ్జెట్‌లో రెవెన్యూ ఖాతాలో రెవెన్యూ రాబడులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,01,173.61 కోట్లుగా అంచనా. 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం రూ.1,73,767.01 కోట్లు. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి రెవెన్యూ వ్యయం రూ.2,35,916.99 కోట్లుగా అంచనా వేశారు. 2023-24 లో సవరించిన అంచనాల ప్రకారం ఈ మొత్తం రూ.2,12,449.56 కోట్లు. 2024-25 రాష్ట్ర బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.34,743.38 కోట్లు. ఇది 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం రూ.38,682.55 కోట్లు. ★ రెవెన్యూ రాబడుల్లో పన్నులు, డ్యూటీల ద్వారా రూ.1,60,263.82 కోట్లు లభిస్తున్నట్లు అంచనా. ఇందులో రాష్ట్ర పన్నులు, డ్యూటీల ద్వారా రూ.1,09,872.14 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా ద్వారా రూ.50,391.68 కోట్లు లభించనున్నట్లు అంచనా. అలాగే రెవెన్యూ రాబడిలో పన్నేతర ఆదాయం నుంచి రూ.40,909.79 కోట్లు లభించనున్నట్లు అంచనా. ఇందులో వడ్డీ రాబడుల ద్వారా రూ.40.21 కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్స్-ఇన్-ఎయిడ్‌తో కలిపి ఇతర పన్నేతర రాబడి రూ.40,869.58 కోట్లుగా లభించనున్నట్టు అంచనా వేశారు. ★ మొత్తంరెవెన్యూ రాబడిలోపన్నులు, డ్యూటీల ఆదాయం వాటా 79.66% (రూ.1,60,263.82 కోట్లు) పైగా, పన్నేతర ఆదాయం వాటా 5.26 శాతం (రూ.10,576 కోట్లు)గా, గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ వాటా 15.08% (రూ. 30,333.79 కోట్లు)ఉన్నట్లు అంచనా. ★ మొత్తం రెవెన్యూ వ్యయం రూ.2,35,916.99 కోట్లలో అభివృద్ధి వ్యయం రూ.1,62,475.98 కోట్లు, రుణసేవలు రూ.29,295.72 కోట్లు, పరిపాలనా సేవలు రూ.14,843.21 కోట్లు, పన్నువసూళ్లు, ఛార్జీలు రూ.1,449.05 కోట్లు, ఇతర వ్యయం రూ.27,853.02 కోట్లుగా అంచనా వేశారు. రెవెన్యూ వ్యయం, రాబడులను పోల్చి చూస్తే రెవెన్యూలోటు రూ. 34,743.38 కోట్లుగా పేర్కొన్నారు.

★ తాజాబడ్జెట్‌లో రెవెన్యూలోటు రూ.34,743.38 కోట్లు. ఇది 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం 38,682.55 కోట్లు, 2022-23లో రూ. 43,487.49 కోట్లుగా ఉంది. బడ్జెట్‌లో రెవెన్యూలోటు మూడేళ్లుగా క్రమంగా తగ్గుతోంది.

**2 మూలధన ఖాతా:** 2024-25కి మొత్తం బడ్జెట్ ఆదాయంలో మూలధన రాబడులు రూ.93,253.64 కోట్లుగా చూపారు. ఇందులో బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా రూ.71,000 కోట్లు, భారత ప్రభుత్వం నుంచి రుణాల ద్వారా రూ.18,249.77 కోట్లు, నికర పబ్లిక్‌ఖాతా ద్వారా రూ.1,798.63 కోట్లు, లోన్స్, అడ్వాన్సుల ద్వారా రూ.12 కోట్లు, ఇతర రుణాల ద్వారా రూ.2,193.24 కోట్లు సేకరించనున్నట్లు పేర్కొన్నారు. ★ తాజా బడ్జెట్‌లో మూలధన వ్యయం రూ. 32,712.84 కోట్లలో అత్యధికంగా నీటిపారుదల రంగానికి రూ.14,471.20 కోట్లు కేటాయించారు. ★ మూలధనవ్యయం తాజాబడ్జెట్‌లో రూ.32,712.84 కోట్లుగా అంచనా వేయగా, ఇది 2023-24లో సవరించిన అంచనాల ప్రకారం 23,330.48 కోట్లు, 2022-23లో 7,244.14 కోట్లుగా ఉంది. అంటే బడ్జెట్‌లో మూలధన వ్యయం క్రమంగా పెరుగుతోంది.

**3 మొత్తం ప్రజారుణం:** 2024-25 రాష్ట్ర బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం ప్రజారుణం రూ.5,60,094.25 కోట్లు. ఇది రాష్ట్ర స్థూలదేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) లో 34.14%. 2023-24 నాటికి ప్రజారుణం రూ.4,91,734.11 కోట్లు. ప్రజారుణం 2018-19లో రాష్ట్ర స్థూలదేశీయ ఉత్పత్తిలో 28.02% ఉండగా ఇది 2024-25కి రాష్ట్ర స్థూలదేశీయ ఉత్పత్తిలో 34.14%కు పెరిగింది. అంటే దీంతో పోలిస్తే, ప్రజారుణం పెరుగుతూ వస్తోంది.

మొత్తం ప్రజారుణంలో సింహభాగం బహిరంగ మార్కెట్‌రుణాలు కాగా, తర్వాతి స్థానంలో కేంద్రప్రభుత్వ రుణాలున్నాయి. తాజాబడ్జెట్ అంచనాల్లో నికర ప్రజారుణం రూ.66,944 కోట్లుగా ఉంటుందని అంచనా.

**4 కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు:** 2024-25 బడ్జెట్ అంచనాల ప్రకారం సంవత్సరం చివరినాటికి కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న రుణం మొత్తం రూ.45,368.59 కోట్లుగా ఉన్నట్లు అంచనా.

★ 2024-25 బడ్జెట్ అంచనాల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి లోన్లు, అడ్వాన్సులు రూ.1,298.44 కోట్లుగా ఉండనున్నట్లు అంచనా వేశారు.

### బడ్జెట్‌లో కీలకలోట్లు

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన బడ్జెట్‌లో రెవెన్యూ లోటు రూ.34,743.38 కోట్లుగా అంచనా వేశారు. ఇది రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో 2.12 శాతంగా ఉన్నట్లు అంచనా. సవరించిన అంచనాల ప్రకారం 2023-24 లో రెవెన్యూ లోటు రూ.38,682.55 కోట్లుగా, రాష్ట్ర స్థూలదేశీయోత్పత్తిలో 2.65 శాతంగా ఉంది. ➾ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూతన బడ్జెట్‌లో ద్రవ్యలోటు రూ.68,742.65 కోట్లుగా అంచనా వేశారు. ఇది రాష్ట్ర స్థూలదేశీయోత్పత్తిలో 4.19 శాతంగా ఉన్నట్లు అంచనా. సవరించిన అంచనాల ప్రకారం 2023-24లో ద్రవ్యలోటు రూ.62,719.59 కోట్లుగా, రాష్ట్ర స్థూలదేశీయోత్పత్తిలో 4.30 శాతంగా ఉంది.





రచయిత: వి.కరుణ

# ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు చట్టం ఎప్పుడు చేశారు?

## అభ్యాస ప్రశ్నలు

**1. 'ప్రైవేటీకరణ (Privatization)' కు సంబంధించి కింది వాటిలో సరైంది?**
1. ఈ పదాన్ని మొదటగా 'The Age of Discontinuity' అనే పుస్తకంలో ప్రస్తావించారు.
2. ఇంగ్లాండ్‌లో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.
3. 1999 డిసెంబరు 10న భారతదేశంలో పెట్టుబడుల ఉపసంహరణ శాఖను ఏర్పాటు చేశారు.

1) 1, 2 2) 2, 3
3) 1, 3 4) అన్నీ సరైనవే

**2. కింది వాటిలో 'ఏక పక్ష చెల్లింపు (Unilateral Payment)' అంటే?**
1) నిరుద్యోగ భృతి
2) వాటాదారులకు కంపెనీ పంచే డివిడెండ్
3) స్థానిక సంస్థల సభ్యుల జీతాలు 4) పైవన్నీ

**3. కింది ఏ చర్యల వల్ల ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ప్రభావం ఉంటుంది?**
1. భారత రిజర్వ్ బ్యాంక్ మార్కెట్‌లోకి నూతన బాండులు విడుదల చేయడం
2. భారత రిజర్వ్ బ్యాంక్, చట్టపరమైన ద్రవ్యత్వ నిష్పత్తి (SLR)ను తగ్గించడం
3. భారత రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ రేటును పెంచడం
4. నగదు నిల్వల నిష్పత్తి (CRR)ని రద్దు చేయడం

1) 1, 3 2) 3, 4
3) 2, 4 4) 1, 4

**4. 'ప్రజల వద్ద గల కరెన్సీ (Currency with the Public)' అంటే?**
1) చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ - బ్యాంకుల వద్దగల నగదు
2) చలామణిలో ఉన్న నోట్లు + చలామణిలో ఉన్న నాణేలు
3) చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ + బ్యాంకుల వద్దగల నగదు
4) చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీ + బ్యాంకుల వద్దగల నగదు + తపాలా పొదుపు డిపాజిట్లు

**5. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కోశ విధాన లక్ష్యం ఏ విధంగా ఉండకూడదు?**
1) ఆదాయం, సంపద, వినియోగ స్థాయిలో తారతమ్యాలను తొలగించడం
2) ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గించి ఆర్థిక స్థిరత్వం కల్పించడం
3) సాంఘిక అవసరాలకు అనుగుణంగా పెట్టుబడి పెట్టడం
4) పెట్టుబడి రేటును తగ్గించి వినియోగ వ్యయాన్ని పెంచడం

**6. వస్తు సేవల పన్ను అమలు చేయడం వల్ల స్థూల దేశీయ ఉత్పత్తి ఎంత శాతం పెరుగుతుందని అంచనా?**
1) 0.5% - 1% 2) 1 - 2%
3) 1.5 - 2% 4) 3 - 4%

**7. వాణిజ్య బ్యాంకులు తమకు వచ్చిన డిపాజిట్లలో రిజర్వు బ్యాంకు దగ్గర ఉంచే (రిజర్వ్ బ్యాంకు నిర్ణయించిన శాతం మేరకు) నగదు నిల్వల నిష్పత్తిపై ఆర్‌బీఐ ఎంత వడ్డీ చెల్లిస్తుంది?**
1) 5.50 % 2) 5.25% 3) 5.00%
4) నగదు నిల్వల నిష్పత్తిపై రిజర్వ్ బ్యాంకు ఎటువంటి వడ్డీ చెల్లించదు

**8. 2022 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని ఎంతకు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానం (Agriculture Export Policy) 2018'ను ఆమోదించింది?**
1) ప్రస్తుత 30 యుఎస్ బిలియన్ డాలర్ల నుంచి 60 యుఎస్ బిలియన్ డాలర్లకు
2) ప్రస్తుత 30 యుఎస్ బిలియన్ డాలర్ల నుంచి 50 యుఎస్ బిలియన్ డాలర్లకు
3) ప్రస్తుత 50 యుఎస్ బిలియన్ డాలర్ల నుంచి 100 యుఎస్ బిలియన్ డాలర్లకు
4) ప్రస్తుత 75 యుఎస్ బిలియన్ డాలర్ల నుంచి 100 యుఎస్ బిలియన్ డాలర్లకు

**9. 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'పరంపరాగత కృషి వికాస యోజన (PKVY) గురించి కింది వాటిలో సరికానిది?**
1. ఈ పథకం జాతీయ సుస్థిర వ్యవసాయ మిషన్‌లో భాగంగా అమలవుతుంది
2. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూ సారాన్ని పెంచడం దీని ఉద్దేశం
3. 2015 - 16, 2017 - 18 మధ్య దేశంలో 10,000 క్లస్టర్లను (ప్రతి క్లస్టర్ 20 హెక్టార్లు) అభివృద్ధి చేయడం, 2017 - 18 నాటికి సుమారు 2 లక్షల హెక్టార్ల వ్యవసాయ ప్రాంతాన్ని సేంద్రీయ వ్యవసాయం కిందకు తీసుకురావడం.
4. ఈ పథకం అమల్లో కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల వాటా 90:10

1) 1, 2 2) 1, 3
3) 3, 4 4) 4

## ఏపీపీఎస్సీ ప్రత్యేకం
## ఇండియన్ ఎకానమీ

**10. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంఖ్యకు సంబంధించి కింది వాటిలో ఏది నిజం?**
(కింద ఇచ్చిన అంశాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి)
1) క్రైస్తవులు > జైనులు > సిక్కులు > బౌద్ధులు
2) క్రైస్తవులు > బౌద్ధులు > జైనులు > సిక్కులు
3) సిక్కులు > క్రైస్తవులు > బౌద్ధులు > జైనులు
4) జైనులు > క్రైస్తవులు > బౌద్ధులు > సిక్కులు

**11. నైపుణ్య అభివృద్ధి, ఉపాధి కల్పన, డిజిటల్ అక్షరాస్యత వంటి అవకాశాల కల్పన ద్వారా గ్రామీణ మహిళల సాధికారతకు ఉద్దేశించిన 'మహిళ శక్తి కేంద్ర పథకం' దీనిలో భాగంగా అమలు చేస్తారు.**
1) ప్రధానమంత్రి మహిళ శక్తి కరణ్ యోజన
2) ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన
3) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన
4) ప్రధానమంత్రి మాతృవందన యోజన

**12. 1999 డిసెంబరు 10న ఏర్పాటుచేసిన పెట్టుబడుల ఉపసంహరణ శాఖ ప్రస్తుత పేరు?**
1) పెట్టుబడుల ఉపసంహరణ ప్రోత్సాహక శాఖ
2) ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల నిర్వహణ శాఖ
3) పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ
4) పెట్టుబడుల ఉపసంహరణ, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ

**13. విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (FIPB)ని రద్దు చేసిన తరవాత బ్యాంకింగ్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎవరు అనుమతిస్తున్నారు?**
1) గృహ మంత్రిత్వ శాఖ
2) విత్త సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ
3) ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ
4) సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖ

**14. 'నగదు నిల్వల నిష్పత్తి (CRR)'కి సంబంధించి కింది వాటిలో సరైంది?**
1) భారతీయ బ్యాంకర్ల సంఘం నిర్ణయిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తాము డిపాజిట్ చేసే నగదుపై నిర్ణీత వడ్డీని పొందుతాయి.
2) భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తాము డిపాజిట్ చేసిన నగదుపై నిర్ణీత వడ్డీని పొందుతాయి.
3) భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయిస్తుంది. వాణిజ్య బ్యాంకులు అవి డిపాజిట్ చేసిన నగదుపై ఎటువంటి వడ్డీని పొందవు.
4) నగదు నిల్వల నిష్పత్తి రేటు పెంచినపుడు ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరా పెరుగుతుంది.

**15. తపాలా డిపాజిట్లతో సంబంధం గల ద్రవ్యం?**
1) M0, M1 2) M1, M2
3) M2, M4 4) M1, M3

**16. కింది వాటిలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ విధి కానిది?**
1) పరపతి నియంత్రణ 2) నాణేల ముద్రణ
3) అంతర్జాతీయ ద్రవ్య నిధుల సంరక్షణ
4) కరెన్సీ నోట్ల ముద్రణ

**17. 1991లో కేంద్ర ప్రభుత్వం 'పన్ను సంస్కరణల కమిటీ'ని ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేసింది?**
1) రాజా చెల్లయ్య 2) నరసింహం
3) కైలాసనాథ వాంచూ 4) సుభిమల్ దత్



**18. సాయిల్ హెల్త్ కార్డ్ పథకానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) దేశంలోని రైతులందరికీ సాయిల్ హెల్త్ కార్డ్ అందించేందుకు 2015 ఫిబ్రవరి నుంచి ఈ పథకం అమలవుతోంది.
2) దేశంలోని భూ కమతాలన్నింటికీ రెండేళ్లకోసారి సాయిల్ హెల్త్ కార్డును జారీ చేస్తారు
3) మృత్తికా ఆరోగ్యం, దాని సారానికి సంబంధించి రైతులకు సమాచారం అందించేందుకు ఈ పథకాన్ని ఉద్దేశించారు.
4) 12 పరామితులకు సంబంధించిన మృత్తికా స్థితి సమాచారాన్ని సాయిల్ హెల్త్ కార్డు ద్వారా అందిస్తారు.

**19. 'బహిరంగ మార్కెట్ చర్యలు (Open Market Operations)' సంబంధిత కింది అంశాల్లో సరైనవి ఏవి?**
1) భారతీయ రిజర్వ్ బ్యాంక్, ప్రభుత్వ సెక్యూరిటీల అమ్మకం, కొనుగోలు చర్యలను చేపడుతుంది
2) ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వ సెక్యూరిటీలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ నేరుగా ప్రజలకు అమ్ముతుంది
3) ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వ సెక్యూరిటీలను భారతీయ రిజర్వ్ బ్యాంక్, వాణిజ్య బ్యాంకులకు అమ్ముతుంది.

1) 1, 2 2) 2, 3
3) 1, 3 4) అన్నీ సరైనవే

**20. M1 ద్రవ్యంలో ప్రజల వద్ద కరెన్సీ, రిజర్వ్ బ్యాంక్ వద్దగల ఇతర డిపాజిట్లతో పాటుగా ఉండేది?**
1) తపాలా పొదుపు డిపాజిట్లు
2) తపాలా కాలపరిమితి డిపాజిట్లు
3) బ్యాంకుల వద్దగల కాల పరిమితి డిపాజిట్లు
4) బ్యాంకుల వద్దగల డిమాండ్ డిపాజిట్లు

**21. 1924 - 25 లో సాధారణ బడ్జెట్ నుంచి వేరుచేసిన రైల్వే బడ్జెట్‌ను మరల ఎప్పుడు సాధారణ బడ్జెట్‌లో విలీనం చేశారు?**
1) 2015 - 16 2) 2016 - 17
3) 2017 - 18 4) 2018 - 19


వీరంరెడ్డి గోపీకృష్ణ
డైరెక్టర్,
జి. కె. పబ్లికేషన్స్




**22. 2017 జనవరి 31న ఆదాయ పన్ను శాఖ ప్రారంభించిన నగదు బదిలీల సమాచార విశ్లేషణకు సంబంధించిన మిషన్?**
1) Operation Clean Money
2) Operation Black Money
3) Operation Fake Money
4) Operation Near Money

**23. 'జాతీయ పోషణ మిషన్ (National Nutrition Mission)' ఎప్పుడు ప్రారంభమైంది?**
1) 2015 - 16 2) 2016 - 17
3) 2017 - 18 4) 2018 - 19

**24. టోకు ధరల సూచీ (WPI), వినియోగదారుల ధరల సూచీ (CPI)లను విడుదల చేసేది?**
1) టోకు ధరల సూచీ 'ఆర్థిక సలహాదారు కార్యాలయం (OEA)', వాణిజ్యం & పరిశ్రమల మంత్రిత్వ శాఖ
2) వినియోగదారుల ధరల సూచీ కేంద్ర గణాంక కార్యాలయం (CSO), గణాంక & కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ

1) 1 సరైంది 2) 2 సరైంది
3) రెండూ సరైనవి 4) రెండూ సరికావు

**25. 'తపాలా పొదుపు డిపాజిట్లు (Post Office Saving Deposits)' అంటే?**
1) M1 - M0 2) M2 - M1
3) M3 - M2 4) M4 - M3

**26. 'వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌లు (Ways and Means Advances)' అంటే?**
1) రిజర్వ్ బ్యాంక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాల పరిమితితో అందించే స్వల్పకాలిక రుణాలు
2) రిజర్వ్ బ్యాంక్ మిగులు నిల్వల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే దీర్ఘకాలిక రుణాలు
3) రిజర్వ్ బ్యాంక్, వాణిజ్య బ్యాంకులకు అందించే స్వల్పకాలిక రుణాలు
4) వాణిజ్య బ్యాంకులు తమ కరెంట్ ఖాతాదారులకు ఇచ్చే ఓవర్ డ్రాఫ్టులు

**27. 'ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డు చట్టాన్ని (A.P. Economic Development Board Act)' ఎప్పుడు చేశారు?**
1) 2015 2) 2016
3) 2017 4) 2018

**28. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక దేశ కరెన్సీ విలువను నిర్ణయించేది?**
1. ప్రపంచ బ్యాంక్
2. ఆ దేశ ఉత్పత్తులు/ సర్వీసులకు ఉండే డిమాండ్
3. ఆ దేశ ప్రభుత్వ స్థిరత్వం
4. ఆ దేశ ఆర్థిక సామర్థ్యం

1) 1, 2 2) 2, 3
3) 3, 4 4) 1, 4

**29. ఏ బ్యాంకులు గ్రామీణ కుటుంబాలకు నేరుగా రుణ సహాయం అందిస్తాయి?**
1. భారతీయ రిజర్వ్ బ్యాంక్
2. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
3. భూ అభివృద్ధి బ్యాంకులు 4. నాబార్డ్

1) 1, 2, 3 2) 2, 3
3) 2, 3, 4 4) పైవన్నీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. 4 | 7. 4 | 13. 2 | 19. 3 | 25. 2 |
| 2. 1 | 8. 1 | 14. 3 | 20. 4 | 26. 1 |
| 3. 3 | 9. 4 | 15. 3 | 21. 3 | 27. 4 |
| 4. 1 | 10. 1 | 16. 2 | 22. 1 | 28. 2 |
| 5. 4 | 11. 1 | 17. 1 | 23. 3 | 29. 2 |
| 6. 3 | 12. 3 | 18. 2 | 24. 3 | |

# ఏపీలో సహకార ఉద్యమాన్ని ప్రారంభించింది..?




జి. సత్యనారాయణ

సబ్జెక్టు నిపుణులు


## సహకార సంస్థలు - సూక్ష్మ విత్త సంస్థలు

- ★ 'అందరి కోసం తను, తన కోసం అందరు' అనేది సహకార వ్యవస్థకు మూల సూత్రం.
- ★ 19వ శతాబ్దంలో ఇంగ్లండ్‌లో మొదటగా సహకార ఉద్యమం ప్రారంభమైంది. అయితే భారతదేశంలో మాత్రం 1904లో ఈ ఉద్యమం ఆరంభమైంది.
- ★ ప్రపంచ సహకార సంస్థల పితామహుడిగా రాబర్ట్ ఓవెన్ (ఇంగ్లండ్) ప్రసిద్ధి పొందారు.
- ★ భారతదేశ సహకార సంస్థల పితామహుడిగా ఫ్రెడ్రిక్ నికల్సన్‌ను పేర్కొంటారు.
- ★ భారతదేశంలో సహకార సంస్థల నిర్మాతగా జవహర్ లాల్ నెహ్రూ పేరు పొందారు.
- ★ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేమవరపు రామదాసు పంతులు సహకార ఉద్యమాన్ని ప్రారంభించారు.
- ★ సహకార సంస్థలను అభివృద్ధి చేసి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నిర్మాతగా భోగరాజు పట్టాభి సీతారామయ్యను పేర్కొంటారు.
- ★ 2012ను సహకారసంస్థల సంవత్సరంగా ప్రకటించారు.
- ★ ఏటా నవంబరు 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తారు.,

## సహకార సంస్థల లక్షణాలు

- ✦ సహకార సంస్థల్లో కనిష్ట సభ్యుల సంఖ్య 10. గరిష్టంగా ఇంతమంది సభ్యులుండాలన్న నిబంధన లేదు
- ✦ సభ్యులంతా వయోజనులై ఉండాలి. అంతేకాదు ఒకే రంగానికి చెందినవారై ఉండాలి.
- ✦ ప్రతి సభ్యునికీ ఒక ఓటు ఉంటుంది.
- ✦ సభ్యులు సేవాభావంతో ఉండాలి.
- ✦ సభ్యులకు స్వచ్ఛంద ఓటు హక్కు ఉంటుంది.
- ✦ 1964 చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ పొందాలి.
- ✦ 1904లో చేసిన సహకార సంఘాల చట్టం పరపతి సంఘాలకు మాత్రమే వర్తించేది. 1912 తరవాత ఈ చట్టాన్ని అన్ని రకాల సహకార సంఘాలకు వర్తింపజేశారు.

## సహకార సంస్థల పతాకం

- ★ 1923లో ఫ్రెంచ్ సామాజిక వేత్త ఛార్లెస్ ఫోరియర్ ఈ పతాకాన్ని తయారు చేశారు. దీనిని 1925లో ఆమోదించారు.
- ★ ఇంద్రధనుస్సులో గల రంగులను దృష్టిలో ఉంచుకొని పతాకాన్ని తయారు చేశారు. ఇంద్రధనుస్సును రైతులు వర్షానికి సూచికగా భావిస్తారు.

## పతాకంలో రంగులు - ప్రతీకలు

- ✦ ఎరుపు - అంకితభావం
- ✦ నారింజ - స్నేహం
- ✦ పసుపు - శాంతి
- ✦ ఆకుపచ్చ - ఆర్థికాభివృద్ధి
- ✦ నీలం - ఆత్మ శుద్ధి
- ✦ ముదురు నీలం - సమానత్వం
- ✦ ఊదా - నీతి

## పరిణామ క్రమం

- ✱ 1901లో లార్డ్ కర్జన్ నియమించిన ఎడ్వర్డ్ లా కమిటీ సిఫారసుల మేరకు 1904లో మొదటి సహకార చట్టం ఏర్పడింది.
- ✱ 1919 మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల్లో భాగంగా సహకార వ్యవస్థను రాష్ట్రాలకు అప్పగించారు. దీనితో వివిధ రాష్ట్రాల్లో సహకార సంఘాల చట్టాలు చేశారు.
  - ✦ 1925 - బాంబే సహకార సంఘాల చట్టం
  - ✦ 1932 - హైదరాబాద్ సహకార సంఘాల చట్టం
  - ✦ 1932 - మద్రాస్ సహకార సంఘాల చట్టం
  - ✦ 1934 - మద్రాస్ భూమి తనఖా బ్యాంకుల చట్టం
  - ✦ 1935 - బీహార్ సహకార సంఘాల చట్టం
  - ✦ 1940 - బెంగాల్ సహకార సంఘాల చట్టం
- ✱ 1963లో లాల్ మెహతా కమిటీ సిపారసుల మేరకు ఎన్‌సీడీసీ ఏర్పడింది.
- ✱ 1954లో అనంతపురం జిల్లా గుంతకల్లులో ఆంధ్రా కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు (ది నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఏర్పడింది. ఇది ఆసియాలోనే మొదటి కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు. దీనిని 1991 జూలైలో మూసివేశారు.
- ✱ 1973లో సహకార ట్రిబ్యునల్ 'ముంబై'లో ఏర్పడింది. 1993లో హైదరాబాద్, విజయవాడల్లో, 2003లో వరంగల్, విశాఖపట్టణాల్లో సహకార ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేశారు.



## గ్రూప్స్ ప్రత్యేకం

## గ్రామీణాభివృద్ధి

## ఏక గవాక్ష విధానం

- ★ 1975లో కేంద్ర ప్రభుత్వం ఆర్.కె. హజారియ అధ్యక్షతన సహకార పరపతి వ్యవస్థను సమీక్షించేందుకు ఒక కమిటీని నియమించింది.
- ★ ఈ కమిటీ రైతులకు అందించే స్వల్ప కాలిక, మధ్య కాలిక, దీర్ఘ కాలిక పరపతి అంతా ఒకే చోట లభించే విధంగా ప్రస్తుతమున్న సహకార పరపతి సంస్థల నిర్మాణాన్ని మార్చి ఏక గవాక్ష విధానాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.
- ★ 1982లో ఆంధ్రప్రదేశ్‌లో ఏక గవాక్ష విధానానికి సంబంధించి మోహన్ కందా అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు. ఇందులో యు. బి. రాఘవేంద్ర రావు, ఎస్. కె. అరోరా, కె. ఆర్. కమలనాథన్ సభ్యులుగా ఉన్నారు.
- ★ ఈ కమిటీ నివేదిక ఆధారంగా 1983 జూన్ 15న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేసి కేంద్రానికి పంపింది
- ★ 1985 ఆగస్టులో కేంద్రం ఏపీ పథకాన్ని పరిశీలించేందుకు కె. ఆర్ అర్ధనారీశ్వరన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.
- ★ 1987లో కేంద్రం ఏక గవాక్ష పరపతి విధానానికి ఆమోదం తెలిపింది.
- ★ భారతదేశంలో ఏక గవాక్ష విధానాన్ని మొదటగా 1987లో అమలు చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటగా అనంతపురం, గుంటూరు, నిజామాబాద్‌ల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు.

## సహకార సంస్థలు - రాజ్యాంగ హోదా

- ✱ 2007లో శివాజీరావ్ పాటిల్ కమిటీ సిపారసుల మేరకు సహకార సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించారు.
- ✱ ఇందుకోసం 97వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసి 9 (బి) భాగంలో 243 (ZH) నుంచి 243 (ZT) వరకు నూతనంగా 13 ఆర్టికల్స్‌ను ప్రవేశపెట్టారు.
  - ✦ 243 (ZH) - సహకార సంస్థల నిర్వచనం
  - ✦ 243 (ZI) - సహకార సంస్థల రిజిస్ట్రేషన్
  - ✦ 243 (ZJ) - సహకార సంస్థల కాలపరిమితి
  - ✦ 243 (ZK) - సహకార సంస్థల ఎన్నికలు
  - ✦ 243 (ZL) - సహకార సంస్థల రద్దు
  - ✦ 243 (ZM) - సహకార సంస్థల అకౌంట్లు, ఆడిట్లు
  - ✦ 243 (ZN) - సహకార సంస్థలను ఆరు నెలలకోసారి సమావేశ పరచాలి
  - ✦ 243 (ZO) - సమాచారాన్ని పొందే హక్కు
  - ✦ 243 (ZP) - వార్షిక నివేదికలు తయారు చేయడం
  - ✦ 243 (ZQ) - నిధుల దుర్వినియోగం, క్రమశిక్షణ
  - ✦ 243 (ZR) - బహుళ రాష్ట్ర సహకార సంస్థలు
  - ✦ 243 (ZS) - కేంద్ర పాలిత ప్రాంతాల్లో సహకార సంస్థలు
  - ✦ 243 (ZT) - చట్టం అమలు కాక పూర్వం ఉన్న సహకార చట్టాలు, ఈ చట్టం అమల్లోకి వచ్చిన సంవత్సరం తరవాత రద్దవుతాయి.

## అభ్యాస ప్రశ్నలు

1. సహకార సంస్థల పథకాన్ని తయారు చేసింది?
   ఎ) వేమవరపు రామదాసు పంతులు
   బి) ఫ్రెడ్రిక్ నికల్సన్ సి) ఛార్లెస్ ఫోరియర్
   డి) నెహ్రూ
2. పతాకంలో రంగులకు సంబంధించి తప్పుగా ఉన్నదాన్ని గుర్తించండి.
   ఎ) ఎరుపు - అంకిత భావం బి) ఊదా-సమానత్వం
   సి) ఆకుపచ్చ - ఆర్థికాభివృద్ధి డి) పసుపు - శాంతి
3. 1904లో సహకార సంస్థల చట్టం ఏర్పడడానికి కారణమైన కమిటీ?
   ఎ) ఎడ్వర్‌లా బి) మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్
   సి) శివరాజ్ పాటిల్ డి) నికల్సన్
4. కింది వాక్యాల్లో సరైన దాన్ని గుర్తించండి.
   ఎ) స్వల్పకాలిక రుణాలిచ్చే బ్యాంకులు మూడంచెల్లో ఉన్నాయి.
   బి) దీర్ఘకాలిక రుణాలిచ్చే బ్యాంకులు రెండంచెల్లో ఉన్నాయి.
   సి) 1986 నుంచి భూ తనఖా బ్యాంకులను భూ అభివృద్ధి బ్యాంకులుగా పిలుస్తున్నారు.
   డి) పైవన్నీ
5. సహకార శాఖ ఆధ్వర్యంలో RESCO లు లేని ప్రాంతం?
   ఎ) కుప్పం బి) అనకాపల్లి
   సి) ప్రొద్దుటూరు డి) చీపురుపల్లి
6. నంది ఫీడ్ అనే పేరుతో పశువుల దాణాను తయారు చేస్తున్నది?
   ఎ) APRESCO బి) APGCC
   సి) APCO డి) APMARKFED
7. సహకార సంస్థలకు సంబంధించిన ట్రిబ్యునల్ ఎక్కడ ఉంది?
   ఎ) ముంబై బి) కలకత్తా
   సి) ఢిల్లీ డి) త్రివేంద్రం
8. మహాత్మాగాంధీ భూంకార బీమా యోజన పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?
   ఎ) 1978 బి) 2005 సి) 2008 డి) 2012
9. సహకార సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని సిపారసు చేసిన కమిటీ?
   ఎ) ఎడ్వర్డ్ లా బి) అర్ధనారీశ్వరన్
   సి) శివాజీరావ్ పాటిల్ డి) మోహన్ కందా
10. APCOB కు ఏ ప్రాంతంలో జోనల్ కార్యాలయం లేదు?
    ఎ) విశాఖపట్టణం బి) ఒంగోలు
    సి) కడప డి) కర్నూలు
11. కింది ఆర్టికల్స్‌లో సరైనదాన్ని గుర్తించండి?
    ఎ) 243 (ZK) - సహకార సంస్థల ఎన్నికలు
    బి) 243 (ZM) - సహకార సంస్థల అకౌంట్లు, ఆడిట్లు
    సి) 243 (ZQ) - నిధుల దుర్వినియోగం, క్రమశిక్షణ
    డి) పైవన్నీ
12. 'సహకార' వార్తాపత్రిక స్థాపకులు?
    ఎ) భోగరాజు పట్టాభి సీతారామయ్య
    బి) కొండా వెంకటప్పయ్య సి) రామదాసు పంతులు
    డి) టంగుటూరి ప్రకాశం
13. నాబార్డ్, ఏ కమిటీ సిఫారసులతో ఏర్పడింది?
    ఎ) హజారియ బి) శివరామన్
    సి) మోహన్ కంద డి) హిల్టర్ యంగ్
14. మోహన్ కందా కమిటీలో సభ్యులుగా లేనివారు?
    ఎ) రాఘవేంద్ర రావు బి) అరోరా
    సి) హజారియ డి) కమలనాథన్
15. సహకార సంఘాలు రాజ్యాంగం ప్రకారం ఏ జాబితాలో ఉన్నాయి?
    ఎ) కేంద్ర జాబితా బి) రాష్ట్ర జాబితా
    సి) ఉమ్మడి జాబితా డి) అవశిష్ట జాబితా
16. కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి
    ఎ) 2012లో 97వ రాజ్యాంగ సవరణ చేసి సహకార సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించారు
    బి) 9 (బి) భాగంలో 243 (ZH) నుంచి 243 (ZT) వరకు ఆర్టికల్స్ ఉన్నాయి.
    సి) ఏక గవాక్ష విధానాన్ని 1987లో ఏపీ ప్రభుత్వం ప్రారంభించింది
    డి) పైవన్నీ సరైనవే
17. కింది వాటిలో సహకార సూత్రం కానిది?
    ఎ) స్వచ్ఛంద సభ్యత్వం బి) పరిమిత వడ్డీ
    సి) న్యాయమైన పంపిణీ డి) పైవేవీ కావు
18. సహకార పతాకంలో ఎన్ని రంగులు ఉన్నాయి?
    ఎ) 3 బి) 5 సి) 7 డి) 9
19. సరైనదాన్ని గుర్తించండి
    ఎ) బి.ఆర్. గాడ్గిల్ కమిటీ - 1946
    బి) దంత్‌వాలా కమిటీ (1966)
    సి) చౌదరీ బ్రహ్మ ప్రకాశ్ కమిటీ - 1990
    డి) పైవన్నీ
20. మోడల్ చట్టాన్ని రూపొందించేందుకు నియమించిన కమిటీ?
    ఎ) బ్రహ్మ ప్రకాశ బి) జగదీష్ కపూర్
    సి) వైద్యనాథన్ డి) శివాజీరావ్
21. సమ సమాజ స్థాపనకు సహకార రంగం ఒక ఆయుధం అని పేర్కొన్న ప్రణాళిక?
    ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. కింది వాటిలో సరైన దాన్ని గుర్తించండి
    ఎ) ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ - 1955
    బి) ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార పరపతి సంస్థ -1956
    సి) ఆంధ్రప్రదేశ్ సహకార గృహ నిర్మాణ సంఘాల సమాఖ్య - 1968
    డి) పైవన్నీ

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1. సి | 6. డి | 11. డి | 16. డి | 21. బి |
| 2. బి | 7. ఎ | 12. ఎ | 17. డి | 22. డి |
| 3. ఎ | 8. బి | 13. బి | 18. సి | |
| 4. డి | 9. సి | 14. సి | 19. డి | |
| 5. సి | 10. డి | 15. బి | 20. ఎ | |